

గ్రూప్-1కు కొత్త నోటిఫికేషన్

పాత నోటిఫికేషన్ రద్దు

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

గ్రూప్-1 నోటిఫికేషన్‌ను టీఎస్‌పీఎస్సీ రద్దు చేసింది. ఈ మేరకు సోమవారం వెబ్ నోటీసును విడుదల చేసింది. 503 పోస్టులతో గతంలో ఇచ్చిన నోటిఫికేషన్‌ను రద్దు చేస్తున్నట్టు అందులో పేర్కొంది. 2022లో ఇచ్చిన నోటిఫికేషన్‌ను రద్దు చేసిన గంటల వ్యవధిలోనే టీఎస్‌పీఎస్సీ మొత్తం 563 ఉద్యోగాల భర్తీకి కొత్త నోటిఫికేషన్ విడుదల చేసింది. ఆమేరకు ఫిబ్రవరి 23 నుంచి మార్చి 14వ తేదీ సాయంత్రం 5 గంటల వరకు అభ్యర్థుల నుంచి ఆన్‌లైన్‌లో దరఖాస్తులు స్వీకరించనున్నారు. మే/జూన్‌లో ప్రిలిమినరీ పరీక్ష, సెప్టెంబర్/అక్టోబర్‌లో మెయిన్ పరీక్ష నిర్వహించనున్నారు.

2022 ఏప్రిల్‌లో 503 పోస్టులతో గ్రూప్-1 నోటిఫికేషన్ వెలువడింది. అదే ఏడాది అక్టోబరు 16న ప్రిలిమినరీ పరీక్ష జరిగింది. ప్రశ్నపత్రాల లీకేజీ కారణంగా ఈ పరీక్షను టీఎస్‌పీఎస్సీ రద్దు చేసింది. 2023 జూన్ 11న రెండోసారి పరీక్షను నిర్వహించింది. దాదాపు 2 లక్షల 33 వేల మంది ఆ పరీక్షను రాశారు. అయితే ఈ పరీక్ష నిర్వహణలోనూ లోపాలున్నాయనీ, అభ్యర్థుల బయోమెట్రిక్ తీసుకోలేదనీ, ప్రిలిమినరీ పరీక్ష రోజున ఇచ్చిన హాజరు సంఖ్యకు, తుది కీ సమయంలో ...13లో

పోస్టుల వివరాలు

- డిప్యూటీ కలెక్టర్ (సివిల్ సర్వీసెస్, ఎగ్జిక్యూటివ్ బ్రాంచ్) - 45 ఖాళీలు
- డిప్యూటీ సూపరింటెండెంట్ ఆఫ్ పోలీస్ క్యాటగిరీ-2 (పోలీస్ సర్వీస్) - 115
- కమర్షియల్ ట్యాక్స్ ఆఫీసర్ (కమర్షియల్ ట్యాక్స్ సర్వీస్) -48
- రీజనల్ ట్రాన్స్ పోర్ట్ ఆఫీసర్ (ట్రాన్స్ పోర్ట్ సర్వీస్) - 04
- డిస్ట్రిక్ట్ పంచాయత్ ఆఫీసర్ (పంచాయత్ సర్వీసెస్) - 07
- డిస్ట్రిక్ట్ రిజిస్ట్రార్ (రిజిస్ట్రేషన్ సర్వీసెస్) - 06
- డిప్యూటీ సూపరింటెండెంట్ ఆఫ్ జైల్స్ (మెన్)(జైల్స్ సర్వీస్) - 05
- అసిస్టెంట్ కమిషనర్ ఆఫ్ లేబర్ (లేబర్ సర్వీస్) - 08
- అసిస్టెంట్ ఎక్సైజ్ సూపరింటెండెంట్ (ఎక్సైజ్ సర్వీస్) - 30
- మున్సిపల్ కమిషనర్ - గ్రేడ్ 2 (మున్సిపల్ అడ్మినిస్ట్రేటివ్ సర్వీస్) - 41
- డిస్ట్రిక్ట్ సోషల్ వెల్ఫేర్ ఆఫీసర్, డిస్ట్రిక్ట్ షెడ్యూల్డ్ క్యాస్ట్ డెవలప్ మెంట్ ఆఫీసర్ -03
- డిస్ట్రిక్ట్ బ్యాక్‌వర్డ్ క్లాసెస్ వెల్ఫేర్ ఆఫీసర్ ఇన్‌క్లూడింగ్ అసిస్టెంట్ డైరెక్టర్ (డిస్ట్రిక్ట్ బ్యాక్‌వర్డ్ క్లాసెస్ డెవలప్ మెంట్ ఆఫీసర్) (బ్యాక్ వర్డ్ క్లాసెస్ వెల్ఫేర్ సర్వీస్ - 05
- డిస్ట్రిక్ట్ ట్రైబల్ వెల్ఫేర్ ఆఫీసర్ (ట్రైబల్ వెల్ఫేర్ సర్వీస్) - 02
- డిస్ట్రిక్ట్ ఎంప్లాయ్ మెంట్ ఆఫీసర్ (ఎంప్లాయ్ మెంట్ సర్వీస్) - 05
- అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్ ఇన్‌క్లూడింగ్ లే సెక్రెటరీ అండ్ ట్రెజరర్ గ్రేడ్ 2 (మెడికల్ అండ్ హెల్త్ సర్వీసెస్) - 20
- అసిస్టెంట్ ట్రెజరీ ఆఫీసర్, అసిస్టెంట్ అకౌంట్స్ ఆఫీసర్, అసిస్టెంట్ లెక్చరర్ ఇన్ ది ట్రైనింగ్ కాలేజ్ అండ్ స్కూల్ (ట్రెజరీస్ అండ్ అకౌంట్స్ సర్వీస్ - 38
- అసిస్టెంట్ ఆడిట్ ఆఫీసర్ (స్టేట్ ఆడిట్ సర్వీస్) - 41
- మండల్ పరిషత్ డెవలప్‌మెంట్ ఆఫీసర్ (పంచాయత్ రాజ్ అండ్ రూరల్ డెవలప్‌మెంట్ సర్వీస్) - 140

అనుదినం... జనస్వరం
www.navatelangana.com
నవతెలంగాణ
మంగళవారం 20-2-2024
సమగ్ర తెలుగు దినపత్రిక
సంపుటి : 10 సంచిక : 50 | Published from Hyderabad, Rangareddy, Khammam, Karimnagar | 14 పేజీలు వెల : 6.50



లాభాల యూనిట్లను ప్రయివేటీకరిస్తారా?

రైల్వే బోర్డుపై పీపుల్స్ కమిషన్ ఆగ్రహం

- పరిశీలించాలంటూ కాగ్‌కు లేఖ

వివరాలు 13లో

క్విడ్‌ప్రోకో నిజమే..!

కార్పొరేట్ కంపెనీలకు పన్ను రాయితీలు, ప్రోత్సాహకాలు

- ఎగవేతదారులకు రుణమాఫీలు
- ప్రతిఫలంగా పాలక పక్షానికి భారీగా ఎన్నికల విరాళాలు
- బినామీలు, షెల్ కంపెనీల ద్వారా కూడా...

వివరాలు 3లో



సీఎం పొలిటికల్ టూర్

లోక్ సభ అభ్యర్థులు, నామినేటెడ్ పోస్టులపై అధిష్టానంతో చర్చలు

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

రాజకీయ, పరిపాలనాపరమైన అంశాలపై పార్టీ అధిష్టానంతో చర్చించేందుకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సోమవారం సాయంత్రం ఢిల్లీకి బయలుదేరి వెళ్లారు. అధికారిక సమాచారం ప్రకారం... కాంగ్రెస్ జాతీయ నాయకులు రణదీప్ సుర్జేవాలా కూతురు వివాహానికి హాజరయ్యేందుకు రేవంత్ ఢిల్లీ ఫ్లైటెక్కారు. అనధికారిక సమాచారం ప్రకారం మాత్రం ఆయనది పక్కా పొలిటికల్ టూర్ అని తెలుస్తోంది. రానున్న లోక్‌సభ ఎన్నికలను దృష్టిలో ఉంచుకుని రాష్ట్రంలో పోటీ చేయబోయే అభ్యర్థుల ఎంపికపై కసరత్తు చేసేందుకే సీఎం ఢిల్లీ వెళ్లినట్టు సమాచారం. రాష్ట్రానికి చెందిన పలువురు బీఆర్ఎస్ సీనియర్ నేతలు, మాజీ మంత్రులు, ప్రస్తుత జెడ్పీ చైర్ పర్సన్లు హస్తం గూటికి చేరిన సంగతి విదితమే. త్వరలో జరగబోయే ఎంపీ ఎలక్షన్లలో వీరి చేరిక తీవ్ర ప్రభావాన్ని చూపనుంది. మరోవైపు లోక్‌సభ సీట్ల కోసం కాంగ్రెస్‌లో తీవ్రమైన పోటీ నెలకొంది. ఖమ్మం, నల్లగొండ, వరంగల్, మహబూబ్ నగర్ జిల్లాల్లోని లోక్‌సభ స్థానాలకు ఒక్కో సీటు కోసం ఐదారుగురు పోటీ పడుతున్నారు. సీఎం రేవంత్‌తో పాటు కాంగ్రెస్ అధిష్టానాన్ని ప్రసన్నం చేసుకోవడం ద్వారా సీటు దక్కించుకునేందుకు నేతలు విశ్వ ప్రయత్నాలు చేస్తున్నారు. బీజేపీకి చెందిన పలువురు సీనియర్లు కూడా తమకు టికెట్ ఇస్తే కాంగ్రెస్‌లో చేరేందుకు రెడీ అంటున్నారు. ఈ పరిణామాల నేపథ్యంలో సీట్ల కేటాయింపులో ఎలాంటి ఇబ్బందులు లేకుండా చూసుకునేందుకే రేవంత్ పీసీసీ అధ్యక్షుని హెూదాలో ఢిల్లీకి వెళ్లినట్టు కాంగ్రెస్ వర్గాలు చెబుతున్నాయి. మరో వైపు పదేండ్ల పాటు పార్టీ అధికారానికి దూరంగా ఉన్నా... దాన్ని ...6లో



మూసీ క్లీనింగ్ ప్రక్రియను పూర్తి చేయండి

అధికారులకు సీఎం ఆదేశం 2లో



సీఎంఆర్ఎఫ్ నిధుల దుర్వినియోగం

గుర్తించిన రాష్ట్ర సర్కార్

- రూ.200 కోట్లు గోల్ మాల్ అయినట్టు అంచనా

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

సీఎంఆర్ఎఫ్ నిధులు దుర్వినియోగమయినట్టు రాష్ట్ర ప్రభుత్వం గుర్తించింది. సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కుల పంపిణీలో భారీ గోల్‌మాల్ జరిగింది. 2018లోనే రాష్ట్ర అసెంబ్లీకి ముందస్తు ఎన్నికలకు ముందు అప్పటి ఎమ్మెల్యేల సన్నిహిత అనుచరులకు నియోజకవర్గానికి 20 మంది చొప్పున ఎలాంటి మెడికల్ బిల్లులు లేకుండా రూ.10 లక్షల నుంచి రూ.15 లక్షల వరకు చెక్కులను అందించారు. దీంతో ఈ వ్యవహారంలో రూ.200 కోట్లు దుర్వినియోగం అయినట్టు అంచనా వేస్తున్నారు. 2014లో మొదటిసారి అధికారంలోకి వచ్చిన కేసీఆర్ ఐదేండ్లు పూర్తి కాకుండా ఏడాది ముందే ఎన్నికలకు వెళ్లిన సంగతి తెలిసిందే. దీంతో ఎన్నికల సమయంలో అనుచరుల నుంచి లబ్ది పొందేందుకే ఈ రకంగా చేశారనే ఆరోపణలు వినిపిస్తున్నాయి. అసలు దీని వెనక ఎవరు ఉన్నారు? ఏ విధంగా ముఖ్యమంత్రి సహాయనిధిని దుర్వినియోగం చేశారు? ఎవరి ఆదేశాలతో ఈ తతంగం నడిపించారనే దానిపై ప్రస్తుత రాష్ట్ర ప్రభుత్వం అంతర్గతంగా విచారిస్తున్నది. గత ప్రభుత్వ హయాంలో సీఎంఆర్ఎఫ్ చెక్కుల పంపిణీ పెద్ద సంఖ్యలోనే ఉన్నది. అయితే అర్హులైన పేదలు రూ.లక్షల్లో పెట్టుకున్న బిల్లులకు రూ.50 వేల లోపే చెక్కుల రూపంలో అందగా.. ఎలాంటి బిల్లులు లేకుండా రూ.లక్షల్లో ఎమ్మెల్యేలకు దగ్గరగా ఉన్నోళ్లకు అందజేయడం గమనార్హం.

సాధారణంగా ప్రయివేటు ఆస్పత్రుల్లో చికిత్స చేయించుకున్న పేదలకు సీఎం రిలీఫ్ ఫండ్ నుంచి ప్రభుత్వం ఆర్థిక సాయం అందిస్తుంది. ఇందుకోసం తెల్ల రేషన్ కార్డు ఉన్న పేదలు స్తోమతకు మించి ప్రయివేటు హాస్పిటళ్లలో ఖర్చు పెట్టి చికిత్స చేయించుకుంటే.. అందుకు సంబంధించిన పూర్తి బిల్లులను ప్రభుత్వా నికి సమర్పించాల్సి ఉంటుంది. ముందుగా బాధితులు ...6లో



కృష్ణుడు కూడా భ్రష్టుడై ఉండేవాడు

సుప్రీంకోర్టు ఎలక్టోరల్ బాండ్ల తీర్పుపై మోడీ అక్కసు

న్యూఢిల్లీ: ఎలక్టోరల్ బాండ్లపై సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పుపై ప్రధాని నరేంద్ర మోడీ సోమవారం తన అక్కసునంతా వెళ్లగక్కారు. ఎలక్టోరల్ బాండ్లను రాజ్యాంగ విరుద్ధమంటూ సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పునకు వ్యతిరేకంగా మోడీ అవమానకరమైన వ్యాఖ్యలు చేశారు. 'ఈరోజు కుచేలుడి ఆరోపణలు స్వీకరించి ఉంటే కృష్ణుడిని కూడా అవినీతిపరుడే' అని చెప్పేవారేమో అని మోడీ సుప్రీంకోర్టుపై పరోక్షంగా దాడి చేశారు. ఈ వీడియోతో ఎవరైనా ప్రజాహిత వ్యాజ్యం దాఖలు చేస్తే, అది అవినీతిగా కోర్టు తీర్పు ఇస్తుందని ప్రధాని అన్నారు. కల్కిధామ్ ఆలయానికి శంకుస్థాపన చేసిన అనంతరం ప్రధాని మాట్లాడుతూ కోర్టు తీర్పును అపహాస్యం చేశారు. రాజకీయ పార్టీలకు విరాళాలు సేకరించేందుకు కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన ఎలక్టోరల్ బాండ్ పథకాన్ని రద్దు చేస్తూ గత వారం సుప్రీంకోర్టు తీర్పు వెలువరించింది. ప్రధాన న్యాయమూర్తి డివై చంద్రచూడ్ నేతృత్వంలోని ఐదుగురు న్యాయమూర్తుల రాజ్యాంగ ధర్మాసనం ఈ పథకం రాజ్యాంగ విరుద్ధమని, అనామక విరాళాల పద్ధతి పార్టీలకు ఎవరు డబ్బు ఇస్తున్నారో తెలుసుకునే పౌరుల హక్కును ఉల్లంఘిస్తుందని పేర్కొంది.

2016లో నోట్ల రద్దు తర్వాత కేంద్ర ప్రభుత్వం చట్ట సవరణ ద్వారా ఎలక్టోరల్ బాండ్లను ప్రవేశపెట్టింది. 2017లో ఆర్థిక చట్టం, ప్రజాప్రాతినిధ్య చట్టం, విదేశీ విరాళాల నియంత్రణ చట్టం, రిజర్వు బ్యాంకు చట్టం, ఆదాయపు పన్ను చట్టాలను హడావుడిగా సవరించి ఇందుకు రంగం సిద్ధం చేశారు.రూ.1000, రూ.10,000, రూ.10 లక్షలు, కోటి రూపాయల బాండ్లను జారీ చేస్తారు. వీటిని స్వీకరించే రాజకీయ పార్టీలు 15 రోజుల్లోగా బాండ్లను బ్యాంకుకు సమర్పించి, నగదుగా మార్చుకోవాలని చెప్పింది. ఎలక్టోరల్ బాండ్ల స్కీమ్ చట్టబద్ధతను ప్రశ్నిస్తూ సీపీఐ(ఎం), అసోసియేషన్ ఫర్ డెమోక్రటిక్ రిఫార్మ్స్ సుప్రీంకోర్టును ఆశ్రయించగా, సుప్రీం కోర్టు పైన పేర్కొన్న విధంగా చారిత్రాత్మక తీర్పు ఇచ్చింది.



కనీవినీ ఎరుగని రీతిలో మేడారం జాతర



మంత్రి పొంగులేటి, సీతక్క

నవతెలంగాణ - ములుగు

ముఖ్యమంత్రి నేతృత్వంలో కనీవినీ ఎరుగని రీతిలో మేడారం జాతరను నిర్వహిస్తామని మంత్రులు పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, సీతక్క తెలిపారు. సోమవారం ములుగు జిల్లా తాడ్వాయి మండలం మేడారం సమ్మక్క సారలమ్మను వారు దర్శించుకున్నారు. ఈ సందర్భంగా నిర్వహించిన విలేకరుల సమావేశంలో పొంగులేటి మాట్లాడుతూ.. మేడారం వచ్చే సందర్శకులందరికీ వీఐపీ తరహాలో ఎలాంటి అసౌకర్యం కలగకుండా ప్రత్యేక శ్రద్ధ తీసుకుని తగిన ఏర్పాట్లు చేశామని తెలిపారు. ఇప్పటికే దాదాపు 58 లక్షల మంది సందర్శకులు వనదేవతలను దర్శించుకున్నారని, జాతర సమయంలో ...13లో

కమలానికి చేరువగా గులాబీ?



నేతలతో బీఆర్ఎస్ బాస్ అభిప్రాయ సేకరణ

- త్వరలోనే హస్తినకు కేసీఆర్
- బీజేపీ పెద్దలను కలిసేందుకే అంటున్న విశ్లేషకులు

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

రాష్ట్రంలో రాజకీయ పరిణామాలు, సమీకరణాలు వేగంగా మారిపోబోతున్నాయా..? రానున్న లోక్‌సభ ఎన్నికల్లో గులాబీ.. కమలం స్నేహ హస్తం అందుకోబోతున్నాయా..? అంటే విశ్లేషకుల నుంచి అవుననే సమాధానమే వస్తోంది. 'బీజేపీతో మాకు ఎలాంటి పొత్తూ ఉండదు.. మాది పక్కా సెక్యులర్ పార్టీ...' అంటూ బీఆర్ఎస్ నేతలు చెబుతున్నప్పటికీ జరుగుతున్న పరిణామాలు ...6లో



ఎంఎస్‌పీ చట్టం చేయం

ఐదు పంటలకే ఐదేండ్లపాటు ఎంఎస్‌పీ

- కనీస మద్దతు ధరపై కేంద్రం ప్రతిపాదన
- మిగిలిన పంటలకు ఎటువంటి హామీలేదు
- ప్రతిపాదనను తిరస్కరించిన ఎస్‌కేఎం

నవతెలంగాణ-న్యూఢిల్లీ బ్యూరో

రైతులు పండించిన పంటలకు కనీస మద్దతు ధర (ఎంఎస్‌పీ) చట్టం చేసేందుకు కేంద్ర ప్రభుత్వం విముఖత వ్యక్తం చేసింది. ఐదు పంటలకు ఐదేండ్ల పాటు ఎంఎస్‌పీ ఇస్తామని ప్రతిపాదించింది. మిగిలిన పంటల సేకరణకు ఎటువంటి హామీ ఇవ్వలేదు. రైతులతో చర్చలు ప్రారంభమైన తర్వాత ఆదివారం (ఫిబ్రవరి 18) జరిగిన నాలుగో విడత చర్చల సందర్భంగా కనీస మద్దతు ధర హామీ అంశంపై రైతు నేతల ముందు కేంద్ర ప్రభుత్వం ఈ ప్రతిపాదనను ...13లో

పుస్తకం ఒక దిక్సూచి

జ్ఞాన సంపదకు నిలయం బుక్‌ఫెయిర్

- భవిష్యత్‌లో సౌకర్యాలు కల్పిస్తాం : మంత్రి పొన్నం ప్రభాకర్
- చరిత్ర వక్రీకరణ, ఎత్తివేత తగదు : రమా మెల్కొటే
- ఫోన్లను పక్కనబెట్టండి..పిల్లలను చదివించండి : కె.శివారెడ్డి

నవతెలంగాణ బ్యూరో-హైదరాబాద్

జీవన విధానాన్ని మలుచుకోవడంలోనూ, మార్గాన్ని ఎంచుకోవడంలోనూ పుస్తకం ఒక దిక్సూచిగా పనిచేస్తుందని బీసీ సంక్షేమ, రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ అన్నారు. జ్ఞానసంపదకు నిలయం బుక్‌ఫెయిర్ అని కొనియాడారు. హైదరాబాద్‌లోని ఎన్టీఆర్ స్టేడియంలో హైదరాబాద్ బుక్ ఫెయిర్ ఆధ్వర్యంలో నిర్వహించిన 36వ జాతీయ పుస్తక ప్రదర్శన సోమవారంతో ముగిసింది. ముగింపు సభకు ముఖ్య అతిథిగా మంత్రి పొన్నం ప్రభాకర్ హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..పదో తరగతి తర్వాత దశా,దిశా నిర్ణయించడంలో పుస్తకాలదే కీలక పాత్ర అన్నారు. రాజకీయ, సామాజిక, సాంస్కృతిక, ఆర్థిక, తదితర రంగాలకు చెందిన ప్రత్యేక పుస్తకాలున్నాయని చెప్పారు. బంగారు తెలంగాణలో బుక్‌ఫెయిర్‌కు అన్ని సౌకర్యాలు కల్పించారని అనుకున్నాననీ, ఇది కూడా మేడిపండు మేడిగడ్డ లెక్కనే ఉందా? విమర్శించారు. ఎన్టీఆర్ స్టేడియంలో ఒకదాని వెనుక మరొక కార్యక్రమాలు జరుగుతున్న క్రమంలో కనీస వసతులు కల్పిస్తామనీ, అయితే, వాటి నిర్వహణ కూడా కీలకమేనని చెప్పారు. భవిష్యత్‌లో మెరుగైన సౌకర్యాలు కల్పించేందుకు ప్రయత్నిస్తామని హామీనిచ్చారు. పుస్తకాలు చదివేవారి గ్రాఫ్ రోజురోజుకీ పడిపోవడం పట్ల ఆందోళన వ్యక్తం చేశారు. పిల్లల్లో పుస్తక పఠనాన్ని పెంచాల్సిన బాధ్యత తల్లిదండ్రులదేనని నొక్కి చెప్పారు. పిల్లలతో విధిగా పుస్తకాలు చదివించాలని విజ్ఞప్తి చేశారు. సమాజానికి మార్గదర్శనం ఇవ్వాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపైనా ఉందన్నారు. పుస్తక ప్రదర్శన ...13లో



కేసు ఉపసంహరించుకుంటే అప్పు!

- కేంద్రం ప్రతిపాదనకు కేరళ తిరస్కరణ
- వెనక్కి తీసుకునేది లేదన్న కేరళ



నవతెలంగాణ-న్యూఢిల్లీ బ్యూరో

రుణ పరిమితిలో కోతను సవాల్ చేస్తూ సుప్రీంకోర్టులో దాఖలైన ఒరిజినల్ వ్యాజ్యాన్ని ఉపసంహరించుకుంటేనే ఎక్కువ రుణాలు తీసుకునేందుకు అనుమతిస్తామన్న కేంద్ర ప్రభుత్వ ఎంపికను కేరళ తిరస్కరించింది. కేసు ఉపసంహరించుకుంటే మరో రూ.13,600 కోట్లు అప్పు తీసుకోవచ్చని కేంద్ర ప్రభుత్వం చెబుతోంది. అయితే న్యాయమైన హక్కుల కోసమే న్యాయ పోరాటమని, దావాను ఉపసంహరించుకోబోమని రాష్ట్ర ప్రభుత్వం తరఫున హాజరైన సీనియర్ న్యాయవాది కపిల్ సిబల్ సుప్రీంకోర్టులో స్పష్టం చేశారు. దీనిని అనుసరించి, జస్టిస్ సూర్యకాంత్, జస్టిస్ కెవి విశ్వనాథన్‌తో కూడిన ధర్మాసనం కేరళ ఒరిజినల్ పిటిషన్, మధ్యంతర ఉపశమనం కోరుతూ చేసిన పిటిషన్‌పై వివరణాత్మక విచారణను మార్చి 6, 7 తేదీల్లో నిర్వహిస్తామని ప్రకటించింది. రాష్ట్ర ఆర్థిక వ్యవహారాల్లో అక్రమంగా జోక్యం చేసుకుంటూ రుణ పరిమితిని కేంద్ర ప్రభుత్వం తగ్గించడాన్ని సవాలు చేస్తూ సుప్రీంకోర్టులో కేరళ ప్రభుత్వం పిటిషన్ దాఖలు చేసింది. రూ.26,000 కోట్లు అత్యవసరంగా రుణం తీసుకోవడానికి అనుమతించాలని కేరళ ప్రత్యేక పిటిషన్‌ను కూడా దాఖలు చేసింది.

సుప్రీంకోర్టు ఆదేశాల మేరకు గత గురువారం కేంద్ర ఆర్థిక మంత్రిత్వశాఖతో రాష్ట్ర ప్రభుత్వం చర్చలు జరిపింది. అయితే.. ఎక్కువ మొత్తంలో రుణం తీసుకునేందుకు అనుమతినివ్వాలంటే.. ముందుగా సుప్రీంకోర్టులో కేరళ వేసిన కేసును ఉపసంహరించుకోవాలని కేంద్ర ప్రభుత్వం ప్రతికూల వైఖరిని అవలంభించిందని ఆ చర్చలోని అంశాన్ని కపిల్ సిబల్ ఎత్తిచూపారు. కేసు ఉపసంహరించుకుంటే రూ.13,600 కోట్లు రుణం తీసుకునేందుకు వీలుంటుందని కేంద్ర ప్రభుత్వం చెబుతోంది. ప్రస్తుత మార్గదర్శకాల ప్రకారం, కేరళ మరో రూ.11,731 కోట్లు రుణం తీసుకోవచ్చు. ఎక్కువ డబ్బు తీసుకునేందుకు వీలుగా కేసు ఉపసంహరించుకోవాలని షరతు పెట్టడం ఆమోదయోగ్యం కాదు. ఇంధన రంగ అవసరాల కోసం అన్ని ఇతర రాష్ట్రాలు రూ.5,000 కోట్ల వరకు రుణం తీసుకునేందుకు అనుమతించారు. అయితే, కోర్టు కేసు కారణంగా కేరళకు మాత్రమే అనుమతి ఇవ్వలేదు' అని కపిల్ సిబల్ వాదించారు. కేంద్ర ప్రభుత్వం తరఫున అదనపు సొలిసిటర్ జనరల్ ఎన్ వెంకటరామన్ వాదనలు వినిపిస్తూ.. కేంద్ర ప్రభుత్వ చర్యలను చట్టపరంగా ప్రశ్నించిన తరువాత మరిన్ని రుణాలు తీసుకునేందుకు కేరళ అనుమతి కోరడం సరికాదన్నారు. మార్గదర్శకాలకు మించి రుణం తీసుకునే హక్కును కేరళ డిమాండ్ చేస్తోందన్నారు. కేసు, చర్చ పరస్పర విరుద్ధం కాదని, సుప్రీంకోర్టును ఆశ్రయించకముందే కేరళ అనుమతించిన పరిమితి కంటే ఎక్కువ రుణం తీసుకుందని వాదించారు. దానికి తోడు ఇంకా ఎక్కువ రుణాలు తీసుకునేందుకు అనుమతించాలని కోరుతుందని అన్నారు. అంతకంటే ముందు కేసును ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేశారు. న్యాయవాదులు తీవ్ర వాగ్వివాదానికి దిగడంతో ధర్మాసనం జోక్యం చేసుకుంది. ఈ అంశంపై కేంద్రం, రాష్ట్రానికి మధ్య రాజీలేని వాగ్వివాదం చోటుచేసుకున్న నేపథ్యంలో అవసరమైన జోక్యం చేసుకోవచ్చని కోర్టు స్పష్టం చేసింది. ఇది సంక్లిష్టమైన ఆర్థిక అంశం కాబట్టి, కోర్టు జోక్యం చేసుకోవడానికి కొన్ని పరిమితులు ఉన్నాయని ధర్మాసనం పేర్కొంది. రాజ్యాంగం, మార్గదర్శకాల ప్రకారం తమకు దక్కాల్సిన హక్కును మాత్రమే అడుగుతున్నానని సిబల్ పునరుద్ఘాటించారు. దీంతో తదుపరి విచారణను మార్చి 6, 7 నాటికి ధర్మాసనం వాయిదా వేసింది.

గిరిజన ప్రాంతాల్లో కోరం లేకపోయినా గ్రామసభ

- నిబంధనల సవరణపై పిటిషన్

నవతెలంగాణ-హైదరాబాద్

షెడ్యూల్డ్ ఏరియాల్లో కోరం లేకున్నా గ్రామసభ నిర్వహించి తీర్మానం చేసేందుకు వీలుకల్పిస్తూ 2019లో ప్రభుత్వం జారీ చేసిన జీవో 54ను సవాల్ చేస్తూ హైకోర్టులో పిటిషన్ దాఖలైంది. దీనిని చీఫ్ జస్టిస్ ఆధ్వర్యంలోని డివిజన్ బెంచ్ విచారించి ప్రతివాదులకు నోటీసులు ఇచ్చింది. కౌంటర్ దాఖలు చేయాలని ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి, పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి ముఖ్య కార్యదర్శి, కమిషనర్, గిరిజన సంక్షేమ శాఖ ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి, డైరెక్టర్, కేంద్ర గిరిజన వ్యవహారాల మంత్రిత్వ శాఖ కార్యదర్శులకు ఆదేశాలు జారీ చేసింది. ఆ జీవో గిరిజన హక్కులకు భంగం కలిగించేలా ఉందంటూ లంబాడి హక్కుల పోరాట సమితి నగర భేరీ ప్రధాన కార్యదర్శి భూక్యా దేవ నాయక్ వేసిన పిల్‌పై విచారణను నాలుగు వారాలకు వాయిదా వేసింది.

'మిలాన్' ఆరంభం

- ఇప్పటికే 20 దేశాల నుంచి విశాఖకు నౌకలు

తీరంలో రిహార్సల్స్ అదుర్స్

విశాఖ : అంతర్జాతీయ నావికాదళ దేశాలతో రక్షణ సంబంధాలు, సముద్ర భద్రత లక్ష్యంగా తూర్పు నావికాదళం వేదికగా సోమవారం విశాఖలో మిలాన్-2024 ఆరంభమైంది. తొలి రోజు ప్రీ సెయిల్ డిస్కషన్స్ వంటి కార్యక్రమాలే సాగాయి. మిలాన్‌కు సంబంధించి 50 దేశాలకు ఆహ్వానాలు పంపగా, 20 దేశాల నౌకలు విశాఖ తీరానికి ఇప్పటికే చేరుకున్నాయి. సోమ, మంగళవారాల్లో అనధికారిక సన్నాహాల్లో నేవీ నిమగ్నమైంది. కేంద్ర రక్షణ శాఖ మంత్రి రాజ్‌నాథ్‌సింగ్ ఈ నెల 21న హార్బర్ ఫేజ్ విన్యాసాలను ఐఎన్ఎస్ సముద్రిక ఆడిటోరియంలో ప్రారంభించనున్నారు. 22న ఉదయం ఎన్ఎస్‌టిఎల్‌లోని సముద్రిక ఆడిటోరియంలో జరిగే నేవీ వేడుకలో ముఖ్య అతిథిగా ఉప రాష్ట్రపతి జగదీప్ ధన్‌కర్ పాల్గొననున్నారు. ఈ నెల 23 వరకూ హార్బర్ ఫేజ్‌లోనే ఈ విన్యాసాలు జరగనున్నాయి. 22న సాయంత్రం ఆర్‌కె బీచ్‌లో జరగనున్న మిలాన్ సిటీ పరేడ్ వేడుకకు ఏపీ సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ముఖ్య అతిథిగా హాజరు కానున్నారు. తీరంలో వివిధ దేశాల నావికాదళ అధికారులు, సిబ్బంది నిర్వహించే పరేడ్, నౌకల విన్యాసాలను ఆయన తిలకించనున్నారు.

వాస్తవాలు చెప్పని పిటిషనర్‌కు రూ.15 లక్షలు జరిమానా


నవతెలంగాణ-హైదరాబాద్

వాస్తవాలు చెప్పకుండా పిటిషన్ దాఖలు చేసిన పిటిషనర్‌కు రూ.15 లక్షల జరిమానా విధిస్తూ హైకోర్టు ఉత్తర్వులు జారీ చేసింది. ఈ మొత్తాన్ని నాలుగు వారాల్లోగా హైకోర్టు లీగల్ సర్వీసెస్ కమిటీకి చెల్లించాలని పిటిషనర్‌ను ఆదేశించింది. రంగారెడ్డి జిల్లా ఫరుక్‌నగర్ మండలం షాద్‌నగర్‌కు చెందిన శ్రీనివాస్ వస్త్ర దుకాణం ఏర్పాటు కోసం విశ్వ భారతి మ్యూచువల్లీ ఎయిడెడ్ కో-ఆపరేటివ్ క్రెడిట్ సొసైటీ లిమిటెడ్ నుంచి రుణం తీసుకున్నారు. కోవిడ్ వల్ల రుణ వాయిదాల చెల్లింపులు చేయలేకపోయాడు. దీంతో షాద్‌నగర్‌లోని శ్రీనివాస్ ఇంటిని అటాచ్ చేసేందుకు సొసైటీ అసిస్టెంట్ రిజిస్ట్రార్ నోటీసులు జారీ చేశారు. ఆ తర్వాత కోర్టు ద్వారా వాయిదాలు చెల్లించేందుకు ఉత్తర్వులు పొందారు. ఇది కూడా అమలు కాకపోవడంతో ఇంటిని ఖాళీ చేయాల్సిందిగా కోర్టు ఆదేశించింది. ఇంటిని 2023 అక్టోబర్ 12న బహిరంగ వేలం నిర్వహించడాన్ని సవాల్ చేస్తూ శ్రీనివాస్ మళ్లీ కోర్టుకు వచ్చారు. ఈ వ్యాజ్యాన్ని హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ భీమపాక నగేష్ ఇటీవల విచారణ జరిపి పైవిధంగా తీర్పు చెప్పారు. గత పిటిషన్ల వివరాలను దాచి తాజాగా పిటిషన్ దాఖలు చేయడంపై ఆగ్రహాన్ని వ్యక్తం చేశారు. కోర్టు సమయాన్ని వృథా చేశారని తప్పుపట్టారు. పిటిషన్‌ను కొట్టేయడంతోపాటు పిటిషనర్‌కు భారీగా జరిమానా విధిస్తూ తీర్పు వెలువరించారు.

క్విడ్‌ప్రోకో నిజమే...!

• కార్పొరేట్ కంపెనీలకు పన్ను రాయితీలు, ప్రోత్సాహకాలు • ఎగవేతదారులకు రుణమాఫీలు
• ప్రతిఫలంగా పాలక పక్షానికి భారీగా ఎన్నికల విరాళాలు • బినామీలు, షెల్ కంపెనీల ద్వారా కూడా...

న్యూఢిల్లీ : 'పగటి వెలుగు ఎంత ప్రకాశవంతంగా ఉంటుందో కంపెనీలు రాజకీయ విరాళాలు ఇవ్వడానికి కారణం కూడా అలాగే ఉంటుంది. క్విడ్‌ప్రోకో ద్వారా సానుకూలత పొందేందుకు కార్పొరేట్ విరాళాలు ఉపయోగపడతాయన్న విషయాన్ని విచారణ సందర్భంగా సొలిసిటర్ జనరల్ కూడా తోసి పుచ్చలేదు'.... ఎన్నికల బాండ్లపై ఇచ్చిన తీర్పులో సుప్రీంకోర్టు చేసిన వ్యాఖ్య ఇది. ఎన్నికల బాండ్లు చట్టానికి, రాజ్యాంగానికి విరుద్ధమంటూ అత్యున్నత న్యాయస్థానం సుస్పష్టంగా, నిర్ద్వంద్వంగా ప్రకటించింది. కంపెనీలు అందించే అపరిమిత, రహస్య విరాళాలు క్విడ్‌ప్రోకోకు దారి తీస్తాయని కూడా తెలిపింది. ఈ నేపథ్యంలో...2017లో ఎన్నికల బాండ్ల పథకాన్ని ప్రవేశపెట్టిన తర్వాత క్విడ్‌ప్రోకో ఏ విధంగా జరిగిందో పరిశీలించాల్సిన అవసరం ఉంది.



కార్పొరేట్ పన్ను రేట్లను తగ్గించి...

పెద్ద నోట్ల రద్దు, జీఎస్టీ విధింపు తర్వాత దేశ ఆర్థిక వ్యవస్థ అతలాకుతలమైపోయింది. ఆ వెంటనే అదను చూసుకొని మోడీ ప్రభుత్వం ఎన్నికల బాండ్ల పథకాన్ని ప్రారంభించింది. పెద్ద నోట్ల రద్దు, జీఎస్టీ విధింపు ఫలితంగా సూక్ష్మ, మధ్య, చిన్న తరహా పరిశ్రమ కుదేలైంది. అదే సమయంలో బడా కార్పొరేట్ సంస్థలు మరింత బలోపేతం అయ్యాయి. చిన్న తరహా పరిశ్రమల రంగాన్ని దెబ్బతీసి అవి తమ మార్కెట్ వాటాను పెంచుకున్నాయి. 2018లో కూడా ఈ ధోరణి కొనసాగింది. 2019 సెప్టెంబరులో ప్రధాని మోడీ కార్పొరేట్ రంగానికి అసాధారణ ప్రయోజనం కలిగించారు. మనుగడలో ఉన్న కంపెనీల బేస్ కార్పొరేట్ పన్ను రేటును 30శాతం నుంచి 22శాతానికి తగ్గించారు. తాజాగా మూలధన పెట్టుబడుల ప్రాజెక్టులు ప్రారంభించిన కొత్త కంపెనీల పన్ను రేటును కూడా 25శాతం నుండి 15శాతానికి తగ్గించారు. కంపెనీలకు రాయితీలు అందించడం ద్వారా ఆర్థిక మంత్రిత్వ శాఖ రూ.1,45,000 కోట్ల ప్రజా ధనాన్ని 'త్యాగం' చేసింది. బడా కంపెనీల నుండి కొత్తగా మూలధనపు పెట్టుబడులు రాకపోవడంతో ఆర్థిక మంత్రిత్వ శాఖ పెద్ద ఎత్తున ప్రోత్సాహకాలు అందించింది.

లాభాలు మూటకట్టుకున్న కంపెనీలు

స్టాక్ ఎక్స్ఛేంజ్‌లో లిస్ట్ అయిన 50-100 బడా కంపెనీల లాభాలు 2019 తర్వాత ఇబ్బడిముబ్బడిగా పెరిగిపోయాయి. 2019కి ముందు అనేక సంవత్సరాల పాటు నిఫ్టీలో లిస్ట్ అయిన యాభై కంపెనీల ఉమ్మడి లాభం ఏటా ఐదు శాతం కంటే తక్కువే పెరిగింది. కానీ 2019 తర్వాత వాటి లాభం ఏటా 15% పెరగడం మొదలైంది. నిఫ్టీలో లిస్ట్ అయిన టాప్ పది కంపెనీల లాభం 2022-23 నాటికి మూడు లక్షల కోట్ల రూపాయలు దాటింది. కార్పొరేట్ పన్నుల్లో భారీగా విధించిన కోతల కారణంగానే ఇది సాధ్యపడింది. నిఫ్టీలో లిస్ట్ అయిన 50 కంపెనీలు 2019 తర్వాత స్టాక్ మార్కెట్‌లో కూడా ఓ వెలుగు వెలగడం ప్రారంభించాయి.

రాయితీలకు ప్రతిఫలంగా...

ఆ తర్వాత జరిగిన పరిణామం అత్యంత ఆసక్తిని కలిగించింది. తమకు ప్రభుత్వం అందించిన పన్ను ప్రోత్సాహకాలను ఉపయోగించుకొని భారీ పెట్టుబడులు పెట్టి, ఉద్యోగావకాశాలు కల్పించాల్సిన కార్పొరేట్ ప్రపంచం ఆ పని చేయలేదు. దానికి బదులుగా ఆ కంపెనీలు కార్పొరేట్ పన్ను కోతలతో లాభాలు మూటకట్టుకున్నాయి. కంపెనీల సామర్థ్యాన్ని విస్తరించేందుకు అవి ఎలాంటి పెట్టుబడులు పెట్టలేదు. ఆ తర్వాత నాలుగు సంవత్సరాల్లో కార్పొరేట్ సంస్థలు పన్ను కోతల నుంచి సుమారు ఆరు లక్షల కోట్ల రూపాయల ప్రయోజనం పొందాయి. తమకు పన్ను రాయితీలు కల్పించిన సర్కారుకు ప్రతిఫలం అందించాలి కదా? అందుకోసం ఎన్నికల బాండ్లు ఉపయోగపడ్డాయి. వాటిలో అధిక భాగం పాలక పక్షమే సొంతం చేసుకున్నదన్న విషయాన్ని వేరే చెప్పాల్సిన అవసరం లేదు.

'కోవిడ్' రాయితీలతో మరింత ఎదిగి...

కోవిడ్ కష్టకాలంలో అటు ప్రభుత్వం, ఇటు ఆర్‌బీఐ రాయితీల వరద పారించాయి. వడ్డీ రేట్లను భారీగా తగ్గించాయి. ఈ చర్య కారణంగా భారీ కంపెనీలు మరోసారి ప్రయోజనం పొందాయి. చౌకగా లభించిన ప్రత్యామ్నాయాలతో రుణభారాన్ని తగ్గించుకొని లాభాలు పెంచుకున్నాయి. ఆ కాలంలో బడా కంపెనీల వాటాల విలువలు పెరిగినప్పటికీ రుణం-ఈక్విటీ నిష్పత్తి బాగా తగ్గింది. ఇక్కడ గమనించాల్సిన విషయమేమంటే ప్రభుత్వ విధానాలు అగ్ర స్థానంలో ఉన్న వంద కంపెనీలకు లబ్ది చేకూర్చాయి. ఆ సమయంలోనే ఆ కంపెనీలు ఎన్నికల బాండ్లు కొనుగోలు చేసి, పాలక పక్షానికి విరాళంగా అందజేశాయి. ఇది ఓ రకమైన క్విడ్‌ప్రోకోయేనన్నది సుస్పష్టం.

నిబంధనలకు తూట్లు

అపరిమిత విరాళాలు అందించేందుకు అనుమతించడం, అది కూడా దాతల పేర్లను గోప్యంగా ఉంచడం ద్వారా క్విడ్‌ప్రోకో ఆరోపణ నుండి కార్పొరేట్ సంస్థలు తప్పించుకోవడానికి అవకాశం లభించింది. కంపెనీలు తాము ఆర్జించే లాభాల నుండి ఎంత మేరకు రాజకీయ పార్టీలకు విరాళాలు అందించవచ్చుననే విషయంలో గతంలో పరిమితులు ఉండేవి. ఆ విరాళాలను ఆయా కంపెనీలు తమ వార్షిక నివేదికల్లో విధిగా ప్రకటించాల్సి వచ్చేది. అయితే ఎన్నికల బాండ్ల పథకం ప్రవేశపెట్టిన తర్వాత ఈ పరిమితులు, నిబంధనలకు తిలోదకాలు ఇచ్చారు.

బినామీలు, షెల్ కంపెనీల ద్వారా...

దారుణమైన విషయమేమంటే ఈ కంపెనీలు ఎన్నికల బాండ్లను నేరుగా కొనుగోలు చేయలేదు. బినామీల ద్వారా, షెల్ కంపెనీల ద్వారా కొనుగోలు చేశాయి. వాదనల సందర్భంగా ప్రధాన న్యాయమూర్తి చంద్రచూడ్ దీనిపై వ్యాఖ్యానిస్తూ 'నష్టాలు మూటకట్టుకుంటున్న కంపెనీలు ఎన్నికల బాండ్లను కొనుగోలు చేయడం లేదని మనం ఎలా తెలుసుకుంటాం?' అని ప్రశ్నించారు. అనేక షెల్ కంపెనీలను లాభాల కోసం ఏర్పాటు చేయలేదు. మనీ లాండరింగ్ కోసం వాటిని ఉపయోగించుకు న్నారు. ఎన్నికల బాండ్లను కొనుగోలు చేయడానికి ఈ కంపెనీలను వాడుకోలేదని ఎలా తెలుస్తుంది? బ్యాంకు రుణాలు ఎగవేసిన అనేక మంది కంపెనీ ప్రమోటర్లు మోడీ పాలనలో రుణమాఫీల ద్వారా రూ.14 లక్షల కోట్ల ప్రయోజనం పొందారు. వారు ఇప్పటికీ సంపన్నులుగానే చలామణి అవుతున్నారు. వీరు బినామీ కంపెనీల ద్వారా ఎన్నికల బాండ్లు కొనుగోలు చేసి ఉండవచ్చు. ఇది భారీ స్థాయిలో జరగలేదని మనకు ఎలా తెలుస్తుంది?

ఎన్నికల బాండ్ల పథకంపై అనేక ప్రశ్నలు తలెత్తాయి. వాటన్నింటికీ నేటి వరకూ సమాధానం లభించలేదు. సుప్రీంకోర్టు ఆదేశానుసారం కార్పొరేట్ దాతల జాబితా విడుదలైన తర్వాత దీనిపై కొంత స్పష్టత వచ్చే అవకాశం ఉంది



కండీషన్స్ అప్లై

సీట్ల పంపకంపై యూపీలో కాంగ్రెస్‌కు అఖిలేశ్ షరతు

ఒప్పందం తర్వాతే రాహుల్ యాత్రలో పాల్గొననున్న ఎస్పీ చీఫ్

లక్నో : యూపీలో కాంగ్రెస్‌తో కలిసి నడిచే విషయంలో ఎస్పీ 'కండీషన్స్ అప్లై' అంటున్నది. సీట్ల పంపకంపై ఆ పార్టీ అధినేత అఖిలేశ్ షరతులు విధిస్తున్నారు. యూపీలో కాంగ్రెస్‌కు 17 లోక్‌సభ స్థానాలను ఆఫర్ చేసినట్టు ఎస్పీ తెలిపింది. సీట్ల పంపకం ఖరారయ్యే వరకు రాహుల్ గాంధీ నేతృత్వంలోని భారత్ జోడో న్యాయ్ యాత్రలో పార్టీ చీఫ్ అఖిలేశ్ యాదవ్ పాల్గొనరని వివరించింది. "మేము కాంగ్రెస్‌కు 17 లోక్‌సభ స్థానాలకు తుది ఆఫర్ ఇచ్చాం. మంగళవారం రాయ్‌బరేలీలో జరిగే న్యాయ్ యాత్రలో అఖిలేశ్ యాదవ్ పాల్గొనటం వారి అంగీకారంపై ఆధారపడి ఉంటుంది" అని ఎస్పీ ముఖ్య అధికార ప్రతినిధి రాజేంద్ర చౌదరి తెలిపారు. అయితే కాంగ్రెస్‌కు ఇచ్చే సీట్ల గురించి మాత్రం ఆయన చెప్పడానికి నిరాకరించారు. "ప్రస్తుతం చర్చలు జరుగుతున్నాయి. వారి నుంచి జాబితాలు వచ్చాయి. మేము వారికి కూడా జాబితాను ఇచ్చాం. సీట్ల పంపిణీ పూర్తయిన క్షణం, ఎస్పీ వారి న్యాయ యాత్రలో చేరుతుంది" అని అన్నారు.

'ఇండియా' కూటమిలో ఎస్పీ, కాంగ్రెస్‌లు భాగస్వాములు. ముఖ్యంగా తన రాష్ట్రంలో ఒంటరిగా పోటీ చేయాలని నిర్ణయించుకున్న పశ్చిమ బెంగాల్ ముఖ్యమంత్రి మమతా బెనర్జీతో ఇప్పటికే చర్చలు విఫలమయ్యాయి. దీంతో ఇప్పుడు ఈ రెండు పార్టీల మధ్య సీట్ల పంపకాల చర్చలు ప్రాధాన్యతను సంతరించుకున్నాయి.

ఎస్పీ గతంలో కాంగ్రెస్‌కు 11 సీట్లను ఆఫర్ చేసింది. అయితే, కాంగ్రెస్ రాష్ట్ర యూనిట్ మాత్రం ఎక్కువ కేటాయించాలని డిమాండ్ చేసింది. 2019 లోక్‌సభ ఎన్నికల్లో ఒక్క రాయ్‌బరేలీ సీటును మాత్రమే కైవసం చేసుకున్నది. రాహుల్ గాంధీ అమేథీలో స్మృతి ఇరానీ చేతిలో ఓడిపోయారు. ఆ సమయంలో ఎస్పీ అమేథీ, రాయ్‌బరేలీలో పోటీ చేయని విషయం విదితమే

ఈడీ సమన్లను ఆరోసారి దాటవేసిన కేజ్రీవాల్



న్యూఢిల్లీ : ఎక్సైజ్ పాలసీ కేసులో ఢిల్లీ ముఖ్యమంత్రి ఈడీ సమన్లను మరొకసారి దాటవేశారు. ఈ కేసులో దర్యాప్తు సంస్థ ఇప్పటి వరకు ఆయనకు ఆరు సార్లు ఈ సమన్లను పంపింది. కేజ్రీవాల్‌కు గతంలో జారీ చేసిన నోటీసులను ధిక్కరించినందుకు స్థానిక కోర్టు ఇటీవలే దోషిగా నిర్ధారించిందనీ, ఏడో సారి సమన్లకు హామీ ఇచ్చిందని ఈడీ వర్గాలు పేర్కొన్నాయి. ఈడీ తనకు పదేపదే సమన్లు పంపే బదులు కోర్టు నిర్ణయం కోసం వేచి ఉండాలని కేజ్రీవాల్ అన్నారు. ఎక్సైజ్ పాలసీతో ముడిపడి ఉన్న మనీలాండరింగ్ కేసులో తమ సమన్లను ధిక్కరించినందుకు కేంద్ర ఏజెన్సీ దాఖలు చేసిన ఫిర్యాదుకు సంబంధించి ఫిబ్రవరి 17న ఢిల్లీ కోర్టు కేజ్రీవాల్‌కు వ్యక్తిగత హాజరు నుంచి మినహాయింపు ఇచ్చింది. కోర్టు కేసును మార్చి 16కి వాయిదా వేసింది. ఈ కేసులో కేజ్రీవాల్‌కు జారీ చేసిన మొదటి మూడు సమన్లను ఉద్దేశపూర్వకంగా ధిక్కరించినందుకు ఆయనపై ఐపీసీ సెక్షన్ 174 కింద కోర్టు ముందు ఫిర్యాదు చేసినట్టు ఈడీ వర్గాలు తెలిపాయి.



విద్య, వైద్యం అభివృద్ధికి సంపూర్ణ సహకారం

- ప్రముఖ సినీ నటుడు సోనూసూద్
- శంషాబాద్‌లో సిద్దురెడ్డి నిర్మించిన స్కూల్ భవనం ప్రారంభం

నవతెలంగాణ-శంషాబాద్

తెలంగాణ రాష్ట్రంలో ప్రభుత్వ విద్య, వైద్య రంగాల అభివృద్ధికి అన్ని విధాలా సహాయ, సహకారాలు అందిస్తామని ప్రముఖ సినీ నటుడు సోనూసూద్ అన్నారు. రంగారెడ్డి జిల్లా శంషాబాద్‌లోని సిద్ధాంతి గ్రామంలో ప్రముఖ వ్యాపారవేత్త కందకట్ల సిద్దురెడ్డి సుమారు రూ.65 లక్షలతో ప్రభుత్వ పాఠశాల భవనాన్ని నిర్మించారు. ఈ భవనాన్ని చేవెళ్ల ఎంపీ జి.రంజిత్ రెడ్డి, రాజేంద్రనగర్ ఎమ్మెల్యే టి.ప్రకాష్ గౌడ్, దాత సిద్దురెడ్డితో కలిసి సోమవారం సోనూసూద్ ప్రారంభించారు. స్థానిక కౌన్సిలర్ మేకల వెంకటేష్ ముదిరాజ్ ఆధ్వర్యంలో పాఠశాల వద్ద జరిగిన కార్యక్రమంలో సోనూసూద్ మాట్లాడారు. తాను పుట్టి పెరిగింది పంజాబ్‌లో అన్నారు. నార్త్‌లో హీరోగా.. సౌత్‌లో విలన్‌గా నటిస్తూ అక్కడ, ఇక్కడ ప్రజల అభిమానాన్ని సంపాదించానని తెలిపారు. తను నార్త్ అయినప్పటికీ తన భార్య తెలుగు అమ్మాయి అని చెప్పారు. దీంతో తెలుగుతో తనకు విడదీయరాని బంధం ఏర్పడిందని తెలిపారు. దేశంలోగానీ రాష్ట్రంలోగానీ ప్రభుత్వ విద్య, వైద్య రంగాలనే బలపడితేనే సామాన్య ప్రజలకు మేలు జరుగుతుందని చెప్పారు. తద్వారా సమాజం అభివృద్ధి చెందుతుందన్నారు. శంషాబాద్‌లో సిద్దురెడ్డి నిర్మించిన పాఠశాల భవనం గురించి హీరో ఇంద్రసేన ద్వారా తెలుసుకున్నానని చెప్పారు. ఈ విషయంపై సిద్దురెడ్డిని పిలిపించి చర్చించినట్టు తెలిపారు. రాబోవు రోజుల్లో శంషాబాద్‌లో తాను కూడా సొంత నిధులతో ప్రభుత్వ పాఠశాల భవనాల నిర్మాణం చేస్తానని హామీ ఇచ్చారు. త్వరలో ప్రభుత్వ పాఠశాలలు, ప్రభుత్వ ఆస్పత్రుల్లో మౌలిక సదుపాయాలు కల్పించేందుకు సిద్దురెడ్డి ద్వారా చర్యలు తీసుకుంటానన్నారు. విద్యార్థులకు బ్యాగులు అందజేశారు. ఎంపీ రంజిత్‌రెడ్డి, ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ మాట్లాడుతూ.. ప్రముఖ నటుడు సోనూసూద్ కోవిడ్-19 సమయంలో సహాయ, సహకారాలు అందించి ఎంతోమంది జీవితాలను కాపాడారని తెలిపారు. ఆయన స్ఫూర్తితో సిద్దురెడ్డి ప్రభుత్వ పాఠశాల భవనం నిర్మించడం అభినందనీయమన్నారు. ఈ కార్యక్రమంలో పలువురు ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

రాజ్యాంగంపై దాడులను తిప్పికొట్టండి

ఉస్మానియా యూనివర్సిటీ ప్రొ.శ్రీనివాసులు



నవతెలంగాణ-సుల్తాన్ బజార్

రాజ్యాంగంపై జరుగుతున్న దాడులను తిప్పికొట్టాలని, వ్యక్తి కేంద్రంగా స్వేచ్ఛ, హక్కులు కల్పించబడ్డాయని, దీనికి సామాజిక పరివర్తన స్వభావం ఉన్నదని ఉస్మానియా యూనివర్సిటీ ప్రొఫెసర్ కె.శ్రీనివాసులు అన్నారు. హైదరాబాద్ కోఠి బీసీసీఈ భవన్‌లో సోమవారం ఉప్పుమావులూరు సాంబశివరావు (ఉ.సా) 73వ జయంతి కార్యక్రమాన్ని కుల అసమానతల నిర్మూలన పోరాట సమితి ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సభలో 'రాజ్యాంగం- ప్రజా పోరాటాలు- ప్రజాదృక్పథం' అనే అంశంపై ప్రొఫెసర్ కె.శ్రీనివాసులు ప్రసంగించారు. భారత రాజ్యాంగం హేతువు ఆధారంగా తయారు చేయబడిందని, విశ్వాసాల ఆధారంగా తయారు కాలేదన్నారు. దాదాపు 400 సంవత్సరాలుగా ప్రజలు బ్రాహ్మణ వ్యతిరేక, కుల వ్యతిరేక ఉద్యమాలు చేయడం ద్వారా ఈ రాజ్యాంగానికి రూపకల్పన జరిగిందన్నారు. హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీ ప్రొఫెసర్ కెవై.రత్నం మాట్లాడుతూ.. వేల సంవత్సరాలుగా ఈ దేశంలో మనుధర్మశాస్త్రం అమల్లో ఉన్నదని.. దాని స్థానంలో రాజ్యాంగం అమల్లోకి రావడం అంత చిన్న విషయం కాదని చెప్పారు. అందుకు ప్రజల కఠోర ఉద్యమాలు, స్వతంత్ర ఉద్యమాలు పనిచేశాయని తెలియజేశారు. ప్రజల హక్కుల సాధన కోసం ఇంకా ప్రజాపోరాటాలు చేయాల్సిన అవసరముందని చెప్పారు.

కెజె.రామారావు మాట్లాడుతూ.. మనదేశంలో ఇప్పుడున్న పరిస్థితుల్లో ఈ రాజ్యాంగం అమలు కోసం కొట్లాడాల్సిన అవసరముందన్నారు. ఈ రాజ్యాంగం ప్రశ్నించే హక్కు, స్వేచ్ఛకు హామీ ఇస్తున్నదన్నారు. హిందూత్వ శక్తులు ఈ రాజ్యాంగాన్ని సహించకుండా.. ప్రజలకు స్వేచ్ఛ, హక్కులు లేకుండా చేస్తున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. ఒక నియంతృత్వ.. మనస్మృతిని అమల్లోకి తీసుకురావడానికి ప్రయత్నిస్తున్నారని,

ఈ క్రమంలో రాజ్యాంగాన్ని కాపాడుకోవాల్సిన అవసరం మన మీద ఉందన్నారు. రాజ్యలక్ష్మి మాట్లాడుతూ.. బహుళ సంస్కృతి ఉన్న ఈ దేశంలో ఒకే సంస్కృతి అని మాట్లాడటం సరైనది కాదన్నారు. ఈ సభలో రచయిత, సీనియర్ జర్నలిస్ట్ ఇంద్రవెల్లి రమేష్, కుల అసమానతల నిర్మూలన పోరాట సమితి కన్వీనర్ బండారి లక్ష్మయ్య, సమితి రాష్ట్ర అధ్యక్షులు గురిమిళ్ళ రాజు, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి జె.చక్రవర్తి, సావిత్రిబాయి పూలే మహిళా సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు సైదమ్మ, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చైతన్య భారతి, కెపిఎస్‌పిఎస్ నాయకులు గోవిందు, లక్ష్మయ్య మోహనకృష్ణ, వెంకటయ్య, కిష్టప్ప తదితరులు పాల్గొన్నారు.


'ఎన్సీపీ-శరద్‌చంద్ర పవార్' ఉపయోగించుకోవచ్చు : సుప్రీంకోర్టు



న్యూఢిల్లీ : తదుపరి ఉత్తర్వులు ఇచ్చే వరకూ 'నేషనల్ కాంగ్రెస్ పార్టీ (ఎన్సీపీ) - శరద్‌చంద్ర పవార్' పేరును ఉపయోగించుకోవచ్చునని శరద్ పవార్ గ్రూపునకు సుప్రీంకోర్టు సోమవారం తెలిపింది. అజిత్ పవార్ గ్రూపుదే అసలైన ఎన్సీపీ అని ఈ నెల 7న ఎన్నికల కమిషన్ ప్రకటించడాన్ని వ్యతిరేకిస్తూ శరద్ పవార్ సుప్రీంకోర్టును ఆశ్రయించిన సంగతి తెలిసిందే. శరద్ పవార్ గ్రూపు పిటిషన్‌ను జస్టిస్ సూర్య కాంత్, జస్టిస్ కెవి విశ్వనాథన్ ధర్మాసనం సోమవారం విచారించింది. ఈ నెల 26 నుంచి మహారాష్ట్ర అసెంబ్లీ సమావేశాలు ప్రారంభం కానున్నాయని, తమ గ్రూపునకు ఎలాంటి పేరు, పార్టీ గుర్తింపు లేకుండా ఉంటుందని శరద్ పవార్ తరపు న్యాయవాదులు ధర్మాసనం ముందు తెలిపారు. పార్టీ గుర్తు కేటాయింపు కోసం ఎన్నికల కమిషన్ వద్దకు వెళ్లాలని వారికి తెలిపింది. పార్టీకి గుర్తు కేటాయింపుపై ఒక వారంలో నిర్ణయం తీసుకోవాలని ఇసిని సుప్రీంకోర్టు ఆదేశించింది. మరాఠా కోటాపై మహారాష్ట్ర అసెంబ్లీ ప్రత్యేకంగా ఒకరోజుపాటు సమావేశం కానుంది.

పుస్తకానికి జేజేలు

ఎనిమిది లక్షల మందితో అలరారిన పుస్తక ప్రదర్శన





- ఏ స్టాలు చూసినా పుస్తకం రారమ్మని పిలిచే
- 50 మంది యువకవులను పరిచయం చేసిన బుక్‌ఫెయిర్
- భిన్న భావజాలాలకు కేరాఫ్ అడ్రస్
- విజయవంతంగా ముగిసిన 36వ జాతీయ పుస్తక ప్రదర్శన

పుస్తకమంటే ప్రపంచ జ్ఞానం
పుస్తకమంటే వ్యక్తిత్వ వికాసం
పుస్తకమంటే ఓ రాజకీయ చైతన్యం
పుస్తకమంటే మానసిక ఆరోగ్యం
పుస్తకమంటే చీకటిలో దారిచూపే దీపం
పుస్తకమంటే హస్తభూషణం

ఫేస్‌బుక్, వాట్సాప్, ఇన్‌స్టాగ్రామ్, టెలిగ్రామ్, సామాజిక మాధ్యమాలెన్ని వచ్చినా పుస్తకం క్రేజీనే వేరు. అందుకే కాబోలు హైదరాబాద్ బుక్‌ఫెయిర్ ప్రతి ఏటా విజయవంతం అవుతున్నది. ఈసారీ 36వ జాతీయ పుస్తక ప్రదర్శన ఇసుకేస్తే రాలనంత పుస్తకప్రియులతో కొత్త శోభను తెచ్చిపెట్టింది. ఏ ఇజం అయితేనేం..చదివే ఇజం అందర్నీ ఒక్కచోటుకు రప్పించింది. ఏ స్టాలు వైపు చూసినా రారమ్మని అంటూ పిలిచే పుస్తకాలతో అలరింపజేసింది. పుస్తకం తనలోని పదునైన పదజాలంతో పాఠకప్రియులను ఆకర్షించింది. వేలకు వేల రూపాయలు పెట్టి పుస్తకాలను కొనిపించింది. తెలంగాణ ప్రత్యేక రాష్ట్రం ఏర్పడ్డాక ఈ దశాబ్ద కాలంలో కోటి మంది పుస్తక ప్రియులకు చేరువై జాతీయ పుస్తక ప్రదర్శన కొత్త చరిత్ర సృష్టించింది.



నవతెలంగాణ బ్యూరో-హైదరాబాద్

ప్రతి ఏటా డిసెంబర్‌లో ఎన్టీఆర్ స్టేడియంలో హైదరాబాద్ బుక్‌ఫెయిర్-రాష్ట్ర ప్రభుత్వ సాంస్కృతిక శాఖ సంయుక్త ఆధ్వర్యంలో జాతీయ పుస్తక ప్రదర్శన పెట్టడం ఆనవాయితీగా వస్తున్నది. ఎన్నికల నేపథ్యంలో ఈసారి కాస్త ఆలస్యమైంది. అయినా, పుస్తక ప్రియుల ఆసక్తి మాత్రం తగ్గలేదు. మాసం ఏదైతేనేం అధ్యయనం కోసం పరితపించేవాళ్లం అన్నట్టుగా కదిలివచ్చారు. ప్రారంభం రోజు (ఫిబ్రవరి 9 రాత్రి) పోనూ మిగిలిన పదిరోజుల్లోనే 8 లక్షల మంది జాతీయ పుస్తక ప్రదర్శనను సందర్శించారు. అంతేకాదండోయ్.. ప్రముఖ ప్రజా కవి గద్దర్ ప్రాంగణంలోని రవ్వా శ్రీహరి వేదిక 100 మందికిపైగా కొత్త రచయితలను సమాజానికి పరిచయం అయ్యారు. అందులో 50 మందికిపైగా యువ రచయితలే కావడం గమనార్హం. రచన వైపు యువత రావడం లేదని ఆందోళన వ్యక్తం చేసే వారికి ఇది ఊరటనిచ్చే అంశం. పుస్తక ప్రదర్శనలో వేదికకు ఎదురుగా అమరవీరుల స్థూపం, గద్దర్ ఫొటో వద్ద యువత పోటీపడి సెల్ఫీలు దిగడం కనిపించింది. ఉర్దూ భాషలో ప్రచురితమైన పుస్తకాల కోసం ఏర్పాటు చేసిన బుక్‌స్టాల్ ప్రత్యేకంగా కనిపించింది. గతేడాది కంటే సందర్శకుల తాకిడి కొంత తగ్గినా పుస్తకాల కొనుగోళ్లు మాత్రం బాగా పెరిగాయని ఒక స్టాల్ నిర్వాహకులు చెప్పాడు. 362 స్టాల్స్‌తో హైదరాబాద్ బుక్ ఫెయిర్ నిర్వాహకులు ప్రత్యేక ఏర్పాట్లు చేయడంతో ఈసారి చివరి బుక్‌స్టాల్ వరకూ సందర్శించే వారి సంఖ్యా ఎక్కువగానే కనిపించింది.

బుద్ధిజం, వేమన శతకాలకు సంబంధించిన పుస్తకాలు అమ్మే చివరి స్టాల్‌లోనూ ఒక పుస్తక ప్రియుడు ఒకేసారి రూ.2900 వెచ్చించి పుస్తకాలు కొనుక్కోని పోవడం కనిపించింది. చిన్నపిల్లలకు సంబంధించిన స్టాళ్లనూ ఎక్కువగానే ఏర్పాటు చేశారు. అయితే, పరీక్షల సీజన్ కావడంతో పుస్తక ప్రదర్శనకు పిల్లలు తక్కువ వచ్చారనీ, అమ్మకాలు కూడా గతం కంటే కొంత తగ్గాయని ఎడ్యుకేషనల్ స్టాల్స్ నిర్వాహకులు చెప్పారు. ప్రతి రోజూ సాయంత్రం రవ్వా శ్రీహరి వేదికగా సాంస్కృతిక ప్రదర్శనలు, పుస్తకాల ఆవిష్కరణలు వీక్షకులను ఆకర్షింపజేశాయి. రచయితలు, ప్రముఖుల ప్రసంగాలు ఆలోచింపజేశాయి. పిల్లలను ఫోన్లకు బానిసలు చేయకుండా పుస్తక పఠనం వైపు మళ్లించాలనే మెసేజ్‌ను బుక్ ఫెయిర్ ఇచ్చింది. పుస్తక అధ్యయనం ఆలోచనలను పెంచి ప్రశ్నించే తత్వాన్ని, పోరాడేతత్వాన్ని పెంచి మెరుగైన సమాజం వైపునకు అడుగులు వేయించడంలో దోహదపడుతుందనే స్పష్టతనిచ్చింది.

సంపాదకీయం

కష్టజీవుల దిశానిర్దేశం

దేశమంతా నిరసన స్వరమై మోగిన శుక్రవారంనాటి 'భారత్‌బంద్' మోడీ సర్కార్‌కు సవాలుగా నిలిచింది. వ్యవసాయరంగాన్ని కార్పొరేట్ల హస్తగతం చేసే నిరంకుశ పోకడలకు, ప్రజా వ్యతిరేక విధానాలకు తిరుగులేని హెచ్చరిక చేసింది. ప్రత్యేకించి ప్రధాని మోడీ ఏకఛత్రాధిపత్యానికి ఎదురులేదనే అబద్ధపు వాతావరణాన్ని సృష్టించే పన్నాగాలను పటాపంచలు గావించింది. కేంద్రంలోని మోడీ ప్రభుత్వ దుర్మాగపు విధానాలపై దేశవ్యాప్తంగా సంపద సృష్టికర్తలు పిడికిలెత్తి మరోసారి తమ సత్తాచాటారు. ఢిల్లీని చుట్టుముట్టిన రైతులకు బాసటగా ఉద్యోగులు, కార్మికులు, కూలీలు ఒకేసారి రోడ్డెక్కడం ఉద్యమస్ఫూర్తిని రగిలించింది. గ్రామీణ భారత్‌బంద్‌లో ప్రజలు మోడీ విధానాలను తిప్పికొడతామని ప్రతినబూనడం, ఢిల్లీలో రైతులు తమ ఉద్యమానికి పునరంకితం కావడం వంటి సంకేతాలు చూస్తుంటే బీజేపీ మెడలు విరిచే సమయం ఆసన్నమైందని అర్థమవుతోంది. రైతులు పండించే పంటకు కనీస మద్దతు ధరను చట్టబద్ధమైన గ్యారంటీగా అమలు చేయాలని, ప్రభుత్వరంగ సంస్థలను అదానీకి అప్పగించడాన్ని ఆపాలని, కార్మికుల హక్కులను కాలరాసే నాలుగు లేబర్ కోడ్లను వెనక్కి తీసుకోవాలని, వినాశకరమైన విద్యుత్ చట్ట సవరణ బిల్లును ఉపసంహరించాలని కోరుతూ మోడీ, ఆయనను మోసే కార్పొరేట్ల చెవులు చిల్లులు పడేలా శ్రామికలోకం నినదించింది.

అదానీకి ఆస్తుల అప్పగింతలో, ఆలయాల నిర్మాణంలో అద్భుతమైన 'ఫ్రేమ్ వర్క్' చేసిన ప్రభుత్వం... వ్యవసాయ ఉత్పత్తులకు మద్దతు ధర హామీనిచ్చే చట్టపరమైన విధి విధానాల రూపకల్పనకు ఒక్క నిముషమైనా కేటాయించలేకపోవడం శోచనీయం. వ్యవసాయ సమస్యలను పరిష్కరించడానికి స్వామినాథన్ కమిటీ చేసిన సిఫార్సులను అమలు చేయాలని రైతులు కోరడం తప్పేమీ కాదు. ఈమధ్యనే స్వామినాథన్‌ను భారతరత్నగా కీర్తించిన మోడీ ప్రభుత్వం ఆ కమిటీ సిఫార్సుల పట్ల జాప్యం చేయడం అర్థరహితం.

సామాన్యుల పొట్టనిండితే ఎంత? నిండకపోతే ఎంత? భజనలు చేసుకుంటే మానసిక ప్రశాంతత వస్తుందంటూ మోడీ మందిరాలు ప్రారంభిస్తూ, ప్రవచనాలు వల్లిస్తూ, కాలయాపన చేస్తున్నారేతప్ప ప్రజల బాధలను ముఖ్యంగా అన్నదాతల ఆక్రందనలను చల్లార్చే తరుణోపాయాలను అన్వేషించడం లేదు. "చిత్తశుద్ధిలేని శివపూజలేలరా!" అన్నట్టు... సమస్యలు పరిష్కరించాలన్న ఆలోచనే లేకుండా చర్చలు జరిపే మొక్కుబడి కార్యక్రమంగా అది మారిపోతే ఫలితం శూన్యమే కదా!

రైతు, కార్మిక వ్యతిరేక చట్టాలను నిరసిస్తూ ఆనాడు రైతులు ఢిల్లీని ముట్టడించి, చరిత్ర సృష్టించారు. ఈ నల్ల చట్టాలను నాటి మహా నిరసనల తర్వాత మోడీ ప్రభుత్వం



ఉపసంహరించుకుంది. కనీస మద్దతుధర గ్యారంటీ వంటి అంశాలపై ఇచ్చిన హామీలను నెరవేర్చడంలో ఎన్డీఏ సర్కార్ వైఫల్యమే తాజాగా రైతులు 2.0 పేరుతో మరోసారి రాజధానిని ముట్టడించడానికి కారణభూతమైంది. హర్యానా, పంజాబ్ మధ్య శంభు సరిహద్దులో రైతులను చెదరగొట్టడానికి పోలీసులు బాష్ప వాయువు, రబ్బర్ బుల్లెట్లను ప్రయోగించి ఉద్రిక్త పరిస్థితులు కల్పించడమే కాదు. డ్రోన్ల ద్వారా టియర్ గ్యాస్‌లను వాడటం ఎంత దారుణం? ఘాజీపూర్, టిక్రీ సరిహద్దుల్లో బారికేడ్లు ఏర్పాటు చేసి, బ్రిటిష్ వారిని తలదన్నేలా మోడీ చేపట్టిన అణచివేత చర్యలు, భయానక దృశ్యాలు ఇంకా కళ్లముందు కదులుతూనే ఉన్నాయి. ఇప్పుడు అదే వ్యవహారం మళ్లీ పునరావృతం అవుతుంది.

రైతులు కోరింది ఆర్థిక భద్రత మాత్రమే. ఉద్యోగులకు పింఛనున్నట్లు రైతుకుండద్దా? అనేది వారి ప్రశ్న. అందుకే అరవై ఏండ్లు నిండిన రైతులకు నెలకు రూ.పదివేల పెన్షన్ ఇవ్వాలని చేస్తున్న డిమాండ్ సహేతుకమే. మహాత్మాగాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ చట్టం కింద వ్యవసాయ పనుల కోసం స్థిరమైన రోజువారీ వేతనాలు కోరడం అన్యాయమా? ప్రతిపాదిత వేతనం ఏడాదికి రెండువందల రోజుల పని హామీతో రోజుకు రూ.700 అడగడం తప్పా? అదానీకి ఆస్తుల అప్పగింతలో, ఆలయాల నిర్మాణంలో అద్భుతమైన 'ఫ్రేమ్‌వర్క్' చేసిన ప్రభుత్వం... వ్యవసాయ ఉత్పత్తులకు మద్దతు ధర హామీనిచ్చే చట్టపరమైన విధివిధానాల రూపకల్పనకు ఒక్క నిముషమైనా కేటాయించలేకపోవడం శోచనీయం. వ్యవసాయ సమస్యలను పరిష్కరించడానికి స్వామినాథన్ కమిటీ చేసిన సిఫార్సులను అమలు చేయాలని రైతులు కోరడం తప్పేమీ కాదు. ఈ మధ్యనే స్వామినాథన్‌ను భారతరత్నగా కీర్తించిన మోడీ ప్రభుత్వం ఆ కమిటీ సిఫార్సుల పట్ల జాప్యం చేయడం అర్థరహితం. రైతులు తమ ఆదాయాన్ని రెట్టింపు చేస్తామన్న హామీని ప్రభుత్వం నిలబెట్టుకోవాలి. గత కొన్నేండ్లు సాగు ఖర్చులు పెరిగాయి. వ్యవసాయం నష్టదాయక ప్రక్రియగా మారిపోయింది. రైతులు తమ మొత్తం ఉత్పత్తి వ్యయంపై కనీసం 50 శాతం లాభం పొందేలా చూడాల్సిన అవసరం ఉంది.

ఆంక్షల సంకెళ్లను ఛేదించుకుని ఆసేతు హిమాచలం ఒకటిగా కదం తొక్కడం బంద్ విజయానికి సంకేతం. వ్యవ సాయరంగ పరిరక్షణ కోసం ప్రారంభమైన ఈ ఉద్యమం "సమస్త ప్రభుత్వరంగాన్నీ కాపాడుకోవాలంటే మోడీ గద్దె దిగాలి" అనే దిశగా రూపుదిద్దుకోవడమే కాదు, కార్మిక, కర్షక మైత్రిని పటిష్టమొనర్చింది. ఈ బంద్ నయా ఉదారవాద విధానాలను ఎండగట్టడమే కాదు, భావి కార్యాచరణకు దారులు వేసింది. ఒక్క మాటలో చెప్పాలంటే ప్రజాపక్షం వహించే శక్తులకూ, ప్రత్యామ్నాయ రాజకీయాలకూ దిశానిర్దేశం చేసింది.



అంతా అభివృద్ధేనా! అలజడులు లేవా?

ఇటీవలకాలంలో కేంద్ర ప్రభుత్వం మన దేశం అన్ని రంగాల్లో అభివృద్ధి సాధించిందని, త్వరలో ప్రపంచంలోనే మూడో ఆర్థిక వ్యవస్థగా రూపాంతరం చెందుతుందని చెబుతూ మూడోసారి అధికారం చేపట్టాలనే ఆలోచనతో ప్రణాళికలు రచిస్తోంది. తాజాగా ఢిల్లీలో జరిగిన బీజేపీ జాతీయ సమావేశాల్లో ప్రధాని ఏకంగా 25 కోట్లమంది ప్రజలను పేదరికం నుంచి బయట పడేశామని తెలిపారు. ఇది వాస్తవమేనా..!? అయితే ఉచిత, సంక్షేమ పథకాలు ఎందుకు పెంచుతున్నారో ఏలుతున్న వారే చెప్పాలి.

రైతుల ఉద్యమంతో దేశ రాజధాని దద్దరిల్లుతోంది. మరోవైపు ఉద్యోగ, కార్మికులు నిరసనలు. నిరుద్యోగం, ద్రవ్యోల్బణం, అధిక ధరలు, హద్దు అదుపు లేకుండా పెరుగుతున్నాయి. ఉపాధి లేక అనేక మంది విదేశీ బాట పడుతున్నారు. యువత, విద్యార్థులు, పారిశ్రామిక వేత్తలు వలసలు వెళుతున్నారు. దేశంలో కుల, మత, జాతి, లింగ వివక్షతలు పెరుగుతున్నాయి. దానికి తాజా ఉదాహరణ గత పది నెలలుగా మణిపూర్‌లో జరుగుతున్న అల్లర్లు. బడ్జెట్‌లో ఉత్తరాది రాష్ట్రాల కంటే దక్షిణాది రాష్ట్రాలకు అన్యాయం జరుగుతుందని అనేక మంది గళమెత్తుతున్నారు. కానీ దేశంలో ఒక మతాన్నే భుజాన్ని వేసుకుని వెళుతున్న పరిస్థితి. తినే తిండి, కట్టుకునే దుస్తుల మీద ఆంక్షలు. రాజ్యాంగ స్ఫూర్తికి విరుద్ధంగా పాలన చేస్తున్నారని తరచూ న్యాయస్థానాల్లో వాజ్యయాలు... మహిళలు బాలికలపై అఘాయిత్యాలు రోజురోజుకీ పెచ్చరిల్లిపోతున్నాయి. ఇక కేంద్ర ప్రభుత్వంచే నియమించబడిన గవర్నర్లల్లో చాలా మంది బీజేపీయేతర రాష్ట్రాల్లో ఆయా రాష్ట్రాలను ఇబ్బంది పెడుతున్నారు... తాజాగా కేరళ, ఢిల్లీ, తమిళనాడు రాష్ట్రాలు నిరసనలు. ఇక వివిధ విశ్వవిద్యాలయాల్లో గవర్నర్లు ఛాన్సలర్‌గా విచిత్ర ధోరణులు పురికొల్పడంతో విద్యార్థులు నిరసనలు చేస్తున్నారు. దేశ సంపద కొందరి చేతుల్లో పెట్టే విధానాలు, కార్పొరేట్ వ్యక్తులకు బడా పారిశ్రామికవేత్తలకు పెద్దపీట వేయడంపై ప్రజలు గరంగానే ఉంటున్నారు. ఇంకా పేదలకు విద్యా వైద్య సేవలు అందని ద్రాక్షగానే ఉన్నాయి. సెన్సెక్స్, నిఫ్టీ సూచీలు రికార్డు స్థాయిలో రాణించడం దేశం అభివృద్ధి చెందుతున్నది డంకా బాజయిస్తున్నారు. వాస్తవానికి ప్రజల తమ కనీస అవసరాలు తీర్చుకోవడానికి కనీస వేతనాలు అందటం లేదు. పోషకాహార లోపంతో బాధపడుతున్నవారి సంఖ్య మరింత పెరిగింది. నైపుణ్యాలు లేమితో యువత బాధపడుతున్న మాట వాస్తవం. రైతులు, విద్యార్థులు ఆత్మహత్యలు పెరిగిపోతున్నాయి. వ్యవసాయ, పారిశ్రామిక రంగాలు అనుకున్నంత స్థాయిలో రాణించడం లేదు. కనీస మద్దతు ధర చట్ట రూపం ధరించలేదు. కౌలు రైతులకు భరోసా లేదు.

దేశీయ అంతర్జాతీయ స్థాయిలో వివిధ సంస్థలు మనదేశానికి ఇస్తున్న అనేక అంశాల్లో ర్యాంకులు దాదాపు అధ్వానంగా ఉంటున్నాయి. అయినప్పటికీ దేశం అభివృద్ధి చెందుతున్నది అని చెబుతూ, విగ్రహాలు నెలకొల్పుతూ.. ఇదే అభివృద్ధి అని నమ్మిస్తూ దేశ భవిష్యత్తును ప్రశ్నార్థకంగా చేస్తున్నారు. ఇకనైనా పౌర సమాజము వాస్తవాలు గ్రహించాలి. త్వరలో జరగబోయే ఎన్నికల్లో అప్రమత్తంగా ఉండాలి. విద్యా, వైద్య రంగానికి, యువతకు ఉద్యోగావకాశాలు కల్పించే ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసేందుకు అందరూ కృషి చేయాలి. కార్మిక, కర్షక లోకం మేలు కోరే పార్టీలకు అండదండలు అందించాలి. అంకెల గారడీ చూసి మోసపోరాదు. కార్పోరేటీకరణ, కాషాయీకరణ వ్యాపారీకరణకు వ్యతిరేకంగా నిలబడాలి. డా. బీఆర్ అంబేద్కర్ రాసిన రాజ్యాంగ ఆశయాల స్ఫూర్తితో పనిచేసే పార్టీలను, నాయకులను రాబోయే ఎన్నికల్లో గద్దెనెక్కించడానికి ప్రయత్నాలు ముమ్మరం చేయాలి. రాబోయే ఐదేండ్లు కీలకమంటూ ప్రస్తుతం పాలిస్తున్న పాలకులు తరచూ ప్రతీ సందర్భంలోనూ మాట్లాడుతూ, మరోసారి అవకాశం ఇవ్వండి అంటూ అభ్యర్థిస్తున్నారు. ఇక్కడే ప్రజలు, ఓటర్లు జాగురతతో మెలగాలి. అందుకే కాళోజీ నారాయణరావు ఓటు వేసే ముందు "అభ్యర్థి ఏ పార్టీవాడని కాదు, ఏ పాటివాడో చూడు.ఎన్నికంటే వెలగబెట్టడం కాదు. ఇప్పటివరకూ ఏంచేసాడో చూడు. పెట్టు కునే టోపీ కాదు, మనకు పెట్టిన టోపీ చూడు" అన్నారు. నిజమేకదా..!? వాస్తవాన్ని గుర్తించి ఓటు ద్వారా భవిష్యత్తును తీర్చిదిద్దుకోవాలి.

- ఐ.పి.రావు, 6305682733

ఆటవిక దశ వైపుగా పతనం



ప్రభాత్ పట్నాయక్

రోజా లక్సెంబర్గ్ 1915లో జైలు నుండి 'ది జునియస్ పాంఫ్లెట్' అన్న రచన చేశారు. అందులో మానవాళి ముందు ఎంచుకోడానికి రెండే రెండు దారులున్నాయని, ఒకటి సోషలిజం వైపునకు, రెండవది ఆటవిక దశ వైపునకు తీసుకుపోతుందని అన్నారు. దీనిని ఉదారవాద బూర్జువాలు అంగీకరించరు. ఆటవిక దశ రెండు ప్రపంచ యుద్ధాలలో వ్యక్తమైందని, ఆ రెండు యుద్ధాలకు, పెట్టుబడిదారీ విధానానికి సంబంధంలేదని వారంటారు. ఆ కాలంలో బూర్జువా ఉదారవాదమే బలంగా ముందు కొచ్చి ఆ కాలపు ఆటవికతను ఎదిరించి పోరాడిందని అంటారు. మానవ విలువలను అంతకు మునుపెన్నడూ చేరుకోనంత అత్యున్నత విలువలకు చేర్చింది పెట్టుబడిదారీ విధానమేనని వారు బలంగా చెప్తారు. దానికి యుద్ధానంతర కాలపు పరిణామాలే ఉదాహరణలు అని అంటారు.

పెట్టుబడిదారీ విధానంలో మానవత్వ విలువలు ముందుండడం అని చెప్పడం అంటే, అది మన ముందు దర్శనమిచ్చే సామ్రాజ్యవాదం అన్నదానిని గుర్తించకపోవడమే. భారతదేశంలో బ్రిటిష్ పాలనలో రుద్దిన కరువుల గురించి అందరికీ తెలిసినదే. బ్రిటిష్ వలస పాలన 1770లో బెంగాల్‌లో తలెత్తిన కరువుతో మొదలైంది. అందులో కోటి మంది మరణించారు. ఆనాటికి బెంగాల్ ప్రావిన్స్‌లో ఉన్న మొత్తం జనాభా మూడు కోట్లు. వారిలో మూడవ వంతు మరణించారు. భూములపై బ్రిటిష్ వారు వసూలు చేసిన పన్నుల భారం అంత ఎక్కువగా ఉండింది. ఈ బ్రిటిష్ పాలన ముగుస్తుందనగా 1943లో మళ్ళీ కరువు వచ్చింది. ఈ కరువుకు కారణం యుద్ధ ఖర్చుల నిమిత్తం బ్రిటిష్ ప్రభుత్వం మనమీద మోపిన అదనపు భారాలు. ఈ కరువులో ఇంకో 30 లక్షల మంది మరణించారు. ప్రస్తుతం నమీబియాగా పిలువబడుతున్న ఆఫ్రికన్ ప్రాంతంలో ఆనాటి జర్మన్ల పాలన సాగింది. పెద్దసంఖ్యలో స్థానిక గిరిజన తెగల ప్రజలను నిర్బంధించి అంతం చేయడానికి అక్కడ డెత్ క్యాంప్‌లు నిర్మించారు. ఆ నమూనాయే తర్వాత 1930 దశకంలో హిట్లర్‌కు కాన్సెంట్రేషన్ క్యాంప్‌లు నిర్మించడానికి ప్రేరణ అయింది. కాంగోలో బెల్జియన్ ప్రభుత్వం లియోపాల్డ్ నేతృత్వంలో మానవులను ముక్కలు ముక్కలుగా నరికి చంపిన క్రూరాతి క్రూరమైన ఉదంతాలు ప్రపంచానికంతటికీ తెలిసినవే. యూరోపియన్ దేశాల నుండి ఉష్ణ మండల దేశాలకు వలసలు వచ్చినవారు అక్కడ ఉండే స్థానిక ప్రజానీకాన్ని మూకుమ్మడిగా భారీ స్థాయిలో నిర్మూలించడం, తక్కినవారిని కొద్దిపాటి భూభాగాలకు పరిమితం చేయడం, వారి భూములను, నివాసాలను స్వాధీనం చేసుకోవడం కూడా అందరికీ తెలుసు. ఈ మాదిరి క్రూర సంఘటనలు ఇంకా చాలా చెప్పు కోవచ్చు. ఇక్కడ ముఖ్యమైనది ఏమిటంటే, ఆ క్రూరత్వానికి ప్రేరణ కేవలం సంపదను చేజిక్కించుకోవాలన్న ఆకాంక్ష మాత్రమే. ఇది పెట్టుబడిదారీ విధానపు ముఖ్య స్వభావం.

యుద్ధాలు, ఆక్రమణలు, కొల్లగొట్టడాలు పెట్టుబడిదారీ విధానం రాకముందు నుంచీ ఉన్నవే కదా, కాబట్టి వాటిని పెట్టుబడిదారీ విధానంతో ముడిపెట్టడం ఎందుకు? అని కొందరు వాదిస్తారు. అంతకు మునుపు జరిగిన కొల్లగొట్టడాలలో, దాడులలో, బాధితుల వద్ద ఇంకా ఎంతో కొంత మిగిల్చారు. లేదా, ఆ బాధితులు మళ్లీ కోలుకునేందుకు అవకాశాలు ఉండేవి (అలా కోలుకున్న తర్వాత మళ్ళీ దాడులు జరిగేవి). కాని పెట్టుబడిదారీ విధానంలో దోపిడీకి గురైనవారి నుండి సమస్తమూ శాశ్వతంగా లాక్కున్నారు.

రెండు ప్రపంచ యుద్ధాల తర్వాత కాలంలో పెట్టుబడిదారీ విధానం తానెంతో మానవత్వం కలిగిన వ్యవస్థగా చూపించుకొనేందుకు ప్రయత్నించింది. ఆటవికతను ఎదిరించి పోరాడేది తానేనని చెప్పుకోడానికి పూనుకుంది. తమ హాలీవుడ్ చిత్రాల ద్వారా రెండో ప్రపంచ యుద్ధం పశ్చిమ దేశాల ప్రజాస్వామ్యానికి, ఫాసిజానికి మధ్య జరిగినట్టు చిత్రించింది. ఫాసిజాన్ని ఓడించడంలో, ఆ యుద్ధాన్ని ముగించడంలో సోవియట్ యూనియన్ నిర్వహించిన కీలకపాత్రను తక్కువచేసి చూపింది. యుద్ధం ముగిసిన తొలి సంవత్సరాలలో సోవియట్ యూనియన్ పట్ల ప్రపంచవ్యాప్తంగా వెల్లువెత్తిన సంఘీభావం, సానుభూతి క్రమంగా కరిగిపోయేలా ఈ ప్రచారం చేసింది. ప్రజలు అంతకు ముందెన్నడూ చూడని గొప్ప మానవత్వ ప్రపంచంలో జీవి స్తున్నట్టు భ్రమలు కల్పించింది. రోజా లక్సెంబర్గ్ వ్యాఖ్య ఇప్పుడు ప్రపంచానికి ఏ మాత్రమూ వర్తించదని నిరూపించే ప్రయత్నం చేసింది. ఆ తర్వాత కాలంలో జరిగిన వియత్నాం యుద్ధం గాని, సిఐఎ ద్వారా ప్రపంచంలోని వివిధ దేశాలలో ప్రభుత్వాలను కూలదోయడం, నియంతలను గద్దెనెక్కించడం వంటి కుట్రలు గాని ప్రజానీకం విస్మరించేలా ప్రచారం నిర్వహించింది. వాటన్నిం టినీ ఉగ్రవాదుల కార్యకలాపాలుగా కొట్టిపారేసింది.

అయితే ఇప్పుడు పెట్టుబడిదారీ విధానం మానవీయమైనదన్న భ్రమ తొలగిపోయింది. పెట్టుబడిదారీ వ్యవస్థ క్రూరత్వం, ఆటవిక స్వభావం మునుపెన్నడూ లేనంతగా బయటపడుతోంది. గుండెల విసిపోయేలాంటి తన క్రూరత్వం పాలస్తీనా ప్రజలపై సాగుతున్న మారణహోమంలో మనకు కనిపిస్తోంది. ఇప్పటికి సుమారు 28వేల మంది ప్రజలు హతులయ్యారు. వారిలో 70 శాతం మహిళలు, చిన్న పిల్లలు. లక్ష మందికి పైగా ప్రజలు కనిపించడం లేదు. వారిలో చాలామంది మరణించి వుంటారని భావిస్తున్నారు. అంటే ఈ మారణహోమంలో మృతుల సంఖ్య 28వేలకన్నా చాలా ఎక్కువే. చాలామందిని బాంబులు కురిపించి ఇండ్లు వదిలి పోయేలా చేశారు. బాధితులకు ఐరాస ద్వారా చేపట్టిన సహాయక చర్యలను పెట్టుబడిదారీ ప్రభుత్వాలు అడ్డుకున్నాయి. ఇప్పుడు పశ్చిమ ఆసియాలో సాగుతున్నది 21వ శతాబ్దంలోకెల్లా అత్యంత దారుణమైన దమనకాండ అని ఐరాసకు చెందిన ఆర్థిక సామాజిక కమిషన్ పేర్కొంది. ఇజ్రాయిల్‌లోని జియోనిస్టుల ద్వారా అత్యంత అమానవీయమైన మానవ హననం ఇప్పుడు పశ్చిమ ఆసియాలో సాగుతోంది. దానికి పెట్టుబడిదారీ ప్రభుత్వాలు ఊతం ఇస్తున్నాయి.

ఇజ్రాయిల్ ప్రభుత్వ దురహంకారం ఎంత ముదిరిపోయిందంటే అది తమపై అంతర్జాతీయ కోర్టులో ఫిర్యాదు చేసిన దక్షిణాఫ్రికా విదేశాంగ మంత్రిని, ఆమె కుటుంబ సభ్యులను "తీవ్ర పరిణామాలను ఎదుర్కోవలసి వస్తుందంటూ" బహిరంగంగా హెచ్చరించింది. అంతర్జాతీయ కోర్టు దక్షిణాఫ్రికా ప్రభుత్వం దాఖలు చేసిన పిటిషన్ వాదనలు సహేతుకమని తీర్పునిచ్చింది. ఎటువంటి జాతి నిర్మూలనకూ పాల్పడరాదంటూ ఇజ్రాయిల్‌ను ఆ కోర్టు ఆదేశించింది. గాజాలో సాగుతున్న యుద్ధాన్ని వెంటనే నిలుపు చేయాలన్న ఒక్కమాట తప్ప తక్కినదంతా చెప్పింది. ఇంత జరిగాక కూడా పెట్టుబడిదారీ దేశాల ప్రభుత్వాలు ఇజ్రాయిల్‌నే బలపరుస్తున్నాయి. అంతర్జాతీయ కోర్టుతీర్పు అర్థం లేనిదంటూ అమెరికా కొట్టిపారేసింది. ఇజ్రాయిల్ జాతి నిర్మూలనకు పాల్పడుతోందని ఆరోపణ చేయడం అంటే నైతికంగా హద్దులు దాటి వ్యవహరించడమేనని ఫ్రాన్స్, జర్మనీ వాదిస్తున్నాయి.

ఇక్కడ ప్రత్యేకంగా చెప్పవలసినది ఒకటుంది. 1915లో ఫాసిస్టు ప్రమాదం గురించి రోజా లక్సెంబర్గ్ హెచ్చరించి నప్పుడు ఏవిధంగా సోషల్ డెమోక్రాట్లు పట్టించుకోకుండా తమ దేశాల పెట్టుబడిదారీ ప్రభుత్వాలకు సహకరించాయో, ఇప్పుడూ అదే చేస్తున్నారు. ఒకపక్క ఆ పెట్టుబడిదారీ దేశాలతో సహా ప్రపంచవ్యాప్తంగా సామాన్య ప్రజానీకం రోడ్లమీదకు వచ్చి ఇజ్రా యిల్ దురాగతాలను ఖండిస్తున్నాయి. కాని ఆ పెట్టుబడిదారీ దేశాల్లో వివిధ రాజకీయ పార్టీలు-అటు పచ్చి మితవాద పార్టీల నుండి ఇటు సోషల్ డెమోక్రాట్ల వరకూ, గ్రీన్స్ పార్టీతో సహా, సోషల్ డెమోక్రాట్లలోని వామపక్షవాద పార్టీలతో సహ (ఉదా: జర్మనీలోని డై లింక్ పార్టీ) సామ్రాజ్యవాదం వెనుక బారులు తీరాయి. ఇజ్రాయిల్‌ని, దాని సెట్లర్ వలసవాదాన్ని సమర్థిస్తున్నాయి.

ప్రపంచ ప్రజానీకమంతా ఈ ఆటవికతను అసహ్యించుకుంటున్నారు. ముఖ్యంగా మూడవ ప్రపంచ దేశాలలో మరీ ఎక్కువగా ఇజ్రాయిల్ ఆటవికతను ఖండిస్తున్నారు. అయినప్పటికీ, సామ్రాజ్యవాదం ఇంత బాహాటంగా అదే ఆటవికతను సమ ర్థించే ధైర్యాన్ని ఎలా ప్రదర్శిస్తోంది? అన్నది ఇక్కడ తక్షణం తలెత్తే ప్రశ్న. తన ఆటవిక స్వరూపాన్ని ఇంత అత్యవసరంగా వెల్లడి చేయవలసిన అగత్యం



ఏమొచ్చింది? ఇది రెండవది. మొదటి ప్రశ్నకు సమాధానం సోవియట్ యూనియన్ పతనంలో, దానితో బాటు సోషలిస్టు శక్తుల నుండి ఎదురయ్యే సవాలు ముగిసిపోవడంలో ఉంది. రెండవ ప్రపంచ యుద్ధం ముగిశాక, సోవియట్ యూనియన్ కొనసాగినంత కాలమూ సామ్రాజ్యవాదుల ఆటవికతను నిరోధించే శక్తిగా అది వ్యవహరించింది. తక్కిన దేశాల్లో కూడా సోషలిజం వచ్చేస్తుందేమోనన్న భయం సామ్రాజ్యవాదుల ఆటవికత బయటపడకుండా నిలుపు చేసింది. అంటే పెట్టుబడి దారీ వ్యవస్థ లక్షణమైన ఆటవికతను అడ్డుకున్నది సోషలిజమే. రోజా లక్సెంబర్గ్ ఆనాడు చెప్పినది సత్యం అన్నది దీనిని బట్టే రుజువు అయింది. ఒకసారి ఆ సోషలిజం అనేది లేకుండా పోయాక ఇప్పుడు పెట్టుబడిదారీ శక్తులకు అడ్డు లేకుండా పోయింది.

ఇక రెండవ ప్రశ్నకు సమాధానం ఇది: గతంలో సామ్రాజ్యవాదం ఆధిపత్యం వలస విధానం అంతం కావడంతో అస్థి రతకు లోనైంది. వలసల స్వాతంత్ర్యాన్ని అంగీకరించవలసి వచ్చింది. ఆ దేశాల్లో ప్రభుత్వాల ప్రత్యక్ష జోక్యంతో ఆర్థిక వ్యవస్థలు కొంతమేరకైనా సామ్రాజ్యవాద ఉచ్చు నుండి బయట పడగలిగాయి. ఆ తర్వాత నయా ఉదారవాద వ్యవస్థను ప్రపంచ వ్యాప్తంగా తిరిగి నెలకొల్పడం ద్వారా సామ్రాజ్యవాదం మళ్లీ ప్రపంచం మీద తన ఆధిపత్యాన్ని బలోపేతం చేసుకోగలిగింది. అయితే గతంలో వలస విధానం నాటి పరిస్థితికి, ప్రస్తుత నయా ఉదారవాద వ్యవస్థ కాలానికి ఒక కీలకమైన తేడా ఉంది. గతంలో సామ్రాజ్యవాద దేశాల నడుమ పరస్పర వైరుధ్యాలు ఉండేవి. ఇప్పుడు ఆ వైరుధ్యాలు మూగబోయాయి. గతంలో ఎన్నడూ లేనంత ఐక్యంగా ఇప్పుడు సామ్రాజ్యవాద దేశాలు వ్యవహరిస్తున్నాయి. దీనికి కారణం ఆ దేశాలను అంతర్జాతీయ ద్రవ్య పెట్టుబడి నడిపిస్తోంది. దానికి ఈ ప్రపంచం ముక్కలు కావడం ఇష్టం లేదు. అందుచేత ప్రపంచ పెట్టుబడి అంతా ఏకమైంది. అది ప్రపం చం మొత్తం మీద ఉన్న శ్రామిక ప్రజానీకాన్ని-అభివృద్ధి చెందిన పెట్టుబడిదారీ దేశాల కార్మికులనేగాక మూడవ ప్రపంచ దేశాలలోని కార్మికులను, రైతాంగాన్ని కూడా-తన దోపిడీకి బలి చేస్తోంది.

ఈ విధంగా జరుగుతున్న దోపిడీ కారణంగానే ఇప్పుడు ఆ సామ్రాజ్యవాద పెత్తనం సంక్షోభంలో పడింది. తాను సాగిస్తున్న దోపిడీ కారణంగా శ్రామిక ప్రజల వినిమయశక్తి పడిపోయింది. దాని ఫలితంగా మార్కెట్‌లు పెరుగుదల లేకుండా నిలిచిపోయాయి. ఇప్పుడున్న ఉత్పత్తి కూడా చెల్లుబాటు అవని పరిస్థితులు వస్తున్నాయి. ఈ సమస్యకు నయా ఉదార వాద చట్రం పరిధిలో పరిష్కారం లేదు. ప్రభుత్వాలు చురుకుగా మార్కెట్‌లో జోక్యం చేసుకుంటేనే పరిష్కారం దొరుకుతుంది. అవిధమైన జోక్యాన్ని నయా ఉదారవాదం సహించదు. ఈ విధంగా మార్కెట్‌లు పెరుగుదల లేకుండా పోయి ఉత్పత్తిలో చెల్లు బాటు కాకుండా పోతున్న కారణంగా ఉన్న ఉద్యోగాలు పోతున్నాయి. నిరుద్యోగం పెరుగుతోంది. అది మరింతగా మార్కెట్ ముడుచుకుపోడానికే దారి తీస్తుంది. నయా ఉదారవాద వ్యవస్థ మనుగడకు ఉన్న ముప్పు మరింత తీవ్రతరమౌతోంది.


అయితే, ఈ విధంగా జరుగుతున్న దోపిడీ కారణంగానే ఇప్పుడు ఆ సామ్రాజ్యవాద పెత్తనం సంక్షోభంలో పడింది. తాను సాగిస్తున్న దోపిడీ కారణంగా శ్రామిక ప్రజల వినిమయశక్తి పడిపోయింది. దాని ఫలితంగా మార్కెట్‌లు పెరుగుదల లేకుండా నిలిచిపోయాయి. ఇప్పుడున్న ఉత్పత్తి కూడా చెల్లుబాటు అవని పరిస్థితులు వస్తున్నాయి. ఈ సమస్యకు నయాఉదారవాద చట్రం పరిధిలో పరిష్కారంలేదు. ప్రభుత్వాలు చురుకుగా మార్కెట్‌లో జోక్యం చేసుకుం టేనే పరిష్కారం దొరుకుతుంది. ఆవిధమైన జోక్యాన్ని నయా ఉదారవాదం సహించదు. ఈ విధంగా మార్కెట్‌లు పెరుగుదల లేకుండా పోయి ఉత్పత్తిలో చెల్లుబాటు కాకుండా పోతున్న కారణంగా ఉన్న ఉద్యోగాలు పోతున్నాయి. నిరుద్యోగం పెరుగుతోంది. అది మరింతగా మార్కెట్ ముడుచుకుపోడానికే దారితీస్తుంది. నయా ఉదారవాద వ్యవస్థ మనుగడకు ఉన్న ముప్పు మరింత తీవ్రతరమౌతోంది.

ఈ సంక్షోభమే ఫాసిస్టు ప్రభుత్వాల ఏర్పాటుకు దోహదం చేసింది. అంతేగాక పెట్టుబడిదారీ ప్రభుత్వాలు-అవి ఫాసిస్టు స్వభావం కలిగినవైనా, వాటికి ఫాసిస్టు స్వభావం లేకపోయినా, అన్నీ ఉమ్మడిగా శ్రామిక ప్రజలను అణచివేస్తున్నాయి. ఇతర దేశాల్లోని అణచివేతలను సమర్థిస్తున్నాయి. ఈ అణచివేతకు ఎటువంటి నీతి, నియమం లేవు. ఆటవికత తన విశ్వ రూపాన్ని ప్రదర్శిస్తోంది. ఆ ఆటవికత ఎక్కడ ఏ విధంగా వ్యక్తమైనా, దానిని పెట్టుబడిదారీ శక్తులన్నీ కట్టగట్టుకుని బలపరుస్తున్నాయి.

(స్వేచ్ఛానుసరణ)

పెట్టుబడిదారీ విధానం మానవీయమైనదన్న భ్రమ తొలగిపోయింది. పెట్టుబడిదారీ వ్యవస్థ క్రూరత్వం, ఆటవిక స్వభావం మునుపెన్నడూ లేనంతగా బయటపడుతోంది. గుండెలవిసిపోయేలాంటి తన క్రూరత్వం పాలస్తీనా ప్రజలపై సాగుతున్న మారణహోమంలో మనకు కనిపిస్తోంది. ఇప్పటికి సుమారు 28వేల మంది ప్రజలు హతులయ్యారు. వారిలో 70 శాతం మహిళలు, చిన్న పిల్లలు. లక్ష మందికి పైగా ప్రజలు కనిపించడం లేదు. వారిలో చాలామంది మరణించి వుంటారని భావిస్తున్నారు. అంటే ఈ మారణహోమంలో మృతుల సంఖ్య 28వేలకన్నా చాలా ఎక్కువే. చాలామందిని బాంబులు కురిపించి ఇండ్లు వదిలి పోయేలా చేశారు. బాధితులకు ఐరాస ద్వారా చేపట్టిన సహాయక చర్యలను పెట్టుబడిదారీ ప్రభుత్వాలు అడ్డుకున్నాయి. ఇప్పుడు పశ్చిమ ఆసియాలో సాగుతున్నది 21వ శతాబ్దంలోకెల్లా అత్యంత దారుణమైన దమనకాండ అని ఐరాసకు చెందిన ఆర్థిక సామాజిక కమిషన్ పేర్కొంది.

ఆరు గ్యారంటీల అమలెప్పుడు?



సారంపల్లి మల్లారెడ్డి
9490098666

2024 ఫిబ్రవరి 10వ తేదీన కాంగ్రెస్ ప్రభుత్వం నూతనంగా ఓటాన్ అకౌంటు బడ్జెట్‌ను ప్రవేశపెట్టింది. 2023-24 అసలు బడ్జెట్ రూ.2,89,672.65 కోట్లు. కాగా 2024-25 బడ్జెట్ 2,74,186.71 కోట్లకు తగ్గించి ప్రస్తుత ప్రభుత్వ చూపడం జరిగింది. అనగా రూ.15,485.94 కోట్లు తగ్గింది. బడ్జెట్ తగ్గింపు వలన ఆరు గ్యారెంటీలు, 420 మ్యానిఫెస్టో హామీలు ఎలా అమలు చేస్తారని బీఆర్ఎస్ ప్రశ్నిస్తోంది. గత బడ్జెట్‌లో కేటా యింపులు ఎక్కువ చూపడం, తక్కువ వ్యయం చేయడం ఆనవాయితీగా వచ్చింది. ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం వాస్తవాదాయాలను చూపడంతో గత బడ్జెట్‌పై సుమారు రూ.15 వేల కోట్లు తగ్గింది. అయినప్పటికీ ప్రభుత్వం ప్రకటించిన అన్ని పథకాలకు నిధులు కేటాయింపు చూపారు. ఆరు గ్యారెంటీలకు రూ.53,196 కేటాయించారు.

రైతుబంధు పథకాన్ని ఎకరాకు రెండు పంటలకు రూ.15వేలకు పెంచుతూ ప్రకటించారు. కానీ, పాస్ పుస్తకాలు లేకపోవడం వల్ల అర్హులైన వారికి రైతుబంధు అందడం లేదు. అర్హులతోపాటు, కౌలుదారులను గుర్తించి వారందరికీ రైతుబంధు సహాయం చేయాలి. సాగుచేస్తున్న భూములకు రైతుబంధు అందేటట్టు చూడాలి. ఇందుకు రెవెన్యూ రికార్డులను సరిచేయడంతోపాటు ధరణిలో కౌలుదారులను గుర్తించే విధంగా చట్టమార్పిడీ చేయాలి. పంటల బీమా ప్రీమియం ప్రభుత్వమే చెల్లించి అమలు చేయాలి. రైతు బీమాను 18-59 సంవత్సరాల నుండి 18-65 సంవత్సరాలకు పెంచాలి. 65 సంవత్సరాలు దాటిన వారికి పెన్షన్ వర్తింపజేయాలి. కాంగ్రెస్ మ్యానిఫెస్టోలో ప్రకటించిన 9 పంటలకు మద్దతు అమలు చేయాలి. గతంలో వున్న 6 పంటల మద్దతు ధరలకు మించి వరి రూ.500, మొక్కజొన్న రూ.330, కందులు రూ.400, సోయా రూ.450, పత్తి రూ.475, చెరుకు రూ.85, జొన్నలు రూ.308లు క్వింటాల్‌కు బోనస్ చెల్లించాలి. నాణ్యతా ప్రమాణాలు ప్రతి మార్కెట్‌లో టెక్నికల్ ఆఫీసర్లను నియమించాలి. పంటలకు ఇచ్చిన మద్దతు ధరలను అమలు చేయాలి. మిరప రూ.15వేలు, పసుపు రూ.12వేలు, ఎర్రజొన్న రూ.3500లకు తగ్గకుండా కొనుగోలు చేయాలి. గతంలో మార్కెట్లలో జరిగిన కుంభకోణాలపై విచారణ జరిపి నష్టపోయిన రైతులకు పరిహారం ఇప్పించాలి.

ప్రస్తుతం 100 యూనిట్లలోపు విద్యుత్తు మాఫీకి రాష్ట్రంలో రూ.1,381.2 కోట్లు సబ్సిడీ ఇస్తున్నాం. అంటే 74 లక్షల కనెక్షన్లకు 3,900 మిలియన్ యూనిట్లు ఖర్చు అవుతుంది. కాంగ్రెస్ ప్రభుత్వం ప్రకటించిన మరో వంద యూనిట్లు అనగా 200 యూనిట్లు వాడేవారు 30.1 లక్షల మంది వున్నారు. వీరు 5000 మి.యూనిట్లు వాడుతున్నారు. వీరికి రూ.1,958.96కోట్లు సబ్సిడీ కావాలి. 100 యూనిట్ల వాడకం సబ్సిడీ రూ.1381.02 కోట్లు, 100-200 యూనిట్ల వాడకం సబ్సిడీ రూ.1958.96 కోట్లు. అనగా మొత్తం 3,339.98 కోట్లు మాత్రమే వ్యయం అవుతుంది. 1.04 కోట్ల కుటుంబాలకు లబ్ధి చేకూరుతుంది. అందువల్ల ఇది భారం కాదు. గత దశాబ్ద కాలంగా ఏటా రూ.12వేల కోట్లు ప్రభుత్వం విద్యుత్ రంగానికి సబ్సిడీ ఇస్తుంది. అందులో డిస్కంలు దుబారా చేస్తున్నాయి. దానిని నిరోధించాలి.

మహిళలకు ఉచిత ప్రయాణం వల్ల ప్రభుత్వంపై నెలకు ప్రస్తుత గణాంకాల ప్రకారం రూ.300 కోట్లు రాష్ట్ర ప్రభుత్వం చెల్లిస్తున్నది. ఏడాదికి రూ.3600 కోట్లు చెల్లించాలి. దీనివల్ల కోట్ల మంది మహిళా ప్రయాణికులు లబ్ధి పొందుతున్నారు. ఆర్టీసీలో ఆక్యుపెన్సీ పెరిగింది. అంతేకాకుండా మహిళలు తమ అవసరాల కొరకు స్వతంత్రంగా మార్కెటింగ్‌కు వెళ్లడంతో పాటు, ఉపాధి సౌకర్యాలను మెరుగ్గా పొందడానికి అవకాశం ఏర్పడింది. ఉచిత ప్రయాణంతో మహిళల్లో చైతన్యం పెరుగుతుంది. రాష్ట్ర ప్రభుత్వం ఎప్పటికప్పుడు తన సబ్సిడీని చెల్లించడం వల్ల ఆర్టీసికి ఎలాంటి నష్టం వాటిల్లదు. ప్రయాణానికి అవసరమైన బస్సులను అదనంగా ఏర్పాటు చేయాలి. పల్లెవెలుగు, ఎక్స్‌ప్రెస్ బస్సులను అవసరమైనంత ఎక్కువ పెంచాలి.

ప్రస్తుతం 5 లక్షల పరిమితి వుండగా ఆరోగ్యశ్రీకి రూ.800 కోట్ల నుంచి రూ.1000 కోట్లు ప్రభుత్వం సబ్సిడీ యిస్తున్నది. దానిని రూ.10 లక్షలకు పెంపుదల చేయడంతో మరో వెయ్యి కోట్ల అదనపు భారం మాత్రమే పడుతుంది. కానీ లక్షల మంది పేదలు ఈ పథకం వల్ల లబ్ధి పొందుతారు. కానీ, పేదలకు నేటికీ వైద్యం అందుబాటులో లేదు. ప్రతీ హాస్పిటల్‌లో ఆరోగ్యమిత్రను ఏర్పాటు చేసి రోగులను ఆరోగ్యశ్రీ లభ్యమయ్యే ఆస్పత్రులకు పంపించాలి. ప్రస్తుతం ఆరోగ్యశ్రీ లేదని, కొన్ని జబ్బులకు ఆరోగ్యశ్రీ వర్తించదని చెప్పి పేదలకు వైద్య సేవలందించకుండా చేస్తున్నారు. ఏజెన్సీ ప్రాంతాలలోనే కాక, దళిత, గిరిజన వెనుకబడిన తరగతులకు చెందిన వారికి ఆరోగ్యశ్రీ అందుబాటులో లేదు. రేషన్‌కార్డు, ఆధార్‌కార్డు, ఓటర్‌కార్డు లేవనే సాకుతో వారికి ఆరోగ్యశ్రీని దూరం చేస్తున్నారు. అర్హులైన వారికి రేషన్‌కార్డులు లేవు. గ్రామీణ ప్రాంతాలలో అనారోగ్యానికి గురైన వారిని దవాఖానాలో చేర్చడానికి 108, 104 వాహనాలను తగిన సౌకర్యాలతో మరిన్ని అందుబాటులో పెట్టాలి. డయాలసిస్ కేంద్రాలను ప్రతి మండల కేంద్రంలోని పిహెచ్‌సిలలో పెట్టాలి. మొబైల్ వైద్య వాహనాలను అవసరమైన సిబ్బందితో ప్రతి మండలంలో ఏర్పాటు చేయాలి.

కాంగ్రెస్ ప్రభుత్వం ప్రతి నియోజకవర్గానికి 3500 ఇండ్లు నిర్మాణం చేపడతామని బడ్జెట్‌లో రూ.7740 కోట్లు కేటాయింపు చూపారు. స్థలం ఉన్న వారికి ఇంటి నిర్మాణానికి రూ.5 లక్షలు సబ్సిడీకి హామీనిచ్చారు. అలాగే ఉద్యమకారులకు 250చ.గ.స్థలాన్ని ఇస్తామని ప్రకటించారు. ఇప్పటికే ప్రజా పాలనలో ఈ అంశంపై అనేక దరఖాస్తులు వచ్చాయి. ఇండ్లు లేని వారిని గుర్తించడానికి గ్రామాలు, మురికి వాడలలో సర్వే నిర్వహించాలి. అర్హులను గుర్తించి ఏడాదిలో ఇండ్లు నిర్మాణం జరిగే విధంగా నిధులు విడుదల చేయాలి. గత ఇందిరమ్మ ఇండ్లు, బీఆర్ఎస్ ప్రభుత్వంలో డబుల్ బెడ్‌రూం ఇండ్లలో జరిగిన అవకతవకలపై విచారణ జరిపించాలి. నిర్మాణాలు పూర్తైన డబుల్ బెడ్‌రూం ఇండ్లను అర్హులకు పంపిణీ చేయాలి.

2024లో వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం "రూ.5 లక్షల విద్యా భరోసా కార్డు" ఇస్తామని ప్రకటించింది. ఈ కార్డు ద్వారా రానున్న ఐదేండ్లలో విద్యార్థులు ఆ డబ్బును తమ విద్యా అవసరాలకు వినియోగించుకోవచ్చు. అర్హులకు వెంటనే విద్యా కార్డులివ్వాలి. భవనాలు లేని పాఠశాలలకు నిధులు మంజూరు చేసి భవన నిర్మాణాలు, మౌలిక వసతులు చేపట్టాలి. గత ఫీజు రీ-యింబర్స్‌మెంట్ బకాయిలను చెల్లించాలి. రాష్ట్రంలో 30 లక్షల ఉద్యోగాలు ఖాళీలున్నట్లు నిరంతరం ప్రచారం జరుగుతున్నది. ఉద్యోగ పరీక్షలలో పేపర్ లీకేజీల వల్ల ఆశించిన వారికి ఉద్యోగాలు రాలేదు. టిఎస్‌పిఎస్సీని పునరుద్ధరించడం జరిగింది. రెండు లక్షల ఉద్యోగాలు కల్పిస్తామని, ఏడాదిలో నియామకాలు పూర్తి చేస్తామని ప్రకటించిన హామీని నిర్ణీత కాలంలో అమలు చేయాలి. గ్రూపు-1,2,3 ల ఉద్యోగాలను భర్తీ చేయడానికి తగు ఏర్పాటు చేయాలి. రాష్ట్రంలోని నిరుద్యోగ సమస్య పరిష్కారానికి ప్రత్యేక ప్రాధాన్యత యివ్వాలి. జాబ్ క్యాలెండర్‌ను ప్రకటించి నిర్దిష్ట కాలపరిమితిలో అమలు చేయాలి. ప్రతి జిల్లాకు స్కిల్ డెవలప్‌మెంట్ యూనివర్సిటీలు ఏర్పాటు చేస్తామన్న హామీని వెంటనే అమలు చేయాలి.



ప్రస్తుతం ఆరోగ్యశ్రీ లేదని, కొన్ని జబ్బులకు ఆరోగ్యశ్రీ వర్తించదని చెప్పి పేదలకు వైద్య సేవలందించకుండా చేస్తున్నారు. ఏజెన్సీ ప్రాంతాలలోనే కాక, దళిత, గిరిజన వెనుకబడిన తరగతులకు చెందిన వారికి ఆరోగ్యశ్రీ అందు బాటులో లేదు. రేషన్ కార్డు, ఆధార్ కార్డు, ఓటర్‌కార్డు లేవనే సాకుతో వారికి ఆరోగ్యశ్రీని దూరం చేస్తున్నారు. అర్హులైన వారికి రేషన్ కార్డులు లేవు. గ్రామీణ ప్రాంతాలలో అనారోగ్యానికి గురైనవారిని దవాఖానాలో చేర్చడానికి 108, 104 వాహనాలను తగిన సౌకర్యాలతో మరిన్ని అందుబాటులో పెట్టాలి. డయాలసిస్ కేంద్రాలను ప్రతి మండల కేంద్రంలోని పిహెచ్‌సిలలో పెట్టాలి. మొబైల్ వైద్య వాహనాలను అవసరమైన సిబ్బందితో ప్రతి మండలంలో ఏర్పాటు చేయాలి.

నిరుపేద కుటుంబాలకు ఏటా రూ.12వేలు రాష్ట్ర కాంగ్రెస్ ప్రభుత్వం ప్రకటించిన సబ్సిడీని వెంటనే అందించాలి. కాంగ్రెస్ రాష్ట్ర ప్రభుత్వం 50 రోజుల పనిదినాలను పెంచటంతోపాటు రోజుకు వంద రూపాయల కూలీ అనగా 350 రూపాయలు పెంచుతామని ప్రకటించింది. వాస్తవానికి 200 రోజుల పనిదినాలకు రోజుకు 600 రూపాయలు ఇవ్వాలని చాలా కాలంగా వ్యవసాయ కార్మికులు ఆందోళన చేస్తున్నారు. ఈ పథకాన్ని పట్టణాలకు కూడా వర్తింపజేయాలి. ఇంతకు ముందున్న జాబ్ కార్డులకు తోడుగా కొత్తగా పనిచేసే వారికి జాబ్ కార్డులు ఇవ్వాలి. పనిజరిగే స్థలాలలో టెంట్లు, తాగునీరు, పసిపిల్లలకు రక్షణ ఏర్పాట్లు, పనివద్దకు ప్రయాణ సౌకర్యాలు కల్పించాలి. పై సమస్యల పరిష్కారానికి సత్వరమే యంత్రాంగాన్ని ఏర్పాటు చేసి అమలు చేయాలి. గతంలో జరిగిన అవినీతి, కుంభకోణాలు, అక్రమాల పై విచారణ జరిపి బాధ్యులపై చర్యలు చేపట్టాలి.

ఆదర్శ వివాహాలను సామాజిక బాధ్యతతో ప్రోత్సహించాలి

- ఆ పెండ్లిండ్లు కులనిర్మూలనకు మార్గాలు : ఎస్వీకే కార్యదర్శి ఎస్ వినయ కుమార్



నవతెలంగాణ బ్యూరో-హైదరాబాద్

కుల మతాంతర వివాహాలు కుల నిర్మూలనకు బాటలు వేస్తాయనీ, ప్రభుత్వాలు, పౌర సమాజం సామాజిక బాధ్యతతో ఆదర్శ వివాహాలను ప్రోత్సహించాలని సుందరయ్య విజ్ఞాన కేంద్రం ట్రస్ట్ కార్యదర్శి ఎస్ వినయ కుమార్ అన్నారు. సోమవారం హైదరాబాద్‌లోని సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో కేవీపీఎస్, అభ్యుదయ ఆర్ట్స్ అకాడమీ ఆధ్వర్యంలో కవిత, వెంకటేష్‌ల ఆదర్శ వివాహాన్ని నిర్వహించారు. అభ్యుదయ ఆర్ట్స్ అకాడమీ అధ్యక్షులు డాక్టర్ ఎన్ సిద్ధోజీరావు అధ్యక్షత వహించగా కేవీపీఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి టీ స్కైలాబ్ బాబు ప్రమాణ పత్రాలు చదివించి, పూలదండలు మార్పించి వివాహ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా వినయ్ కుమార్ మాట్లాడుతూ మన దేశంలో కుల మతాంతర వివాహాలు పెద్ద సంఖ్యలో జరగాలన్నారు. రాజ్యాంగం నిర్దేశించిన కులనిర్మూలనలో కులాంతర వివాహాలు ఒక భాగమని చెప్పారు. తల్లిదండ్రులు తమ పిల్లల అభీష్టాలను గౌరవించాలని చెప్పారు. సాంప్రదాయాలు, ఆచారాల పేరుతో పిల్లల జీవితాలతో చెలగాటమాడొద్దని కోరారు. ఇదే సమయంలో క్షణికావేశాల ప్రేమల వల్ల జరిగే అనర్థాల కంటే ఒకరినొకరు అర్థం చేసుకుని జీవిత భాగస్వాములు కావటం శుభసూచకమని చెప్పారు. లతా రాజా ఫౌండేషన్ వ్యవస్థాపకులు ప్రముఖ అంబేద్కరిస్ట్ డాక్టర్ కేకే రాజా,పిఎస్ఎన్ మూర్తి, బొజ్జా బిక్షమయ్య, కె. సుజావతి ,ఎం జగ్గరాజు, భూపతి వెంకటేశ్వర్లు తెలంగాణ రైతు సంఘం, గిరిజన సంఘం, డివైఎఫ్ఐ రాష్ట్ర కార్యదర్శిలు టీ సాగర్, ఆర్ శ్రీరాం నాయక్ అనగంటి వెంకటేష్ ఎం డి జావీద్ పాల్గొన్నారు.

పత్తి కొనుగోళ్లను కొనసాగించాలి

సీసీఐకి మంత్రి తుమ్మల విజ్ఞప్తి

నవతెలంగాణ బ్యూరో-హైదరాబాద్

రాష్ట్రంలోని పత్తి కొనుగోళ్లను కొనసాగించాలని కాటన్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా చీఫ్ మేనేజింగ్ డైరెక్టర్‌కు వ్యవసాయ, మార్కెటింగ్, శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వర రావు విజ్ఞప్తి చేశారు. 2023లో రాష్ట్రంలో 44.92 లక్షల ఎకరాల్లో పత్తి సాగు చేయగా, 25.02 లక్షల మెట్రిక్ టన్నుల దిగుబడి రాగలదని అంచనా వేసినట్టు తెలిపారు. తదనుగుణంగా కాటన్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా రాష్ట్ర ప్రభుత్వం సహకారంతో, 285 కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేసి రూ 8,569.13 కోట్లను వెచ్చించి 12.31 లక్షల మెట్రిక్ టన్నుల పత్తిని దాదాపు 5,36,292 రైతుల వద్ద నుండి సేకరించిందని పేర్కొన్నారు. ప్రయివేటు వ్యాపారుల ద్వారా మరో 4.97 లక్షల మెట్రిక్ టన్నులు సేకరించినట్టు తెలిపారు. ఇంకా కొన్ని జిల్లాల్లో పత్తి మూడో సారి ఏరివేత దశలో ఉండగా కొన్ని ప్రాంతాల్లో రైతుల వద్ద మొదట, రెండో సారి తీసిన పత్తిని దాదాపు 71 లక్షల క్వింటాల వరకు ఉంటుందని అంచనా ఉందని తెలిపారు.

వారం రోజులుగా ప్రపంచ మార్కెట్‌లో కూడ పత్తికి డిమాండ్ పెరిగిన సందర్భాన్ని గుర్తు చేస్తూ కాటన్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా కూడా కొనుగోళ్లను నిరాటంకంగా వేగం గా కొనసాగించాలని కోరారు.సీసీఐ కొనుగోళ్ల నుంచి తప్పుకుంటే మార్కెట్‌లో ధరలు తగ్గే ప్రమాద ముందనీ, దీంతో రాష్ట్ర ప్రభుత్వానికి, పత్తి రైతులకు నష్టం జరుగుతుందని పేర్కొన్నారు. ఒకటి రెండు సందర్భాల్లో పత్తి నాణ్యతా ప్రమాణాలకు తగట్టుగా రాకపోతే సీసీఐ ప్రమాణాల ప్రకారమే ధరలు నిర్ణయించి కొనుగోలు చేయాలని విజ్ఞప్తి చేవారు.

ఘనంగా ఈఎస్ఐ 73వ వార్షికోత్సవాలు



నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

కార్మిక రాజ్య బీమా సంస్థ ఈఎస్ఐ 73వ వార్షికోత్సవాల ముగింపు కార్యక్రమం సోమవారం హైదరాబాద్‌లో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రభుత్వ ప్రత్యేక ముఖ్య కార్యదర్శి రాణి కుముదిని మాట్లాడుతూ వార్షికోత్సవాల సందర్భంగా అవగాహన సదస్సులు, మెడికల్ క్యాంపులు నిర్వహించడం అభినందనీయమన్నారు. ఈ క్యాంపులలో వివిధ కంపెనీలు పాల్గొని జయప్రదం చేయడం పట్ల ఆమె సంతోషం వ్యక్తం చేశారు. ప్రమాదాల్లో ప్రాణాలు కోల్పోయిన కుటుంబాలకు ఈఎస్ఐ ద్వారా లభించే నెలవారీ పింఛన్లను అంద జేశారు. వివిధ కంపెనీలలో పని చేస్తూ శాశ్వతంగా వైకల్యం పొందిన వ్యక్తులకు ఈఎస్ఐ ద్వారా పింఛన్ అందజేయడం జరిగింది. ఈఎస్ఐ క్యాంపులు అవగాహన అంశాలతో కూడిన డిజిటల్ మ్యాగజీన్‌ని ఆమె ప్రారంభించారు. ఈఎస్ఐ మెడికల్ కాలేజ్ హాస్పిటల్ డీన్ డాక్టర్ మాధురి, ఈఎస్ఐ సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్ మెడికల్ సూపరింటెండెంట్ డాక్టర్ రాధిక, ఇంఛార్జి రీజినల్ డైరెక్టర్ గమితంగ్ గంగ్టే, డిప్యూటీ డైరెక్టర్ మహేష్ వందన, స్టేట్ మెడికల్ ఆఫీసర్ డాక్టర్ అనిత తదితరులు పాల్గొన్నారు.

శంషాబాద్ ఎయిర్‌పోర్టుకు బెదిరింపు ఈ-మెయిల్

- నిందితుని అరెస్ట్, రిమాండ్



నవతెలంగాణ-శంషాబాద్

శంషాబాద్‌లోని రాజీవ్‌గాంధీ అంతర్జాతీయ విమానాశ్రయానికి బెదిరింపు ఈ-మెయిల్ పంపిన నిందితున్ని శంషాబాద్ ఆర్‌జీఐ పోలీస్ స్టేషన్ పోలీసులు అరెస్టు చేసి రిమాండ్‌కు తరలించారు. స్టేషన్ హౌస్ ఆఫీసర్ బాలరాజ్ తెలిపిన వివరాల ప్రకారం.. ఈనెల 15వ తేదీన "శంషాబాద్ ఆర్‌జీఐ విమానాశ్రయంలో అగంతకులు చొరబడి విమానాన్ని హైజాక్ చేయడంత పాటు హత్య చేయడానికి ప్రయత్నిస్తున్నారు. విమానాశ్రయం ప్రధాన గేట్లు మూయండి" అంటూ మెయిల్ వచ్చింది. 18వ తేదీన అదే ఈ-మెయిల్ నుంచి మరలా "విమానాశ్రయంలో బాగా చదువు కున్న ఈ దేశస్థులు విమానాన్ని హైజాక్ చేయడంతో పాటు పెద్దఎత్తున మారణహోమం సృష్టించడానికి ప్రయత్నిస్తున్నారు" అంటూ మెయిల్ వచ్చింది. ఇలా మూడుసార్లు మెయిల్ చేయడంతో అప్రమత్తమైన ఎయిర్ పోర్టు అధికారులు నిందితుడి కోసం గాలింపు చేపట్టారు. ఈ-మెయిల్ పంపిన నిందితుడు బీహార్ రాష్ట్రంలోని రోతాఫ్ జిల్లాకు చెందిన వైభవ్ తివారిగా పోలీసులు గుర్తించారు. ఇతను 2012 నుంచి 2020 వరకు బెంగళూరులో ఐటీ ఉద్యోగం చేశాడు. 2020లో కోవిడ్-19 బారిన పడి ఉద్యోగం కోల్పోయాడు. అప్పటి నుంచి ఇంటిపట్టునే ఉంటూ డిప్రెషన్‌కు లోనయ్యాడు. మానసిక ఒత్తిడి వల్లే అతను శంషాబాద్ అంతర్జాతీయ విమానాశ్రయానికి మూడుసార్లు ఫేక్ మెయిల్స్ పంపాడు. ఎయిర్‌పోర్టు అధికారులు అప్రమత్తమై ఆర్జీఐ పోలీసులకు ఫిర్యాదు చేశారు. శంషాబాద్ జోన్ డీసీపీ నారాయణరెడ్డి పర్యవేక్షణలో కేసును దర్యాప్తు చేశారు. మెయిల్ ఆధారంగా నిందితుడిని అరెస్టు చేసి రిమాండ్‌కు తరలించారు. కేసు దర్యాప్తులో ఉంది.

అమ్మవార్లకు నిలువెత్తు బంగారం

ప్రతిరోజూ 20 నుంచి 30టన్నుల బెల్లం విక్రయాలు

సమ్మక్క-సారలక్క జాతర నేపథ్యంలో డిమాండ్



నవతెలంగాణ-సిటీబ్యూరో

ఆసియా ఖండంలోని అతిపెద్ద గిరిజన కుంభమేళాగా పిలువబడే పండుగ సమ్మక్క-సారలమ్మ జాతర. రెండేండ్లకోసారి జరిగే ఈ గిరిజన జాతరకు తెలంగాణతోపాటు వివిధ రాష్ట్రాల నుంచి కోటి మందికిపైగా తరలివస్తున్నారు. సందర్శకులు అమ్మవార్లకు నిలువెత్తు బంగారం (బెల్లం) మొక్కుగా చెల్లిస్తారు. ప్రతిసారీ సందర్శకుల రద్దీ అంతకంతకూ పెరుగుతుండటంతోపాటు బెల్లానికి భారీ డిమాండ్ ఏర్పడింది. ఈ క్రమంలో దాని ధర కూడా పెరిగింది. రెండేండ్లకోసారి జరిగే వనదేవతల జాతర నేపథ్యంలో బెల్లానికి (బంగారం) డిమాండ్ ఉంటుంది. మహిళలు మంగళహారతులు చేతబూని బెల్లం దుకాణాల వద్దకు వచ్చి బెల్లంను కొనుగోలు చేస్తారు. పిల్లల నుంచి వృద్ధుల వరకు మొక్కులు అప్పగించే వ్యక్తి తూకంలో ఎన్ని కిలోల బరువు ఉంటే అన్ని కిలోల బంగారం (బెల్లం) కొనుగోలు చేసి తీసుకెళ్తున్నారు.

కుటుంబ సమేతంగా..

మేడారం జాతరకు రాష్ట్రంతోపాటు ఇతర రాష్ట్రాల నుంచి కూడా జనం తరలివస్తున్నారు. ఇదే సమయంలో గ్రేటర్ హైదరాబాద్ నుంచి పెద్దఎత్తున రోజూ వెళ్తున్నారు. జాతరలో అమ్మవార్లకు మొక్కులు సమర్పించుకోవడంతో సమ్మక్క సారలమ్మ జాతర పరిసరాల్లో బెల్లానికి భారీ డిమాండ్ పెరిగింది. గ్రేటర్ హైదరాబాద్‌తోపాటు ఆదిలాబాద్, వరంగల్, మంచిర్యాల, నిజామాబాద్, మెదక్ తదితర జిల్లాలతోపాటు మహారాష్ట్ర, కర్నాటక, ఏపీ నుంచి కూడా బెల్లాన్ని దిగుమతి చేసుకుంటున్నారు. ఈ క్రమంలో హోల్ సేల్, రిటైల్ అమ్మకాలు పెద్దఎత్తున పెరిగాయి. దాంతో ధరలు కూడా అమాంతం పెరిగిపోయాయి.

నగరంలో సందడి

మేడారం సమ్మక్క సారలమ్మ జాతర నేపథ్యంలో హైదరాబాద్ నగరంలోని హోల్‌సేల్ దుకాణాల వద్ద సందడి వాతావరణం నెలకొంది. ముఖ్యంగా నిలువెత్తు బంగారం(బెల్లం)కు భారీగా డిమాండ్ పెరిగింది. నగరంలో బేగంబజార్, ఉస్మాన్‌గంజ్, మోండా మార్కెట్, మలక్‌పేట్ మార్కెట్లు కిటకిటలాడుతున్నాయి. వరంగల్, కరీంనగర్, ఆదిలాబాద్‌తోపాటు ఇతర జిల్లాలోని చాలాచోట్ల మినీ మేడారంగా సమ్మక్క సారలమ్మ జాతరలు జరుగుతున్నాయి. దాంతో సాధారణ రోజులకంటే మేడారం జాతర నేపథ్యంలో బెల్లానికి భారీగా డిమాండ్ పెరిగింది. సాధారణ రోజుల్లో రూ.40 నుంచి రూ.50రూపాయలకు కిలోబెల్లాని విక్రయిస్తే మేడారం జాతర కారణంగా ప్రస్తుతం కిలో బెల్లం రూ.60 నుంచి 70 రూపాయలకు విక్రయిస్తున్నారు. ప్రతి రోజూ 20 నుంచి 30 టన్నుల వరకు బెల్లాన్ని విక్రయిస్తున్నామని, నాలుగైదు రోజుల్లోనే రూ.కోట్లాది వ్యాపారం జరిగినట్టు వ్యాపారులు అభిప్రాయపడు తున్నారు.

ఒక్కో లారీలో..

గతంతో పోల్చితే ఈ ఏడాది బెల్లం అమ్మకాలు కాస్త పెరిగాయని వ్యాపారులు చెబుతున్నారు. ఒక్కో లారీలో ఒక్కో ముద్ద (పది కిలోలు) చొప్పున ఉండే 1600 ముద్దలు (16 టన్నులు) ఎగుమతి చేస్తున్నామని తెలిపారు. ఈ ఏడాది బెల్లం కిలోకు రూ.60 నుంచి రూ.70 వరకు ధర పలుకుతోందని ఉస్మాన్‌గంజ్ వ్యాపారి ఏం.నర్సింహులు వివరించారు. అదే పెద్ద షాపింగ్ మాల్స్‌లో అయితే కిలో బెల్లం రూ.70 నుంచి రూ.80 వరకు విక్రయిస్తున్నారు.

స్కాన్ ఎనర్జీ ఐరన్ పరిశ్రమలో భారీ పేలుడు

- ముగ్గురు కార్మికులకు తీవ్ర గాయాలు
- రంగారెడ్డి జిల్లా కొందుర్గులో ఘటన



నవతెలంగాణ-షాద్‌నగర్

స్కాన్ ఎనర్జీ ఐరన్ పరిశ్రమలో భారీ పేలుడు సంభవించింది. ముగ్గురు కార్మికులు తీవ్రంగా గాయపడ్డారు. మరికొందరు మంటల్లో చిక్కుకున్నట్టు అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. ఈ ఘటన రంగారెడ్డి జిల్లా షాద్‌నగర్ నియోజకవర్గ పరిధిలోని కొందుర్గు మండల కేంద్రంలో సోమవారం జరిగింది. ఇందుకు సంబంధించి స్థానికులు, పోలీసలు తెలిపిన వివరాల ప్రకారం.. స్కాన్ ఎనర్జీ పరిశ్రమలో సోమవారం భారీ పేలుడు జరిగింది. ఈ పేలుడు ధాటికి షెడ్డు కూలిపోయింది. భారీగా మంటలు ఎగసిపడ్డాయి. ఆ ప్రాంతంలో దట్టమైన పొగ అలుముకుంది. అందులో పని చేస్తున్న బీహార్ రాష్ట్రానికి చెందిన కమల్ కిషోర్, అనిల్, పాశ్వాన్ తీవ్రంగా గాయపడ్డారు. వారిని వెంటనే షాద్‌నగర్ ప్రభుత్వ ఆస్పత్రికి తరలించారు. షెడ్డు కింద మరికొందరు కార్మికులు చిక్కుకున్నట్టు అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. పరిశ్రమలలో తరచూ ప్రమాదాలు చోటు చేసుకుంటున్నన్నా అధికార యంత్రాంగం నిర్లక్ష్యంగా వ్యవహరిస్తోందని స్థానికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. కార్మికులకు మెరుగైన వైద్యం అందించి, వారిని ఆదుకోవాలని కార్మిక సంఘాలు డిమాండ్ చేశాయి.

సిటీ జర్నీపై 'మేడారం' ఎఫెక్ట్

- 2800 బస్సుల్లో 2200 మేడారం జాతరకే..!
- 25 డిపోల నుంచి 80 నుంచి 100 బస్సులు అక్కడికే..
- వారం పాటు గ్రేటర్‌లో నడిచేవి 600 బస్సులే..
- ప్రత్యామ్నాయ రవాణా చూసుకోవాలని టీఎస్ఆర్టీసీ విజ్ఞప్తి



నవతెలంగాణ-సిటీబ్యూరో

మహాలక్ష్మి పథకంతో ఆర్టీసీ బస్సుల్లో ప్రయాణికుల సంఖ్య విపరీతంగా పెరిగింది. హైదరాబాద్ గ్రేటర్ పరిధిలో ఒకప్పుడు రోజుకు 12 లక్షల మంది ప్రయాణిస్తే.. ఇప్పుడు సుమారు 18లక్షల మందికిపైగా ప్రయాణిస్తున్నారు. ఉదయం, సాయంత్రం సిటీ బస్సులు కిక్కిరిసిపోతున్నాయి. దీనికితోడు గ్రేటర్ పరిధిలో ఇప్పటికే వెయ్యి బస్సులు తగ్గి.. సమయానికి బస్సులు రాక జనం అవస్థలు పడుతున్నారు. అలాంటి పరిస్థితుల్లో మేడారం జాతరకు గ్రేటర్ ఆర్టీసీ దాదాపు 80శాతం బస్సులను కేటాయించడంతో.. ఆ ప్రభావం నగరంలోని సిటీబస్సు ప్రయాణికులపై పడింది. 80 శాతానికిపైగా బస్సులు అటే వెళ్లనున్నాయి.

గ్రేటర్ హైదరాబాద్ పరిధిలో మొత్తం 25 డిపోలుండగా.. వీటి పరిధిలో సుమారు 2800 వరకు ఆర్టీసీ బస్సులు నడుస్తున్నాయి. ప్రతిరోజూ సుమారు 18-20లక్షల మందికిపైగా ప్రయాణికులను చేరవేస్తున్నాయి. మహాలక్ష్మి నేపథ్యంలో గతంలో ఆర్టీసీలో మహిళ ప్రయాణికులు 40శాతం వరకు ప్రయాణిస్తే.. ఇప్పుడా సంఖ్య 80శాతానికి పెరిగింది. ఈ క్రమంలో రేపట్నుంచి (21వ తేదీ) నుంచి ప్రారంభం కానున్న మేడారం జాతరకు రాష్ట్రవ్యాప్తంగా మొత్తం 6 వేల ప్రత్యేక బస్సులు నడుపుతుండగా.. గ్రేటర్ జోన్ నుంచి 2200 సిటీబస్సులను నడిపించాలని టీఎస్ఆర్టీసీ నిర్ణయం తీసుకుంది. ప్రతి డిపో నుంచి 80 నుంచి 100 బస్సులు ఇప్పటికే మేడారం జాతరకు బయలుదేరాయి. మంగళవారం ఉదయం నుంచే ఆయా డిపోల నుంచి బస్సులు బయలుదేరగా.. ఒక్కో బస్సుకు ఇద్దరు డ్రైవర్లు, కండక్టర్ చొప్పున ఉన్నారు. వీరితో పాటు ఆర్ఎంలు, డీవీఎంలు, డీఎంలు, పీవోలు, ఇతర అధికారులు వెళ్లారు. మొత్తంగా గ్రేటర్ పరిధిలో నేటి నుంచి ఆదివారం వరకు 600 రూట్లలో 600 బస్సులు మాత్రమే ప్రజలకు అందుబాటులో ఉండనున్నాయి.

జాతరకు లక్షలాది 'మహాలక్ష్మి'లు

గ్రేటర్ హైదరాబాద్‌లో ఇప్పటికే వెయ్యి బస్సులు తగ్గడంతో ప్రయాణికులు ఇబ్బందులు పడుతున్నారు. మహాలక్ష్మి పథకం అమలుతో ఆర్టీసీ బస్సుల్లో రోజురోజుకూ రద్దీ పెరుగుతోంది. కొత్త బస్సులు వస్తాయని ప్రభుత్వం, ఆర్టీసీ అధికారులు చెబుతున్నారు. అయితే, ఇప్పుడు ఉన్న బస్సుల్లో 80శాతం మేడారం జాతరకు నడుపుతుండటంతో.. సిటీ ప్రయాణికులు ప్రత్యామ్నాయ రవాణాను వెతుక్కోవాల్సిన పరిస్థితి ఏర్పడింది. సాధారణ సమయంలోనే ఓలా, ఊబర్, ఆటోవాలాలు చార్జీలతో బాదేస్తుంటే.. ఇప్పుడు రెండింతలు దోపిడీ చేసే అవకాముందని పలువురు అభిప్రాయపడుతున్నారు. ప్రభుత్వం ప్రజలకు ఇబ్బందులకు లేకుండా మెట్రో, ఎంఎంటీఎస్ సర్వీసులు పెంచుతూనే.. ప్రయివేట్ రవాణాపై పోలీసుల, ఆర్టీఏ అధికారులతో నిఘా పెట్టించాలని కోరుతున్నారు. మహాలక్ష్మి పథకం నేపథ్యంలో ఈసారి మేడారం జాతరకు లక్షలాది మంది వచ్చే అవకాశముంది. అందుకు అనుగుణంగా రాష్ట్రంలోని అన్ని బస్సులతో పాటు సిటీ బస్సులను జాతరకు ఉపయోగిస్తున్నామని, వారం రోజులపాటు ప్రజలు ప్రత్యామ్నాయ రవాణా చూసుకొని.. తమకు సహకరించాలని టీఎస్ఆర్టీసీ అధికారులు కోరుతున్నారు. ఎంజీబీఎస్, జేబీఎస్, ఉప్పల్ ప్రాంతాల నుంచి ప్రయాణికుల రద్దీకి అనుగుణంగా ప్రత్యేక బస్సులు నడపనున్నారు.

ఏసీబీకి చిక్కిన ట్రైబల్ వెల్ఫేర్ ఎగ్జిక్యూటివ్ ఇంజినీర్

- కాంట్రాక్టర్ నుంచి రూ.84వేలు తీసుకుంటూ..



నవతెలంగాణ-మెహిదీపట్నం

ట్రైబల్ వెల్ఫేర్ కార్యాలయంలో ఎగ్జిక్యూటివ్ ఇంజినీర్‌గా పనిచేస్తున్న జగ జ్యోతి ఏసీబీ చేతికి చిక్కారు. హైదరాబాద్ మాసబ్ ట్యాంక్‌లోని తన కార్యాలయంలో ఓ కాంట్రాక్టర్ నుంచి రూ.84 వేలు లంచం తీసుకుంటుండగా ఏసీబీ అధికారులకు రెడ్ హ్యాండెడ్‌గా పట్టుబడ్డారు. కాంట్రాక్టర్ చేసిన పనులకు బిల్లులు ఎంబీ చేయడానికి ఎగ్జిక్యూటివ్ ఇంజినీర్ జగ జ్యోతి డబ్బులు డిమాండ్ చేయడంతో ఏసీబీ అధికారులను ఆశ్రయించాడు. దీంతో ఏసీబీ అధికారులు చెప్పిన విధంగా కాంట్రాక్టర్ జగ జ్యోతికి డబ్బులు ఇస్తుండగా పట్టుకుని అదుపులోకి తీసుకున్నారు. అనంతరం అధికారులు ఆమె కార్యాలయంతో పాటు ఇంట్లోనూ సోదాలు నిర్వహించినట్టు తెలిపారు. జగ జ్యోతిని కోర్టులో హాజరుపరుస్తామని అధికారులు తెలిపారు.

కమలానికి చేరువగా గులాబీ?

(మొదటిపేజీ తరువాయి)

మాత్రం అందుకు భిన్నంగా ఉండటం గమనార్హం. ఇందుకు సంబంధించి బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ పార్టీ సీనియర్ నేతలు, ముఖ్యుల నుంచి అభిప్రాయాలను సేకరిస్తున్నట్టు వినికిడి. అత్యంత విశ్వసనీయ సమాచారం ప్రకారం... రాష్ట్రంలో అధికారం కోల్పోయిన కారు పార్టీ.. లోక్‌సభ ఎన్నికల్లో ఎలాగైనా కాసిన్ని ఎక్కువ సీట్లు గెలుచుకోవటం ద్వారా పోయిన వైభవాన్ని తిరిగి సంపాదించుకునేందుకు తీవ్రంగా శ్రమిస్తోంది. ఇందుకోసం కేసీఆర్ గత నెల రోజుల నుంచి మేధోమథనం చేస్తున్నారు. ఇప్పటి వరకూ అధికారంలో ఉండటంతో ఏ కోణంలో చూసినా కారు పార్టీకి ఎలాంటి ఇబ్బందీ రాలేదు. కానీ రాష్ట్రంలో కాంగ్రెస్ అధికారంలోకి రావటంతో ఆ పార్టీకి రాజకీయంగా పలు సవాళ్లు ఎదురవుతున్నాయి. బీఆర్ఎస్‌కు చెందిన పలువురు సీనియర్లు, మాజీ ఎమ్మెల్యేలు, జిల్లా పరిషత్ చైర్‌పర్సన్లు ఇప్పటికే హస్తం పార్టీలో చేరారు. మరికొందరు త్వరలోనే కాంగ్రెస్ కండువా కప్పుకునేందుకు రెడీ అయ్యారు. మరోవైపు అసెంబ్లీలో వివిధ రంగాలపై శ్వేతపత్రాలను విడుదల చేయటం ద్వారా సీఎం రేవంత్...ప్రధాన ప్రతిపక్షాన్ని ఇరుకున పెట్టారు. త్వరలోనే వీటిపై కఠిన నిర్ణయాలు ఉంటాయంటూ ఆయన హెచ్చరించారు. ఇప్పుడు ఈ పరిస్థితి నుంచి గట్టెక్కటం, రాబోయే లోక్‌సభ ఎన్నికలను ఎదుర్కోవటం గులాబీ పార్టీకి పెద్ద సవాల్‌గా మారింది. ఈ క్రమంలో పార్టీనీ, క్యాడర్‌ను కాపాడుకోవటం మాజీ సీఎంకు ప్రతిష్టాత్మకమైంది. అందువల్లే కేసీఆర్... బీజేపీతో పొత్తు ఆలోచన చేస్తున్నట్టు సమాచారం. తద్వారా పార్లమెంటు ఎన్నికల్లో ఎక్కువ సీట్లు గెలవటంతోపాటు కేంద్రంలో మరోసారి బీజేపీ అధికారంలోకి వస్తే ఎన్డీయేలో భాగస్వామ్యం కావాలన్నది ఆయన వ్యూహంగా కనబడుతున్నది. అలా అయితేనే ఇక్కడి రేవంత్ సర్కార్‌తో ఎలాంటి ఇబ్బందులనైనా తట్టుకోలగమనే అంచనాతో గులాబీ బాస్ ఉన్నట్టు తెలుస్తోంది. ఈ లెక్కలన్నీ వేసుకునే ఆయన బీజేపీ జాతీయ నాయకత్వంతో భేటీ కాబోతున్నారనీ, ఇందుకోసం త్వరలోనే ఢిల్లీ విమానమెక్కనున్నారని సమాచారం.

ఎవరి సీట్లు వారివే...

బీజేపీతో పొత్తుపై ఏకాభిప్రాయానికి వస్తే ప్రస్తుతమున్న సీట్లలో ఎవరివాటిలో వారే (బీజేపీ ఉంటే బీజేపీ, బీఆర్ఎస్ ఉంటే బీఆర్ఎస్) పోటీ చేయాలన్నది గులాబీ పార్టీ ఆలోచనగా ఉంది. ప్రస్తుతం రాష్ట్రంలో ఆ పార్టీకి 9 ఎంపీ సీట్లు, బీజేపీకి 4 ఎంపీ సీట్లు ఉన్నాయి. పొత్తు కుదిరితే ఇప్పుడున్న సీట్లలో ఆయా పార్టీలే పోటీ చేస్తాయి. కాంగ్రెస్ సిట్టింగ్ సీట్లను ఈ రెండు పార్టీలూ పంచుకుని పోటీ చేస్తాయని బీఆర్ఎస్ వర్గాలు చెబుతున్నాయి. ఇలాంటి అంశాలన్నింటిపై చర్చించి, తుది నిర్ణయం తీసుకోవటానికి వీలుగా కేసీఆర్ త్వరలోనే హస్తిన పర్యటనకు బయల్దేరి వెళ్లనున్నారని తెలుస్తోంది. బీజేపీ జాతీయ అధ్యక్షుడు నడ్డాతోపాటు ప్రధాని మోడీని, ఇతర పెద్దలను ఆయన కలవనున్నారని చర్చ జరుగుతోంది. ఏదైమైనా ఆయన ఢిల్లీ పర్యటన తర్వాతే ఈ విషయమై ఒక స్పష్టత రానుంది.

సీఎం పొలిటికల్ టూర్

(మొదటిపేజీ తరువాయి)

కాపాడుకుంటూ మొన్నటి అసెంబ్లీ ఎన్నికల్లో ఎమ్మెల్యేల గెలుపునకు తీవ్రంగా కృషి చేసిన నాయకులకు కార్పొరేషన్ల చైర్మెన్ల పదవులను ఇస్తామంటూ రేవంత్ హామీ ఇచ్చిన విషయం విదితమే. కష్టకాలంలో పార్టీని అంటిపెట్టుకుని ఉన్న వారికి తగు రీతిలో గౌరవం కల్పించి, న్యాయం చేస్తామని ఆయన పలుమార్లు ప్రకటించారు. ఈ క్రమంలో అనేక మంది నాయకులు కార్పొరేషన్ చైర్మెన్ పదవులపై గంపెడాశలు పెట్టుకున్నారు. అయితే వీరి సంఖ్య లెక్కకు మిక్కిలిగా ఉంది. ఏ మాత్రం ఏమరుపాటుగా ఉన్నా పదవులు దక్కని నేతలు అలిగే అవకాశముంది. లోక్‌సభ ఎన్నికల వేళ ఈ విషయంలో ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా చూసుకోవాల్సిన బాధ్యత కూడా సీఎంపైన్నే ఉంది. అందువల్ల అత్యంత కీలకమైన ఈ అంశంపై కూడా అధిష్టానంతో చర్చించి జాతీయ స్థాయి నేతలను ఒప్పించి, మెప్పించి కార్పొరేషన్ పదవులపై ఒక క్లారిటీతో రావాలని ముఖ్యమంత్రి భావించారు. తన హస్తిన పర్యటనలో ఈ విషయంపై స్పష్టత వస్తుందని ఆయన తన సన్నిహితులతో చెప్పినట్టు సమాచారం. కాకపోతే ముఖ్యమంత్రి కార్యాలయం నుంచి గానీ, గాంధీభవన్ నుంచి గానీ సీఎం పర్యటనపై ఎలాంటి వివరాలు బయటకు పొక్కకుండా జాగ్రత్తలు తీసుకోవటం గమనార్హం.

మూసీ క్లీనింగ్ ప్రక్రియను పూర్తి చేయండి

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

ముందుగా మూసీ క్లీనింగ్ ప్రక్రియను పూర్తి చేయాలని అధికారులను సీఎం రేవంత్ రెడ్డి ఆదేశించారు. సోమవారం హైదరాబాద్ నానక్ రామ్ గూడ హెచ్ఎండీఏ కార్యాలయంలో మూసీ నదీ పరివాహక అభివృద్ధిపై ఆయన అధికారులతో సమీక్షించారు. మూసీ రివర్ బౌండరీస్ లోకేషన్ స్కెచ్ తో పాటు పలు వివరాలను ఈ సందర్భంగా అధికారులు సీఎంకు వివరించారు. మూసీ అభివృద్ధి ప్రక్రియ వీలైనంత త్వరగా ప్రారంభించేందుకు కసరత్తు పూర్తి చేయాలని సూచించారు. ఇందుకోసం నగరంలోని చారిత్రక కట్టడాలను కలుపుతూ ఉండేలా మూసీ అభివృద్ధికి ప్రణాళికలు రూపొందించాలని తెలిపారు. అభివృద్ధి చర్యలు వేగవంతంగా చేసేందుకు వీలుగా అధికారులకు పని విభజన చేయాలని సూచించారు.

రేషన్ షాపులు పున:ప్రారంభించాలి

- పుదుచ్చేరిలో సీపీఐ(ఎం) ఆందోళన

పుదుచ్చేరి : రేషన్ షాపులను పున:ప్రారంభించాలని డిమాండ్ చేస్తూ పుదుచ్చేరిలో ఒక పగలు, ఒక రాత్రి సీపీఐ(ఎం) ఆందోళన నిర్వహించింది. ఇక్కడి కొక్కు పార్క్ వద్ద ఉన్న పౌర సరఫరాల కార్యాలయం ఎదురుగా జరిగిన నిరసనలో సీపీఐ(ఎం) కార్యదర్శి ఆర్ రాజంగం ప్రసంగించారు. రేషన్ షాపులను పున:ప్రారంభించాలని రెండున్నర ఏండ్లుగా తమ పార్టీ పోరాటం చేస్తుందని చెప్పారు. 'ప్రజలంతా నగదుకు బదులుగా బియ్యం కోరుకుంటున్నారు. కాబట్టి ఒక పగలు, ఒక రాత్రి ఆందోళన ద్వారా ఈ పోరాటాన్ని మరింత ముందుకు తీసుకెళ్లాలని పార్టీ నిర్ణయించింది' అని తెలిపారు. 2021 ఎన్నికల ప్రచారంలో రేషన్ షాపులను పున్నప్రారంభిస్తామని అఖిల భారత ఎన్ఆర్ కాంగ్రెస్ నేత, ప్రస్తుత ముఖ్యమంత్రి ఎన్ రంగసామి ప్రజలకు హామీ ఇచ్చినా, ఆయన నేతృత్వంలోని నేషనల్ డెమొక్రటిక్ అలయన్స్ ప్రభుత్వం అమలు చేయడం లేదని విమర్శించారు. కిరణ్‌బేడీ పుదుచ్చేరి లెఫ్టినెంట్ గవర్నర్‌గా ఉన్న సమయంలో ఉచిత బియ్యం పంపిణీకి బదులుగా లబ్ధిదారుల ఖాతాలోకి నగదును బదిలీ చేయాలని నిర్ణయించడంతో ఇక్కడి రేషన్‌షాపులను మూసివేశారు.

నావల్నీ మృతికి అధికార కారణం ధ్రువీకరించలేదు

- నావల్నీ బృంద ప్రతినిధి వెల్లడి


(ఫైల్)

మాస్కో : రష్యా ప్రతిపక్ష నేత అలెక్సీ నావల్నీ మరణానికి కారణమేంటనేది దర్యాప్తు అధికారులు ఇంకా ధ్రువీకరించలేదని నావల్నీ బృందం ప్రతినిధి కిరా తెలిపారు. అధికారికంగా ఆయన మృతిపై ఒక నిర్ధారణకు రావడానికి ఎంత కాలం పడుతుందో కూడా తెలియదని నావల్నీ తల్లికి వారు తెలియచేసినట్లు చెప్పారు. మాజీ న్యాయవాది అయిన నావల్నీ ఈ నెల 16న పోలార్ వూల్ఫ్ పీనల్ కాలనీలో నడుస్తుండగా, అకస్మాత్తుగా స్పృహ కోల్పోయి, మరణించారు. అక్కడ ఆయన 30ఏండ్ల జైలు శిక్షను అనుభవిస్తున్నారు. సడన్ డెత్ సింద్రోమ్‌తో మరణించినట్లు నావల్నీ తల్లి లుద్మిలాకు అధికారులు తెలియచేశారని నావల్నీ బృందం తెలిపింది.

రాజ్యాంగ రక్షణకు ఉద్యమం



నవతెలంగాణ బ్యూరో-హైదరాబాద్

మోడీ విధానాల వల్ల భారత రాజ్యాంగం ప్రమాదంలో పడ్డదనీ, దాని రక్షణకు బలమైన ప్రజా ఉద్యమాలను నిర్మించాల్సిన అవసరం ఏర్పడిందని సీపీఐ జాతీయ కార్యవర్గ సభ్యులు చాడ వెంకటరెడ్డి చెప్పారు. సోమవారం హైదరాబాద్‌లోని బషీర్‌బాగ్ ప్రెస్ క్లబ్‌లో అఖిల భారత దళిత హక్కుల ఉద్యమం (ఏబీడీఆర్ఎం) జాతీయ సమితి సమావేశాల నేపథ్యంలో దళిత హక్కుల పోరాట సమితి(డీహెచ్‌పీఎస్) ఆధ్వర్యంలో "మనువాదం-దళితులు-రాజ్యాంగం" అనే అంశంపై సదస్సును నిర్వహించారు. ఈ సందర్భంగా చాడ మాట్లాడుతూ మనువాద సిద్ధాంతాన్ని అమల చేయాలని ప్రయత్నిస్తే.. తాము ఎంతటికైనా తెగిస్తామనీ, మతోన్మాదాన్ని బొంద పెట్టేందుకు అవసరమైన త్యాగాలకు సిద్ధమవుతామని హెచ్చరించారు. దళితుల కులగణన చేపట్టాలనీ, జనాభా ప్రతిపాదకన వారికి రిజర్వేషన్లను పెంచాలని డిమాండ్ చేశారు. బడ్జెట్‌లో అందుకు వీలుగా నిధులను కేటాయించాలని కోరారు. స్వాతంత్ర్యం వచ్చి 75 సంవత్సరాలు పూర్తయినప్పటికీ దళితులకు న్యాయం జరగటం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. రాజ్యాంగ హక్కుల అమలు కోసం చర్చించాల్సిన పరిస్థితులకు నేడు ఎందుకొచ్చాయని ప్రశ్నించారు. ప్రజల కోసం పని చేయాల్సిన ప్రభుత్వం, పేదల బతుకులను బజారున పడేస్తున్నదని చెప్పారు. పాలకులు మారుతున్నప్పటికీ పేదరికం పోలేదని ఆవేదన వ్యక్తం చేశారు. పెట్రోల్, డీజిల్ ధరలు , నిత్యావసర ధరలు విపరీతంగా పెరిగినా వాటిని పట్టించుకునే పరిస్థితుల్లో వారు లేరని విమర్శించారు. పోరాటం ద్వారానే హక్కులను సాధించుకోగలుగుతామని చాడ గుర్తు చేశారు. ఏబీడీఆర్ఎం జాతీయ అధ్యక్షులు రామ్మూర్తి మాట్లాడుతూ డాక్టర్ బీఆర్ అంబేద్కర్ రాసిన రాజ్యాంగం దళితులకు హక్కులను కల్పించిందన్నారు. అంటరానితనం లేదని అది స్పష్టం చేసిందని వివరించారు. మనుధర్మంలో నాలుగు వర్ణాలుగా విభజించారనీ, ఇందులో దళితులను అంటరానివారిగా చూశారని వివరించారు. ఏబీడీఆర్ఎం ప్రధాన కార్యదర్శి నిర్మల్ కుమార్ మాట్లాడుతూ మను ధర్మాన్ని పాటించటమంటే భారత రాజ్యాంగాన్ని విస్మరించటమేనని గుర్తు చేశారు.

అప్పుడు పౌర హక్కులకే బంగం కలుగుతుందని ఆవేదన వ్యక్తం చేశారు. సదస్సుకు దళిత హక్కుల పోరాట సమితి రాష్ట్ర అధ్యక్షుడు బందెల నర్సయ్య అధ్యక్షత వహించగా ఏబీడీఆర్ఎం జాతీయ కోశాధికారి దేవి కుమారి, సీపీఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు బాలనర్సింహ, డీహెచ్‌పీఎస్ గౌరవ అధ్యక్షులు ఎ.ఏసురత్నం, వర్కింగ్ ప్రెసిడెంట్ లక్ష్మణ్, ప్రధాన కార్యదర్శి మారుపాక అనిల్ కుమార్, రాష్ట్ర నేత రత్నకుమారి , తెలంగాణ ప్రజా నాట్య మండలి ప్రధాన కార్యదర్శి పల్లె నర్సింహ తదితరులు హాజరయ్యారు.

టీఎస్ పీఈసెట్ -2024 షెడ్యూల్ విడుదల

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్


(ఫైల్)

బీ.పీఇడీ, డీ.పీఇడీలో ప్రవేశాలు పొందేందుకు నిర్వహించే టీఎస్ పీఈసెట్ -2024 షెడ్యూల్ విడుదలైంది. సోమవారం హైదరా బాద్‌లో ఉన్నత విద్యా మండలి కార్యాలయంలో టీఎస్ పీఈసెట్ కన్వీనర్ ప్రొఫెసర్ రాజేశ్ కుమార్, మండలి చైర్మెన్ ప్రొఫెసర్ ఆర్.లింబాద్రి తదితర ఉన్నతాధికారులు షెడ్యూల్‌పై చర్చించారు. అనంతరం రాజేశ్ కుమార్ ఒక ప్రకటన విడుదల చేశారు. మార్చి 12న సెట్ నోటిఫికేషన్ విడుదల చేస్తారు. మార్చి 14 నుంచి ఆన్‌లైన్ దరఖాస్తులను స్వీకరిస్తారు. ఎలాంటి అపరాథ రుసుం లేకుండా మే 15 వరకు వాటి స్వీకరణకు గడువు. అపరాథ రుసుంతో మే 31 వరకు సమర్పించుకోవచ్చు. జూన్ 10 నుంచి 13వ తేదీ వరకు పరీక్షలను నిర్వహిస్తారు.

సుప్రీం తీర్పు ప్రకారమే "అటవీ" నిర్వచనం

రాష్ట్రాలు, కేంద్రపాలిత ప్రాంతాలకు సుప్రీం ఆదేశం

మధ్యంతర ఉత్తర్వులిచ్చిన సీజేఐ ధర్మాసనం

- అటవీ సంరక్షణ చట్ట సవరణ సవాల్



నవతెలంగాణ-న్యూఢిల్లీ బ్యూరో

భూమిని గుర్తించే ప్రక్రియలో 1996లో టి.ఎన్.గోదావర్మన్ తిరుమల్‌పాడ్ తీర్పులో పేర్కొన్న "అటవీ" నిర్వచనం ప్రకారం రాష్ట్రాలు, కేంద్రపాలిత ప్రాంతాలు తప్పనిసరిగా వ్యవహరించాలని ఆదేశిస్తూ సుప్రీంకోర్టు సోమవారం మధ్యంతర ఉత్తర్వులు జారీ చేసింది. అటవీ సంరక్షణ చట్టానికి 2023లో చేసిన సవరణలను సవాలు చేస్తూ దాఖలైన రిట్ పిటిషన్లను సోమవారం సుప్రీం కోర్టు ప్రధాన న్యాయమూర్తి డివై చంద్రచూడ్, న్యాయమూర్తులు జస్టిస్ జేబీ పార్దివాలా, జస్టిస్ మనోజ్ మిశ్రాలతో కూడిన ధర్మాసనం మధ్యంతర ఉత్తర్వులు జారీ చేసింది.

పిటిషనర్ తరపు సీనియర్ న్యాయవాదులు ప్రశాంత భూషణ్, చంద్రసేన్ వాదనలు వినిపిస్తూ 2023 సవరణలోని సెక్షన్ 1ఎ గోదావర్మన్ తీర్పులో ఇచ్చిన 'అడవి' నిర్వచనం కుదించబడిందని, దీని ప్రకారం భూమిని అటవీగా నోటిపై చేయాలని, ప్రభుత్వంలో ప్రత్యేకంగా అటవీగా నమోదు చేయాలని పేర్కొన్నారు. ఈ నిర్వచనాన్ని కుదించడం వల్ల దాదాపు 1.99 లక్షల చదరపు కిలోమీటర్ల అటవీ భూమి 'అటవీ' పరిధి నుండి బయటపడుతుందని అన్నారు. అడవులను అటవీయేతర వినియోగానికి మళ్లించబడుతున్న భూముల గురించి ఆందోళన వ్యక్తం చేశారు.

ఈ ఆందోళనలను పరిగణనలోకి తీసుకుని సీజేఐ ధర్మాసనం ఉత్తర్వులు జారీ చేసింది. "రూల్ 16 ప్రకారం రాష్ట్ర ప్రభుత్వాలు, కేంద్ర పాలిత ప్రాంతాలు పరిపాలన కసరత్తు పూర్తి చేయడానికి పెండింగ్‌లో ఉంది. గోదావర్మన్‌లోని ఈ కోర్టు తీర్పులో స్పష్టంగా వివరించబడిన సూత్రాలను తప్పనిసరిగా పాటించాలి. 16వ నిబంధనలో నిపుణుల కమిటీ గుర్తించాల్సిన అటవీ, వంటి ప్రాంతాలు, వర్గీకరించని అటవీ భూములు, కమ్యూనిటీ ఫారెస్ట్ భూములు ఉంటాయి. అందువల్ల గోదావర్మన్ తీర్పులో వివరించిన విధంగా "అటవీ" అనే వ్యక్తీకరణ పరిధికి అనుగుణంగా ఉండేలా చూసుకోవాలి" అని పేర్కొంది. ఈ ఆర్డర్‌కు సంబంధించి అన్ని రాష్ట్రాలు, కేంద్ర పాలిత ప్రాంతాలకు సర్క్యులర్‌ను జారీ చేయాలని కేంద్రాన్ని ధర్మాసనం ఆదేశించింది. ఈ ఉత్తర్వు తేదీ నుండి రెండు వారాల వ్యవధిలో రాష్ట్రాలు ఏర్పాటు చేసిన నిపుణుల కమిటీలచే అడవులుగా గుర్తించబడిన భూమికి సంబంధించిన సమగ్ర రికార్డును అన్ని రాష్ట్రాలు, కేంద్ర పాలిత ప్రాంతాలు, కేంద్ర ప్రభుత్వం తమకు అందించాలని ధర్మాసనం ఆదేశించింది. నిపుణుల కమిటీల నివేదికలను మార్చి 31లోగా ఫార్వర్డ్ చేయడంతో అన్ని రాష్ట్రాలు, కేంద్ర పాలిత ప్రాంతాలు తప్పనిసరిగా ఆదేశాలను పాటించాలని, ఈ రికార్డులు ఏప్రిల్ 15 నాటికి అధికారిక వెబ్‌సైట్‌లో డిజిటలైజ్ చేసి, అందుబాటులో ఉంచాలని సూచించింది.

2023 రూల్స్‌లోని రూల్ 16 ప్రకారం ఏర్పాటైన నిపుణుల కమిటీలు గోదావర్మన్ తీర్పు ప్రకారం ఏర్పాటైన మునుపటి నిపుణుల కమిటీలు చేసిన పనిని దృష్టిలో ఉంచుకోవాలి. అయితే, 2023 నిబంధనల ప్రకారం ఏర్పడిన నిపుణుల కమిటీలకు రక్షణకు అర్హమైన అటవీ భూముల పరిధిని విస్తరించేందుకు స్వేచ్ఛ ఉంటుందని ధర్మాసనం స్పష్టం చేసింది. ముందస్తు అనుమతి లేకుండా అటవీ భూములను జంతుప్రదర్శనశాలలు, సఫారీలకు తెలియజేయకూడదని పేర్కొంది. తదుపరి విచారణ జూలైకి వాయిదా వేసింది.

ఔను నిజమే...

- బ్యాలెట్లను దిద్దినట్లు అంగీకరించిన ప్రిసైడింగ్ అధికారి!
- ప్రాసిక్యూట్ చేయాలన్న సుప్రీం
- చండీగఢ్ మేయర్ ఎన్నికపై ప్రిసైడింగ్ అధికారిని విచారించిన బెంచ్
- నేడు మళ్లీ విచారణ


(ఫైల్)

చండీగఢ్ : బీజేపీ మేయర్ మనోజ్ సోన్‌కర్ విజయం సాధించేందుకు మార్గం సుగమం చేసేలా బ్యాలట్ పత్రాలపై క్రాస్ మార్క్ పెట్టినట్లు ఎన్నికల ప్రిసైడింగ్ అధికారి అనిల్ మసిహ్ అంగీకరించారు. గత నెల్లో జరిగిన చండీగఢ్ మేయర్ ఎన్నికల్లో జరిగిన అవకతవకలపై సుప్రీం కోర్టు సోమవారం విచారణ పునరుద్ధరించింది. ఈ సందర్భంగా ప్రిసైడింగ్ అధికారి 8 బ్యాలెట్ పత్రాలపై క్రాస్ మార్క్ వేసి, అనంతరం వాటిని చెల్లని ఓట్లుగా ప్రకటించారు. అయితే ఓటింగ్ ప్రక్రియ సందర్భంగా కౌన్సిలర్లు దిద్దిన బ్యాలట్ పత్రాలపైనే తాను క్రాస్ మార్క్ పెట్టినట్లు చెబుతూ ఆ అధికారి తన చర్యను సమర్థించుకున్నారు. ఆ పత్రాలు మిగిలిన వాటితో కలిసి పోకుండా చూసేందుకే తాను అలా గుర్తు పెట్టినట్లు తెలిపారు. దీనిపై ప్రధాన న్యాయమూర్తి చంద్రచూడ్ స్పందిస్తూ, బ్యాలెట్ పత్రాలపై మీరు కేవలం సంతకం మాత్రమే చేయాల్సివుంటుంది. మీరు ఇతరత్రా మార్కులు కూడా పెట్టవచ్చని నిబంధనల్లో ఎక్కడైనా వుందా? అని ఆయన ప్రశ్నించారు. అనంతరం సొలిసిటర్ జనరల్‌నుద్దేశించి మాట్లాడుతూ, 'ఎన్నికల క్రమంలో జోక్యం చేసుకున్నందున ఆయనను ప్రాసిక్యూట్ చేయాల్సి వుంది.' అని పేర్కొన్నారు. బ్యాలెట్లను మంగళవారం బెంచ్ పరిశీలిస్తుందని చంద్రచూడ్ చెప్పారు. పంజాబ్, హర్యానా హైకోర్టు రిజిస్ట్రార్ జనరల్ కస్టడీలో వుంచిన అన్ని బ్యాలెట్ పత్రాలను, వీడియో రికార్డింగ్‌లను మంగళవారం మధ్యాహ్నం 2గంటల కల్లా సుప్రీం ముందు హాజరుపరచాల్సిందిగా ఆదేశించారు. జ్యుడీషియల్ అధికారిని నియమించాల్సిందిగా పంజాబ్, హర్యానా హైకోర్టు రిజిస్ట్రార్ జనరల్‌ను కోర్టు కోరింది. ఆయనకు భద్రత కల్పించాల్సిందిగా ఆదేశించింది. నామినేట్ చేసిన జ్యుడీషియల్ అధికారిని సురక్షితంగా తీసుకువెళ్ళేలా, అలాగే బ్యాలెట్ పత్రాలను భద్రంగా వుంచేలా తగిన భద్రతా ఏర్పాట్లు చేయాల్సిందిగా బెంచ్ ఆదేశించింది. మంగళవారం నాటి విచారణకు రావాల్సిందిగా ప్రిసైడింగ్ అధికారిని బెంచ్ ఆదేశించింది. ఇలాంటి బేరసారాలు చోటు చేసుకోవడంపై తీవ్రంగా ఆందోళన చెందుతున్నట్లు బెంచ్ పేర్కొంది. రిగ్గింగ్ ఆరోపణల నేపథ్యంలో ఆదివారం బిజెపి మేయర్ రాజీనామా చేశారు.

కాగా ఒకవేళ రీపోలింగ్‌కు ఆదేశించిన పక్షంలో ఆ అవకాశాన్ని తమకు అనుకూలంగా మార్చుకునేందుకు ముగ్గురు ఆప్ కౌన్సిలర్లు పార్టీలో చేరారు. దీనిపై ఆప్ అధ్యక్షుడు అరవింద్ కేజ్రీవాల్ స్పందిస్తూ, సోన్‌కర్ రాజీనామాతో ఎన్నికల్లో అవకతవకలు జరిగాయని రుజువైందన్నారు. బీజేపీ ఎన్నికల్లో గెలవలేనపుడు, మా కౌన్సిలర్లను కొనుగోలు చేసి, చీలుస్తున్నారని కేజ్రీవాల్ విమర్శించారు. అంతకుముందు ఆప్ పంజాబ్ ప్రతినిధి మల్విందర్ సింగ్ కాంగ్ మాట్లాడుతూ, బీజేపీ చేసిన తప్పులు కెమెరాలో పట్టుబడ్డాయని, సుప్రీం కోర్టు వాటిని గమనించిందని అన్నారు.ఇప్పుడు ఆప్ కౌన్సిలర్లకు రాత్రికి రాత్రే గాలం వేసిన బీజేపీ ఆపరేషన్ లోటస్‌ను అమలు చేసిందని విమర్శించారు. భారత ప్రజాస్వామ్యానికి ఇంతకన్నా పెద్ద అపహాస్యం వుండదని ఆయన వ్యాఖ్యానించారు. అధికారం పట్ల బీజేపీకి గల దాహాన్ని, ఆశను యావత్ ప్రపంచం చూస్తోందని ఆప్ నేత సౌరభ్ భరద్వాజ్ విమర్శించారు.

బీజేపీ ఎంపీ ఫిర్యాదు నేపథ్యంలో...

- సభా హక్కుల కమిటీ కార్యకలాపాలపై సుప్రీం స్టే

న్యూఢిల్లీ : బీజేపీ ఎంపీ సుకాంత మజుందార్ ఇచ్చిన ఫిర్యాదుపై పశ్చిమ బెంగాల్ చీఫ్ సెక్రెటరీ, ఇతర అధికారులకు సమన్లు జారీ చేసిన లోక్‌సభ సభా హక్కుల కమిటీ కార్యకలాపాలపై సుప్రీం కోర్టు సోమవారం స్టే విధించింది. ఆ అధికారులు తన పట్ల అనుచితంగా ప్రవర్తించారని, దారుణంగా, ప్రాణాపాయం కలిగించేలా గాయపరిచారని బీజేపీ ఎంపీ వారిపై ఫిర్యాదు చేశారు. లోక్‌సభ సెక్రెటేరియట్‌కు కూడా చీఫ్ జస్టిస్ చంద్రచూడ్ నేతృత్వంలోని త్రిసభ్య ధర్మాసనం నోటీసులు జారీ చేసింది. తృణమూల్ నేతల అత్యాచారాలపై మహిళలు ఆందోళన చేస్తున్న సందేశ్‌ఖలిలోకి మజుందార్‌ను ప్రవేశించ నీయకుండా ఆపడంతో పోలీసు సిబ్బందితో తృణమూల్ కార్యకర్తలు ఘర్షణ పడ్డారు. ఆ ఘర్షణలో మజుందార్ గాయపడ్డారు. సుప్రీం స్టేతో చీఫ్ సెక్రెటరీ, ఇతర అధికారులు ఊపిరి పీల్చుకున్నట్లైంది. లేని పక్షంలో సోమవారం వారు సభా హక్కుల ముందు హాజరవాల్సి వుంది. వారికి సమన్లు జారీ చేయడానికి సభా హక్కుల కమిటీకి గల పరిధిని అధికారుల తరపు న్యాయవాదు కపిల్ సిబల్, ఎం.ఎం.సింఘ్వీలు ప్రశ్నించారు.

బీజేపీ ఎంపీ రాజకీయ కార్యకలాపాల్లో పాల్గొ న్నపుడు ఈ సంఘటన జరిగింది కానీ పార్లమెంట్ సభ్యునిగా ఆయన విధులను నిర్వర్తిస్తున్నపుడు జరగలేదని సిబల్ పేర్కొన్నారు. 144వ సెక్షన్ కింద విధించి నిషేధాజ్ఞలను ఎంపి ఉల్లంఘించారని తెలిపారు. ఎంపీ పోలీసు కారు బానెట్‌పైకి ఎక్కగా, పార్టీ కార్యకర్తలు తోశారని, వాస్తవానికి పోలీసులు ఆయనను ఆస్పత్రికి తీసుకెళ్లారని సిబల్ చెప్పారు.

తమ వాదనలకు మద్దతుగా వీడియో సాక్ష్యాధారం కూడా వుందని చెప్పారు. పార్లమెంట్ సభ్యునిగా తన విధులు నిర్వర్తిస్తున్నపుడు ఆయనను ఎవరైనా అడ్డుకుంటే అది హక్కుల ఉల్లంఘన కిందకు వస్తుంది గానీ ఏది చేసినా రాదని సిబల్ పేర్కొన్నారు. కేవలం ఏం జరిగిందో తెలుసుకోవడానికే పిలిపించాం తప్ప వారిపై ఎలాంటి ఆరోపణలు చేయలేదని లోక్‌సభ సెక్రెటేరియట్ తరపు వాదనలు వినిపిస్తున్న దేవాశిష్ భరూకా పేర్కొన్నారు.

కర్నాటక సీఎం సిద్ధరామయ్యపై చర్యకు నో

- క్రిమినల్ ప్రొసీడింగ్స్‌పై సుప్రీం స్టే



న్యూఢిల్లీ : కర్నాటక ముఖ్యమంత్రి సిద్ధరామయ్యపై క్రిమినల్ కార్యక లాపాలు చేపట్టకుండా సుప్రీం కోర్టు సోమవారం స్టే విధించింది. పాలక పక్షానికి వ్యతిరేకంగా శాంతి యుతంగా నిరసన సాగించడమనేది ప్రతి పౌరుని ప్రాథమిక హక్కని ఆయన వాదించిన నేపథ్యంలో సుప్రీం నిర్ణయం వెలు వడింది. 2022లో నిరసన ప్రదర్శన సందర్భంగా అప్పటి బీజేపీ ప్రభు త్వాన్ని భయపెట్టేందుకు నేరపూరితంగా బలాన్ని ఉపయోగించే లక్ష్యంతోనే చట్టవిరుద్ధంగా గుమిగూడారంటూ సిద్ధరామయ్య, మరో 35మందిపై చార్జిషీట్ దాఖలైంది. గ్రామీణాభివృద్ధి, పంచాయితీరాజ్ మంత్రి ఈశ్వరప్ప రాజీనామాను కోరుతూ ఈ ప్రదర్శన నిర్వహించారు.

భావ ప్రకటనా స్వేచ్ఛ కలిగిన ప్రజాస్వామ్యంలో నిరసనలు తెలియచేయడమనేది ప్రాథమిక హక్కు. ఎలాంటి నేరపూరితమైన ఉద్దేశం లేకుండా శాంతియుతంగా ఆందోళన నిర్వహించేవారిపై చట్టపరమైన చర్యలు తీసుకోలేరని సిద్ధరామయ్య తరపున సీనియర్ న్యాయవాదులు కపిల్ సిబల్, ఎ.ఎం.సింఘ్వీలు వాదించారు.

కేవలం వాహనాల రాకపోకలను అడ్డగించారన్న ఆరోపణలతో ఆందోళనకారులపై క్రిమినల్ ప్రొసీడింగ్స్ చేపట్టలేరని సిబల్ పేర్కొన్నారు. శాంతి భద్రతల ఉల్లంఘన పేరుతో ప్రాథమిక హక్కుల ప్రక్రియపై శిక్షార్హమైన చర్యలు తీసుకుంటున్నారంటూ వాదించారు.

సీఎంఆర్ఎఫ్ నిధుల దుర్వినియోగం

(మొదటిపేజీ తరువాయి)

ఎమ్మెల్యేకు దరఖాస్తు చేసుకుంటే వారు సీఎంవోకు పంపుతారు. అక్కడ సీఎంఆర్ఎఫ్ సెక్షన్‌లో కమిటీ పరిశీలించి ఆర్థిక సాయం మంజూరు చేస్తుంది. ఆ తరువాత మూడు లేదా నాలుగు నెలలకు చెక్కులను ఎమ్మెల్యేల చేతుల మీదుగా బాధితులకు అందజేస్తారు. అయితే 2018లో మూడు వేలకు పైగా సీఎంఆర్ఎఫ్ చెక్కుల్లో లక్షలాది రూపాయలు అధికార పార్టీ ఎమ్మెల్యేల దగ్గరకు వెళ్లాయి. వారు ప్రత్యేకంగా సూచించిన పేర్లకే రూ.10 లక్షలు రూ.15 లక్షల దాకా సీఎంఆర్ఎఫ్ చెక్కులు అందినట్టు తెలిసింది.

నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
ఎల్బీనగర్ -మహేశ్వరం
మంగళవారం | ఫిబ్రవరి 20, 2024 | www.navatelangana.com

బీసీ యువజన విభాగం
రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా ప్రీతం కుమార్



నవతెలంగాణ- నాగోల్

తెలంగాణ రాష్ట్ర బీసీ యూత్ అసోసియేషన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా ఎల్బీనగర్ నియోజకవర్గం నాగోలు డివిజన్‌కు చెందిన సి.జి.ప్రీతం కుమార్ నియమితులయ్యారు. ఈ మేరకు సోమవారం ఆయన మాట్లాడుతూ బీసీ సంఘం తనను గుర్తించి, నమ్మకంతో యువజన విభాగానికి రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా ఎంపిక చేయడం చాలా సంతోషంగా ఉందన్నారు. అనంతరం బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షులు, రాజ్యసభ సభ్యులు ఆర్.కృష్ణయ్య, బీసీ సంఘం నేతలకు కృతజ్ఞతలు తెలియజేశారు.

వారంలో ఒక్కరోజైనా చేనేత వస్త్రాలు ధరించాలి

రాష్ట్ర పర్యాటక అభివృద్ధి సంస్థ మాజీ చైర్మన్ ఉప్పల శ్రీనివాసగుప్త



నవతెలంగాణ- నాగోల్

వారంలో ఒక్కరోజైనా చేనేత వస్త్రాలను ధరించి, నేతన్నలకు చేయూత నివ్వామని రాష్ట్ర పర్యాటక అభివృద్ధి సంస్థ మాజీ చైర్మన్ ,అంతర్జాతీయ వైశ్య ఫెడరేషన్ జాతీయ కార్యనిర్వాక అధ్యక్షుడు ఉప్పల శ్రీనివాసగుప్త అన్నారు. ఈ మేరకు సోమవారం ఆయన మాట్లాడుతూ చేనేత వస్త్రాలకు ప్రాధాన్యత కల్పించాలనే ఉద్దేశంతో తాను ప్రతి సోమవారం నేత వస్త్రాలను ధరిస్తున్నట్టు తెలిపారు. ఈ స్ఫూర్తితో రాష్ట్రంలోని ప్రతి ఒక్కరూ వారంలో ఒక్కరోజైనా చేనేత వస్త్రాలను ధరించాలని, చేనేత కార్మికులు ఆర్థికంగా మరింత ముందుకు వెళ్లే విధంగా కృషి చేయాలని కోరారు.



టెన్త్ విద్యార్థులకు స్టడీ మెటీరియల్ అందజేత

నవతెలంగాణ - ఎల్బీనగర్

ప్రభుత్వ పాఠశాలల్లో చదివే విద్యార్థులకు వరల్డ్ విజన్ సంస్థ సభ్యుల ఆధ్వర్యంలో ఎల్బీనగర్ ఎమ్మెల్యే దేవిరెడ్డి సుధీర్ రెడ్డి సోమవారం ఉచితంగా స్టడీ మెటీరియల్‌ను అందజేశారు. ఈ సందర్భంగా సుధీర్ రెడ్డి మాట్లాడుతూ ముఖ్యంగా వరల్డ్ విజన్ సంస్థ సభ్యులు వెనుకబడిన ప్రాంతాలను గుర్తించి, అక్కడ చదివే పేద విద్యార్థులకు స్టడీ మెటీరియల్ ఇవ్వడం అభినందనీయం అని అన్నారు. రాబోయే పదవ తరగతి పరీక్షలకు ఈ స్టడీ మెటీరియల్ ఎంతగానో ఉపయోగపడుతుందన్నారు.

చదువుల విషయంలో ప్రైవేట్ పాఠశాలలకు ధీటుగా ప్రభుత్వ పాఠశాలలు పోటీ పడుతున్నాయని చెప్పారు. పరీక్షల సమయంలో ఎలాంటి ఒత్తిడి లేకుండా ప్రశాంతంగా చదవాలని విద్యార్థులకు సూచించారు. ఈ కార్యక్రమంలో వరల్డ్ విజన్ సభ్యులు కృష్ణ, విజయ్ కుమార్, పలువురు కాలనీవాసులు మాల్లోజు రవి, ప్రకాష్, లక్ష్మయ్య తదితరులు పాల్గొన్నారు.

నైపుణ్యతను గుర్తించి ప్రోత్సహించాలి



- సైకాలజిస్ట్ శైలజ

నవతెలంగాణ - చైతన్యపురి

విద్యార్థుల్లో దాగి ఉన్న నైపుణ్యతను గుర్తించి, ప్రోత్సహించాలని ప్రముఖ సైకాలజిస్ట్, సహజ ఫౌండేషన్ చైర్మన్ శైలజ అన్నారు. త్రివేణి పాఠశాల పదవ వార్షికోత్సవ వేడుకలకు సోమవారం ఆమె ముఖ్య అతిథిగా హాజరై కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా శైలజ మాట్లాడుతూ పిల్లలు మొబైల్ వాడే స్థితిని గమనించాలని, రోజు పిల్లలతో గడపాలని అన్నారు. అనంతరం త్రివేణి సంస్థల చైర్మన్ గోవర్ధన్ రెడ్డి మాట్లాడుతూ విద్యార్థులు సందేశాత్మక ప్రదర్శనలు చూపారని కొనియాడారు. పాఠశాల దశలోని విద్యార్థులు మంచి నడవడిక నేర్చుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో డైరెక్టర్ సునీల్, ప్రధానోపాధ్యాయురాలు యోగేశ్వరి, ఉపాధ్యాయ బృందం, సిబ్బంది పాల్గొన్నారు.

అధిక సాంద్రత పద్ధతిలో పత్తి సాగుపై అవగాహన



నవతెలంగాణ-హయత్ నగర్

అధిక సాంద్రత పద్ధతిలో పత్తి సాగు అనే అంశంపై సోమవారం హయత్ నగర్‌లో ఉన్న క్రీడా(వ్యవసాయ పరిశోధన సంస్థ)కిసాన్ మేళా ఆధ్వర్యంలో రైతులకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా నాగపూర్‌కు చెందిన క్రీడా డైరెక్టర్ వై జీ ప్రసాద్ మాట్లాడుతూ..రైతులు అధిక సాంద్రత పద్ధతిలో పత్తి సాగు చేయడం వలన అధిక దిగుబడులు పొందడమే కాకుండా యాంత్రీకరణ, కలుపు యాజమాన్యం, పోషకాల యాజమాన్యం సులువుగా ఉంటుందన్నారు. ఇందుకోసం కేంద్ర ప్రభుత్వం రైతులకు అన్ని రకాల సహకారాలను కేవీకేల ద్వారా అందిస్తుందన్నారు. అనంతరం కేవీకే హెడ్‌డీ వీ కే రమణ మాట్లాడుతూ రైతులు కస్టర్ పద్ధతిలో సాగు చేస్తే నూతన పద్ధతులు పాటించడం, మార్కెటింగ్ సులభమన్నారు. తర్వాత నూతన వంగడాలను వాడడం సమగ్ర కలుపు నివారణ విషయాల గురించి వివరించారు. తదనంతరం పుస్తక ప్రచురణ ప్రతులను విడుదల చేశారు. వివిధ పంటలలో అధిక సాంద్రత సాధించిన రైతులను సన్మానించారు. ఈ కార్యక్రమంలో క్రీడా శ్రీనివాసరావు, శాస్త్రవేత్తలు సంజీవ రెడ్డి, జిల్లా వ్యవసాయ అధికారి గీతా, శాస్త్రవేత్త వాణి, కేవీకే శాస్త్రవేత్తలు విజయ్ కుమార్, సిబ్బంది సుధీర్, శ్రీకృష్ణ, రామకృష్ణ, సుదర్శన్ రెడ్డి, సునీత్, సాయి వర్ధన్ తదితరులు పాల్గొన్నారు.

కాంగ్రెస్‌లో చేరిన కౌన్సిలర్ కవితా శేఖర్



నవతెలంగాణ-తుర్కయంజాల్

తుర్కయంజాల్ మున్సిపాలిటీ చైర్ పర్సన్ మల్ రెడ్డి అనురాధ రామిరెడ్డి ఆధ్వర్యంలో కమ్మగూడ 19వ వార్డు కౌన్సిలర్ నారని కవితా శేఖర్ గౌడ్ సోమవారం కాంగ్రెస్‌లో చేరారు. ఈ సందర్భంగా కవితా శేఖర్‌గౌడ్ మాట్లాడుతూ తన వార్డు అభివృద్ధి కోసం కాంగ్రెస్ పార్టీలో చేరినట్లు తెలిపారు. మల్‌రెడ్డి బ్రదర్స్ నాయకత్వంలోనే నియోజకవర్గ అభివృద్ధి సాధ్యమని జోస్యం చెప్పారు. మున్సిపల్ చైర్ పర్సన్ మల్‌రెడ్డి అనురాధ రాంరెడ్డి సహకారంతో ఇప్పటికే తమ వార్డులో అనేక అభివృద్ధి పనులు చేపట్టామన్నారు. వార్డు పరిధిలో నూతన కాలనీలు పెరుగుతున్న నేపథ్యంలో అభివృద్ధి కుంటుపడకూడదన్న ఉద్దేశంతో పార్టీ మారినట్టు చెప్పారు. గతంలో మున్సిపాలిటీలో మల్ రెడ్డి బ్రదర్స్‌కు ప్రధాన అనుచరుడిగా ఉన్నానని గుర్తుచేశారు. వారి బాటలో నడిచి వార్డును మరింత అభివృద్ధి చేస్తానని ధీమా వ్యక్తం చేశారు.

ట్రాఫిక్‌కు అంతరాయం కల్గించొద్దు : డిప్యూటీ కమిషనర్ జయంత్



నవతెలంగాణ - మలక్‌పేట్

ట్రాఫిక్‌కు అంతరాయం కల్గించకుండా వ్యాపారాలు చేసుకోవాలని డిప్యూటీ కమిషనర్ జయంత్ తోపుడు బండ్ల యజమానులకు సూచించారు. మలక్ పేట్ సర్కిల్‌లో తోపుడు బండ్ల వ్యాపారులతో సోమవారం ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా డిప్యూటీ కమిషనర్ మాట్లాడుతూ ఆయా ప్రాంతాలను మూడు జోన్లుగా విభజించినట్టు తెలిపారు. రెడ్ జోన్, అంబర్ జోన్ లో కాకుండా గ్రీన్ జోన్‌లో వ్యాపారాలు చేసుకుంటూ అధికారులకు సహకరించాలని కోరారు. రెడ్ జోన్ మినహాయించి గ్రీన్, అంబర్ జోన్‌లలో వీధి విక్రయాలు సజావుగా జరుపుకోవాలని డీపీవో యుగంధర్ అన్నారు. వీధి వ్యాపారాలు సజావుగా జరిగేందుకు టౌన్ వెండింగ్ కమిటీ (టీవీసీ) ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. ఈ కమిటీ నిర్ణయం మేరకు పలు వీధి విక్రయదారులతో మార్గదర్శనం చేయనున్నారు. ఈ సమావేశంలో స్థానిక బల్దియా ఉప కమిషనర్, అర్బన్ కమ్యూనిటీ డిపార్ట్ మెంట్, డిప్యూటీ ప్రాజెక్ట్ ఆఫీసర్, టౌన్ ప్లానింగ్ ఏసీపీ, ట్రాఫిక్ ఇనిస్పెక్టర్లు, టీపీసీ కమిటీ మెంబెర్స్ తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా సేవాలాల్ జయంతి వేడుకలు



నవతెలంగాణ-బడంగ్‌పేట్

మహేశ్వరం నియోజకవర్గం బడంగ్‌పేట్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో ఉన్న అల్మాస్‌గూడలో గిరిజన సంఘం వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో సంత్ సేవాలాల్ మహారాజ్ 285వ జయంతి వేడుకలను సోమవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా గిరిజన సంఘం వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షులు ధన్‌సింగ్ నాయక్ సేవాలాల్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో ప్రధాన కార్యదర్శి ఏ.మోహన్ నాయక్, గౌరవ అధ్యక్షులు వి.లాలు నాయక్, సలహాదారులు అమీన్ సింగ్, గణేష్, ఉపాధ్యక్షులు శంకర్ నాయక్, రవీందర్, సహాయ కార్యదర్శి రాజు నాయక్, ఆర్గనైజింగ్ సెక్రటరీ హిరులాల్ నాయక్, బహుగుణ నాయక్, శంకర్ నాయక్, వెంకట్రామ్ నాయక్, రేవ్ సింగ్ వివిధ కాలనీల బంజారా నాయకులు తదితరులు పాల్గొన్నారు.

'ధీరత్వానికి ప్రతీక ఛత్రపతి శివాజీ మహారాజ్'





నవతెలంగాణ-బడంగ్ పేట్

మహేశ్వరం నియోజకవర్గం బడంగ్‌పేట్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో ఉన్న బాలాపూర్ శివాజీ చౌక్ వద్ద బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కొలన్ శంకర్ రెడ్డి ఆధ్వర్యంలో శివాజీ జయంతి వేడుకలను సోమవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా శివాజీ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.

నవతెలంగాణ - చైతన్యపురి



ధీరత్వానికి ప్రతీక ఛత్రపతి శివాజీ మహారాజ్ అని రాష్ట్ర యువజన కాంగ్రెస్ పార్టీ నాయకులు చిలుక ఉపేందర్ రెడ్డి అన్నారు. ఆర్కేపురం డివిజన్ సిరీనగర్ కాలనీలో గణేష్ మహారాజ్ యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో సోమవారం శివాజీ జయంతిని ఘనంగా నిర్వహించారు.

ఈ సందర్భంగా ఉపేందర్ రెడ్డి శివాజీ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో కళ్యాణ్, స్వరూప్, సతీష్, భవానీ, శశిధర్, రాహుల్, గౌరవ్, గణపతి, సాయి చరణ్ సోమేష్ తదితరులు పాల్గొన్నారు.

నవతెలంగాణ-హయత్ నగర్

ఛత్రపతి శివాజీ మహారాజ్ జయంతి సందర్భంగా ఎల్బీనగర్ నియోజకవర్గం మన్సూరాబాద్ డివిజన్ జడ్జెస్ కాలనీలో సోమవారం శివాజీ విగ్రహానికి ఎల్బీనగర్ నియోజకవర్గం పార్టీ ఇంచార్జి, టీపీసీసీ ప్రతినిధి జక్కిడి ప్రభాకర్ రెడ్డి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో డీసీసీ ప్రధాన కార్యదర్శి కళ్లెం నర్సింహా రెడ్డి, కెకెసి రాష్ట్ర నాయకులు రాజశేఖర్ రెడ్డి, మన్సూరాబాద్ డివిజన్ ఉపాధ్యక్షులు ఆలూరి పుల్లయ్య, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు పృథ్వీరాజ్, మోహన్ రెడ్డి, జైపాల్ రెడ్డి, మహేందర్ జడ్జెస్ కాలనీ సంక్షేమ సంఘం అధ్యక్షులు సభ్యులు తదితరులు పాల్గొన్నారు.



నవతెలంగాణ- నాగోల్

కుల మతాలకతీతంగా యావత్ దేశం గర్వించదగ్గ గొప్ప నాయకుడు, కోట్లాది భారతీయులకు స్ఫూర్తిదాయకుడు ఛత్రపతి శివాజీ మహారాజ్ అని రాష్ట్ర పర్యాటక సంస్థ మాజీ చైర్మన్, అంతర్జాతీయ వైశ్య ఫెడరేషన్ జాతీయ నిర్వాహక అధ్యక్షుడు ఉప్పల శ్రీనివాస గుప్తా అన్నారు. ఛత్రపతి శివాజీ జయంతి సందర్భంగా నాగోల్, జై పూర్‌కాలనీ హనుమాన్ టెంపుల్‌లో శివాజీ మహారాజ్ టీం ఆధ్వర్యంలో సోమవారం శోభాయాత్ర నిర్వహించారు. అనంతరం శివాజీ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో బీజేపీ ఓబీసీ రాష్ట్ర కోశాధికారి చింతల సురేందర్ నాథ్ యాదవ్, నాగోల్ డివిజన్ బీఆర్ఎస్ డివిజన్ అధ్యక్షులు తూర్పాటి చిరంజీవి, బీఆర్ఎస్ సీనియర్ నాయకులు అనంతుల రాజిరెడ్డి, చెరుకు ప్రశాంత్ గౌడ్, యాదిలాలు, జైపూర్ కాలనీ అధ్యక్షుడు యాదగిరి, యువజన సంఘం నాయకులు పాల్గొన్నారు.

నవతెలంగాణ - బడంగ్‌పేట్

మహేశ్వరం నియోజకవర్గ పరిధిలోని బడంగ్‌పేట్ మున్సిపల్ కార్పొరేషన్ అల్మాస్‌గూడలో సోమవారం ఛత్రపతి శివాజీ మహారాజ్ జయంతిని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో టీపీసీసీ ప్రధాన కార్యదర్శి, మేయర్ చిగిరింత పారిజాత నర్సింహారెడ్డి, ఫ్లోర్ లీడర్ వంగేటి ప్రభాకర్ రెడ్డి, కార్పొరేటర్ పెద్దబావి సుదర్శన్ రెడ్డి, నాయకులు బోయపల్లి గోవర్ధన్ రెడ్డి, బోయపల్లి రాఘవేందర్ రెడ్డి, చిగిరింత దయాసాగర్ రెడ్డి, రంజిత్, దీక్షిత్, పెద్దబావి నాగనందీశ్వర్, సామ వరుణ్, తిరుమల్ తదితరులు పాల్గొన్నారు.



పేద విద్యార్థులకు బ్యాగులు పంపిణీ



నవతెలంగాణ - చైతన్యపురి

అక్షిత ఫౌండేషన్ ఆధ్వర్యంలో పాఠశాల విద్యార్థులకు సోమవారం పుస్తకాలు, బ్యాగులను అందజేసినట్లు ఆ ఫౌండేషన్ చైర్మన్ రాపాక సన్నీ కుమార్ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ ఫౌండేషన్ ద్వారా ఎంతో మంది నిరుపేదలకు అండగా ఉంటూ అన్నదానం, ఆర్థిక సాయం, నిత్యవసర సరుకుల పంపిణీ, ప్రభుత్వ పాటశాల విద్యార్థులకు ఉచితంగా బ్యాగులు, నోట్ పుస్తకాలు, షూ, స్టేషనరీ అందజేసినట్లు తెలిపారు. బడికి రాని వారికి కౌన్సిలింగ్ ఇచ్చి, వారిని స్కూల్ లో చేర్పించడం, నిరుపేదలు బట్టలు, దుప్పట్లు పంచడం, చలివేంద్రాలు ఏర్పాటు, అనారోగ్యంతో బాధ పడుతున్న వృద్ధులను హాస్పిటల్‌లో చేర్పించడం వంటి కార్యక్రమాలు కాకుండా సమాజంలో జరిగే అవినీతిని ప్రశ్నిస్తూ..ఎంతో మందికి ఆదర్శంగా నిలుస్తున్నామని వివరించారు.



మహేశ్వరం నియోజకవర్గ పరిధిలోని బడంగ్‌పేట్ మున్సిపల్ కార్పొరేషన్ బాలాపూర్‌కు చెందిన సీనియర్ నాయకులు మాజీ ఎంపీపీ, సామల రంగా రెడ్డి ఆధ్వర్యంలో నూతనంగా నిర్మించిన ఆంజనేయస్వామి దేవస్థానంలో విగ్రహ ప్రతిష్ఠ కార్యక్రమంలో టీపీసీసీ ప్రధాన కార్యదర్శి, మేయర్ చిగిరింత పారిజాత నర్సింహారెడ్డి, ఫ్లోర్ లీడర్ వంగేటి ప్రభాకర్ రెడ్డి, కార్పొరేటర్ బండారి మనోహర్, ఎర్ర జైహింద్ తదితరులు పాల్గొన్నారు.

నవతెలంగాణ - బడంగ్‌పేట్

'ఆలయ అభివృద్ధికి కృషి చేస్తా'



నవతెలంగాణ-సంతోషనగర్

ఆలయ అభివృద్ధికి కృషి చేస్తామని ధ్యానాంజనేయ పాలక మండలి చైర్మన్ నల్లా రఘుమారెడ్డి, ఈఓ శ్రీనివాస శర్మ అన్నారు. కర్మన్‌ఘాట్ లోని ధ్యానాంజనేయ ఆలయంలో రూ.42 లక్షలతో నిర్మించిన ఓవర్హెడ్ ట్యాంకు, రేకుల షెడ్, తాగునీటి శుద్ధి కేంద్రాన్ని సోమవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ దాతల సహాయ సహకారాలతో ఆలయాన్ని అన్ని విధాలుగా అభివృద్ధి చేస్తామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ధర్మకర్తలు అంజిరెడ్డి, మధుసాగర్, సురేందర్రెడ్డి, కిరణ్ కుమార్, తిరుమలేష్, ఆనంద్ గౌడ్, శ్రీనివాస్ యాదవ్ లు పాల్గొన్నారు.

మలక్‌పేట్ డీఐగా ఆంజనేయులు



నవతెలంగాణ- సంతోష్ నగర్/ మలక్‌పేట్

మలక్‌పేట్ పోలీస్ స్టేషన్ డిటెక్టివ్ ఇనిస్పెక్టర్‌గా పి.ఆంజనేయులు నియమితులయ్యారు. గతంలో రాచకొండ పోలీస్ కమిషనరేట్‌లో పనిచేసిన ఆయనను మల్టీజోన్-2కు అటాచ్ చేశారు. అక్కడి నుంచి ప్రస్తుతం మలక్‌పేట్‌కు డీఐగా బదిలీపై వచ్చారు. ఇప్పటి వరకు మలక్‌పేట్ డీఐగా వ్యవహరించిన జయరామ్ ఈనెల 5న బదిలీపై మల్టీ జోన్-2కు అటాచ్ చేశారు. గతేడాది జులైలో బాధ్యతలు స్వీకరించిన ఆయన ఏడు మాసాల్లోనే బదిలీ అయ్యారు.

పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన



నవతెలంగాణ-తుర్కయంజాల్

తుర్కయంజాల్ మున్సిపాలిటీ కమ్మగూడ పరిధిలోని 22,19 ..తుర్కయంజాల్‌లోని 21వ వార్డులలో రూ.4 కోట్ల62 లక్షలతో చేపట్టిన అభివృద్ధి పనులకు చైర్ పర్సన్ మల్ రెడ్డి అనురాధ రాంరెడ్డి, వైస్ చైర్ పర్సన్ గుండ్లపల్లి హరిత ధనరాజ్ గౌడ్, కౌన్సిలర్లతో కలిసి సోమవారం ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డి శంకుస్థాపనలు చేశారు. తర్వాత తుర్కయంజాల్ మున్సిపాలిటీ కమ్మగూడ సర్వే నెంబర్ 212 పరిధిలో సేవాలాల్ మహారాజ్ గుడి వద్ద పూజలు చేశారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ సీఎం రేవంత్ రెడ్డి అన్ని వర్గాల ప్రజలు ఆనందంగా ఉండాలనే నేపథ్యంలో 6 గ్యారెంటీలను ప్రవేశపెట్టారన్నారు. ఇప్పటికే రెండింటిని అమలు చేసినట్టు తెలిపారు. వచ్చే నెలలో మరో రెండు అమలు కాబోతున్నట్లు చెప్పారు. ప్రజా పాలనలో అధికారులు, కౌన్సిలర్లు సమన్వాయంతో పని చేయాలని కోరారు. మున్సిపాలిటీలోని కాలనీల అభివృద్ధికి కృషి చేస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో కమిషనర్ సత్యనారాయణ రెడ్డి, మున్సిపాలిటీ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షురాలు కౌన్సిలర్ కొత్త కుర్మా మంగమ్మ శివకుమార్, మున్సిపాలిటీ ఫ్లోర్ లీడర్ కోశిక ఐలయ్య, బీఆర్ఎస్ పార్టీ ఫ్లోర్ లీడర్ రామావత్ కళ్యాణ్ నాయక్, టీపీసీసీ సభ్యులు, కౌన్సిలర్ కాకుమాను సునీల్, కౌన్సిలర్లు కుంట ఉదయశ్రీ గోపాల్ రెడ్డి, నక్క శివలింగం గౌడ్, మేతరి అనురాధ దర్శన్, గుండా భాగ్యమ్మ ధనరాజ్, నారని కవిత శేఖర్ గౌడ్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు సామా భీమిరెడ్డి, వంగేటి గోపాల్ రెడ్డి, శ్యామల, తాటిచెట్టు అశోక్ గౌడ్, రేవెల్లి యాదగిరి, మోహన్ నాయక్, దేశ నాయక్ తదితరులు పాల్గొన్నారు.

ప్రధాన రహదారి మూసివేత



నవతెలంగాణ-హయత్ నగర్

ఓ ప్రవేటు బిల్డింగ్ యజమాని ప్రధాన రహదారిని తన అవసరాల నిమిత్తం పూర్తిగా మూసివేశాడు. వివరాల్లోకి వెళితే.. మన్సూరాబాద్ డివిజన్ పరిధిలోని సరస్వతీ నగర్‌లో ఉన్న ప్రధాన రహదారిని పూర్తిగా మూసివేసి, బిల్డింగ్ నిర్మాణ పనులు పూర్తి చేశాడు. దీంతో కాలనీ వాసులు కొందరు అతనిపై ఆగ్రహం వ్యక్తం చేశారు. కానీ సంబంధించిన అధికారులు మాత్రం తమకేమీ పట్టనట్లు వ్యవహరించారని స్థానికులు ఆరోపిస్తున్నారు.

రైతుల అభివృద్ధికే ప్రాధాన్యత : డీసీసీబీ చైర్మన్ సత్తయ్య



నవతెలంగాణ-తుర్కయంజాల్

రైతుల అభివృద్ధే లక్ష్యంగా సహకార సంఘాలను ముందుకు తీసుకెళ్తున్నామని డీసీసీబీ చైర్మన్, తుర్కయంజాల్ ఎఫ్ఎస్‌సీఎస్ చైర్మన్ కొత్తకుర్మ సత్తయ్య అన్నారు. సహకార సంఘం చైర్మన్‌గా పదవీ బాధ్యతలు చేపట్టి నాలుగేండ్లు పూర్తి చేసుకున్న సందర్భంగా సోమవారం సత్తయ్యను డైరెక్టర్లు, బ్యాంక్ సిబ్బంది సన్మానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బ్యాంక్ అభివృద్ధి కోసం, రైతు సంక్షేమం కోసం అహర్నిశలు కృషి చేస్తున్నట్టు తెలిపారు. నాలుగేండ్ల కాలంలో బ్యాంక్ టర్నోవర్ రెట్టింపు చేశామన్నారు. అంతేకాదు డిపాజిట్లు రూ.72.28 కోట్లకు చేర్చామని చెప్పారు. రైతులకు దీర్ఘకాలిక అప్పులు రూ.24.05, బంగారు ఆభరణాలపై అప్పులు రూ.48.26 ఇచ్చామన్నారు. హెచ్డీసీసీబీ అప్పుతో తొర్రూరులో 5వేలు మెట్రిక్ టన్నుల (60000 ఎస్ ఎఫ్ టీ) సామర్థ్యం గల రెండు గోడౌన్స్ పూర్తి చేశామన్నారు. 1500 మెట్రిక్ టన్నుల సామర్థ్యం గల కోల్డ్ స్టోరేజీలు నిర్మాణంలో ఉన్నాయని అన్నారు. రైతులకు సంఘం తరపున 600 స్ప్రేయర్లు, 10 పవర్ వీడర్లు, రెండు చాఫ్ కట్టర్లు, 802 టార్పాలిన్లు ఇచ్చామని చెప్పారు. ఎఫ్ఎస్-సీఎస్ ఆధ్వర్యంలో వృద్ధులకు కంటి పరీక్షలు చేయించి, కండ్ల అద్దాలు పంపిణీ చేశామన్నారు. ఈ కార్యక్రమంలో సంఘం వైస్ చైర్మన్ కొత్త రాంరెడ్డి, డైరెక్టర్లు వంగేటి లక్ష్మారెడ్డి, సామ సంజీవరెడ్డి, చెక్క లక్ష్మమ్మ, కుతాడి నర్సింగరావు, చాపల యాదగిరి, కొంద్రు స్వప్నశ్రీనివాస్, శీలం లక్ష్మమ్మ, జక్క కృష్ణారెడ్డి, సామ సత్యనారాయణ రెడ్డి, జక్క రాంరెడ్డి, జిట్టా భార్గవి, బ్యాంక్ సీఈఓ వై. రాందాస్ తదితరులు పాల్గొన్నారు.

గృహ ప్రవేశ వేడుకకు హాజరైన వజ్రేష్ యాదవ్



నవతెలంగాణ-శామీర్‌పేట

మేడ్చల్ నియోజకవర్గం, శామీర్‌పేట మండలం, పొన్నాల గ్రామంలో మాజీ ఉప సర్పంచ్ గడ్డం రమేష్ సోమవారం నూతన గృహ ప్రవేశం కార్యక్రమం చేపట్టారు. ఈ గృహప్రవేశ వేడుకకు కాంగ్రెస్ పార్టీ మేడ్చల్ ఇన్‌చార్జి తోటకూర వజ్రేష్ యాదవ్ పార్టీ శ్రేణులతో కలిసి హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో మూడుచింతలపల్లి జెడ్పీటీసీ హరివర్ధన్ రెడ్డి, మున్సిపల్ అధ్యక్షుడు జైపాల్ రెడ్డి, యాష్కీ శంకర్ గౌడ్, మహేందర్ యాదవ్ తదితరులున్నారు.

శామీర్‌పేట తహశీల్దార్‌గా పి.యాదగిరి రెడ్డి



నవతెలంగాణ-శామీర్‌పేట

శామీర్‌పేట మండల తహశీల్దార్‌గా పి. యాదగిరిరెడ్డి సోమవారం బాధ్యతలు చేపట్టారు. సూర్యపేట జిల్లా తుంగతుర్తి మండల తహశీల్దార్‌గా సేవలందించి బదిలీపై శామీర్‌పేటకు వచ్చారు. ఈ సందర్భంగా ఆయనను స్థానిక ఎంపీపీ దాసరి ఎల్లుబాయిబాబు, ఎంపీటీసీలు మర్యాదపూర్వకంగా కలిశారు. పూలబొకే అందజేసి శాలువాతో సత్కరించి స్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీలు దప్పు సాయిబాబా, ఇందిరా తదితరులు పాల్గొన్నారు.

అవిశ్వాసం నెగ్గిన అసమ్మతి కార్పొరేటర్లు



- 20 మంది కార్పొరేటర్ల మద్దతు
- పోలీసుల మధ్య అవిశ్వాస తీర్మానం
- త్వరలో కాంగ్రెస్‌లో చేరనున్న కార్పొరేటర్లు

నవతెలంగాణ-జవహర్‌నగర్

జవహర్‌నగర్ మున్సిపల్ కార్పొరేషన్ కార్పొరేటర్లు గత కొద్దిరోజులుగా అవిశ్వాస తీర్మానం జరగాలని మేడ్చల్ జిల్లా కలెక్టర్‌కు వినతి పత్రం అందజేశారు. రెండు వర్గాలుగా చీలిపోయిన కార్పొరేటర్లు క్యాంపులు నిర్వహించారు. కలెక్టర్ ఆదేశాల మేరకు సోమవారం పోలీస్ బందోబస్తు మధ్య అవిశ్వాస తీర్మానం నిర్వహించారు. జవహర్ నగర్ మున్సిపల్ కార్యాలయంలో అసమ్మతి కార్పొరేటర్లు అవిశ్వాసంలో విజయం సాధించారు. వారు త్వరలో కాంగ్రెస్ పార్టీలో చేరబోతున్నారు.

ఉత్కంఠ భరితంగా రోజుకో మలుపు తిరుగుతూ సాగిన అవిశ్వాసం ఎట్టకేలకు క్లారిటీ వచ్చింది. సోమవారం జవహర్ నగర్ మున్సిపల్ కార్పొరేషన్‌లో మేడ్చల్ జిల్లా కలెక్టర్ గౌతమ్ ఆదేశాల మేరకు ఉదయం 11గంటలకు రిటర్నింగ్ అధికారి వెంకట ఉపేందర్‌రెడ్డి సమక్షంలో మేయర్ మేకల కావ్యపై అసమ్మతి కార్పొరేటర్లు అవిశ్వాస తీర్మానం ప్రవేశ పెట్టారు. కార్పొరేషన్‌లో మొత్తం 28మంది ఉండగా 16వ డివిజన్ కార్పొరేటర్ విశ్రాంతమ్మ అనారోగ్యంతో మృతి చెందారు. మిగిలిన 27 మంది కార్పొరేటర్లలో డిప్యూటీ మేయర్‌వర్గం 19 మందితో క్యాంపు నడిపించారు. తటస్థంగా ఉన్నా 28వ డివిజన్ కార్పొరేటర్ నిహారిక కూడా మద్దతుగా నిలిచారు. 20 మంది మేయర్ కావ్యకు వ్యతిరేకంగా అవిశ్వాస తీర్మానానికి మద్దతు పలికారు. మిగిలిన 7మంది మేయర్‌కు మద్దతుగా నిలిచారు. దీంతో అవిశ్వాసం నెగ్గారు. అనంతరం రిటర్నింగ్ అధికారి మాట్లాడుతూ కలెక్టర్ ఆదేశాల మేరకు ఉదయం 11 గంటలకు అవిశ్వాస తీర్మానం చేపట్టామని, అవిశ్వాస తీర్మానంలో జరిగిన పూర్తి సమాచారాన్ని కలెక్టర్‌కు తెలియజేస్తామని తెలిపారు. కలెక్టర్ ఆదేశాల మేరకు నిర్ణయం తీసుకుంటామని అన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ తాజ్ మోహన్ రెడ్డి, కాప్రా తహశీల్దార్ సుచరిత, ఆర్‌వో ప్రభాకర్ యాదవ్, సీనియర్ అసిస్టెంట్ శ్రీనివాస్ రెడ్డి, జవహర్ నగర్ సీఐ సీతారాం, ఎస్సైలు అనీల్ కుమార్ యాదవ్, అనీల్ కుమార్‌రెడ్డి, లక్ష్మణ్, మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.

అసమ్మతి కార్పొరేటర్లపై మండిపాటు

- షోకాజు నోటీసులు అందుకున్న వారి ఓట్లు చెల్లుతాయా?
- భూ కబ్జాలకు అడ్డుగా ఉన్నాననే నాపై అవిశ్వాసం : మేయర్ మేకల కావ్య

నవతెలంగాణజవహర్ నగర్

నేరారోపణలతో జిల్లా కలెక్టర్ జారీ చేసిన షోకాజు నోటీసులు అందుకున్న వారి ఓట్లు ఎలా చెల్లుతాయని మేయర్ మేకల కావ్య ప్రశ్నించారు. అవిశ్వాసం ప్రవేశ పెట్టిన కొద్దీ సేపటికే బయటికి వచ్చిన ఆమె మీడియాతో మాట్లాడుతూ బీఆర్ఎస్ పార్టీ కండువా కప్పుకొని కాంగ్రెస్ పార్టీకి వత్తాసు పలకడం ఎంతవరకు సమంజసమని, భూ కబ్జాలు చేసుకోవడమే వారికి ముఖ్యమైన పని అని ఎద్దేవా చేశారు. డిప్యూటీ మేయర్‌పై 18 కేసులు ఉన్నా పోలీసులు పీడీ యాక్ట్ ఎందుకు నమోదు చేయలేదని, షోకాజ్ నోటీసులు అందుకున్న కార్పొరేటర్లు లలిత యాదవ్, శాంతి కోటేష్ గౌడ్, బల్లిరోజాలపై ఎందుకు కలెక్టర్ చర్యలు తీసుకోవడం లేదని మండిపడ్డారు. కార్పొరేటర్లు కాక ముందుకు గుడిసెల్లో ఉంటూ, బైక్ లపై తిరిగే వీళ్ల బహుళ అంతస్తులు కట్టుకొని కోట్లకు ఎలా పరిగెత్తారని అన్నారు. ప్రభుత్వ భూములు కబ్జా చేయడం, అక్రమ లే ఔట్‌లు చేసి అమాయక ప్రజలకు అమ్ముకోవడం వారి అసలు వృత్తి అని, ప్రభుత్వ భూములలో వారి అక్రమాలకు అడ్డుగా ఉన్నానని తనపై అవిశ్వాస తీర్మానం తెరపైకి తీసుకొచ్చారన్నారు. అసమ్మతి కార్పొరేటర్ల అసలు నిజరూపం జవహర్ నగర్ ప్రజలంతా గమనిస్తున్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్లు ఏ కే మురుగేష్, జిట్టా శ్రీవాణి శ్రీనివాస్ రెడ్డి, మెట్టు ఆశా కుమారి, ఆలూరి సంగీత రాజశేఖర్, కుతాడి శ్రీకాంత్, సతీష్ కుమార్, పాల్గొన్నారు.



కరాటే పోటీలో విద్యార్థుల ఉత్తమ ప్రతిభ



- ఐదు బంగారు, ఐదు వెండి, మూడు కాంస్య పతకాలు కైవసం

నవతెలంగాణ-కాప్రా

యూసఫ్ గూడలోని కోట్ల విజయభాస్కర్ రెడ్డి ఇండోర్ స్టేడియంలో నాల్గో జాతీయస్థాయి కరాటే పోటీలను రుద్రమ్మదేవి షోటోఖాన్ కరాటే అకాడమీ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ పోటీలలో కుషాయిగూడ, చర్లపల్లికి చెందిన విద్యార్థులు ఉత్తమ ప్రతిభ కనబరిచి ఐదు బంగారు పతకాలు, ఐదు వెండి పతకాలు, మూడు కాంస్య పతకాలు సాధించారని కరాటే మాస్టర్ బుడిగే రవికుమార్ గౌడ్ సోమవారం తెలిపారు. శ్రీశాంత్‌గౌడ్, నిశాంత్, ధనుష్, అద్విక్ రెడ్డి, భార్గవ్ బంగారు పతకాలు సాధించారు. బ్రాహ్మిణి, గాయత్రి, గౌతమ్, కుశాల్, అభిరామ్ వెండి పతకాలు సాధించగా రుద్రాక్ష, లోహిత్, వేదాన్ష్ కాంస్య పతకాలు సాధించారు. ఈ కరాటే పోటీలలో పతకాలు సాధించిన విద్యార్థులకు ఆర్గనైజేషన్ రవి, లక్ష్మీ సామ్రాజ్యం, విక్టరీ షోటోఖాన్ కరాటే ఇండియా చీఫ్ రంగు మల్లికార్జున గౌడ్, కరాటే మాస్టర్ బాబురావు, శివకోటి మాస్టర్లు విద్యార్థులకు సర్టిఫికెట్లు, పతకాలు అందజేశారు.

ఘనంగా శాస్త్రవేత్త నికోలస్ కోపర్నికస్ జయంతి



నవతెలంగాణ-కాప్రా

తెలంగాణ ప్రజా సాంస్కృతిక కేంద్రం స్ఫూర్తి గ్రూప్ ఆధ్వర్యంలో చర్లపల్లి జిల్లా పరిషత్ హై స్కూల్ ఆవరణలో ప్రముఖ శాస్త్రవేత్త నికోలస్ కోపర్నికస్ జయంతిని నిర్వహించారు. ఈ సందర్భంగా 'శాస్త్రీయ దృక్పథం ఆవశ్యకత'పై విద్యార్థులకు అవగాహన కల్పించారు. ముందుగా కోపర్నికస్ చిత్రపటానికి హై స్కూల్ ప్రధానోపాధ్యాయురాలు శోభ పూల మాలను వేసి నివాళులర్పించారు. అనంతరం స్కూల్ కార్యక్రమాల నిర్వాహకులు విజయ్ కుమార్ నివాళులర్పించి మాట్లాడుతూ.. అనేకమంది శాస్త్రజ్ఞుల కృషి ఫలితంతో నేడు అనేక సౌకర్యాలు వచ్చాయని తెలిపారు. అటువంటి వారిలో కోపర్నికస్ ముందున్నారని పేర్కొన్నారు. అనంతరం ప్రజాతంత్ర ఉద్యమ నాయకులు కేకే ప్రసాద్ బాబు మాట్లాడుతూ.. కోపర్నికస్ 550 ఏండ్ల క్రితం భూమి బల్లపురుగా ఉందని బైబిల్‌లో చేర్చారని తెలిపారు. భూమి గుండ్రంగా ఉందని, భూమి తన చుట్టూ తాను తిరుగుతూ, సూర్యుని చుట్టూ తిరుగుతున్నదని బోధించారు. దానికి ఆనాటి చర్చి మత పెద్దలు ఆయను తీవ్రమైన నిర్బంధాలు గురి చేశారు. ఆయన సత్యం కోసం నిలిచి శాస్త్రవిజ్ఞానాన్ని ప్రజలకు అందించడంలో ముందున్నారని చెప్పారు. ఆ తర్వాత కాలంలో గెలీలియో, బ్రూనో లాంటి శాస్త్రవేత్తలు ఈ సిద్ధాంతాన్ని రుజువులతో నిరూపించారని తెలిపారు. ప్రతి విద్యార్థి దేనినైనా గుడ్డిగా నమ్మకుండా ప్రశ్నించడం ద్వారా దాని లోతుల్లోకి వెళ్లి నూతన ఆవిష్కరణలు చేయాలని చెప్పారు. ప్రధానోపాధ్యాయురాలు శోభ మాట్లాడుతూ అనేక మంది శాస్త్రవేత్తల కృషి ఫలితంతోనే నేడు ప్రపంచం ముందుకు వెళ్తుందన్నారు. విద్యార్థులు చక్కగా చదువుకొని భవిష్యత్‌లో శాస్త్రవేత్తలు కావాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో స్ఫూర్తి గ్రూప్ బాధ్యులు యాదగిరిరావు, కర్రె మల్లేశం, రాజమల్లు, ఉపాధ్యాయులు, విద్యార్థులు ఉన్నారు.

ప్రభుత్వ భూముల్లో యథేచ్ఛగా అక్రమ నిర్మాణాలు



- రెవెన్యూ అధికారుల నిర్లక్ష్యమే కారణమా?

నవతెలంగాణ-బోడుప్పల్

ప్రభుత్వ భూములను కాపాడాలని రాష్ట్ర ప్రభుత్వం ఓ వైపు గొంతు చించుకుని అరుస్తుంటే మేడిపల్లి మండల పరిధిలోని రెవెన్యూ అధికారులకు అవేమి పట్టినట్లుగానే వ్యవహరిస్తున్నారు. వివరాల్లోకి వెళ్లితే మేడిపల్లి మండలం మేడిపల్లి రెవెన్యూ పరిధిలోని సర్వే నెంబరు (62/1)లో ఉన్న ప్రభుత్వ భూమిలో కొందరు కబ్జా దారులు తప్పుడు పత్రాలను సృష్టించి రాత్రికి రాత్రే నిర్మాణాలు చేపడుతున్నారు. మేడిపల్లి మండల రెవెన్యూ ఇన్‌స్పెక్టర్ పర్యవేక్షణ లేకపోవడంతో కబ్జాదారులపై ఉన్నతాధికారులకు తప్పుడు సమాచారం ఇవ్వడంతో విలువైన ప్రభుత్వ భూములు ఆక్రమణకు గురవుతున్నాయి. ఇప్పటికైనా అధికారులు స్పందించి ప్రభుత్వ భూముల్లో చేపట్టిన నిర్మాణాలపై చర్యలు తీసుకోవాలని ప్రజలు, సామజిక కార్యకర్తలు డిమాండ్ చేస్తున్నారు.

ఫిట్‌నెస్ లేని స్కూల్ బస్సులను నడుపుతున్న పాఠశాలలపై చర్యలు తీసుకోవాలి



- ఏఐవైఎఫ్ మేడ్చల్ జిల్లా కార్యదర్శి టి. సత్య ప్రసాద్

నవతెలంగాణ-కాప్రా

ఫిట్‌నెస్ లేని బస్సులను నడుపుతూ విద్యార్థులను ఇబ్బందులకు గురి చేస్తున్న భాష్యం పాఠశాలపై ఆర్టీఏ అధికారులు చర్యలు తీసుకోవాలని అఖిల భారత యువజన సమాఖ్య (ఏఐవైఎఫ్) మేడ్చల్ జిల్లా కార్యదర్శి టి. సత్య ప్రసాద్ డిమాండ్ చేశారు. సోమవారం ఆయన మాట్లాడుతూ..కాప్రా మండలం, సాకేత్‌లో గల భాష్యం బ్లూమ్స్ పాఠశాలకు చెందిన బస్సు ఫిట్‌నెస్ లేని కారణంగా రోడ్డు మధ్యలోనే ఆగిపోయిందని తెలిపారు. దీంతో విద్యార్థులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నారని చెప్పారు. ధనార్జనే ధ్యేయంగా వ్యవహరిస్తున్న కార్పొరేట్ పాఠశాలల యాజమాన్యం విద్యార్థులకు మౌలిక సదుపాయాలను కల్పించడంలో పూర్తిగా విఫలం చెందారని ధ్వజమెత్తారు. ఫీజులతో పాటు విద్యార్థుల బాధ్యతను సైతం పాఠశాలల యాజమాన్యాలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. జిల్లా వ్యాప్తంగా అనేక పాఠశాలల బస్సులు తరచూ రోడ్డు ప్రమాదాలకు గురవుతున్నా సంబంధిత అధికారులు పట్టించుకోవడం లేదని వాపోయారు. తక్షణమే ఆర్టీఏ అధికారులు స్పందించి పాఠశాలల బస్సులను తనిఖీ చేయాలని, ఫిట్‌నెస్ లేని బస్సులను సీజ్ చేయాలని వారు డిమాండ్ చేశారు.



ప్రజావాణి అర్జీలను త్వరగా పరిష్కరించాలి



నవతెలంగాణ-సిటీబ్యూరో

ప్రజావాణిలో వచ్చిన అర్జీలను త్వరితగతిన పరిష్కరించాలని మేడ్చల్-మల్కాజిగిరి జిల్లా కలెక్టర్ గౌతమ్ అన్నారు. సోమవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో జరిగిన ప్రజావాణి కార్యక్రమంలో అదనపు కలెక్టర్ విజయేందర్ రెడ్డితో కలిసి కలెక్టర్ ప్రజల నుంచి అర్జీలను స్వీకరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఎప్పటి ఫిర్యాదులను అప్పుడే పరిష్కరించాలని సంబంధిత అధికారులను సూచించారు. ఈ సందర్భంగా ప్రజావాణికి 184 అర్జీలు వచ్చినట్టు తెలిపారు. ఈ కార్యక్రమంలో డీఆర్ఓ హరిప్రియ, వివిధ శాఖల జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులకు ఉద్వేగాలపై అవగాహన అవసరం

- సెంట్రల్ యూనివర్సిటీ ప్రొఫెసర్ పద్మజ
- అనురాగ్ యూనివర్సిటీలో యూత్ వెల్నెస్ పై సదస్సు



నవతెలంగాణ-ఘట్కేసర్

ప్రస్తుత పరిస్థితుల్లో యువతకు ఉద్వేగాలపై అవగాహన కల్పించాల్సిన అవసరం ఉందని హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీ సైకాలజీ డిపార్టుమెంట్ హెచ్‌వో డీ ప్రొఫెసర్ జి.పద్మజ తెలిపారు. సోమవారం ఘట్కేసర్ లోని అనురాగ్ యూనివర్సిటీ, సైకాలజిస్టుల సంఘం ఏపీఏ ఇండియా ఆధ్వర్యంలో యూత్ వెల్నెస్‌పై కార్యశాల నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ప్రొఫెసర్ పద్మజ పాల్గొని మాట్లాడుతూ.. పాఠశాల స్థాయి నుంచి కళాశాల స్థాయి వరకు ఉద్వేగాలను ఎలా అర్థం చేసుకోవాలి, ఎలా అదుపులో ఉంచుకోవాలనే విషయాలపై విద్యార్థులకు శిక్షణ ఇవ్వాల్సిన అవసరం ఉందన్నారు. అనురాగ్ యూనివర్సిటీ, ఏపీఏ ఇండియా ఇలాంటి కార్యక్రమాలు నిర్వహించడం అభినందనీయమని ప్రశంసించారు. సైకాలజిస్ట్ డాక్టర్ సి.వీరేందర్ మాట్లాడుతూ యుక్త వయసు వారిలో ప్రవర్తన సమస్యలు పెరుగుతున్నాయని వివరించారు. విద్యాసంస్థలలో మానసిక ఆరోగ్యంపై అవగాహన సదస్సులు నిర్వహించాలన్నారు. సైకాలజిస్ట్ విశేష్ మాట్లాడుతూ తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు నేటితరం ఆలోచనా విధానాన్ని అర్థం చేసుకొని తగిన సూచనలు ఇవ్వాలని వివరించారు. సైకాలజిస్ట్, యూనివర్సిటీ డైరెక్టర్ డాక్టర్ మహిపతి శ్రీనివాసరావు మాట్లాడుతూ యుక్త వయసు వారిలో సెల్ఫ్ కేర్ పట్ల శ్రద్ధ తగ్గుతోందని, తల్లిదండ్రులు ఉపాధ్యాయులు దానిపై దృష్టి సారించాలని తెలిపారు. ఏపీఏ ఇండియా నేషనల్ వర్కింగ్ ప్రెసిడెంట్ కృష్ణ భరత్ మాట్లాడుతూ ఏపీఏ ఇండియా ఆధ్వర్యంలో రానున్న రోజుల్లో మానసిక ఆరోగ్యంపై విస్తృతంగా కార్యక్రమాలు నిర్వహిస్తామన్నారు. యూత్ వెల్నెస్‌పై నిర్వహించిన కార్యక్రమానికి సహకరించిన అనురాగ్ యూనివర్సిటీ యాజమాన్యానికి కృతజ్ఞతలు తెలిపారు. అనంతరం వక్తలను ఏపీఏ ఇండియా జాతీయ అధ్యక్షులు డాక్టర్ జి. రాజేశ్వరరావు, జాతీయ ఉపాధ్యక్షుడు మోహన్ దేశ్ పాండే, జాతీయ కార్యదర్శి రవి భార్గవ్, తెలంగాణ వర్కింగ్ ప్రెసిడెంట్ రేణుక లింగాల, గ్రేటర్ హైదరాబాద్ కమిటీ ప్రెసిడెంట్ వీరభద్రరావులు సత్కరించారు. కార్యక్రమానికి అనుసంధాన కర్తగా ఏపీఏ ఇండియా హైదరాబాద్ కమిటీ సంయుక్త కార్యదర్శి ఉషశ్రీ వ్యవహరించారు. ఈ కార్యక్రమంలో అనురాగ్ యూనివర్సిటీ స్కూల్ ఆఫ్ మానేజ్మెంట్ హెడ్ డాక్టర్ వి. విష్ణు వందన, ఏపీఏ ఇండియా తెలంగాణ కమిటీ ఉపాధ్యక్షులు ధనశ్రీ నాయుడు, శివరాం ప్రసాద్, కార్యదర్శి షర్మిల, తెలంగాణ ప్రోగ్రామ్స్ కో ఆర్డినేటర్ సంతోష్, హైదరాబాద్ కమిటీ సభ్యులు సుమ కవిత, విజయ అంబటి, ప్రోగ్రామ్స్ కో ఆర్డినేటర్స్ లహరి, మానస, అనురాగ్ యూనివర్సిటీ అధ్యాపకులు తదితరులు పాల్గొన్నారు.

తహశీల్దార్ వెంకట నరసింహారెడ్డికి సన్మానం



నవతెలంగాణ-శామీర్‌పేట

ఇటీవల బదిలీపై వచ్చి మూడు చింతలపల్లి మండల తహశీల్దార్‌గా బాధ్యతలు చేపట్టిన వెంకట నరసింహారెడ్డిని సోమవారం పలువురు ప్రజాప్రతినిధులు, వివిధ పార్టీల నాయకులు కలిసి మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా శాలువాతో సత్కరించి స్వాగతాభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మూడుచింతలపల్లి మాజీ సర్పంచ్ జాము రవి , ఎంపీటీసీ పారుపల్లి నాగరాజు, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు బొమ్మలపల్లి నరసింహులు యాదవ్ , నర్సింలు, శ్రీనివాస్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

రోడ్డును లెవల్ చేయాలని డిప్యూటీ కమిషనర్‌కు వినతి



నవతెలంగాణ-ఉప్పల్

వెంకటసాయి నగర్ కాలనీలోని బీరప్ప దేవాలయం రోడ్డు లెవెల్ లేక గుంతలు గుంతలుగా ఉండడంతో కాలనీవాసులు ఆలయానికి వచ్చే భక్తులకు ఇబ్బంది కలుగుతుందని, మూసి నాలా చుట్టూ ఉన్న ఫెన్సింగ్ గేట్లు తెరిచడంతో నాలాలో చెత్త వేస్తున్నారని, ఆ చెత్తను వీధి కుక్కలు రోడ్డు పైకి లాక్కొస్తున్నాయని, దీంతో కాలనీ కాలనీవాసులకు ఇబ్బందులకు గురవుతున్నారని ఉప్పల్ డిప్యూటీ కమిషనర్ కు కాలనీవాసులు సోమవారం వినతి పత్రం అందజేశారు. ఈ మేరకు డిప్యూటీ కమిషనర్ మాట్లాడుతూ సమస్యల పరిష్కారం కోసం సంబంధిత అధికారులను పంపించి పరిష్కరిస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో కాలనీవాసులు విజయేందర్ రెడ్డి, ఆర్. గోవింద్, అశోక్, శీను, మహేష్, నవీన్, శంకర్, బలేష్ యాదవ్, సునీల్, అనిల్, తదితరులు పాల్గొన్నారు.

మార్చి 3 నుంచి 6 వరకు పల్స్ పోలియో

- ఐదేండ్లలోపు చిన్నారులకు వేయించాలి
- మేడ్చల్-మల్కాజిగిరి జిల్లా కలెక్టర్ గౌతమ్



నవతెలంగాణ-సిటీబ్యూరో

మార్చి 3-6వ తేదీ వరకు పల్స్ పోలియో కార్యక్రమం ఉంటుందనీ, ఐదేండ్లలోపు చిన్నారులందరికీ పోలియో చుక్కలు వేయించి పోలియో రహిత సమాజాన్ని నిర్మించాలని మేడ్చల్-మల్కాజ్ గిరి జిల్లా కలెక్టర్ గౌతమ్ తెలిపారు. సోమవారం కలెక్టరేట్‌లోని వీసీ హాల్‌లో ఏర్పాటు చేసిన జిల్లా టాస్క్ ఫోర్స్ సమన్వయ సమావేశంలో కలెక్టర్ మాట్లాడారు. మార్చి 3న బూత్ స్థాయిలో, 4, 5, 6 తేదీల్లో ఇంటింటికీ వెళ్లి ఆశావర్కర్లు పోలియో చుక్కలు వేస్తారని తెలిపారు. పల్స్ పోలియో కార్యక్రమాన్ని విజయవంతం చేసేందుకు అన్ని శాఖల అధికారులు సమన్వయంతో పని చేయాలన్నారు. హై రిస్క్ ప్రాంతాలపై ప్రత్యేక దృష్టి పెట్టాలన్నారు. హై రిస్క్ ప్రాంతాలైన మురికివాడలు, సంచార జాతులు, ఇటుక బట్టీలు, నిర్మాణ స్థలాల్లో నివసిస్తున్న ప్రాంతాలను గుర్తించి అక్కడ పోలియో బూతులను ఏర్పాటు చేయాలని సూచించారు. అంగన్‌వాడీ కేంద్రాల్లో పల్స్ పోలియో కేంద్రాలను ఏర్పాటు చేయాలన్నారు. పోలియో చుక్కలు వేసేందుకు విస్తృతంగా ప్రచారం చేయాలన్నారు. చిన్నారులకు పోలియో వ్యాధి సోకకుండా ఉండేందుకు ప్రభుత్వం చేపట్టిన పల్స్ పోలియో కార్యక్రమంలో పెద్ద ఎత్తున ప్రజలు పాల్గొని చిన్నారులకు పోలియో చుక్కలు వేయించాలన్నారు. ప్రసార మాధ్యమాల ద్వారా కూడా విస్తృతంగా ప్రచారం చేయాలన్నారు. విద్యాశాఖ అధికారులు విద్యార్థులతో పోలియో మీద ర్యాలీలు నిర్వహించాలన్నారు. జీహెచ్ఎంసీ పరిధిలోని మున్సిపల్ కమిషనర్ల సహాయంతో పోలియో చుక్కలు వేసేలా చర్యలు తీసుకోవాలన్నారు. మసీదు, ఆలయాలు, సినిమా థియేటర్లు రైల్వే స్టేషన్లలో పోలియో చుక్కల గురించి అనౌన్స్ చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా వైద్య, ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ రఘునాథ స్వామి, జిల్లా ఇమ్యునైజేషన్ అధికారి సరస్వతి, శిశుసంక్షేమ అధికారి కష్టారెడ్డి, వైద్యాధికారులు, జిల్లా ప్రోగ్రాం ఆఫీసర్లు, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

బీసీల కులగణన చేపట్టడం హర్షనీయం

- బీసీ కులాల ఐక్య వేదిక మల్కాజిగిరి నియోజకవర్గ కన్వీనర్ కామల్ల ఐలన్న



నవతెలంగాణ-కాప్రా

తెలంగాణ ప్రభుత్వం రాష్ట వ్యాప్తంగా కులాల వారీగా బీసీల కులగణన చేపట్టడం హర్షనీయమని బీసీ కులాల ఐక్య వేదిక మల్కాజిగిరి నియోజకవర్గ కన్వీనర్ కామల్ల ఐలన్న అన్నారు. అసెంబ్లీలో తీర్మానని ప్రవేశపెట్టిన సందర్భంగా సైనిక్ పూరి చౌరస్తాలో బీసీ కుల సంఘాల నాయకులు మహాత్మ జ్యోతిరావు పూలే విగ్రహానికి పాలాభిషేకం, పూల మాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఐలన్న మాట్లాడుతూ.. అసెంబ్లీ ఎన్నికలకు కాంగ్రెస్ పార్టీ ఎన్నికల మేనిఫెస్టోలో కులగణన చేపడుతామని ఇచ్చిన హామీకి కట్టుబడి సీఎం రేవంత్ రెడ్డి నేతృత్వంలో రాష్ట్ర బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ గౌడ్ ఆధ్వర్యంలో అసెంబ్లీలో ఏకగ్రీవ తీర్మానం చేయడం హర్షనీయమన్నారు. ఈ కార్యక్రములో బీసీ కులాల ఐక్య వేదిక నాయకులు, రొయ్యల కృష్ణమూర్తి, వగ్గు చంద్రశేఖర్, పిట్టల శ్రీనివాస్, రమేష్ , అప్పాలా శ్రీనివాస్, మనోజ్ చారి, సి.ఎచ్. రాంమోహన్, సర్వేష్, పిట్టల భాస్కర్ , ఎల్లం మల్లేష్, పరందాములు, ఉడుత నవీన్, ఎస్.ప్రభాకర్, కాసర్ల నాగరాజు, పేపర్ శ్రీనివాస్, కె.మల్లయ్య, బాలాజీ, సీతారామ వర్మ, కిరణ్ కుమార్, అజీజ్, జులకంటి జనార్ధన్, ఎం. సత్తయ్య, బి.రమేష్ చారి, సుధాకర్ చారి, పి. బ్రహ్మం, వడ్డి శ్రీనివాస్ , మామిండ్ల గోపాల్, ఎస్.సతీష్, రవి, తదితరులు పాల్గొన్నారు.

నిమ్స్‌కు మరో రెండు బ్యాటరీ వాహనాలు



నవతెలంగాణ-సిటీబ్యూరో

కరూర్ వైశ్య బ్యాంక్ సౌజన్యంతో నిమ్స్ ఆస్పత్రిలో రోగుల సౌకర్యార్థం రూ.23 లక్షల వ్యయంతో రెండు (14 సీట్ల) బ్యాటరీ వాహనాలను కరూర్‌వైశ్య బ్యాంక్ అబిడ్స్ డివిజనల్ ఆపరేటింగ్ ఆఫీసర్ ఎం.వెంకటేశ్వర రావు నిమ్స్ డైరెక్టర్ నగరి బీరప్పకి అందజేశారు. ఈ రెండు వాహనాలతో కలిపి మొత్తం 8 వాహనాలు అందుబాటులోకి వచ్చాయి. ఈ కార్యక్రమంలో మెడికల్ సూపరింటెండెంట్ డాక్టర్ నిమ్మ సత్యనారాయణ, డిప్యూటీ మెడికల్ సూపరింటెండెంట్ డాక్టర్ కృష్ణారెడ్డి, బ్యాంక్, నిమ్స్ ఉద్యోగులు పాల్గొన్నారు.

గంగా ఎన్‌క్లేవ్ కాలనీలో సమస్యలు పరిష్కరించాలి

- ప్రజావాణిలో డిప్యూటీ కమిషనర్‌కు వినతి



నవతెలంగాణ-అల్వాల్

గంగా ఎన్‌క్లేవ్ కాలనీలో పార్కు అభివృద్ధి, డ్రయినేజీ వ్యవస్థ మెరుగుపరచుటకు, ప్రతి రోజు మంచినీటి వాటర్ ట్యాంక్ సరఫరా చేయాలని జేఏసీ నాయకుడు సురేందర్‌రెడ్డి ప్రజావాణిలో డిప్యూటీ కమిషనర్ శ్రీనివాసరెడ్డికి వినతిపత్రం అందజేశారు. ఆయన వెంట శ్రీకాంత్‌రెడ్డి, సురేందర్‌రెడ్డి, సురేష్, రెహమాన్, విష్ణు, తదితరులున్నారు.

జొన్నాడ బాధితులకు ఆర్థికసాయం

- మాజీ ఎమ్మెల్సీ డి.రాజేశ్వర్రావు



నవతెలంగాణ-కూకట్‌పల్లి

జోన్నాడ మెతడిస్ట్ బాధితులకు మాజీ ఎమ్మెల్సీ డి.రాజేశ్వర్రావు, వైద్య సహాయం నిమిత్తము, ఆర్థిక సాయం అందజేశారు. జొన్నాడలోని బాధితులను, ఆస్పత్రిలో పరామర్శించారు. ఈ కార్యక్రమంలో ఆల్విన్ కాలని డివిజన్ ప్రెసిడెంట్ రెవ రాజు, ఎమ్, శామ్యూల్, ఏమ్, సత్యరాజు, డి.రాంబాబు, ప్రభాకర్, మోసెస్, విజయ్, తదితరులు పాల్గొన్నారు.

27కు నులిపురుగుల దినోత్సవం వాయిదా

- మేడ్చల్-మల్కాజిగిరి డీఎండ్‌హెచ్‌ఓ డాక్టర్ రఘునాథస్వామి



నవతెలంగాణ-సిటీబ్యూరో

నేడు నిర్వహించనున్న నులిపురుగుల దినోత్సవాన్ని ఈ నెల 27వ తేదీకి వాయిదా వేస్తున్నట్టు మేడ్చల్-మల్కాజిగిరి జిల్లా వైద్య, ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ రఘునాథస్వామి తెలిపారు. ఈ మేరకు సోమవారం ఒక ప్రకటన విడుదల చేశారు. పరిపాలనా కారణాల వల్ల ఈ నిర్ణయం తీసుకున్నట్టు తెలిపారు. ఈ కార్యక్రమానికి అంతరాయం కలగకుండా ఉండేలా సవరించిన షెడ్యూల్‌ను తెలియజేస్తున్నట్టు తెలిపారు. ఇందుకు జిల్లా ప్రజలు, అధికారులు, లైన్ డిపార్ట్‌మెంట్ల అధికారులు సహకరించాలని కోరారు.

నర్సింహారెడ్డి ఇంజినీరింగ్ కళాశాలలో ఆన్‌లైన్ ఫ్యాకల్టీ డెవలప్‌మెంట్ ప్రోగ్రాం



నవతెలంగాణ-హైదరాబాద్

మైసమ్మగూడలోని నర్సింహారెడ్డి ఇంజినీరింగ్ కళాశాలలో సోమవారం స్కూల్ ఆఫ్ కంప్యూటర్ సైన్స్ వారు వారం రోజులపాటు ఆన్‌లైన్ ఫ్యాకల్టీ డెవలప్‌మెంట్ ప్రోగ్రాం ఆన్ ఎమర్జింగ్ టూల్స్ అండ్ టెక్నిక్స్ ఇన్ క్లౌడ్ కంప్యూటింగ్ డేటా సైన్స్" అంశం పై కంప్యూటర్ సైన్స్ ఆఫ్ ఇండియా, హైదరాబాద్ చాప్టర్ సహకారంతో ఆన్‌లైన్‌లో వారం రోజుల పాటు వర్క్ షాప్‌ను నిర్వహించనున్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా నర్సింహా రెడ్డి ఇంజినీరింగ్ కళాశాల సెక్రటరీ జక్కుల త్రిశూల్ రెడ్డి పాల్గొన్నారు. మాట్లాడుతూ ప్రస్తుత కార్పొరేట్ ప్రపంచంలో ఎమర్జింగ్ టూల్స్ ముఖ్య పాత్రను పోషిస్తున్నాయి అని, భవిష్యత్తులో క్లౌడ్ కంప్యూటింగ్ డేటా సైన్స్ పాత్ర ఎంతో కీలకం అని, వాటి ప్రాముఖ్యతను ఇంజినీరింగ్ ఫ్యాకల్టీకి వారం పాటు వర్క్ షాప్ నిర్వహించి, వారికి శిక్షణ నిర్వహించడం అనేది ఎంతో సంతోషాన్ని కలిగించే అంశం అని తెలియజేశారు. కళాశాల చీఫ్ ప్యాట్రన్ డీన్ డా.బి.రామసుబ్బారెడ్డి మాట్లాడుతూ ఈ వర్క్ షాప్ ఫ్యాకల్టిస్‌కి ఎంతో ఉపయోగకరమైన వర్క్ షాప్ అని, దీని ద్వారా దాదాపు 900 మందికి పైగా ఫ్యాకల్టిస్ ఇండస్ట్రీ పర్సన్స్‌కి ఉపయోగం అని తెలిపారు. అలాగే ప్యాట్రన్ సిఎస్ఈ. ఎచ్ఓడి డా.ఏవిఎల్ యెస్.సుజిత్ మాట్లాడుతూ ఎమర్జింగ్ టూల్స్ సాఫ్ట్వేర్ రంగంలోనే కాకుండా అన్ని రంగాలలో అభివృద్ధికి ముఖ్య భూమికను పోషిస్తున్న సాంకేతిక అంశాలు అన్నారు. సిఎస్ఈ.(ఎమర్జింగ్) ఎచ్ఓడి. డా. పార్ధ సారధి మాట్లాడుతూ స్కూల్ అఫ్ కంప్యూటర్ సైన్స్ ఎన్నో వినూత్న కార్యక్రమాలకు శ్రీకారం చుడుతూ ఫ్యాకల్టిస్‌లో విద్యార్థులలో సృజనాత్మకతను వెలికితీస్తుంది అది ఫ్యాకల్టీకి ఎంతో గర్వకారణం అని తెలిపారు. కళాశాల ప్రిన్సిపాల్ డా. ఆర్.లోకనాధం మాట్లాడుతూ నరసింహా రెడ్డి ఇంజినీరింగ్ కళాశాలలో ఒక సంవత్సర కాలంలోనే ఎన్నో అంశాల మీద వివిధ డిపార్ట్మెంట్స్ వర్క్ షాప్‌లను విద్యార్థుల సృజనాత్మకతను పెంచే విధంగా హకాథాన్ లాంటి కార్యక్రమాలు నిర్వహిస్తూన్నము అని తెలియజేశారు. రిసోర్సు పర్సన్స్ డా. కె.శ్రీదివ్య "డేటా అనలిటిక్స్ బిగ్ డేటా అనలిటిక్స్" అనే అంశం మీద ప్రసంగించారు. అనంతరం డా. ఎస్. నాగేశ్వర్ రావు "స్టాటిస్టిక్స్ అండ్ డేటా విజువలైజెషన్ టెక్నిక్స్ యూజింగ్ ఆర్ ప్రోగ్రామింగ్" అనే అంశం మీద ప్రసంగించడం జరిగింది. ఈ శిక్షణ కార్యక్రమానికి 600 మందికి శిక్షణ ఇవ్వాల్సి ఉండగా కానీ 16 రాష్ట్రాల నుండి ఫ్యాకల్టిస్ కార్పొరేట్ ఎంప్లాయిస్ అందరు కలిసి దాదాపు 927 రిజిస్ట్రేషన్ చేసుకున్నారు అని కార్యక్రమ కన్వీనర్స్ డా. పల్లెల దిలీప్ కుమార్ రెడ్డి, డా. నిడమానూరు శ్రీనివాస్ తెలిపారు. అందరి సహకారంతో భవిష్యత్తులో ఎన్నో మంచి వర్క్ షాప్స్ కాన్ఫరెన్స్‌లు నిర్వహిస్తామని తెలిపారు.

అవయవదానంపై అవగాహన సదస్సు

- చనిపోయిన బ్రతికుండే అవకాశం కేవలం అవయవ దానం చేసిన వారికే లభిస్తుంది
- పది నిమిషాలకు ఒక రోగి అవయవ మార్పిడికి ఎదురు చూడగా దాతలు 0.8 శాతం మాత్రమే ఉన్నారు
- అవయవ దానం చేసి జీవితాలను కాపాడండి
- దేహదానం చేసి వైద్య విద్యార్థుల నైపుణ్యానికి దోహదపడండి



నవతెలంగాణ-కూకట్‌పల్లి

అవయవ దానంపై ఉన్న అనేక అపోహలను తొలగించడానికి కూకట్‌పల్లి వెంకట్ రావు నగర్ కాలని కమ్యూనిటీ హాల్‌లో అమ్మ నేత్ర, అవయవ, శరీర దాన ప్రోత్సాకుల సంఘం ఆధ్వర్యంలో అవగాహన సదస్సు నిర్వహించారు. ప్రముఖ విద్యావేత్త బోయినపల్లి కిషన్ రావు అధ్యక్షతన నిర్వహించిన ఈ కార్యక్రమంలో అమ్మ నేత్ర, అవయవ, శరీర దానం ఆర్గనైజేషన్ వ్యవస్థాపక అధ్యక్షుడు, జి.ఈశ్వర లింగం, సలహాదారు నాగేశ్వర రావులు మాట్లాడుతూ.. అవయవదానం, దేహ దానం పై సమాజంలో నెలకొన్న అనేక అపోహలను ప్రస్తావిస్తూ, శాస్త్రీయ విజ్ఞానం అభివృద్ధి చెందిన ఈ దశలో ప్రజలు శాస్త్రీయ దృక్పథం అలవరుచుకోవాలని కోరారు. లక్షలాది రోగులు అవయవ మార్పిడి ద్వారా తమ ప్రాణాలను కాపాడుకోవడానికి ఎదురు చూస్తున్నారని, చనిపోయినా జీవించే అవకాశం కేవలం అవయవ దానం చేసిన వారికే లభిస్తుందనీ, అవయవ దానం ద్వారా వారికి పునర్జీవితం ప్రసాదించడానికి దాతలు ముందుకు రావాలని కోరారు. వైద్య, విద్యార్థులు తమ వైద్య విద్యలో చేయవలసిన పరిశోధనకు తగిన మృతదేహాలు లభించడం లేదని, ఫలితంగా వైద్య విద్యార్థుల్లో వృత్తి నైపుణ్యం లోపిస్తుందని తెలిపారు. ఇందుకు దాతలు ముందుకు వచ్చి తమ మరణానంతరం తమ దేహాన్ని వైద్య పరిశోధనల నిమిత్తం దానం చేయాలని తెలిపారు. డాక్టర్ భార్గవి గైనకాలజిస్ట్ మాట్లాడుతూ..అవయవ మార్పిడి ద్వారా పునర్జీవితం పొందడానికి లక్షలాది మంది రోగులు నమోదు చేసుకుని, దాతల కోసం ఎదురు చూస్తున్నారని పేర్కొన్నారు. గత సంవత్సరం మూడు లక్షల మంది రోగులు అవయవ మార్పిడి కోసం నమోదు చేసుకోగా, ఆ సంఖ్య ప్రతి పది నిమిషాలకు ఒక రోగి చొప్పున పెరుగుతున్నదని, అయితే దాతల సంఖ్య 0.8 శాతం మాత్రమే ఉందని, దాతలు ఉదార స్వభావంతో ముందుకు వస్తే తప్ప వారి జీవితం ముందుకు సాగదని వారు అర్ధాంతరంగా జీవితాలు ముగించాల్సిందే అని తెలిపారు. కుమారి శ్రావణి మాట్లాడుతూ..మరణానంతరం లభించే ఇన్సూరెన్స్ సొమ్ము కోసం పాలసీని తీసుకుంటున్న ప్రజలు, తమ అవయవాలను, దేహాన్ని దానం చేయడానికి అదే స్ఫూర్తితో ముందుకి రావాలని కోరారు. సభాధ్యక్షుడు కిషన్ రావు మాట్లాడుతూ.. అవయవ దానం, దేహ దానం పై ఉన్న అపోహలను తొలగించడానికి ఇలాంటి సదస్సులు విస్తృతంగా నిర్వహించాలని పేర్కొన్నారు. ఈ దిశగా సదస్సు నిర్వహణకు చొరవ చూపిన పసుపులేటి రమాదేవి,బి వి.రాఘవయ్య దంపతులను అభినందించారు. వేగంగా విలువలు మారుతున్న ప్రస్తుత సమాజంలో ఇతరుల ప్రాణాలను కాపడాటానికి వైద్య పరిశోధనల నిమిత్తం, అవయవ దానం , దేహ దానం చేయడానికి ముందుకు వచ్చిన దాతలను అభినందించారు. ఇందుకు అమ్మ నేత్ర, అవయవ, దేహ దానం ప్రోత్సాక సంస్థ చేస్తున్న కృషిని కొనియాడారు. ఈ సమావేశంలో ఐద్వా సీనియర్ నాయకురాలు వాణి, ఐద్వా కేంద్ర కమిటీ సభ్యులు ఆశాలత, ప్రగతి నగర్ మాజీ సర్పంచ్ శాంతి, బిహెచ్ఈఎల్ ఉద్యోగుల నాయకులు సాంబశివ రావు, వినోద్, లక్ష్మి వినోద్, తదితరులు అవయవ దానం,దేహ దానం ఆవశ్యకతను వివరించారు. రమా దేవి దేహ దానం కోసం వాగ్దాన పత్రం ఇదివరకే సమర్పించానని తెలిపారు. రాఘవయ్య దేహ దానం కోసం వాగ్దాన పత్రాన్ని ఈశ్వర లింగం అందజేశారు. ఈ అవగాహన సదస్సు నిర్వహణకు సహకరించిన సుధ, అలాగే వెంకట్రావు నగర్ కాలనికి చెందిన మహిళలకు రమా దేవి కృతజ్ఞతలు తెలిపారు.

మాధవరం పుట్టిన రోజు వేడుకలు



- నోట్ బుక్స్ పంపిణీ చేసిన అనిల్ రెడ్డి

నవతెలంగాణ-కూకట్‌పల్లి

కూకట్‌పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు జన్మదినోత్సవం సందర్భంగా ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు ఆల్విన్ కాలని డివిజన్ గౌరవాధ్యక్షుడు అనిల్ రెడ్డి, నోట్ బుక్స్ పంపిణీ చేశారు. ఆల్విన్ కాలని డివిజన్ ఎల్లమ్మ బండలోని, జెడ్‌పిహెచ్ఎస్ పాఠశాలలో యువనేత దొడ్ల రామక్రిష్ణ గౌడ్‌తో కలిసి, పాఠశాల విద్యార్థులతో ఎమ్మెల్యే కృష్ణారావు పుట్టిన రోజు వేడుకలు ఘనంగా నిర్వహించారు. అనంతరం 5 వందల మంది విద్యార్థులకు రాత పుస్తకాలను పంపిణీ చేస్తూ బాగా చదువుకుని రాబోయే పరీక్షల్లో మంచి మార్కులతో ఉత్తీర్ణులు కావాలని విద్యార్థులకు అనిల్ రెడ్డి సూచించారు. ఈ కార్యక్రమంలో నాగభూషణం, జగదీష్, అశోక్, ప్రదీప్, ఆదర్శ్, రాజు, బాలు తదితరులు పాల్గొన్నారు.



ఎమ్మెల్యే కృష్ణారావు జన్మదినం సందర్భంగా ఆల్విన్ కాలని డివిజన్ పరిధిలోని, ఎన్టీఆర్ నగర్‌లోని షిరిడి సాయిబాబా దేవాలయంలో, యువనేత దొడ్ల రామకృష్ణ గౌడ్ ఆధ్వర్యంలో ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు.



ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు జన్మదిన వేడుకలలో నియోజకవర్గ కోఆర్డినేటర్ సతీష్ అరోరా, కార్పొరేటర్ పగుడాల శిరీష బాబురావు, తదితరులు పాల్గొన్నారు.
నవతెలంగాణ-కేపీహెచ్‌బీ



ఎమ్మెల్యే మాధవరం పుట్టిన రోజు సందర్భంగా మహిళలకు కుట్టు మిషన్‌ల పంపిణీ చేసిన తూము శ్రావణ్ కుమార్ ...





కృష్ణారావు జన్మదినోత్సవ సందర్భంగా కార్పొరేటర్ ఆవుల రవీందర్ రెడ్డి ఆధ్వర్యంలో బాలానగర్‌లో కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలిపారు. నవతెలంగాణ-బాలానగర్



మాధవరం కృష్ణారావు జన్మదినం సందర్భంగా శుభాకాంక్షలు తెలియజేసేందుకు కూకట్‌పల్లి నియోజకవర్గంలోని పలు డివిజన్లలో ఏర్పాటు చేసిన ఫ్లెక్సీలను, హోర్డింగ్లను తొలగించిన, జీహెచ్ఎంసీ అధికారులపై చర్యలు తీసుకోవాలని కూకట్‌పల్లి బీఆర్ఎస్ పార్టీ అనుబంధ సంస్థల నాయకులు జోనల్ కమిషనర్, డిప్యూటి కమిషనర్లకు వారు వినతి పత్రాలను అందజేశారు. నవతెలంగాణ-కేపీహెచ్‌బీ

అట్లాంటాలో మనబడి కార్యక్రమం



నవతెలంగాణ-కేపీహెచ్‌బీ

అమెరికా దేశం జార్జియా రాష్ట్రంలో సిలికానాంధ్ర మన బడి ఆల్ఫరెట్టా శాఖల సంయుక్త ఆధ్వర్యంలో దేశానా మిడిల్ స్కూల్‌లో మనబడి పిల్లల పండుగను ఆదివారం అట్టహాసంగా నిర్వహించారు. మన బడికి చెందిన 200 మంది తెలుగు విద్యార్థులు ఈ కార్యక్రమంలో పాల్గొని, తెలుగు సంస్కృతాంశాలపై పలు ప్రదర్శనలు ప్రదర్శించారు. ఆల్ఫరెట్టా ప్రాంతంలో నివసించే వెయ్యికి పైగా తెలుగు వారు మనబడి వేడుకల కార్యక్రమానికి హాజరై ఆడంబరంగా నిర్వహించారు. ఆల్ఫరెట్టా సమన్వయ కర్త నరేష్ దొడ్డాక, అట్లాంటా ప్రాంతీయ సమన్వయ కర్త విజయ్ రావిళ్లల నేతృత్వంలో మన బడి పిల్లల పండుగ సందడిగా సాగింది. ఈ సందర్భంగా మామిళ్ల వెంకటరంగయ్య లోకనాథం సిలికానంద్ర మనబడి ద్వారా తెలుగు భాషాభివృద్ధికి చేస్తున్న కృషిని అభినందించారు. చిన్నారులు తెలుగు పద్యాలు, సాహిత్యాలు, శతక పద్యాలతో తమ తెలుగు భాషా నైపుణ్యాన్ని ప్రదర్శించారు. అనంతరం శ్రీ కృష్ణ దేవరాయల భువన విజయంను తెలుగు విద్యార్థులు కళ్లకు కట్టినట్లు చూపించారు. నిఖిత విష్ణుభొట్ల, నిఖిత చావలు మనబడి కార్యక్రమానికి వ్యాఖ్యాతలుగా వ్యవహరించి చిన్నారులను మరింత ఉత్తేజ పరిచారు. సిలికానాంధ్ర ఆల్ఫరెట్టా, అట్లాంటా ప్రతినిధులు మాట్లాడుతూ విదేశాలలో ఉన్నా మాతృ భాషను ఎన్నటికీ మరువబోమని, మనబడి ద్వారా చిన్నారులకు ప్రత్యేక తెలుగు తరగతులను నిర్వహిస్తూ వారిలో భాషా పరిజ్ఞానాన్ని పెంపొందించేందుకు కృషి చేస్తున్నట్లు తెలిపారు.

ఆలయంకు శంకుస్థాపన చేసిన కోలన్



నవతెలంగాణ-దుండిగల్

కుత్బుల్లాపూర్ నియోజక వర్గం నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని శ్రీశ్రీశ్రీ నల్ల పోచమ్మ ఆలయం, శ్రీ ఉమా మహేశ్వర దేవాలయం ముఖ ద్వార నిర్మాణం సోమవారం ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి ఆలయ చైర్మెన్ కొలన్ శ్రీనివాస్ రెడ్డి చేతుల మీద దేవస్థానంకు సంబంధించి కమాన్‌కు శంకుస్థాపన చేశారు. ఈ కార్యక్రమంలో ప్రెసిడెంట్ పితాని శ్రీనివాసరావు, ఆలయ పూజారి శ్రీకాంత్ చారి, నర్మదా, అర్జున, లక్ష్మణ్, దశరథ కుమార్ రెడ్డి, ఎం.వెంకటేశ్వరరావు, బిక్షపతి, ఆలయ కమిటీ సభ్యులు కాలనీవాసులు పాల్గొన్నారు.

టీ టైం షాప్‌ను ప్రారంభించిన డీప్యూటీ మేయర్, కార్పొరేటర్



నవతెలంగాణ-దుండిగల్

కుత్బుల్లాపూర్ నియోజకవర్గం, నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో ప్రగతి నగర్ 4వ డివిజన్ వద్ద నూతనంగా ఏర్పాటు చేసిన టి – టైం షాప్ ను సోమవారం డిప్యూటీ మేయర్ ధనరాజ్ యాదవ్ ముఖ్య అతిథులుగా పాల్గొని కార్పొరేటర్ చిట్ల దివాకర్‌తో కలిసి ప్రారంభించారు. అనంతరం డిప్యూటీ మేయర్, కార్పొరేటర్, నిర్వాహకులు ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు బాల వెంగయ్య చౌదరి, నాయకులు సాంబశివరెడ్డి, కుమార్ రెడ్డి, దశరథ్, యజమానులు, వారి కుటుంబ సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.

శ్రీ పోచమ్మ తల్లి 19వ వార్షికోత్సవం



- మాజీ కార్పొరేటర్ సురేష్ రెడ్డి

నవతెలంగాణ-కుత్బుల్లాపూర్

దేవచింతనతో మానసిక ప్రశాంతత లభిస్తుందని 130 డివిజన్ మాజీ కార్పొరేటర్ సురేష్ రెడ్డి అన్నారు. ఎస్ఆర్ నాయక్ నగర్‌లోని శ్రీ పోచమ్మ తల్లి దేవస్థానం19వ వార్షికోత్సవం సోమవారం అంగరంగ వైభవంగా నిర్వహించారు. వార్షికోత్సవానికి సురేష్ రెడ్డి ముఖ్యఅతిథిగా పాల్గొని అమ్మవారికి ప్రత్యేక పూజలు చేశారు. ప్రతి ఒక్కరూ ఆధ్యాత్మిక చింతన అలవర్చుకోవాలని కోరారు. అనంతరం ఆలయ కమిటీ సభ్యులు ఆయనను శాలువాతో ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో ఆలయ అభివృద్ధి కమిటీ సభ్యులు, కాలనీ వాసులు, నాయకులు పాల్గొన్నారు.

పెండింగ్ మూడు నెలల వేతనాలు ఇవ్వాలి

- ఆరు నెలల అద్దె కార్మికుల ఖాతాల్లో జమ చేయాలి
- సీఐటీయూ మేడ్చల్-మల్కాజిగిరి జిల్లా కోశాధికారి కె.ఉన్ని కృష్ణన్



నవతెలంగాణ-సిటీబ్యూరో

పెండింగ్‌లో ఉన్న మూడు నెలల వేతనాలు, ఆరు నెలల స్కూల్ కిరాయిని అంగన్‌వాడీల ఖాతాల్లో జమ చేయాలని సీఐటీయూ మేడ్చల్-మల్కాజిగిరి జిల్లా కోశాధికారి కె.ఉన్నికృష్ణన్ డిమాండ్ చేశారు. అంగన్‌వాడీ ఉద్యోగుల సమస్యల పరిష్కారం కోసం గతేడాది సెప్టెంబర్‌లో 24 రోజులు రాష్ట్రవ్యాప్తంగా నిరవధిక సమ్మె చేసినట్టు తెలిపారు. అంగన్‌వాడీ జేఏసీ, సీఐటీయూ, ఏఐటీయూసీ రాష్ట్ర నాయకత్వంతో నాటి ఆర్థిక శాఖ మంత్రి హరీష్ రావు, ఐసీడీఎస్ మంత్రి సత్యవతి రాథోడ్‌తో చర్చలు జరిపినట్టు తెలిపారు. పర్మినెంట్ బెనిఫిట్స్ అంగన్‌వాడీ టీచర్లకు రూ.2 లక్షలు, రూ.లక్ష ఆసరా పెన్షన్ చెల్లిస్తామని, 65 ఏండ్లలోపు రిటైర్మెంట్ అంగన్‌వాడీ టీచర్లకు పీఆర్ఎస్ వర్తింపజేస్తామని, రెండో పీఆర్సీలో ప్రభుత్వ ఉద్యోగులకు ప్రకటించిన 5శాతం ఐఆర్ అంగన్‌వాడీ ఉద్యోగులకు వర్తింపజేస్తామని, మినీ అంగన్‌వాడీ సెంటర్లను మెయిన్ సెంటర్లుగా మారుస్తామని, సెలవు, ఆన్‌లైన్ ఒకే యాప్ ఉండే విధంగా చేస్తామని, మిగిలిన సమస్యలపై అప్పటి మంత్రి సత్యవతి రాథోడ్ సమక్షంలో చర్చలు జరుపగా పరిష్కరిస్తామని హామీనిచ్చినట్టు తెలిపారు. పీఆర్సీ ప్రకటించే సందర్భంలో వేతనాలు పెంచుతామని స్పష్టంగా హామీనిచ్చినట్టు తెలిపారు. నూతనంగా ఏర్పడ్డ ప్రభుత్వం తమ సమస్యలు పరిష్కారం చేస్తుందనుకుంటే 3 నెలలు అవుతున్నా. ఇప్పటి వరకు జీతాలు, ఆరు నెలల స్కూల్ అద్దె ఇవ్వలేదన్నారు. ఇలాంటి సందర్భంగా జీవనం కొనసాగించాలంటే చాలా ఇబ్బందిగా ఉన్నదన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ఇకనైనా ఆలోచించి తమ ఖాతాల్లో డబ్బులు వెంటనే వేయాలని డిమాండ్ చేశారు. పదో తరగతి చదివిన ఆయాలతో టీచర్ పోస్టులు భర్తీ చేయాలన్నారు. మే నెలలో ఎండాకాలం సెలవులు ఇవ్వాలని, పీఎఫ్, ఈఎస్ఐ ఉద్యోగ భద్రత కల్పించాలని, అంగన్‌వాడీల సమస్యలను పరిష్కారం చేయాలని కోరారు. కనీస వేతనం రూ.26వేలు ఇవ్వాలని డిమాండ్ చేశారు.

శివాజీ మహారాజ్ జయంతి వేడుకలు



నవతెలంగాణ-కూకట్‌పల్లి

శ్రీ ఛత్రపతి శివాజీ మహారాజ్ జయంతి సందర్భంగా, కూకట్‌పల్లి నియోజకవర్గం, మూసాపెట్ డివిజన్‌లోని జనతా నగర్‌లో విశ్వహిందూ పరిషత్, భజరంగ్ దళ్ ఆధ్వర్యంలో అలాగే శేరిలింగంపల్లి నియోజకవర్గంలోని కూకట్‌పల్లి డివిజన్ పరిధిలోని దీన బంధు కాలనీలలో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కూకట్‌పల్లి నియోజక వర్గం కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు గొట్టుముక్కల వెంకటేశ్వర రావు పాల్గొన్నారు. అనంతరం శ్రీ ఛత్రపతి శివాజీ మహారాజ్ జయంతి సందర్భంగా ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి అన్నప్రసాద కార్యక్రమం నిర్వహించారు.



కుత్బుల్లాపూర్ నియోజకవర్గం, 132 జీడిమెట్ల డివిజన్ పరిధి రాఘవేంద్ర కాలనీలో ఆర్య క్షేత్ర సంఘం వారి ఆధ్వర్యంలో నిర్వహించిన చత్రపతి శివాజీ మహారాజ్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించిన బీజేపీ మేడ్చల్ అర్బన్ జిల్లా కార్యదర్శి చెరుకుపల్లి భరత్ సింహా రెడ్డి....
నవతెలంగాణ-కుత్బుల్లాపూర్



ఛత్రపతి శివాజీ మహారాజ్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళ్ళులర్పిస్తున్న కూకట్‌పల్లి అసెంబ్లీ బీజేపీ ఇన్‌చార్జి మాధవరం కాంతారావు, బీజేపీ నాయకులు...
నవతెలంగాణ-కేపీ హెచ్‌బీ



దుండిగల్ ఔటర్ రింగ్ రోడ్ ఎంఎల్ఆర్ ఐటిపిం ప్రధాన రోడ్డు వద్ద సోమవారం శ్రీ చత్రపతి శివాజీ మహారాజ్ జయంతి వేడుకలు సోమవారం దుండిగల్ శివాజీ విగ్రహ నిర్మాణ కమిటీ ఆధ్వర్యంలో నిర్వహించిన, ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా దుండిగల్ స్థానిక కౌన్సిలర్లు జక్కుల కృష్ణ యాదవ్, అమరం గోపాల్ రెడ్డి, ఆనంద్, శ్రీను. చత్రపతి శివాజీ కమిటీ సభ్యులతో కలిసి మొదట శివాజీ చిత్రపటానికి పూల మాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు.
నవతెలంగాణ-దుండిగల్



కేపీహెచ్ బీ 5వ ఫేజ్ లో గల జనసేన పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన ఛత్రపతి శివాజీ మహారాజ్ చిత్ర పటానికి అయన ముఖ్య అతిథులుగా హాజరై ఛత్రపతి శివాజీ మహారాజ్ చిత్ర పటానికి పూలమాలలు వేసి నివాళ్ళులర్పిస్తున్న జనసేన కంటెస్టెడ్ ఎమ్మెల్యే ముమ్మా రెడ్డి ప్రేమ కుమార్
నవతెలంగాణ-కేపీహెచ్‌బీ



ఛత్రపతి శివాజీ జయంతి వేడుకలు కుత్బుల్లాపూర్ నియోజకవర్గంలోని పలు ప్రాంతాల్లో బీజేపీ శ్రేణులు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా మాజీ ఎమ్మెల్యే కూన శ్రీశైలంగౌడ్ హాజరై నివాళులు అర్పించారు.
నవతెలంగాణ-జగద్గిరిగుట్ట

4th నేషనల్ ఓపెన్ కరాటే, కుంపు ఛాంపియన్ షిప్ పోటీలను యూసుఫ్ గూడా ప్రాంతంలోని కోట్ల విజయభాస్కర్ రెడ్డి ఇండోర్ స్టేడియంలో కరాటే లెజెండ్ సుమన్ తల్వార్ ఆర్ఎస్‌కెపి చైర్మెన్ పర్యవేక్షణలో ఎన్.లక్ష్మీ సామ్రాజ్యం ఆర్ఎస్‌కెపి ఫౌండర్ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ పోటీలలో కామేశ్వరరావు సమక్షంలో బుదోకాయ్ శిక్షణ కేంద్రంలో శిక్షణ తీసుకుంటున్న 30 మంది విద్యార్థిని ,విద్యార్థులు సోమవారం జరిగిన 4th నేషనల్ ఓపెన్ కరాటే కుంగ్ ఫు పోటీలలో 30 మంది బంగారు పతకాలను సాధించి ప్రభంజనం సృష్టించారు. ఈ సందర్భంగా బుదోకాయ్ మాస్టర్ కామేశ్వరరావు మాట్లాడుతూ శిక్షణ తీసుకుంటున్న విద్యార్థిని విద్యార్థులలో కట్టా తేజశ్రీ పోటీ చేసిన రెండు విభాగాలలో బంగారు పతకాలను సాధించడం జరిగిందని అన్నారు. కాబట్టి ప్రతి ఒక్కరు కూడా వారిని ఆదర్శం తీసుకొని ముందుకు వెళ్లాలని తెలిపారు. అనంతరం కరాటే లక్ష్మి మాట్లాడుతూ పిల్లలు చదువుతోపాటు వారి ఆత్మరక్షణ కొరకు ప్రతి ఒక్కరు కరాటే నేర్చుకోవాలని అన్నారు. సమాజంలో మహిళలపై జరుగుతున్న దాడులను దృష్టిలో ఉంచుకొని ప్రతి ఒక్క మహిళల చిన్నతనం నుండి పిల్లలకు కరాటే శిక్షణ ఇప్పించాలని అన్నారు.
నవతెలంగాణ-కుత్బుల్లాపూర్





డబుల్‌బెడ్ బెడ్‌రూం ఇండ్లకి కనీస వసతులు కల్పించాలని డబుల్‌బెడ్ రూం ఇండ్ల సోసియేషన్ అధ్వర్యంలో సోమవారం జీహెచ్‌ఎంసీ కమీషనర్ కార్యలయం వద్ద నిరసన తెలిపారు. ఈ కార్యక్రమంలో అసోసియేషన్ ఇన్ చార్జి వి.విజయ్‌కుమార్ మాట్లాడుతూ ఇప్పటికైనా అధికారులు డబుల్‌బెడ్ ఇండ్లకు బడ్జెట్ కెటాయించి కనిసవసతులు అయినా కరెంట్, లిఫ్ట్, మంచీనిటి పనులను త్వరితగతిన పూర్తి చేసి లబ్దిదారులకు ఇవ్వాలని కోరారు. పనులలో నిర్లక్ష్యం చేస్తే అందోళనలు ఉధృతం చేస్తామని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో అహ్మద్‌గుడ, రాంపల్లి, శామిర్‌పేట, మురహరపల్లి, ఏరియాల లబ్దిదారులు పాల్గొన్నారు.

నవతెలంగాణ-సిటీబ్యూరో

విశ్వనాథ్ సినిమాలు సినీ పరిశ్రమ వజ్రాలు : జస్టిస్ చంద్ర కుమార్

నవతెలంగాణ-కల్చరల్

మూస ఫార్ములాతో తెలుగు సినిమాలు విడుదల అవుతున్న సమయంలో శంకరా భరణం, స్వాతి ముత్యం స్వర్ణ కమలం వంటి చిత్రాలకు దర్శకత్వం వహించిన విశ్వనాథ్ సినీ పరిశ్రమకు వజ్రాలుగా నిలిచే సినిమాలు అందించారని సమైక్య తెలుగు రాష్ట్ర ఉన్నత న్యాయస్థానం విశ్రాంత న్యాయమూర్తి జస్టిస్ చంద్ర కుమార్ అన్నారు. వనస్థలిపురంలోని హిల్‌కాలనీలో ప్రముఖ సాంస్కృతిక సంస్థ ఆకృతి నిర్వహణలో విఖ్యాత దర్శకుడు డాక్టర్ కె.విశ్వనాథ్ 95 వ జయంతి సభ జరిగింది. ముఖ్య అతిథిగా జస్టిస్ చంద్ర కుమార్ పాల్గొని మాట్లాడుతూ విశ్వనాథ్ సినిమాలు సహజత్వం సామాజిక సందేశం కూడి ఉంటాయనీ వివరించారు.అయన సినిమాలు ఎందరో శాస్త్రీయ సంగీతం నృత్యం నేర్చుకునేందుకు ప్రభువితం చేశారని అన్నారు.జాతీయ హర్ట్ కల్చర్ బోర్డ్ డైరెక్టర్ వనపల్లి శ్రీనివాస్ రెడ్డి, జాతీయ మోదీ మిషన్ ప్రధాన కార్యదర్శి డాక్టర్ మిరియం బాబురావు తదితరులు పాల్గొన్న సభకు సుధాకర్ అధ్యక్షత వహించారు

లక్ష్యం 'పది'లమేనా..?

- గతేడాది టెన్త్‌లో మంచి ఫలితాలు
- ఇదే తరహాలో ఈసారీ పటిష్ట ప్రణాళిక
- పాఠశాలల్లో ప్రత్యేక తరగతుల నిర్వహణ
- పర్యవేక్షణ చేస్తున్న జిల్లా విద్యాధికారి



నవతెలంగాణ-సిటీబ్యూరో

ప్రతి విద్యార్థి ఉన్నత విద్యకు తొలిమెట్టు పదో తరగతి. గతేడాది 'పది' ఫలితాల్లో మేడ్చల్- మల్కాజిగిరి జిల్లాలో మంచి ఫలితాలు వచ్చాయి. ఆ స్థానా న్ని ఈ ఏడాది కూడా నిలబెట్టుకోవాలని జిల్లా విద్యాశాఖ భావిస్తోంది. ఇందుకోసం ప్రత్యేక విద్యా ప్రణాళిక అమలు చేస్తోంది. పేద, దిగువ మధ్య తరగతి విద్యా ర్థులు చదువుకునే ప్రభుత్వ పాఠశా లల్లోని విద్యార్థుల్లో పదో తరగతి ఉత్తీర్ణతపై భరోసా కల్పిస్తూ.. మంచి గ్రేడ్ పాయింట్లు సాధించేలా ప్రత్యేక తరగతులు నిర్వహిస్తోంది. సిల బస్ రివిజన్, పాఠ్యాంశాల్లో సందేహాల నివతికి ప్రాధాన్యం ఇస్తోంది. సంబంధిత సబ్జెక్టు నిపుణులు, ఉపాధ్యాయులు స్టడీ అవర్స్ నిర్వహిస్తూ విద్యార్థులను పరీక్షలకు సంసిద్ధులను చేస్తున్నారు. వెనుకబడిన విద్యార్థులపై ప్రత్యేక దష్టి సారిస్తున్నారు.

పరీక్షల షెడ్యూల్ విడుదల..

ఈ ఏడాది పదో తరగతి పరీక్షల షెడ్యూల్ ఇప్పటికే విడుదలైంది. మార్చి 18వ తేదీ నుంచి పరీక్షలు మొదలు కానున్నాయి. ఈ క్రమంలో రాష్ట్ర పాఠశాల విద్యాశాఖ విద్యార్థులపై ప్రత్యేక శ్రద్ధ చూపాలని జిల్లా విద్యాశాఖ అధికారులను ఆదేశించింది. దీంతో డీఈవోలు ఉపాధ్యాయులు, విద్యార్థులను సమాయాత్తం చేస్తున్నారు. పరీక్షలు అనగానే విద్యార్థులతోపాటు, తల్లిదండ్రులు కూడా కాస్త ఒత్తిడికి గురవు తుంటారు. మంచి మార్కులతో కూడిన గ్రేడింగ్ రావాలని కోరుకుంటారు. మంచి ఫలితాలే లక్ష్యంగా గత విద్యాసంవత్సరం జిల్లా విద్యాశాఖ ప్రణాళిక అమలు చేయడంతో మంచి ర్యాంకులు వచ్చాయి. ఈ ఏడాది సైతం ఇదే తరహాలో విద్యాశాఖ కషి చేస్తోంది.

సిలబస్ పూర్తి..

జిల్లాలోని ప్రభుత్వ పాఠశాలల్లో ఇప్పటికే పదో తరగతి సిలబస్ పూర్తయింది. కొన్ని రోజులుగా ప్రత్యేక స్టడీ అవర్స్ నిర్వహిస్తున్నారు. విద్యార్థుల సందేహాలను నివత్తి చేస్తూ పునశ్చరణ చేస్తున్నారు. ఆయా సబ్జెక్టుల్లోని అన్ని పాఠ్యాంశాలపై పరీక్షలు నిర్వహిస్తున్నారు. వెనుకబడిన విద్యార్థులపై ప్రత్యేక శ్రద్ధ కనబరుస్తున్నారు.

ప్రత్యేక 'లక్ష్య'ంతో..

ఈ విద్యా సంవత్సరం ప్రారంభమైన గత జూన్ నుంచే పదోతరగతి విద్యార్థులపై ప్రత్యేక శ్రద్ధ కనబరుస్తున్నారు. పిల్లల్లో అభ్యసన సామర్థ్యాలు పెంచేందుకు, సులభమైన పద్ధతిలో బోధన అభ్యసన ప్రక్రియ కొనసాగేలా విద్యాశాఖ 'లక్ష్య' కార్యక్రమాన్ని చేపట్టింది. విద్యార్థులు, ఉపాధ్యాయులకు కర దీపికలు అందజేసింది. వారిలో విషయ నైపుణ్యం మెరుగుపరిచేలా ప్రత్యేక శిక్షణ ఇచ్చింది. వెనుకబడిన విద్యార్థులపై ప్రత్యేక శ్రద్ధ కనబరిచేందుకు ఆ యా సబ్జెక్టుల ఉపాధ్యాయులకు ప్రత్యేక విధులు కేటాయించారు. నిత్యం వారిని పర్యవేక్షిస్తూ విద్యా నైపుణ్యాలు పెంపొందించేందుకు మార్గనిర్దేశం చేసేలా కార్యాచరణ చేపట్టారు. వీటికి సందేహాలను సంబంధిత సబ్జెక్టు ఉపాధ్యాయులు తీర్చేలా చర్యలు చేపట్టారు.

ప్రతి విద్యార్థిపై ప్రత్యేక శ్రద్ధ

- విజయకుమారి, డీఈవో, మేడ్చల్-మల్కాజిగిరి జిల్లా



పదో తరగతి ఫలితాల్లో గత విద్యా సంవత్సరంలో మంచి ఫలితాలు వచ్చాయి. ఈ స్థానాన్ని పదిల పరుచుకునే లక్ష్యంతో, ప్రత్యేక విద్యా ప్రణాళికతో ముందుకెళ్తున్నాం. విద్యార్థులకు పరీక్షలు అంటే భయం తొలగిపోయేలా సిద్ధం చేస్తున్నాం. ప్రతి విద్యార్థిపై ప్రత్యేక శ్రద్ధ చూపుతున్నాం. వంద శాతం ఉత్తీర్ణత తోపాటు ఎక్కువ మంది విద్యార్థులు 10 జీపీఏ సాధించాలని లక్ష్యంగా పెట్టుకున్నాం.

మరింత మెరుగుపడాలి

రాథోడ్ సంతోష్, ఎస్ఎఫ్ఐ మేడ్చల్-మల్కాజిగిరి జిల్లా కార్యదర్శి



జిల్లాలో పదో తరగతి ఫలితాలు మరింత మెరుగు పడాలి. ఈసారి రాష్ట్రంలోనే మొదటి స్థానంలో నిలవాలి. ఆ విధంగా జిల్లా విద్యాశాఖ కృషి చేయాలి. మరింత బా ధ్యత తీసుకుని వంద శాతం ఉత్తీర్ణత సాధించేలా చూడాలి. తల్లిదండ్రులు విద్యాశాఖపై పెట్టుకున్న నమ్మకాన్ని నిలబెట్టేలా ఫలితాలు ఉండాలి. అవసర మైతే వెను కబడిన సబ్జెక్టుల కోసం ప్రత్యేక మెటీరియల్‌ను అందించి విద్యా ర్థులను ప్రోత్సహించాలి.

బీఎల్వోలను ఎప్పటికప్పుడు పలిశీలించాలి



- రాష్ట్ర ఎన్నికల ప్రధానాధికారి వికాస్ రాజ్

నవతెలంగాణ-సిటీబ్యూరో

బీఎల్వోలను ఎప్పటికప్పుడు పరిశీలించాలని రాష్ట్ర ఎన్నికల ప్రధానాధికారి వికాస్ రాజ్ అధికారులను ఆదేశించారు. పార్లమెంట్ ఎన్నికల నేపథ్యంలో సోమవారం హైదరాబాద్ నుంచి జిల్లా కలెక్టర్‌లతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా మేడ్చల్-మల్కాజిగిరి జిల్లా కలెక్టర్ గౌతమ్‌తో వీసీలో మాట్లాడుతూ పెండింగ్‌లో ఉన్న ఫార్మ్‌లను పూర్తి చేయాలన్నారు. ఓటర్ నమోదు ప్రక్రియ పారదర్శకంగా ఉండాలన్నారు. ప్రతి వారం పొలిటికల్ పార్టీ సమావేశాలు నిర్వహించాలని సూచించారు. ఓటర్ల జాబితాలోని డూప్లికేట్ ఓటర్లను తొలగించాలన్నారు. ప్రతి రోజూ ఓటర్ల జాబితాపై రిపోర్ట్ పొందుపర్చాలని సూచించారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ విజయేందర్ రెడ్డి, డీఆర్ఓ హరిప్రియ, తదితరులు పాల్గొన్నారు.

ప్రజావాణిలో 82 విన్నపాలు

నవతెలంగాణ-సిటీబ్యూరో

జీహెచ్ఎంసీ పరిధిలో సోమవారం నిర్వహించిన ప్రజావాణిలో మొత్తం 82 విన్నపాలు వచ్చాయి. సోమవారం జీహెచ్ఎంసీ కౌన్సిల్ సమావేశం ఉన్నందున హెడ్ ఆఫీస్, జోన్ కార్యాలయంలో ప్రజావాణి నిర్వహించబడలేదు. సర్కిల్‌లో నిర్వహించిన ప్రజావాణిలో మొత్తం 82 విన్నపాలు వచ్చాయి. అందులో చార్మినార్ జోన్‌లో 3 విన్నపాలు, సికింద్రాబాద్ జోన్‌లో 10, కూకట్ పల్లిలో 29, శేరిలింగంపల్లి పల్లి జోన్ లో 29 విన్నపాలు వచ్చాయి. ప్రజల నుండి వచ్చిన విన్నపాలను వారం రోజుల్లోగా పరిష్కరిస్తామని అధికారులు తెలిపారు.

చత్రపతి శివాజీ మహారాజ్ జయంతి

నవతెలంగాణ-బేగంపేట





శివాజీ మహారాజ్ జన్మదినాన్ని పురస్కరించుకొని బేగంపేట్ డివిజన్ మాతాజీనగర్ బస్తీలో శివాజీజన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో బీజేపీ మహంకాళి జిల్లా అధ్యక్షులు యువమోర్చా నాయకుడు మర్రి పురురవరెడ్డి, తదితరులు పాల్గొన్నారు

రాంగోపాల్‌పేట్ డివిజన్ పరిధిలో జనరల్ బజార్ చౌరస్తా, జనరల్ బజార్‌పాట్ మార్కెట్ గోల్డ్ అండ్ సిల్వర్ రేపే ర్స్ అసోసి యేషన్ ఆధ్వర్యంలో శివాజీ జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆనంద్ పాటిల్, ప్రవీణ్‌పాటిల్, ప్రకాష్‌పాటిల్, ప్రవీణ్ గాయకరు తదితరులు ఈ వేడుకలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో అత్తిలి అరుణ శ్రీనివాస్ గౌడ్, డివిజన్ నాయకులతో కలసి ఈశోభాయాత్రలో పాల్గొన్నా రు.ఈ కార్యక్ర మంలో మహంకాళి ఏసీపీ రవీందర్, మహంకాళి ఇన్‌స్పెక్టర్ పరశురాం తదితరులు పాల్గొన్నారు.

శ్రీచత్రపతి శివాజీ మహారాజ్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో



నవతెలంగాణ-ఓయూ

చత్రపతి శివాజీ మహారాజ్ జయం తి వేడుకలను సోమవారం ఓయూ ఆర్ట్స్ కళాశాల ఎదుట శ్రీచత్రపతి శివాజీ మహారాజ్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఘ నంగా నిర్వహించారు. ఈ కార్యక్రమం లో చత్రపతి శివాజీ మహారాజ్ ఫౌండేషన్ చైర్మెన్ సీడీ చవాన్ విగ్రహానికి పూలమాలవేసి నివాళు లర్పించారు. ఓయూ కళాశాల నుండి సనత్ నగర్ వరకు భారీ శోభాయాత్రను నిర్వహించారు. ఈ సందర్భంగా సీడీ చవాన్ మాట్లాడుతూ చత్రపతి శివాజీ మహారాజ్ జయంతి సందర్భంగా రాష్ట్రంలో కూడా హాలి డేను ప్రకటించాలని ఉద్యమం చేస్తున్నామన్నారు.ఈ కార్యక్రమంలో బాలకృష్ణ గౌడ్, సంజయ్, అనిల్, రమేష్, బాబా పాండురంగ, సందీప్, దిలీప్ గానాటే, అనంతలక్ష్మి సంఘం సభ్యులు పాల్గొన్నారు.

ట్రాఫిక్ ఎస్ఐ పై దుర్భాషలాడిన వ్యక్తిపై కేసు నమోదు

నవతెలంగాణ- జూబ్లీహిల్స్

ట్రాఫిక్ సబ్ ఇన్‌స్పెక్టర్ నరేష్‌పై దుర్భాషలాడిన వ్యక్తిపై జూబ్లీహిల్స్ పోలీస్ స్టేషన్లో కేసు నమోదు చేసిన ఘటన జూబ్లీహిల్స్ పోలీస్ స్టేషన్ పరిధిలో చోటు చేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం జూబ్లీహిల్స్ ట్రాఫిక్ సబ్ ఇన్‌స్పెక్టర్ నరేష్, సోమవారం యూసుఫ్ కూడా పరిసరాలలో ట్రాఫిక్ విధులు నిర్వహిస్తుండగా అటుగా వచ్చిన మోటార్ సైకిల్ నంబర్ టీఎస్ 08జేపీ 3925 పై, హెల్మెట్ లేకుండా వెళ్తున్న ఆంజనేయులు అనే వ్యక్తిని బండి ఆపి హెల్మెట్ ఎం దుకు పెట్టుకోలేదని, బండిపై చలాన్లు ఎన్ని ఉన్నాయని పరిశీలిస్తుండగా,ఆగ్రహించిన ఆంజనేయులు ఇన్‌స్పెక్టర్‌పై దుర్భషలాడి వీరంగం సృష్టించాడు. అదేవిధంగా నా గురించి పంజాగుట్ట పోలీస స్టేషన్‌లో అడిగి తెలుసుకోవాలని హెచ్చరించాడని తెలిపారు. వెంటనే ట్రాఫిక్ పోలీసులు 100కు డయల్ చేసి పెట్రోలింగ్ పోలీసుల సహాయంతో జూబ్లీహిల్స్ పోలీస్ స్టేషన్‌కు నిందితుడిని తరలించారు. ట్రాఫిక్ సబ్ ఇన్‌స్పెక్టర్ ఇచ్చిన ఫిర్యాదు మేరకు జూబ్లీహిల్స్ పోలీసులు నిందితుడిపై కేసు నమోదు చేసి, కఠిన చర్యలు తీసుకుంటామని, జూబ్లీహిల్స్ ఇన్‌స్పెక్టర్ వెంకటేశ్వర్ రెడ్డి తెలిపారు.

వెంకటరమణ కట్టు గాజులు జ్యూవెలరీలో నటి పూర్ణ సందడి



నవతెలంగాణ-బేగంపేట్

సికింద్రాబాద్ సుభాష్‌నగర్‌రోడ్‌లో వెంకటరమణ కట్టు గాజులు జ్యూవెలరీ షాపులో సినీనటి పూర్ణ సందడి చేశారు. సికింద్రాబాద్ ఉజ్జయినీ మహంకాళి దేవాలయం ప్రాంతంలో 5 బ్రాంచ్ ప్రారంభోత్సవ కార్యక్రమం సోమవారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి మాజీ స్పీకర్ మధుసూదనాచారి, మాజీ హెూం శాఖ మంత్రి మహమూద్ అలీలతో పాటు పలువురు ప్రముఖులు ఈ జ్యూవెలరి షాపులో ప్రారంభోత్సవ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ అతి తక్కువ బంగారంతో బరువైన నగలను తయారు చేయడంలో వెంకటరమణ కట్టు గాజులు జ్యూవెలరీషాపు ఎంతోనైపు ణ్యం ప్రదర్శిస్తున్నాన్నారు. మహిళల అందం, వారి హెూ దాను ఈ నగలు మరింత ప్రతిష్టింప చేస్తా యన్నారు. మాజీ స్పీకర్ మధుసూదనచారి మాట్లాడుతూ ఎలాంటి వ్యాపారంలో అయినా వినియోగదారుల విశ్వసనీయత ముఖ్యమని దాన్ని పొందినపుడే వ్యాపారంలో విజయం సాధిస్తారని చెప్పారు. లక్షరూపాయల్లో తయారయ్యే నగలు కేవలం రూ.25 వేలల్లోనే తయారు చేసి ఇవ్వడం తనకు కూడా ఆశ్చర్యాని కలిగిస్తుందన్నారు. వెంకటరమణ కట్టు గాజులు జ్యూవెలరీ షాపును రాజమండ్రిలో మూడు శాఖలతో పాటు నగరంలో రెండు శాఖలను ఏర్పాటు చేసి వినియోగదారులకు అత్యుత్తమ ధరలకు అందించడం అభినందించదగ్గ విషయమన్నారు. ఈ కార్యక్రమంలో యజమాని త్రినాథ్, పలువురు ప్రముఖులు పాల్గొన్నారు.

ప్రీ స్కూల్, కిండర్ గార్డెన్ స్కూల్ ప్రారంభం



నవతెలంగాణ-బంజారాహిల్స్

మైస్కూల్ ఇటలీ నేచర్స్ లాప్‌ను జూబ్లీహిల్స్ రోడ్ నెంబర్.25 రౌనత్ యార్ ఖాన్‌తో కలిసి హనుమాన్ హీరో తేజ సజ్జ ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ యూరోపియన్ న్యూరో బేస్డ్‌మై స్కూల్‌ఇటలీ సంస్థ జూబ్లీ హిల్స్‌లో ఇండియాలోనే తొలిసారిగా నేచర్స్ లాప్ పేరుతో ప్రీస్కూల్, కిండర్‌గార్డెన్ స్కూల్‌ను ఏర్పాటు చేసిందని, ఈ స్కూల్‌ని ప్రారంభించడం ఎంతో సంతోషంగా ఉందన్నారు. నాలుగు గోడల మధ్య చదువుకు అలవాటు పడిన పిల్లలకు ఈ ప్రకృతి ఒడిలో పాఠాలు కొత్త అనుభూతినిస్తాయని, పిల్లలకు చిన్న వయసు నుంచే ప్రకృతికి మనకున్న అనుబంధాన్ని తెలియజేసేలా దీన్ని ఏర్పాటు చేయడం అభినందనీయమన్నారు. తాను నటించిన హనుమాన్ మూవీకి ఇప్పుడే సీక్వెల్ చేయమని, కొంత సమయం తీసుకుంటామని ఈ మధ్యలో వేరే సినిమాలు చేస్తామన్నారు. సంస్థ ఫౌండర్ చైర్మెన్ ప్రసాద్ గారపాటి మాట్లాడుతూ ఇటలీ స్కూల్స్‌లో ముఖ్యంగా సహజత్వానికి దగ్గరగా, ప్రాక్టికల్‌గా పాఠాలు బోధి స్తారని,తనకు విద్యపై ఉన్న మక్కువతో ఈ ప్రకృతి ఒడిలో పాఠాలు అనే కాన్సెప్ట్‌ను తీసుకొచ్చామన్నారు. రౌనత్‌యార్‌ఖాన్‌కు చెందిన ఈ స్థలంలో చిన్నారులకు రంగులు, పూలు, పక్షులు ఇలా ప్రతి విషయాన్ని ప్రకతిలో అండర్‌దస్కై అనే కాన్సెప్ట్‌లో బోధిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో సంస్థ ఎండి అపర్ణ వెల్లూరు, సంగీత దర్శకుడు ఆర్.పి.పట్నాయక్, ఇటాలియన్ ఎంబసీ ప్రతినిధి డాక్టర్ మరియా డానియల్, ఇన్కమ్ టాక్స్ ప్రిన్సిపల్ కమిషనర్ డాక్టర్ డి.సుధాకం రావు, జగదీష్ తదితరులు పాల్గొన్నారు.

ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో సాయన్న వర్ధంతి



- నివాళులర్పించిన ఎమ్మెల్యే లాస్య నందిత
- భారీ సంఖ్యలో హాజరైన పార్టీ శ్రేణులు, ప్రముఖులు

నవతెలంగాణ-కంటోన్మెంట్

సికింద్రాబాద్ కంటోన్మెంట్, దివంగత ఎమ్మెల్యే, సాయన్న మొదటి వర్ధంతి కార్యక్రమాన్ని సోమవారం ఎమ్మెల్యే లాస్య నందిత తన క్యాంపు కార్యాలయం వద్ద నిర్వహించారు. ఈ కార్యక్రమానికి పార్టీ శ్రేణులు ప్రముఖులు భారీ సంఖ్యలో హాజరై సాయన్నకు ఘనంగా నివాళులర్పించారు. ఎమ్మెల్యే లాస్య నందిత మాట్లాడుతూ నియోజక వర్గానికి సాయన్న చేసిన సేవలను మరువలేమని, 5సార్లు ఎమ్మెల్యేగా గెలిచి కంటోన్మెంట్ నియోజకవర్గంపై సాయన్న చెరగని ముద్ర వేశారన్నారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే మల్లారెడ్డి, బీఆర్ఎస్ నేత భద్రారెడ్డి, కంటోన్మెంట్ బోర్డు సీఈఓ మధుకర్ నాయక్, మాజీ బోర్డు సభ్యులు జక్కుల మహేశ్వర్‌రెడ్డి, అనితా ప్రభాకర్, పాండు యాదవ్, లోకనాథం హాజరయ్యారుతో పటు 8వార్డుల బీఆర్ఎస్ శ్రేణులు పాల్గొన్నారు.

రసూల్‌పురాలో సాయన్న వర్ధంతి



నవతెలంగాణ-కంటోన్మెంట్

దివంగత ఎమ్మెల్యే సాయన్న వర్ధంతిని బీఆర్ఎస్ నాయకుల నిర్వహించారు. శ్రీపెరమాల్ల వెంకటేశ్వర స్వామి దేవస్థానం పాలకమండలి మాజీ డైరెక్టర్ పి.నరేష్ ఆధ్వర్యంలో బీఆర్ఎస్ నాయకులు పాల్గొని సాయన్న విగ్రహానికి పూల మాలలు వేసి ఘనంగా నివాళుల ర్పించారు. అనంతరం సాయన్న చేసిన సేవలను కొనిఆడారు. ఈ కార్యక్రమంలో నయం ఆంజనేయులు, జిలాని శీను యాదగిరి తదితరులు పాల్గొన్నారు.

తెలంగాణ రాష్ట్ర ఫైనాన్స్ కమిషన్ సభ్యులకు శుభాకాంక్షలు

- టీపీసీసీ ఎస్టీ సెల్ వైస్ చైర్మెన్ నిరుద్యోగ విద్యార్థి జేఏసీ చైర్మన్ వి.భీంరావు నాయక్



నవతెలంగాణ-ఓయూ

తెలంగాణ రాష్ట్ర ఫైనాన్స్ కమిషన్ సభ్యులుగా నూతనంగా నియమితులైన మాలోతు నెహ్రూనాయక్, ఎస్.సుధీర్ రెడ్డిని టీపీసీసీ ఎస్టీ సెల్ వైస్ చైర్మెన్ నిరుద్యోగ విద్యార్థి జేఏసీ చైర్మెన్ వి.భీంరావు నాయక్ సోమవారం ఎర్రమంజిల్‌లోని తమ ఆఫీసులోని మిత్రులతో కలసి మర్యాదపూర్వకంగా శుభాకాంక్షలు శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అసెంబ్లీ ఎన్నికలో పార్టీ గెలుపునకు పని చేసిన విధంగానే పార్లమెంట్ ఎన్నికలో కూడా పార్టీ గెలుపు కోసం కృషి చేయాలని తెలియజేశారు. మొదటి నుండి పార్టీ కోసం10-ఏండ్ల ప్రతిపక్షాల్లో ఉండి పోరాటం చేసిన వాళ్లకు ప్రాధ్యానత ఇవ్వాలన్నారు. నామునాయక్ ఓయూ జేఏసీ నాయకులు, సుధాకర్ నాయక్ బాలసుబ్రహ్మణ్యం తదితరులు పాల్గొన్నారు.

జిందా తిలిస్మాత్ ఆధ్వరంలో లక్కీడ్రా



- విజేతలకు బహుమతుల అందజేత

నవతెలంగాణ-సిటీబ్యూరో

జిందాతిలిస్మాత్ ఆధ్వర్యంలో నిర్వహించిన లక్కీడ్రాలో విజేతలకు బహుమతులను ప్రధానం చేశారు. నాంపల్లి ఎగ్జిబిషన్ గ్రౌండ్‌లో చివరిరోజు. జిందాతిలిస్మాత్ కార్ఖానా ఎండీ సోహెల్ ఫారూఖీ చేతులమీదుగా డ్రా తీశారు. ఎగ్జిబిషన్‌లో ఏర్పాటుచేసిన జిందాతి లిస్మాత్ కౌంట్‌ర్‌లో ప్రాడక్ట్‌ను కొనుగోలు చేసిన వారికి కూపన్ అందజేశారు. ఈ క్ర మంలో (ఆల్ ఇండియా ఇండ్రస్ట్రియల్ ఎగ్జిబి షన్) చివరి రోజు డ్రాను తీశారు. బంపర్ డ్రాలో డింపుల్ (కూపన్ నెంబర్ 15822)కు 10తులా బంగారం గెలుచుకోగా, మెహజ బీన్ (కూపన్ నెంబర్ 25059) ఐదు తులాల బంగారం జైన్ సుల్తాన్ (కూపన్‌కు 13128) కు బుల్లెట్ వచ్చింది. విజేతలకు బహుమతులు అందజేసిన ఎండీ మాట్లాడుతూ జిందాతిలిస్మాత్ ఉత్పత్తులు దేశవిదేశాలల్లో అందుబాటులో ఉన్నాయన్నారు. 100 సంవత్సరా లకుపైగా ప్రజలకు అందిస్తున్నామని తెలి పారు. దివంగత హకీమ్ మొయిజుద్దీన్ ఫారూఖీ నేతృత్వంలో జిందాతి లిస్మాత్ ఖార్ఖానాను ఏర్పాటు చేసినట్టు గుర్తు చేశారు. ప్రజా సేవలో భాగంగానే ఈ వ్యవస్థను ప్రారంభించారన్నారు. అప్పటి నుంచి పేద, ధనిక, కులం, మతం అనే తేడా లేకుండా ప్రయోజనం పొందుతు న్నా రని తెలిపారు. ప్రతి సంవత్సరం ఎగ్జిబిషన్‌లో స్టాల్‌ను ఏర్పాటు చేస్తామని తెలిపారు. జిందాలిస్మాత్ ప్రొడక్ట్ కొనుగోలు చేసిన వారికి కూపన్లు అందిసున్నామని తెలిపారు. ప్రతి రోజుతోపాటు వీక్లీలో సైతం డ్రాలు తీస్తామన్నారు.



బంపర్ డ్రా ఎగ్జిబిషన్ చివరి రోజు తీస్తామని తెలిపారు. ఈ సారీ కన్సోలేషన్ ప్రైజ్‌ల కింది ఐదు ద్విచక్రవాహనాలు, వాషింగ్ మిషన్లు అందజేశారు. రోజువారీ డ్రాలో ఐదు గ్రాముల బంగారంతోపాటు వారంలో తీసిన బంపర్‌డ్రాలో హెూడా యాక్టీ వాలు అందించినట్లు ఎండీ తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎండీ కుమారుడు అర్మాన్ ఫరూఖీ, మేనేజింగ్ పార్టనర్ మిస్టర్ ఇమాద్ ఫారూఖీ పాల్గొన్నారు.

ఈవ్-టీజింగ్‌కు పాల్పడుతున్న యువకుడికి జైలుశిక్ష



నవతెలంగాణ-సుల్తాన్‌బజార్

ఈవ్ టీజింగ్‌కు పాల్పడుతున్న ఓ యువకుడిని అరెస్ట్ చేసి రిమాండ్‌కు తరలించినట్లు అబిడ్స్ పోలీసులు తెలిపారు. సోమవారం ఇన్‌స్పెక్టర్ నరసింహారాజు తెలిపిన వివరాల ప్రకారం అబిడ్స్ ప్రాంతానికి సురేష్ కొడుకు శ్రావణ అభినవ్(23) ప్రైవేట్ జాబ్ చేస్తున్నాడు. అబిడ్స్ చిరాగ్ అలీ లైన్‌లో స్కూల్, కళాశాలకు వెళ్లే అమ్మాయిలను ఈవ్-టీజింగ్ చేస్తూ ఏడిపిస్తున్నాడు. సమాచారం అందుకున్న పోలీసులు పరిశీలించి అదుపులోకి తీసుకున్నారు. కేసు నమోదు చేసి కోర్టుకు హాజరు పరచగా నాంపల్లి 3వ మెట్రో పాలిటన్ న్యాయవాది రూ.250 జరిమాన, 5 రోజులు జైల్ శిక్ష విధించారు.

పరిపాలన, విజిలెన్స్ డీటీసీగా ప్రవీణ్ రావు బాధ్యతల స్వీకరణ

నవతెలంగాణ-సిటీబ్యూరో

రాష్ట్రంలో కొత్తగా ఏర్పడిన ప్రభుత్వం అన్ని శాఖల్లో వివిధ స్థాయిల్లో పనిచేస్తున్న అధికారుల బదిలీలు చేపడుతున్నట్టుగానే రవాణాశాఖలోనూ చేపట్టింది. తొలుత ముగ్గురు జేటీసీలను బదిలీ చేసిన ప్రభుత్వం.. తాజాగా పలువురు డీటీసీలు, ఆర్టీవోలు, ఎంవీఐలు, ఏఎంవీఐలను బదిలీ చేసిన విషయం తెలిసిందే. ఈ క్రమంలో సోమవారం కేంద్ర కార్యాలయంలో పరిపాలనా, విజిలెన్స్ డిప్యూటీ ట్రాన్స్‌పోర్టు కమిషనర్‌గా ప్రవీణ్ రావు బాధ్యతలు చేపట్టారు. అంతకుముందు ఆయన రంగారెడ్డి జిల్లా డీటీసీగా పనిచేశారు. ఆ స్థానంలో కరీంనగర్ డీటీసీగా పనిచేసిన మామిండ్ల చంద్రశేఖర్ గౌడ్ రంగారెడ్డి డీటీసీగా బాధ్యతలు స్వీకరించిన విషయం తెలిసిందే. డ్రైవింగ్ టెస్ట్ ట్రాక్- నాగోల్ ఆర్టీవోగా పి. రవీంద్ర కుమార్, ఇబ్రహీం పట్నం ఆర్టీవోగా సుభాష్ చంద్ర రెడ్డి, మేడ్చల్ ఆర్టీవోగా రఘు నందన్‌గౌడ్, ఉప్పల్ ఆర్టీవోగా ఎస్.వాణి, మలక్‌పేట్ ఆర్టీవోగా కృష్ణయ్య, వెస్ట్ ఆఫీస్ ఆర్టీవోగా కిషన్, సెంట్రల్ జోన్ ఆర్టీవోలుగా సీపీ వెంకటేశ్వర్ రావు, పురుషోత్తం రెడ్డి బాధ్యతలు చేపట్టారు. ఇక బండ్లగూడ, సికింద్రాబాద్ ఆర్టీవోలు రిటైర్మెంట్‌కు దగ్గర ఉండడంతో ఈ బదిలీల నుంచి వారికి మినహాయింపునిచ్చారని తెలుస్తోంది.

ఖైరతాబాద్ ఆర్టీవోలుగా పురుషోత్తం రెడ్డి, సీపీ వెంకటేశ్వర్ రావు బాధ్యతల స్వీకరణ



నవతెలంగాణ-సిటీబ్యూరోస

ఖైరతాబాద్ సెంట్రల్ జోన్ ప్రాంతీయ రవాణా అధి, కారులుగా(ఆర్టీవో) ఎం.పురు షోత్తం రెడ్డి, సీపీ వెంకటేశ్వర్ రావు సోమవారం బాధ్యతలు స్వీకరించారు.అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్లు శ్రీనివాస్‌రావు,ఎంజులరెడ్డి, పద్మావతి, సీనియర్ అసిస్టెంట్లు కళ్యాణ్, కార్తీక్, పర్వేజ్, మంజుల, నవీన్ కుమార్, స్టెనో శ్రీలత దేవీలతో కలిసి ఆర్టీవోలకు పూలబోకే అందించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో రాజు (ఎస్ఏ), ఖాజా సోహైల్ అలీ(ఎస్ఏ), జూనియర్ అసిస్టెంట్లు వెంకటరమణ, దీపిక, వాణి, వినోద్, అనంత్ సింగ్, రాము పాల్గొన్నారు.

బంజారా సంస్కృతి సంప్రదాయాల పరిరక్షించే బాధ్యత విద్యార్థులపై ఉంది



ఇన్కమ్ టాక్స్ కమిషనర్ జీవన్ లాల్

నవతెలంగాణ-ధూల్‌పేట్

బంజారా సంస్కృతి సంప్ర దాయాల పరిరక్షించే బాధ్యత విద్యార్థులపై ఎంతైన ఉందనీ ఇన్కమ్ టాక్స్ కమిషనర్ జీవన్ లాల్ ఐఆర్ఎస్ అన్నారు. సేవా లాల్ మహారాజ్ 285వ జయ ంతి వేడుకలను సిటీ కళాశాలలో కళాశాల బంజారా విద్యార్థులు, ప్రొఫె సర్లు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఆయన తోపాటు ఇటీవల కాలంలో పద్మశ్రీ అవార్డు గ్రహీత కేతావత్ సోమలాల్ నాయక్ పాల్గొని మాట్లాడుతూ.. బంజారా సంస్కృతి సంప్రదాయాలను ఎంతో గొప్పదైనయన్నారు. దాన్ని పరిరక్షించే బాధ్యత చదువుకున్న విద్యార్థులపైన ఉంటుందని పేర్కొన్నారు. జీవన్ లాల్ సేవాలాల్ మహారాజ్‌నీ మన ఒక ఆధ్యాత్మిక గురువుగా చూడ కూడదని ఆయన ఒక తాత్వవేత్త, సంఘసంస్కర్త అని కొనియాడారు. లైవ్ అధ్యక్షుడు డాక్టర్ రాజ్ కుమార్ జాదవ్ బంజారా హక్కులకై చేసిన ఎన్నో పోరాటాల పలితమే జాతికి దక్కుతున్న ఫలాలనీ బంజారా ప్రముఖులను కొనియాడారు. డాక్టర్ శంకర్ నాయక్ సమన్వయకర్తగా నిర్వహించిన కార్య క్రమంలో పేద విద్యార్థులు భవిష్యత్తులో చదువు ఒక్కటే పేదరికం నుండి బయటపడే అవకాశం ఉంటుందని పేర్కొన్నారు. కళాశాల సీనియర్ అధ్యాపకుడు డాక్టర్ ఏలూరు యాదయ్య అధ్యక్షత వహించిన ఈ కార్యక్రమంలో విద్యార్ధిని విద్యార్థులు, అధ్యాపకులు, డాక్టర్ తిరుపతి, డాక్టర్ సుజాత, డాక్టర్ భాస్కర్ డాక్టర్ శ్రీదేవి, రత్న ప్రభాకర్,కోయ కోటేశ్వరరావు మల్లికార్జున్ చిత్రంజన్, రవికుమార్, సభావట్.కళ్యాణ్ కళ్యాణ్ నాయక్ పూర్వ విద్యార్థి రవి నాయక్, జైపాల్ నాయక్, పాల్గొన్నారు.

నగరంలో భారీగా కానిస్టేబుళ్ల బదిలీ

నవతెలంగాణ-సిటీబ్యూరో

నగర పోలీస్‌కమిషనరేట్ పరిధిలో పనిచేస్తున్న కానిస్టేబుళ్లను బదిలీ చేస్తూ సీపీ కొత్తకోటశ్రీనివాస్ సోమవారం ఆదేశాలు జారీ చేశారు. మొత్తం 30 బదిలీ చేస్తూ ఉత్తర్వులను జారీచేశారు. వెంటనే విధుల్లో చేరాలన్నారు.

తెలంగాణ పునర్నిర్మాణం-అభివృద్ధి దృక్పథాలుపై జాతీయ సదస్సు



నవతెలంగాణ-ఓయూ

ఉస్మానియా యూనివర్సిటీ సోషి యాలజీ(సామాజిక శాస్త్రం) డిపార్ట్‌మెంట్ ఆధ్వర్యంలో "తెలంగాణ పునర్ని ర్మాణం-అభివృద్ధి దృక్పథాలు" అనే అం శంపై ఈనెల 26 నుంచి 28 వరకు మూడు రోజులపాటు జాతీయ సదస్సును నిర్వ హిస్తున్నట్లు నేషనల్ సెమినార్ డైరెక్టర్ ప్రొ.సి. గణేష్ ఒక ప్రకటనలో చెప్పారు. ఉదయం 10 గంటలకు జాతీయ సదస్సు ప్రారంభం అవుతుందని చెప్పారు. ప్రారంభ సదస్సుకు ముఖ్య అతిథిగా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ రెవి న్యూ, హౌసింగ్, సమాచార -పౌర సం బంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి హాజరవుతారని తెలిపారు. అలాగే సదస్సుకు గౌరవ అతిథిగా ఓయూ వీసీ డి.రవీందర్, కీలకోపన్యాసకులుగా ప్రొ.ఎం కోదండరాంలు హాజరవుతున్నట్లు ప్రొఫెసర్ సి. గణేష్ తెలిపారు. ప్రారంభ సదస్సు అనంతరం ఒక ప్లీనరీ సెషన్ ఉంటుందన్నారు. వివిధ అం శాలపై పలువురు ప్రముఖులు ఇందులో అకాడమీషన్స్, స్వచ్ఛంద సంస్థల నిర్వా హకులు, బ్యూరోక్రాట్స్, పత్రికా సంపాదకులు, పలు అంశాలపై నిష్ణాతులు ప్రసం గిస్తారని వివరించారు. మూడు రోజుల పాటు జరిగే జాతీయ సదస్సులో చర్చలు ఉంటాయన్నారు. దేశ వ్యాప్తంగా వివిధ రా ష్ట్రాల నుంచి ప్రొఫెసర్లు, రీసెర్చ్ స్కాలర్స్ తమ పరిశోధనా పత్రా లను సమర్పిస్తారని చెప్పారు. వివిధ అంశాలపై సందేహాలకు - సమాధానాలకు డాక్టర్. బీనవేణి రామ్ షెఫర్డ్‌ను 9492574081 ఫోన్ నెంబర్ ద్వారా సంప్రదించవచ్చును అని సూచించారు.

IN THE COURT OF THE HON'BLE IX ADDITIONAL DISTRICT JUDGE, R.R.DISTRICT, AT: L.B NAGAR
I.A.NO. 568 OF 2023 IN O.S.NO. 618 OF 2023

Between:
Mangali Laxmi @ K.Laxmamma ...Petitioner/Plaintiff
And
K.Narsimha & Others ...Respondents/Defendants

To,
1.Mr.Mohammed Naseeruddin S/o. Mohammed Moinuddin, aged 53 years, Occ: Business,R/o.H.No.12-2-126/5,Murad Nagar, Hyderabad. (Respondent/Defendant No.18)
2.M/s.Gold Stone Infra, Rep.by its Managing Director,Sri Maram Reddy Ravindra Reddy S/o.Thirupataiah,Aged 39 years, Occ: Business, R/o.Flat No.307, Twin Diamonds, Kundan Nagar, Alkapoor Township, Puppalaguda (v), Manikonda Muncipality, Gandipet Mandal, Ranga Reddy District. (Respondent/Defendant No. 32)
3.Mr.Mahamkali Venkata Subramanya Sudhakaar Rao S/o.Mr.M. Subbaramaiah, Agedabout 60yrs, Occ: Business, R/o.Flat No.112, Manasa Nest, M.J.Colony, Moula Ali, ECIL, Hyderabad-500040. (Respondent/Defendant No.43)
4.Smt.Vempati Sowmya W/o.Sri Muvvala Dileep Kumar, Aged about 29 yrs,Occ:Software Engineer, R/o.Flat No.919, Road No.47, Ayyappa Society, Madhapur, Hyderabad-500081. (Respondent/Defendant No.57)
5.Sri Muvvala Dilipkumar, S/o.Sri K.Madhusudhana Rao, aged about 34 years, Occ: Software Engineer, R/o.Flat No.919, Road No.47, Ayyappa Society, Madhapur, Hyderabad-500081. (Respondent/Defendant No.58)

Please take notice that the Plaintiff have filed above present suit against you for Partition. The case is stands posted for your appearance on 21-02-2024 at 10-30 A.M before the Hon'ble Court. As such you are hereby required to appear either in person or through Advocate, failing which the matter will be decided as per law.

// By Order //
Sd/-
Mungi Jayapal Reddy, Advocate,
O/o.1-29/2/1, Narsingi Villege, Near p.s narsingi, Machirevul X Road, Beside Govt. Hospital, Gandipet Mandal, Ranga Reddy District. Cell: 8297011882.

PUBLIC NOTICE

The General public are hereby informed **Sri.R.M.Mahesh S/o. late.R.M.Chandraiah** aged about 47 years, Occ: Business, R/o.No: 18-2-118/5, Jangammet, Falaknuma, Hyderabad, approached my client M/s. Shriram Finance Ltd., **Himayathnagar Branch**, Hyderabad to obtain Loan by way of creating mortgage the below mentioned property by way of deposit of original title **deed No:3803/2017, dated 31.7.2017**, regd., by S.R.O., Azampura in his favour with my client towards secure the loan amount.

If any person/s or Financial institutions have any objection, claim or interest or Right in the below mentioned property may approach the undersigned **within seven days** from the date of this publication, otherwise my client will proceed with the transaction

SCHEDULE OF THE PROPERTY

All that the portion of the house bearing municipal **No: 18-2-118/5,** admeasuring and comprising on an area of **67.29 sq.**, yards out of **363 sq., yards**, situated at Jangammet, Falaknuma Hyderabad & bounded by: House Admeauring 67.29 Sq., yards
North :portiion of H. No: 18-2-118/5 allotted to Fourth party
South:portiion of H. No: 18-2-118/5 allotted to Second Party
East : Lane
West: Portion of House No: 18-2-118/5 already sold

N.V.RAMANA MURTHY, ADVOCATE
1-2-215/15/2, DOMALGUDA HYDERABAD,
PHONE 9440142424

IN THE COURT OF THE HON'BLE JUNIOR CIVIL JUDGE-CUM-XIV ADDITIONAL METROPOLITAN MAGISTRATE RANGA REDDY DISTRICT COURT/S AT: HAYATHNAGAR
O.S.NO. 909 OF 2023

Between:
D.Rama Reddy and others ...Plaintiffs
AND
The Mandal Revenue Officer, Abdullapurmet Mandal and all concerned ...Defendants

To
All concerned ...Defendants

Please take notice that the above named Plaintiffs have filed suit for declaration of plaintiffs as legal heirs of Late **Smt.Devireddy Susheela** who is the wife of Plaintiff No.1 and mother of Plaintiff Nos.2 to 6 of plaint and consequently to declare the plaintiffs as absolute owners, possessors and title holders to the suit schedule property of above stated suit O.S.No.909 of 2023 The Hon'ble Court posted the above suit **on 27.02.2024, at 10:30 A.m.**If any person/s have got any claim/s, objection/s whatsoever for grant of said relief/s to the plaintiffs by the court, they shall appear on the above said date before the Hon'ble Court with their claims / objections if any, failing which the case will be heard and decided on merits.

BY ORDER OF COURT
J.VIVEK GOUD ADVOCATE
H.No.11-4-117, Srinivas Colony Saroornagar, Hyderabad
9959762834 (M)
COUNSEL FOR THE PLAINTIFFS

PUBLIC NOTICE

The general public are hereby informed that **Mr.T.KAMLESH SINGH S/o.HARI SINGH**, aged about 39 Years Occ:- BUSSINESS R/o.H.NO.20-2-674, KABUTAR KHANA, HUSSAINI ALAM, HYDERABAD Districct, Telangana State-501506, has approached M/s Shriram Finance Ltd, **Attapur Branch**, Hyderabad for depositing his title deeds **Doct. No.1717/2007 dated 25-07-2007** by way of equitable mortgage in respect of schedule property for securing her future liability towards the loan amount. If any person or persons are having any objections, right, claim, title, interest over the schedule property they shall approach the undersigned with certified copies of documents in support of their claim within **(7) seven days** from today, failing which the loan amount will be sanctioned to **Mr.T. KAMLESH SINGH S/o.HARI SINGH**, and no claim or no objection of any nature thereafter will be entertained thereafter. Hence the notice.

SCHEDULE OF THE PROPERTY

All that TheSOUTH EAST PORTION ofhouse bearing municipal No.19-5-479/5/1, situated at NANDI MUSLAIGUDA, HYDERABAD, admeasuring **50 Sq.Yards** equivalent 41.80 Sq.Meters, and Bounded by the following boundaries as follows: **North:** Portion of H.No.19-5-479/5/1, **South:** Neighbour's house No.19-5-479/12/A/1, **East**: Road 10'-0" ft.Wide, **West**: Portion of H.No.19-5-479/5/1;

For NomosVistas, The Lawyers, Govardhan Venu, Advocate & CEO
C-701 Skyline & Sterling Residency, Basheerbagh,
Mob:-9849091266

IN THE COURT OF THE HON'BLE II ADDL. JUNIOR CIVIL JUDGE: RANGA REDDY DISTRICT: AT: RAJENDRANAGAR
O.S.No. 183 of 2023

Between:-
1.Edla Sathamma W/o.Late Edla Devadas, Aged about 55 years, Occ: Household,
2.Edla Suresh S/o.Late Edla Devadas, Aged about 40 years, Occ: Pvt. Employee,
Both are R/o.H.No.4-8-32/1, Himagiri Nagar Colony, Near Bandlaguda, Golconda, Hyd - 500008. ...Plaintiffs
And
1.The Tahsildar, Rajendranagar Mandal, R.R.District.
2.All concerned ...Defendants

To
All concerned

Take notice that the plaintiffs filed the above suit for declaration to declare the plaintiffs as legal heirs of the deceased **Edla Devadas S/o.Edla Veeraiah died on 12-03-2022**. The above suit is posted **to 07-03-2024** If any person having any objection in respect of the claim made by the plaintiffs, they may appear before the said Hon'ble Court **at 10.30 a.m.** by person or through an Advocate, failing which the matter will be decided on merits

//BY ORDER OF THE COURT//
M/s.G.MANOHAR RAO, Advocate,
Villa No.2, Signature Villas, H.No.13-23/2/A/1, West End Colony, Road No.3, Beside Birla Open Minds International School, Gandhamguda Bandlaguda Jagir Municipality, Hyderabad- 500091
Counsel for the plaintiff

IN THE COURT OF THE HON'BLE V JUNIOR CIVIL JUDGE: CITY CIVIL JUDGE, AT: HYDERBAD
I.A.NO. 483 OF 2023 IN OS.NO.1691 OF 2023

BETWEEN:
V.Rajini, Rep By GPA Holder L.Suresh ...Petitioner/Plaintiff
And
Sri Saijad Ali Khan And Others ...Respondents/Defendants

To
Sri Saijad Ali Khan S/o Late Mehdi Ali Khan Aged 65 years, Occ: Business, R/o Flat No. 601, H.No.6-3-1099, Varun Sargam Villa, Somajiguda, Hyderabad. ...RespondentNo.1/DefendantNo.1

The Petitioner/Plaintiff has filed the above I.A for Order 39 Rule 1 &2 R/w Sec 151 of C.P.C An Ad-Interim Injunction Restraining the Respondents his agents, representatives, henchmen and any other persons from claiming from or under him from interfering with the peaceful possession of the petition schedule property against you and the said matter is posted **to 11.03.2024** for your appearance. You are therefore hereby directed to appear before this Hon'ble court on the above said date **at 10.30 A.M.** either in person or through your counsel, failing which the matter will be decided in your absence as per law.

//BY ORDER OF THE HONOURABLE COURT//
Sd/-
S.NAGESH REDDY ADVOCATE
Flat No.101 &102 #6-3-663/7/6 Jaffar Ali Bagh, Somajiguda Hyderabad – 500 082.

IN THE COURT OF THE HON'BLE VII ADDL. JUNIOR CIVIL JUDGE RANGA REDDY DISTRICT: AT: HAYATHNAGAR
O.S.No. 935 of 2023

Between:
B.Balraj S/o.Late B.Ramulaiah, aged about 45 years, Occ: Pvt. Employee, R/o.Plot No.204, Suryanagar Colony, Hayathnagar Village & Mandal, R.R. District. ...Plaintiff
And
1.The Tahasildar/The Mandal Revenue Officer, Hayathnagar, R.R.District.
2.All concerned ...Defendants

To
All Concerned

Take notice that the plaintiff herein have filed the above suit for declaration to declare the plaintiff as the legal heirs of the deceased **Smt.B. Ramulamma W/o.Late.B.Ramulaiah** and further declare that the plaintiff is the absolute owners and possessors of the suit schedule property. The above suit is posted **on 26-02-2024.** If any person or persons having any question/ interest in respect of the claims made by the plaintiff may appear before the said Hon'ble court **on 26-02-2024 at 10: 30 a.m.** by person or through advocate, failing which the matter will be decided on merits.

SCHEDULE 'A' PROPERTY

All that piece and parcel of Open Plot No.204, admeasuring 200 Sq. yards or equivalent to 167.23 Sq. meters, in Sy.No.240, situated at Bagh Hayathnagar Village, Hayathnagar Revenue Mandal, L.B. Nagar Municipal Circle, G.H.M.C. Ranga Reddy District, Telangana State and it is bounded by:
North : Plot No.203
South : Plot No.205
East : Plot No.191
West : 30` wide Road

//By order of the Hon'ble court//
I.SRIDHAR Advocate
#9-33/44, 3 rd Floor, Lingala Complex,Dilsukhnagar, Hyd – 500 060, Phone: 9951018275
Counsel for Plaintiff

IN THE COURT OF THE HON'BLE V JUNIOR CIVIL JUDGE: CITY CIVIL JUDGE, AT: HYDERBAD
O.S.NO.1691 OF 2023

BETWEEN:
V.Rajini, Rep By GPA Holder L.Suresh ...Plaintiff
And
Sri Saijad Ali Khan And Others ...Defendants

To
Sri Saijad Ali Khan S/o Late Mehdi Ali Khan Aged 65 years, Occ: Business, R/o.Flat No.601,H.No.6-3-1099, Varun Sargam Villa, Somajiguda, Hyderabad. ...Defendant No.1

The Plaintiff has filed the above Suit for Declaration to Declare the sale deed And Development Agreement Cum Irrevocable General Power Of Attorney As Invalid, Null And Void against you and the said matter is posted **to 11.03.2024** for your appearance. You are therefore hereby directed to appear before this Hon'ble court on the above said date **at 10.30 A.M.** either in person or through your counsel, failing which the matter will be decided in your absence as per law.

//BY ORDER OF THE HONOURABLE COURT//
Sd/-
S.NAGESH REDDY ADVOCATE
Flat No.101 & 102 #6-3-663/7/6 Jaffar Ali Bagh, Somajiguda Hyderabad – 500 082.

IN THE COURT OF THE HON'BLE V JUNIOR CIVIL JUDGE: CITY CIVIL JUDGE, AT: HYDERBAD
I.A.NO. 482 OF 2023 IN OS.NO.1691 OF 2023

BETWEEN:
V.Rajini Rep By GPA Holder L.Suresh ...Petitioner/Plaintiff
And
Sri Saijad Ali Khan And Others ...Respondents/Defendants

To
Sri Saijad Ali Khan S/o.Late Mehdi Ali Khan Aged 65 years, Occ: Business, R/o.Flat No.601, H.No.6-3-1099, Varun Sargam Villa, Somajiguda, Hyderabad. ...RespondentNo.1/DefendantNo.1

The Petitioner/Plaintiff has filed the above I.A for Order 39 Rule 1 & 2 R/w Sec 151 of C.P.C An Ad-Interim Injunction Restraining the Respondents from Alienating, Transferring Or Creating third party charge over the petition schedule property against you and the said matter is posted **to 11.03.2024** for your appearance. You are therefore hereby directed to appear before this Hon'ble court on the above said date **at 10.30 A.M.** either in person or through your counsel, failing which the matter will be decided in your absence as per law.

//BY ORDER OF THE HONOURABLE COURT//
Sd/-
S.NAGESH REDDY ADVOCATE
Flat No. 101 & 102 #6-3-663/7/6 Jaffar Ali Bagh, Somajiguda,Hyderabad – 500 082.

IN THE COURT OF THE HON'BLE PRL. SENIOR CIVIL JUDGE, MEDCHAL-MALKAJGIRI DISTRICT AT: MEDCHAL
I.A.NO.1063 OF 2022 IN O.S.NO.374 OF 2015

Between:
Annaboina Mallesh and others ...Petitioners/Petitioners/ Plaintiffs
AND
A.Sandhya Rani and others ...Respondents/Respondents /Defendants
P.Swaroopa Rani & others ..Respondents/Respondents/proposed Defendant No.4 to 6

NOTICE

To,
1.P.Swaroopa Rani, W/o.late P.Malla Reddy, A/a.72 yrs, Occ: Housewife,
2.P.Sudheer Reddy, S/o.late P.Malla Reddy, age: Major, Occ: Business,
3.P.Vivek Reddy, S/o.late P.Malla Reddy, age: Major, Occ: Business,
All are R/o.H.No.1-12-9/3, Temple Alwal, Bolarum, Secunderabad ...Respondents/Respondents /proposed Defendant No.4 to 6\

Please take notice that the above named Petitioner/Plaintiff filed an application in I.A.1063 of 2022 in O.S.374 of 2015, against the respondents/proposed defendants 4 to 6 herein to condone the delay of 2619 days for setting aside the abetment **Dt.24-02-2015** occurred on the death of deceased defendant no 2 in the above said suit proceedings and the above said application is posted **on 27-02-2024 at 10:30 AM** for appearance and answers if any in the above said Hon'ble court

Therefore, I hereby requested you to appear in the above said application proceedings in I.A.1063 of 2022 in O.S.No.374 of 2015 on the file of hon'ble Prl.Senior Civil Judge, Medchal-Malkajgiri District at Medchal either in person or through an advocate **on 27-02-2024 at 10.30 A.M.**, otherwise the matter will be decided in your absence as per law.

// BY ORDER OF HON'BLE COURT //
PUSHADAPU SUBBA RAO ADVOCATE
R/o.H.No.5-270/02 CHANDRA NAGAR, CHINTAL HYD-54
Ph: 9440346561
Counsel for the Petitioners

IN THE COURT OF THE HON'BLE V ADDITIONAL DISTRICT JUDGE RANGA REDDY DISTRICT, AT: L.B.NAGAR
O.S.NO.354 OF 2023

Between:
M/s.Srisaila Infra, reptd. by its Partner Sri Kale Kumara Swamy & another ...Plaintiff
And
Sri Veereddy Jaipal Reddy &others ...Defendants

To,
2.Smt.Uma Rani, W/o.Late Sri. P.Anjaneyulu Gupta, aged about 52 years, R/o.H.No.1-10-48/A, Flat No.202, Street No.2, Ashoka Omata Apartments, Ashok nagar, Hyderabad-500020. ...Defendant No.2

The plaintiff filed the above numbered suit against you and others, for declaration of title to document No.13729 of 2022 and cancellation of the registered Sale **Deed No.5537 of 2016 and 5538 of 2016** and perpetual injunction and the same stands posted **to 06-03-2024** for your appearance in person or through duly appointed Advocate **at 10-30A.M** and if you fail to so appear, the matter will be decided on merits, in your absence.

(BY ORDER OF THE COURT)
Sd/-
S.MUJIB KUMAR Advocate
H.No.16-11-16/T/5, West Prasanthnagar Colony, Moosarambagh, Hyderabad-500 036

PUBLIC NOTICE

The general public are hereby informed that **Smt.Vandana Hymavathi W/o.V.Krishna Rao** has approached M/s Shriram Finance Ltd, **Chikkadpally** branch for depositing her title deeds under **Doc.No.519 of 2013 Dt:-25-02-2013** by way of equitable mortgage in respect of schedule property for securing her future liability towards the loan amount. If any person or persons are having any objections, right, claim, title, interest over the schedule property they shall approach the undersigned with certified copies of documents in support of their claim within **(7) Seven days** from today, failing which the loan amount will be sanctioned to Smt.Vandana Hymavathi W/o V.Krishna Rao and no claim or no objection of any nature thereafter will be entertained thereafter. Hence the notice.

SCHEDULE OF THE PROPERTY

All that part and parcel of **Open Plot No-533 Southern part**, admeasuring **100 Sq.yds** equivalent to 83.61 Sq.mtrs in SY No. 5/A, Situated at Inamguda(Village), Abdullpaurmet (Mandal), Ranga reddy District, Telangana State, and Bounded as Follows:-
North : Plot No-533 Northern Part
South: Plot No-534
East: Plot No-517
West: 30'ft Wide Road

For NomosVistas, The Lawyers, Govardhan Venu, Advocate & CEO
C-701 Skyline & Sterling Residency, Basheerbagh,
Mob:-9849091266

IN THE COURT OF THE HON'BLE PRL. SENIOR CIVIL JUDGE, MEDCHAL-MALKAJGIRI DISTRICT AT: MEDCHAL
I.A.No.1065 of 2022 IN O.S.No.374 of 2015

Between:
Annaboina Mallesh and others ...Petitioners/Petitioners/Plaintiffs
AND
A.Sandhya Rani and others ...Respondents/Respondents /Defendants
P.Swaroopa Rani & others ...Respondents/Respondents/proposed Defendant No.4 to 6

NOTICE

To,
1.P.Swaroopa Rani, W/o.late P. Malla Reddy, A/a.72 yrs, Occ: Housewife
2.P.Sudheer Reddy, S/o.late P.Malla Reddy, age: Major, Occ: Business,
3.P.Vivek Reddy, S/o.late.P.Malla Reddy, age: Major, Occ: Business,
All are R/o.H.No.1-12-9/3, Temple Alwal, Bolarum, Secunderabad ...Respondents/Respondents/proposed Defendant No.4 to 6

Please take notice that the above named Petitioner/Plaintiff filed an application in I.A.1065 of 2022 in O.S.374 of 2015, against the respondents/proposed defendants 4 to 6 herein to bring legal heirs of the deceased defendant no 2 herein on record in the above said suit proceedings and the above said application is posted **on 27-02-2024 at 10:30 AM** for appearance and answers if any in the above said Hon'ble court

Therefore, I hereby requested you to appear in the above said application proceedings in I.A.1065 of 2022 in O.S.No.374 of 2015 on the file of hon'ble Prl.Senior Civil Judge, Medchal-Malkajgiri District at Medchal either in person or through an advocate **on 27-02-2024 at 10.30 A.M.**, otherwise the matter will be decided in your absence as per law.

//BY ORDER OF HON'BLE COURT//
PUSHADAPU SUBBA RAO ADVOCATE
R/o.H.No.5-270/02 CHANDRA NAGAR, CHINTAL HYD-54
Ph: 9440346561
Counsel for the Petitioners

PUBLIC NOTICE

The General public is hereby informed that our clinet Shriram Finance Limited L.B.Nagar Branch, Hyderabad Dist is dealing with financing business in the course of business **Sri.T.Manoharlal, S/o. T.Krishna**, approached our client for finance and accepted to deposit his title deeds in respet of his property ie. **All that the Western Portion of house bearing Municipal No.12-1-1199, admeasuring 66 Sq.yards or 55.17 Sq.mtrs, consisting of Ground Floor built up area 740 Sq.feets, first floor built up area 640 Sq.feet, Situated at Shanthi Nagar, North Lallaguda, Secunderabad and Bounded as follows:-**
NORTH: Road
SOUTH: Neighbours House
EAST: Portion of house No.12-1-1199, **WEST:** House No.12-1-1199

towards security for the loan availed by him. If any person or persons having any claim, right, title or interest in the above said property may approach the undersigned within **7 days** from the date of this publication or else our clinet will proceed with the transaction.

S.SRINIVAS RAO
A.SUPRIYA
Advocates
H.No.2-19-79/A/10/A. Balaji Enclave Extn, East Kalyanpur, Uppal, Hyd-500 039,
Cell: 9948104019

PUBLIC NOTICE

The general public hereby informed that **K.RAJU MUDHIRAJ S/o. LATE.K.SHANKAR** aged about 34 years, Occ: Business, Residing at H.No.10-3-54, Fathenagar, Hyderabad., has approached the Shriram Finance Ltd., **Kukatpally Branch,** Hyderabad., by put his document by way of mortgage in respect of Schedule of Property to secure the future Liability towards Loan amount. If any person or person's having any objections. Right, claim, title, interest over the Schedule of Property shall approach the undersigned with support of their claim within **seven days**, failing which the loan amount shall be sanctioned **K.RAJU MUDHIRAJ S/o. LATE. K.SHANKAR** , and no claim or no objection of any kind thereafter will be entertained.

SCHEDULE OF THE PROPERTY

All that the Part and Parcel of the Appurtenant Land to House bearing No.10-3-64, admeasuring 156.66 Sq.Yds, Situated at Tenugu Basti at Fathenagar Old Village, Balanagar Mandal, Kukatpally Municipality, Ranga Reddy District., and bounded by:
NORTH : Lane &House of Mangali Shivaji
SOUTH : House belongs to B.Bhaskar Rao
EAST : 20'Wide Road.
WEST : House of K.Shankar.

By
R.VENKATESHWAR RAO Advocate,
5-3-29, Near Ramlayam Temple, Kukatpally, Hyderabad – 72.
Cell.:9391093566, 8519985749

IN THE COURT OF THE HONORABLE II ADDITIONAL JUNIOR CIVIL JUDGE, MEDCHAL-MALKAJGIRI DISTRICT AT: L.B. NAGAR
O.S.No. 808 Of 2024

Between:
Bajjuri Santoshi Dayanad ...Plaintiff
And
Mahapatra Sagar Choudhury & Another ...Defendants

To
1.Mahapatra Sagar Choudhury S/o.M.Siddanth Kumar Choudhury R/o.H.No.1-1-584, Main Road Above State Bank of Patiala Mohan Nagar, Kothapet, Uppal Mandal Medchal & Malkajgiri District-500 035
2.Sayyed Jahangeer S/o.Not known, R/o.H.No.1-1-663, Main Road Opp: Electrical Office Commercial Tax Colony Kothapet, Hyderabad-500 035

Sir/s,

Whereas the Plaintiff has filed the above suit for eviction and delivery of vacant possession against the above said defendants, in respect of suit schedule property. The Honorable Court posted the matter **on 11-03-2024** for your appearance.

Therefore, you are requested to appear before this Honorable Court **on11-03-2024 at 10.30 A.M** either in person or through your counsel duly instructed, failing which the matter will be heard and decided by the Honorable Court ex-parte in your absence.

SUIT SCHEDULE PROPERTY

All that **shutter portion of 900 square feet, bearing** H.No.1-1-663, main Road, opposite to Electricity Office, Commercial Tax Colony, Kothapet, Uppal Mandal, Medchal Malkajgiri District and bounded by:
North : Neighbour's apartment
South : 60 feet Road
East : Part of H.No.1-1-663
West : Police Land (P.S.Chaitanyapuri)

//By Order of the Court.//
M/s Pailla Arvinda Reddy
Chakilam Srinivas
Advocates
Plot No.17, H.No.5-3-718 Vijayapuri Colony, Phase-I Vanasthalipuram, Hyderabad – 500 070, Mobile No: 9247366466

BEFORE THE HON'BLE VI ADDITIONAL DISTRICT AND SESSIONS JUDGE- VI ADDITIONAL METROPOLITAN SESSIONS JUDGE- CUM FAMILY COURT, RANGA REDDY DISTRICT AT: KUKATPALLY
E.P. No.: 216 OF 2023 IN O.S. No. 221 OF 2022

Between:
M/s Zeno Communications India Pvt Ltd ... Decree Holder/Plaintiff
And
M/s Smartron India Pvt Ltd ... Judgment Debtor/Defendant

To,
M/s Smartron India Pvt Ltd
O/o No. 5th Floor Corporate Court, Nankramguda, Financial District, Hyderabad, Telangana-500008.

NOTICE TO JUDGMENT DEBTOR/DEFENDANT

Take notice that the above case E.P. No.: 216 OF 2023 IN O.S. No. 221 OF 2022 is pending on the file of The Hon'ble VI Additional District And Sessions Judge- VI Additional Metropolitan Sessions Judge- Cum Family Court, Ranga Reddy District At Kukatpally filed by the Decree Holder/Plaintiff for Recovery of Rs. 1,77,27,549.86/-. Take further notice that the case stands posted to 11/03/2024 for your appearance either in person or through counsel on the above said date before Hon'ble VI Additional District And Sessions Judge- VI Additional Metropolitan Sessions Judge- Cum Family Court, Ranga Reddy District At Kukatpally otherwise the case will be Proceeded as per law. Hence this notice.

//BY ORDER OF THE COURT//
THOMAS GEORGE
Mrs. P C NIRMALA
MANAV GECIL THOMAS
O/o Thomas George & Associates (Advocates & Solicitors)
174, Satya Nagar Colony Uppal, Hyderabad – 500039
Tel. # 09849253977/ 9618574425
Email Id: manavgecilthomas@gmail.com
Website: www.tgalaw.in

IN THE COURT OF THE HON'BLE PRL SENIOR CIVIL JUDGE, MEDCHAL-MALKAJGIRI DISTRICT AT: MEDCHAL
I.A.NO.1064 OF 2022 IN O.S.NO.374 OF 2015

Between:
Annaboina Mallesh and others ...Petitioners/Petitioners/ Plaintiffs
AND
A.Sandhya Rani and others ...Respondents/Respondents /Defendants
P.Swaroopa Rani & others ...Respondents/Respondents /proposed Defendant No.4 to 6

NOTICE

To,
1.P.Swaroopa Rani, W/o.late P.Malla Reddy. A/a.72 yrs, Occ: Housewife,
2.P.Sudheer Reddy, S/o.late P.Malla Reddy, age: Major, Occ: Business,
3.P.Vivek Reddy, S/o.late P.Malla Reddy, age: Major, Occ: Business,
All are R/o.H.No.1-12-9/3, Temple Alwal, Bolarum, Secunderabad ...Respondents/Respondents/proposed Defendant No.4 to 6

Please take notice that the above named Petitioner/Plaintiff filed an application in I.A.1064 of 2022 in O.S.374 of 2015, against the respondents/proposed defendants 4 to 6 herein for setting aside the abetment **Dt. 24-02-2015** occurred on the death of deceased defendant no 2 in the above said suit proceedings and the above said application is posted **on 27-02-2024 at 10:30.AM** for appearance and answers if any in the above said Hon'ble court

Therefore, I hereby requested you to appear in the above said application proceedings in I.A.1064 of 2022 in O.S.No.374 of 2015 on the file of hon'ble Prl.Senior Civil Judge, Medchal-Malkajgiri District at Medchal either in person or through an advocate **on 27-02-2024 at 10.30 A.M.**, otherwise the matter will be decided in your absence as per law.

// BY ORDER OF HON'BLE COURT //
PUSHADAPU SUBBA RAO ADVOCATE
R/o.H.No.5-270/02 CHANDRA NAGAR, CHINTAL HYD-54
Ph: 9440346561
Counsel for the Petitioners

నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
హైదరాబాద్
మంగళవారం | ఫిబ్రవరి 20, 2024 | www.navatelangana.com

ప్రజావాణినీ ప్రజలందరూ సద్వినియోగం చేసుకోవాలి

- జోనల్ కమిషనర్ టీ. వెంకన్న



నవతెలంగాణ-ధూల్‌పేట్

ప్రజావాణి కార్యక్రమాన్ని ప్రజలందరూ సద్విని యోగం చేసుకోవాలని జీహెచ్‌ఎంసీ చార్మినార్ జోన్ జోనల్ కమిషనర్ టీ. వెంకన్న సూచించారు. జోనల్ కమిషనర్ పర్యవేక్షణలో సోమవారం చాంద్రాయణ గుట్ట నర్కిపూల్ బాగ్‌లోని జోనల్ కార్యాలయంలో ప్రజావాణి కార్యక్రమం నిర్వహిం చారు. ఈ కార్యక్రమంలో రాజేంద్రనగర్ సర్కిల్‌కి చెందిన అక్రమ పార్కింగ్ సమస్యపై ఫిర్యాదు చేశారు. ప్రతి సోమవారం నిర్వహించే ఈ కార్యక్రమంలో ప్రజలు స్థానికంగా నెలకొన్న సమస్యల పై ఫిర్యాదు చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ డైరెక్టర్ (యూబీడి) అమీనా బీ, వెటర్నరీ విభాగం డిప్యూటీ డైరెక్టర్ డాక్టర్ శ్రీనివాస్ రెడ్డి, జోనల్ ఎ యం సీ రాజారావు, బిల్ కలెక్టర్ రాజేష్ తదితరులు పాల్గొన్నారు.



గౌలిగుడలో ఛత్రపతి శివాజీ చిత్రపటానికి నివాళులర్పించిన సీపీఐ(ఎం) గోషామహల్ నియోజక వర్గం నాయకులు, కార్యకర్తలు పి. నాగేశ్వర్, కె.జంగయ్య, టి.అంజనేయులు, బి.గంగపురి, ఎన్.గోపాల్, కె.వెంకటేష్, కృష్ణ, మహిళ నాయకురాలు పి.శశికళ తదితరులు.. నవతెలంగాణ-ధూల్‌పేట్

మహిళలు ఆరోగ్యం పట్ల శ్రద్ధ తీసుకోవాలి

- కింగ్ కోఠి జిల్లా ఆస్పత్రి హెచ్‌ఓడి డాక్టర్ జలజ



నవతెలంగాణ-సుల్తాన్ బజార్

మహిళలు ఆరోగ్యం పట్ల శ్రద్ధ తీసుకోవాలని కింగ్ కోఠి జిల్లా ఆస్పత్రి హెచ్ ఓడి డాక్టర్ జలజ అన్నారు. సోమవారం హెచ్‌ఓడి కార్యాలయంలో ఆమె మాట్లాడుతూ.. మహిళలు ప్రతిరోజు వాకింగ్, మెడిటేషన్, యోగా లాంటివి చేస్తూ మానసిక ఒత్తిడిని తగ్గించుకోవాలని సూచించారు. మహిళలకు ఎన్ని సమస్యలు వచ్చినా ఎదుర్కొని నిలవాలన్నారు. ఆత్మహత్య లాంటి చేసుకోకుండా మానసికంగా దృఢంగా ఉండాలన్నారు. మహిళలు, విద్యార్థులు చదువుపై శ్రద్ధ వహించాలని సూచించారు. తల్లిదండ్రులు పిల్లలను ఇతరులతో పోల్చకుండా వారిలో ఉన్న ప్రతిభను ప్రోత్సహించాలన్నారు. ఒత్తిడని జయించడానికి మానసిక వైద్యుని సలహాలు తీసుకోవాలని యువతకు సూచించారు. యువత, మహిళలు తమ ఆరోగ్యాన్ని కాపాడుకోవాలన్నారు. సమస్యలు వచ్చినప్పుడు స్నేహితులతో పంచుకోవాలన్నారు. మహిళలు అందరికీ ఆదర్శవంతంగా నిలవాలన్నారు. ఏలాంటి సమస్యలు ఎదురైన ఆత్మహత్యలు చేసుకోవద్దని సూచించారు. పురుషులతో సమానంగా అన్ని రంగాల్లో స్త్రీలు రాణిస్తున్నారని తెలిపారు. ప్రతిరోజు పోషకాలతో ఉన్న ఆహారాన్ని మహిళలు తీసుకోవాలని సూచించారు. మహిళలు ఆత్మవిశ్వాసం, స్వయంకృషితో తమ కాళ్లపై తాము నిలబడాలంటే చదువు ఒకటే మార్గమని సూచించారు.

ప్రైయివేట్ విద్యాసంస్థల్లో పనిచేస్తున్న లెక్చరర్స్‌కు సముచిత వేతనాలు ఇవ్వాలి



- తెలంగాణ లెక్చరర్స్ ఫోరం చైర్మెన్ డాక్టర్ కత్తి వెంకటస్వామి

నవతెలంగాణ-ముషీరాబాద్

రాష్ట్రంలో ప్రైయివేటు విద్యా సంస్థల్లో పని చేస్తున్న బోధన, బోధనేతర సిబ్బందికి 12 నెలలతో కూడిన సముచిత వేతనాలు ఇవ్వాలని తెలంగాణ లెక్చరర్స్ ఫోరం చైర్మెన్ డాక్టర్ కత్తి వెంకటస్వామి డిమాండ్ చేశారు. బాగ్‌లింగంపల్లిలోని సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో జరిగిన రాష్ట్ర కార్యవర్గ సమావేశంలో కత్తి వెంకటస్వామి హాజరై మాట్లాడుతూ మోడల్ స్కూల్స్, పీజీటీ, టీజీటీల ప్రమోషన్స్ ట్రాన్సుఫార్సును వెంటనే చేపట్టాలని రాష్ట్రంలోని అన్ని యూనివర్సిటీ కాలేజీ పాఠశాలలో ఖాళీలను వెంటనే భర్తీ చేయాలని డిమాండ్ చేశారు. ఉద్యోగ భద్రతతో పాటు హెల్త్‌కార్డులు ప్రభుత్వ సెలవు దినాలను అమలు చేయాలని కోరారు. బీఈడీ, గురుకులాలు, స్థానిక విద్యాసంస్థల్లో ఉపాధ్యాయులు, అధ్యాపకుల సమస్యలను వెంటనే పరిష్కరించాలని కోరారు. ఇంజనీరింగ్ కళాశాలలో ఏఐసీటీ నిబంధనలను అనుగుణంగా పీజీ కళాశాలల్లో పని చేస్తున్న వారికి యూజీసీ నిబంధనలకు అనుగుణంగా జీతాలు చెల్లించాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో తెలంగాణ లెక్చరర్స్ ఫోరం అధ్యక్షులు ఎం. రామకృష్ణయ్య వర్కింగ్ ప్రెసిడెంట్ ఎం. శ్రీనివాస్ రెడ్డి, జనరల్ సెక్రెటరీ బి.వేణు, షరీఫ్, ఆంజనేయులు తదితరులు పాల్గొన్నారు.

సామాజిక న్యాయంతోనే మహిళా రిజర్వేషన్ బిల్లు

- ప్రముఖ సామాజిక శాస్త్రవేత్త డాక్టర్.కల్పన కన్నబిరాన్



నవతెలంగాణ-ధూల్‌పేట్

మహిళా బిల్లు రూపకల్పనలో డాక్టర్. బాబా సాహెబ్ అంబేద్కర్ ప్రతిపాదనలను పరిగణనలోకి తీసుకోవాలని ప్రముఖ సామాజిక శాస్త్రవేత్త డాక్టర్. కల్పనా కన్నాభిరాన్ అన్నారు. ప్రభుత్వ సిటీ కళాశాల అర్థశాస్త్ర విభాగం ఆధ్వర్యంలో 'భారతదేశ సామాజిక, ఆర్థిక, రాజకీయ పరిస్థితులపై మహిళా రిజర్వేషన్ బిల్లు ప్రభావం' అనే అంశంపై జరిగిన జాతీయ సదస్సు ప్రారంభ సభలో కీలకోపన్యాసం చేసిన సందర్భంలో ఆమె పాల్గొని మాట్లాడుతూ.. సామాజిక న్యాయ సూత్రాన్ని విస్మరిస్తే మహిళా రిజర్వేషన్ బిల్లుకు అర్థం లేదన్నారు. నిత్య శ్రామికులైన దళిత, బహుజన, గిరిజన మహిళల హక్కులను రక్షించే విధంగా ఈ రిజర్వేషన్ బిల్లు ఉండాలని సూచించారు. మహిళా రిజర్వేషన్ బిల్లు అమలు చేయడమంటే మాతృ శక్తికి గౌరవం ఇవ్వడం లాంటిదేనని అన్నాడి యం కె నాయకుడు గతంలోనే అన్నారని ఆమె గుర్తు చేశారు. ఆచార్య రమణ నాయక్, వైస్ ప్రిన్సిపాల్స్ డాక్టర్.ఐజాజ్ సుల్తానా, డాక్టర్.విప్లవ దత్ శుక్లా, సదస్సు డాక్టర్. పావని, డాక్టర్.కృష్ణ వేణి, లతారాణి, ఇతర కళాశాలల నుండి వచ్చిన అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

మెడికల్ అండ్ హెల్త్ ఎస్సీ, ఎస్టీ ఉద్యోగుల సంఘం రాష్ట్ర టేబుల్ క్యాలెండర్ -2024 ఆవిష్కరణ

నవతెలంగాణ-సుల్తాన్ బజార్



తెలంగాణ మెడికల్ అండ్ హెల్త్ ఎస్సీ, ఎస్టీ ఉద్యోగుల సంఘం రాష్ట్ర టేబుల్ క్యాలెండర్-2024ను ఆవిష్కరిస్తున్న డీఎం ఈ డాక్టర్ త్రివేణి, సలహాదారులు జె డి శశి శ్రీ, అధ్యక్షురాలు రామలక్ష్మి ,ప్రధాన కార్యదర్శి సుజాత రాథోడ్, వర్కింగ్ ప్రెసిడెంట్ శివకుమార్, అసోసియేట్ ప్రెసిడెంట్ ఎమ్ ఎస్ మూర్తి,ఉపాధ్యక్షులు బి. రత్నం రాజును, అనసూర్య, విజయనిర్మల, ఆమని ,చంద్రకళ, లలిత, ఐఎన్‌టీయుసీ నాయకులు వెంకటేశ్వ ర్లురెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

'మతోన్మాదాన్ని బొంద పెట్టేందుకు సిద్ధం'

- సీపీఐ జాతీయ కార్యవర్గ సభ్యులు చాడ వెంకట్ రెడ్డి



నవతెలంగాణ-హిమాయత్ నగర్

మనువాద సిద్ధాంతాన్ని అమలు చేయాలని ప్రయత్నిస్తే, తాము ఎంతటికైనా తేగిసామని, మతోన్మాదాన్ని బొంద పెట్టేందుకు అవసరమైన త్యాగాలకు సిద్ధమవుతామని సీపీఐ జాతీయ కార్యవర్గ సభ్యులు చాడ వెంకట్ రెడ్డి హెచ్చరించారు. దళితుల కుల గణన చేపట్టాలని, జనాభా ప్రతిపాదికన దళితులకు రిజర్వేషన్లను పెంచాలని, బడ్జెట్ అందుకు వీలుగా నిధులను కేటాయించాలని డిమాండ్ చేశారు. అఖిల భారత దళిత హక్కుల ఉద్యమం (ఏఐడిఆర్ఎం) జాతీయ సమితి సమావేశాల నేపథ్యంలో తెలంగాణ రాష్ట్ర దళిత హక్కుల పోరాట సమితి ఆధ్వర్యంలో సోమవారం బషీర్ బాగ్ ప్రెస్‌క్లబ్‌లో "మనువాదం-దళితులు-రాజ్యాంగం" అనే అంశంపై సదస్సును నిర్వహించారు. ఈ సదస్సుకు దళిత హక్కుల పోరాట సమితి రాష్ట్ర అధ్యక్షులు బందెల నర్సయ్య సభాధ్యక్షత వహించారు. ఏఐడిఆర్ఎం అధ్యక్షులు ఎ.రామ్మూర్తి, ప్రధాన కార్యదర్శి బి.ఎస్.నిర్మల్ కుమార్, జాతీయ కోశాధికారి దేవి కుమారి, డిహెచ్‌పిఎస్ రాష్ట్ర ఇంచార్జ్ బాలనర్సింహ, గౌరవ అధ్యక్షులు ఎ.ఏసురత్నం, వర్కింగ్ ప్రెసిడెంట్ లక్ష్మణ్, ప్రధాన కార్యదర్శి మారుపాక అనిల్ కుమార్, రాష్ట్ర నేత రత్నాకుమారి, తెలంగాణ ప్రజా నాట్య మండలి ప్రధాన కార్యదర్శి పల్లె నర్సింహ తదితరులు హాజరయ్యారు. ఈ సందర్భంగా చాడ వెంకట్ రెడ్డి మాట్లాడుతూ జనాభా ప్రతిపాదికన రిజర్వేషన్లు, సౌకర్యాలు, నిధుల కేటాయింపులపై జాతీయ స్థాయిలో ఉద్యమించాలని సూచించారు. 'బీజేపీ హటావో..దేశ్ బచావో' అనే నినాదంతో ముందు కెళ్లాలని పిలుపునిచ్చారు. 'గరీభీ అటావో.. అచ్ఛాదీన్ ఆయేగా' అనే నినాదాలు ఎన్ని వచ్చినప్పటికీ వాటి అమలు ప్రధాన ప్రశ్నగా మిగిలాయన్నారు. దళితులపై దాడులు పెరుగుతున్నాయన్నారు. ఎర్రజెండాల ఆధ్వర్యంలో గుడిసెలు వేసుకునే కార్యక్రమంలో అనేక మంది పోటీ పడుతున్నారంటేనే పరిస్థితులు ఎలా ఉన్నాయో అర్థమవుతోందన్నారు. పోరాడితేనే హక్కులు సాధించుకోగలుగుతామని ఆయన పిలుపునిచ్చారు.

ముగిసిన పుస్తక ప్రదర్శన

- పుస్తక ప్రియులను విశేషంగా ఆకట్టుకున్న బుక్‌ఫెయిర్
- చివరిరోజు పుస్తక పదర్శనకు భారీగా తరలివచ్చిన జనం
- సందర్శకులతో కిక్కిరిసిపోయిన బుక్ స్టాళ్లు..







నవతెలంగాణ-సిటీబ్యూరో

హైదరాబాద్ 36వ జాతీయ పుస్తక పదర్శనకు పుస్తక ప్రియులు జై కొట్టారు. సోమ వారం చివరిరోజు కావడంతో పుస్తక ప్రేమికులు భారీగా తరలొచ్చారు. దీంతో తెలంగాణ కళభారతి(ఎన్టీఆర్ స్టేడియం) పుస్తక, సాహితీ ప్రియులతో పులకించింది. తెలుగు రాష్ట్రాలతో పాటు పొరుగు రాష్ట్రాలు, విదేశీయులు సైతం బుక్‌ఫెయిర్‌ను సందర్శించారు. పిల్లలు వారి తల్లిదండ్రులు, యువతీయువకులు, వృద్దులు, సాహితీభిమానులు, కవులు, రచయితలు వారివారికి కావాల్సిన స్టాళ్లలో కలియతిరిగారు. మొత్తంగా బుక్‌ఫెయిర్ ప్రాంగణం సాహితి సౌరభాన్ని తలపించింది. ముగింపు రోజు కావ డంతో సుమారు 8లక్షల మంది బుక్‌ఫెయిర్‌కు హాజరయ్యారని బుక్ ఫెయిర్ కార్యదర్శి ఆర్. వాసు తెలిపారు. ఈ నెల 9న ప్రారంభమైన బుక్‌ఫెయిర్ గత 11 రోజులుగా నిర్విరామంగా కొనసాగుతూ.. చివరిరోజు వరకు ఎందరో ప్రముఖులు, సినీ, రాజకీయ ప్రముఖులు, సినిమా రచయితలు, జడ్జీలు, ఐఏఎస్, ఐపీఎస్ లు, ప్రభుత్వ అధికారులతో పాటు ఇతర రంగా ల్లో నిష్ణాతులైన వారు హాజరయ్యారు. వీరిలో సినీనటు డు తనికెళ్ల భరణి తో పాటు ఇతర ప్రముఖ మేధా వులు విచ్చేశారు. బుక్‌ఫెయిర్ సాగుతు న్న తీరు పట్ల వారు సంతోషం వ్యక్తం చేశారు. డిజిటల్ యుగంలోనూ పుస్తకాల కోసం ప్రజలు పెద్దఎత్తున రావడం సంతోషంగా ఉందని చెప్పారు. ప్రపంచ సమాస్త సమాచారానికి కేరాఫ్ అడ్రస్ పుస్తకమేనని దీంతో మరోసారి రుజువు అయ్యిందని అభిప్రాయం వ్యక్తం చేశారు.

మరోవైపు రవ్వా శ్రీహరి వేదికపై పలువురు రచయితలు రాసిన పుస్తకావిష్కరణలు, పుస్తక సమీక్షలు, సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు. 11 రోజుల్లో అనేక పుస్తకాల ఆవిష్కరణకు బుక్‌ఫెయిర్ చక్కని వేదికగా మారింది. ఇలా అనేక మంది పాత, కొత్త రచయితలకు మంచి అవకాశాన్ని బుక్‌ఫెయిర్ కల్పించిందని చెప్పుకోవచ్చు. బుక్‌ఫెయిర్‌లో మొత్తం 369 స్టాళ్లలో ప్రముఖంగా నవ తెలంగాణ, నవచేతన, విశాలంధ్ర, మంచి పుస్తకం, ఎమ్మెస్కో, గద్దర్ స్టాల్, మహిళ రచయితల స్టాల్, తెలుగు అకాడమీతో పాటు వివిధ పుస్తక ప్రచురణ సంస్థల స్టాళ్లలో లభించే విలువైన పోటీ పరీక్ష పుస్తకాలు, నవలలు, సాహిత్య పుస్తకాలు, బాల సాహిత్యం, పిల్లలకు సంబంధించిన పుస్తకాలు అమ్మకాల్లో అగ్రభాగాన నిలిచాయని తెలిపారు. ప్రతిసారిలాగే ఈసారి అన్ని వర్గాల పాఠకులు పుస్తక పదర్శనలో పాలు పంచుకుని విజయవంతం చేశారని బుక్‌ఫెయిర్ నిర్వహకులు తెలిపారు. ఇదిలావుంటే బాలవికాస్‌లో భాగంగా పిల్లలకు క్విజ్‌పోటీలు, కవి సమ్మేళనాలు, కథలు చెప్పడం, రాయడం, ఛాయాగ్రహ లఘుచిత్ర శిక్షణ, పాటలు, డ్రాయింగ్, మ్యాజిక్, బృంద నృత్య సోల్ డాన్స్ పోటీలు వంటి పలు కార్యక్రమాలు నిర్వహించారు. ఇందులో ప్రతిభా కనబర్చిన విద్యార్థులకు బహుమతులు ప్రదానం చేశారు.









అందరి సహకారంతో బుక్ ఫెయిర్ విజయవంతం

- ఆర్. వాసు, కార్యదర్శి, హైదరాబాద్ బుక్ ఫెయిర్



హైదరాబాద్ 36వ జాతీయ పుస్తక పదర్శనకు సాహితీ, పుస్తక ప్రియులు, విద్యార్థులు, ఉపాధ్యాయులు, కవులు, రచయితలు పెద్దఎత్తున తరలివచ్చి విజయవంతం చేశారు. 11రోజుల పాటు జరిగిన పుస్తక ప్రదర్శనకు 8లక్షల మంది సందర్శకులు తరలివచ్చారు. మౌలిక సౌకర్యాలు, నిర్వహణలో ఎవ్వరికి ఎలాంటి ఇబ్బందులు లేకుండా అన్ని ఏర్పాట్లు చేశాం. పుస్తక ప్రదర్శనను సక్సెస్ చేసిన ప్రతిఒక్కరికి పేరుపేరునా కృతజ్ఞతలు తెలియజేస్తున్నాం.

భాష (రచయిత, దర్శకులు, నటులు)



పుస్తక పఠనం నేటి సమాజానికి ఎంతో అవసరం డిజిటల్ సమాజంలో టెక్నాలజీ వైపు పరుగులు తీస్తున్న ప్రపంచాన్ని జ్ఞానం వైపు మళ్ళించేది కేవలం పుస్తకం మాత్రమే తల్లిదండ్రులు తమ పిల్లలకు పుస్తక పఠనం గురించి వివరించాలి, పుస్తక జ్ఞానాన్ని బోధించాలి, పుస్తకం చదివినప్పుడు ఎంత ఆహ్లాదకరంగా ఉంటుందో ఆ అనుభూతిని ప్రతి ఒక్కరు ఆస్వాదించాలి. ఆ మధురానుభూతిని పుస్తక ప్రదర్శన ప్రతి ఒక్కరికి అందించింది. హైదరాబాద్ నేషనల్ బుక్ ఫెయిర్ ప్రతి సంవత్సరం లాగానే ఈ సంవత్సరం కూడా అంతకు రెట్టింపు సౌకర్యాలతో బుక్స్ ఫెయిర్ పుస్తక పాఠకులను ఎంతగానో ఆకట్టుకుంది. నేషనల్ బుక్ ఫెయిర్‌లో సాహిత్యానికి సంబంధించిన పుస్తకాలు నేషనల్ బుక్ ఫెయిర్‌లో ఎక్కువగా అమ్ముడయ్యాయి.

వసుంధర (మాజీ సంగీత నాట్య కళామండలి కార్యదర్శి)



ప్రస్తుతం సమాజానికి అవసరమైన జ్ఞానాన్ని పొందాలంటే కేవలం పుస్తకంతోనే సాధ్యమవుతుంది. నేటి సమాజంలో సాహిత్యానికి ప్రాధాన్యత తగ్గింది. మారుతున్న టెక్నాలజీ ఆధునిక సమాజంలో కూడా పుస్తక పఠనంపై మక్కువ తగ్గలేదు అనడానికి నిదర్శనం . హైదరాబాద్ నేషనల్ బుక్ ఫేర్ సందర్శించే సందర్శకుల సంఖ్య పెరగడం అందుకు నిదర్శనం. ప్రతి ఒక్కరు విరివిగా పుస్తక పఠనం చేసి సమాజంలో జరుగుతున్న ప్రతి ఒక్క అంశంపై అవగాహన పెంచుకొని తద్వారా మానసిక సంతృప్తిని పొందాలి.

విజయ రామచంద్ర (రిటైర్డ్ బ్యాంక్ ఎంప్లాయ్)



సమాజంలో మంచి చెడులు తెలుసుకోవాలంటే పుస్తకం ద్వారానే సాధ్యమవుతుంది. పుస్తకం సమాజానికి ఎంతో ఉపయోగపడుతుంది. డిజిటల్ యుగంలో అరచేతిలో స్వర్గం ఉన్నట్టే అనేక రకమైన రుగ్మతలు కూడా అరచేతిలోనే ఉన్నాయి. సెల్ ఫోన్ వాడకం ఆరోగ్యానికి ఎంతో ప్రమాదకరం ప్రతిరోజు సెల్ ఫోన్ వాడకం తక్కువ చేసి పుస్తక పఠనం అలవాటు చేసుకోవాలి, ఆరోగ్యవంత మైన జ్ఞానాన్ని పొందాలి, అటువంటి పరిపూర్ణ జ్ఞానాన్ని హైదరాబాద్ నేషనల్ బుక్ ఫెయిర్‌లో లభిస్తుంది. ప్రత్యేక సౌకర్యాలతో ఏర్పాటు చేసిన బుక్ ఫెయిర్ మరపురాని మధురానుభూతిని అందించింది.

ఘనంగా ఛత్రపతి శివాజీ జయంతి వేడుకలు



హిమాయత్‌నగర్‌లో..



అంబర్‌పేటలో..



సుల్తాన్‌బజార్‌లో..



ధూల్‌పేట్ లో..

- 'శివాజీ స్ఫూర్తితో రైతు వ్యతిరేక మోడీపై తిరుగుబాటు చేద్దాం'

నవతెలంగాణ-హిమాయత్ నగర్

రైతు నేస్తంగా ఉంటూ ఛత్రపతి శివాజీ మహారాజ్ పాలనా కొనసాగించారని, నేడు ప్రధాని మోడీ రైతు శత్రువుగా మరి దుర్మార్గపు పాలనా కొనసాగిస్తున్నారని సీపీఐ జాతీయ కార్యదర్శి డా.కె.నారాయణ ఆరోపించారు. ఛత్రపతి శివాజీ మహారాజ్ 394వ జయంతి వేడుకల సందర్భంగా సోమవారం హిమాయత్ నగర్, మగ్ధుం భవన్‌లో సీపీఐ హైదరాబాద్ జిల్లా సమితి ఆధ్వర్యంలో చారిత్రక ఛత్రపతి ఛాయా చిత్ర ప్రదర్శనను ఏర్పాటు చేశారు. ముందుగా డా.కె. నారా యణ, సిపిఐ తెలంగాణ రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు వి.ఎస్.బోస్, ఎం.నరసింహ, సిపిఐ హైదరాబాద్ జిల్లా కార్యదర్శి ఎస్. ఛాయాదేవి, సహాయ కార్యదర్శి బి.స్టాలిన్, ఏఐటీయూసీ రాష్ట్ర కార్యదర్శి బి.వెంకటేశం, ఎన్ఎఫ్ఐడబ్ల్యూ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి నేదునూరి జ్యోతి తదితరులు ఛత్రపతి శివాజీ మహారాజ్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఛాయా చిత్ర ప్రదర్శనను ప్రారంభించి డా.కె.నారాయణ మాట్లాడుతూ కార్పొరేట్ల ప్రయోజనాల కోసమే పని చేస్తున్న మోడీ ప్రభుత్వాన్ని ఛత్రపతి శివాజీ భూస్వాములపై చేసిన తిరుగుబాటును స్ఫూర్తిగా తీసుకొని తమ హక్కులను సాధించుకునేందుకు రైతాంగం సిద్ధం కావాలని పిలుపునిచ్చారు. ప్రజలకు అన్నం పెడుతున్న రైతాం గాన్ని కాపాడుకోవాల్సిన భాధ్యత ప్రజలపై, ప్రజాస్వామిక వాదులపై ఉందన్నారు.ఈ కార్యక్రమంలో సిపిఐ హైదరాబాద్ జిల్లా కార్యవర్గ సభ్యులు నెర్లకంటి శ్రీకాంత్, కంపల్లి శ్రీనివాస్, ఒమర్ ఖాన్, నగర నేతలు సిహెచ్. జంగయ్య, షంషుద్దీన్, కళ్యాణ్ తదితరులు పాల్గొన్నారు.

నవతెలంగాణ-అంబర్‌పేట:

ఛత్రపతి శివాజీ ఎంతోమందికి ఆదర్శమని భారతీయ జనతా పార్టీ హైదరాబాద్ సెంట్రల్ జిల్లా అధ్యక్షులు డా. ఎన్. గౌతమ్ రావు అన్నారు. అనంతరం శివాజీ జయంతి సందర్భంగా బీజేపీ నగర కార్యాలయంలో శివాజీ జయంతి కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. గౌతమ్ రావు మాట్లాడుతూ భారతీయ చరిత్రలో నిలిచిన మహనీయుల లో శివాజీ ముఖ్యమైన వ్యక్తి అని గౌతమ్ రావు కొనియాడారు. నేడు హిందూ మతం లోని అనేక మంది శివాజీని స్ఫూర్తిగా తీసు కోని ముందుకు సాగుతున్నారని పేర్కోన్నారు. ఈ కార్యక్రమంలో బీజేపీ నేతలు రవీం దర్ గౌడ్, యశ్వంత్, అవినాష్, శ్రీధర్, సునీ ల్, నాగరాజ్, శ్రీకాంత్ పాల్గోన్నారు.

నవతెలంగాణ-ధూల్‌పేట్

శివాజీ తన సామ్రాజ్యంలోని అన్ని మతాలను సమానంగా చూసిన పాలకుడని బీఆర్ఎస్ నాయకుడు ఎస్.పి.క్రాంతి కుమార్ అన్నారు. ఛత్రపతి శివాజీ మహారాజ్ 394వ జయంతి సందర్భంగా ఇమ్లీబన్ శివాజీ బ్రిడ్జి వద్ద ఉన్న శివాజీ విగ్రహానికి ఆయన ఆధ్వర్యంలో ఘన నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ప్రజల కోసమే ప్రభువు అన్న సూత్రం పాటించి, ప్రజల సంక్షేమం కోసమే పాటు పడ్డాడు అని గుర్తుచేశారు. ఈ కార్యక్రమంలో ఛత్రపతి శివాజీ మహారాజ్ మరాఠా నవయువక్ మండలి ప్రతినిదులు వినయ్ షిండే, దినేష్ అంబ్రే, జి.ప్రణీత్, వికాస్ జాదవ్, వినోద్ ఇతర సభ్యులు పాల్గొన్నారు.

సిటీ కళాశాలలో..

నవతెలంగాణ - ధూల్ పేట్

నగర సిటీ కళాశాలలో ఏబీవీపీ కోఠి జిల్లా కన్వీనర్ సభావట్ కళ్యాణ్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించిన చత్రపతి శివాజీ 394వ జయంతి వేడుకలలో కళాశాల విద్యార్థులు..

చార్మినార్ వద్ద..

చార్మినార్ వద్ద విజయ్ సంకల్ప్ యాత్ర ప్రారంభ కార్యక్రమంలో పాల్గొన్న కేంద్ర మంత్రి జి. కిషన్ రెడ్డి, మాజీ ఎమ్మెల్యే ఈటెల రాజేందర్, మాధవి లత కొంపాల, సీనియర్ నాయకులు మీర్ ఫిరాసత్ అలీ బాక్రీ, వెంకట రమణా రెడ్డి, మేఘ రాణి వంటి వివిధ బీజేపీ సీనియర్ నాయకులు..

నవతెలంగాణ- ధూల్‌పేట్

చత్రపతి శివాజీ మహారాజ్ 394 వ జయంతి సందర్భంగా చుడీ బజార్ డాక్టర్ అంబేద్కర్ ఫంక్షన్ హాల్ దగ్గర నివాళులర్పించిన బందు మిత్ర సంఘం నాయకులు వెంకటేష్, నాగరాజు, కమల్, నవనీత, సాయి కుమార్, సుమన్ కుమార్ తదితరులు..

నవతెలంగాణ-అంబర్‌పేట

చత్రపతి శివాజీ జయంతి సందర్భంగా ఇమ్లీబన్ ప్రాంతంలో గల శివాజీ విగ్రహం దగ్గర జయంతి ఉత్సవాలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మాజీ మంత్రి సి.కృష్ణ యాదవ్ హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో బీజేపీ నగర నాయకుడు మాజీ వార్డ్ మెంబర్ దినేష్ అంబారే రాజేష్, అంబారే వినోద్, గోలేకర్ రాకేష్, షిండే తదితరులు పాల్గొన్నారు.

నవతెలంగాణ-సుల్తాన్ బజార్

శ్రీ చత్రపతి శివాజీ మహారాజ్ 394 జయంతి సందర్భంగా శివాజీ బ్రిడ్జి వద్ద ఉన్న చత్రపతి శివాజీ మహారాజ్ కు పూలు అర్పిస్తూ టిడిపి సీనియర్ లీడర్ కేడి దినేష్ , సోమశేఖర్ కుర్మా బాలాజీ సాహు, మూర్తి, బాబురానే, రాజు ఠాకరే, తదితరులు పాల్గొన్నారు.

నవ తెలంగాణ-అంబర్‌పేట

ఛత్రపతి శివాజీ మహారాజ్ హిందూ రాజ్య స్థాపనకు ఎనలేని కృషి చేశారని వరల్డ్ హిందూ లయన్స్ వ్యవస్థాపక అధ్యక్షుడు, బీజేపీ ఓబీసీ మోర్చా సోషల్ మీడియా నేషనల్ మెంబర్ పెరిక సురేష్ అన్నారు. ఛత్రపతి శివాజీ 394వ జయంతి సందర్భంగా సోమవారం శివాజీ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా సురేష్ మాట్లాడుతూ శివాజీ హిందువులు తలెత్తుకుని తిరిగేలా పాలన కొనసాగించారని తెలిపారు. రైతులు పండించిన పంట దిగుబడి ఆధారంగా ఆ పంట యొక్క విస్తీర్ణాన్ని కొలిచి, ఆ తర్వాత మాత్రమే పన్నులు వసూలు చేయాలని స్పష్టమైన ఆదేశాలు ఇచ్చేవారని పెరిక సురేష్ పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో బీజేపీ ఓబీసీ మోర్చా రాష్ట్ర అధ్యక్షులు గంధమాల ఆనంద్ గౌడ్ తదితర నాయకులు పాల్గొన్నారు.





తల్లి కోసం త్యాగం చేసింది...

అంకితా శ్రీవాస్తవ... ఓ సీరియల్ ఎంటర్‌ప్రెన్యూర్.. ఆర్గాన్ డోనర్.. వరల్డ్ ట్రాన్స్‌ప్లాంట్ గేమ్‌లలో రికార్డ్ హోల్డర్. తన 18 ఏండ్ల వయసులో లివర్ సిర్రోసిస్‌తో బాధపడుతున్న తన తల్లికి కాలేయాన్ని దానం చేసింది. మూడు నెలల తర్వాత ఆమె తల్లి మరణించింది. దానం చేసిన తర్వాత ఆమె శరీరం సున్నితంగా మారింది. నాటి నుండి చిన్న చిన్న అనారోగ్య సమస్యలు ఎదుర్కొంటూనే ఉంది. వాటితో పోరాడుతూనే నేడు వరల్డ్ ట్రాన్స్‌ప్లాంట్ గేమ్స్‌లో రెండు ప్రపంచ రికార్డులను సాధించిన ఆమె జీవిత పరిచయం నేటి మానవిలో...

అంకితకు 13 ఏండ్లు ఉన్నప్పుడు ఆమె తల్లి లివర్ సిర్రోసిస్ వ్యాధి బారిన పడింది. ప్రసవించినప్పుడు ఆమెకు హెపటైటిస్ సోకిన రక్తాన్ని ఎక్కించినందు వల్లే ఈ ప్రమాదం వచ్చిందని డాక్టర్లు నిర్ధారించారు. ఆ సమయంలో అంకిత చాలా చిన్నది. దాంతో18 ఏండ్లు వచ్చే వరకు తన కాలేయంలో కొంత భాగాన్ని తన తల్లికి ఇవ్వలేకపోయింది. నిస్సహాయంగా ఆమె ఎదురు చూసింది. చివరకు దానం చేసే వయసు వచ్చింది. అయితే కొన్ని సమస్యలు ఎదురయ్యాయి. అంకిత 50 కిలోల బరువు ఉండేది. ఆమె తల్లి బరువు దాదాపు ఆమెకు రెట్టింపు. దాని కోసం ఆమె తన బరువును పెంచుకునే ప్రయత్నం చేసింది.

నమ్మకం లేకపోయినా...

'నా లివర్ అమ్మకు ఇవ్వడానికి నా బరువును బాగా పెంచుకోవలసి వచ్చింది. దాని కోసం బాగా తిన్నాను. ఒక్కోసారి వాంతులు అయ్యేవి. అయినా తింటూనే ఉండేదాన్ని. మా అమ్మ కోమాలోకి వెళ్లింది. లివర్ మార్పిడి జరగాలంటే ఆమె అందులో నుండి బయటకు రావాలి. అమ్మ మళ్ళీ స్పృహలోకి వచ్చే వరకు వేచి చూశాము' అని ఆమె గుర్తు చేసుకుంది. లివర్ మార్పిడికి అంతా సిద్ధం చేశారు కానీ అది విజయవంతం అవుతుందనే నమ్మకం వైద్యులు ఇవ్వలేకపోయారు. అయినా ప్రయత్నించారు. ఇక అంకిత కాలేయంలో 74శాతం తీసి ఆమె తల్లికి అమర్చారు. కానీ విధి మరోలా చేసింది. మార్పిడి జరిగిన మూడు నెలల తర్వాత తల్లి మరణించింది.

ఒంటరి అయ్యింది

'అనారోగ్యంతో ఆసుపత్రికి వెళ్లి ఆరోగ్యంగా తిరిగి రావడం చాలామందికి సాధారణం. కానీ మా జీవితంలో దీనికి భిన్నంగా జరిగింది. లివర్ మార్పిడి తర్వాత నేను 18 రోజులు ఐసీయూలో ఉన్నాను. నడవడానికి రెండు నెలలు పట్టింది. నేను కోలుకున్నానో లేదో మా అమ్మ మరణించింది' అంటూ ఆమె కన్నీరు పెట్టుకుంది. తల్లి మరణం నుండి తేరుకోక ముందే తండ్రి కూడా కుటుంబాన్ని విడిచి ఎటో వెళ్ళిపోయాడు. అంకిత ఒంటరి అయ్యింది. అలాంటి ఆమె ఇప్పుడు ఒక సీరియల్ వ్యవస్థాపకురాలు, అవయవ దానం కోసం పని చేస్తున్న సామాజిక కార్యకర్త. అంతేనా అంతర్జాతీయ ఒలింపిక్ అసోసియేషన్ నిర్వహించిన వరల్డ్ ట్రాన్స్‌ప్లాంట్ గేమ్స్‌లో అథ్లెట్, ప్రపంచ రికార్డ్ హోల్డర్.

పార్ట్‌టైం ఉద్యోగం చేసి

ఇప్పుడు ఇన్ని విజయాలు సాధించిన ఆమె 19 ఏండ్ల వయసులో తన జీవితం, దానితో చేసిన పోరాటాన్ని గుర్తు చేసుకుంది. అమ్మమ్మ దగ్గర ఉంటూ కాలేజీ ఫీజులు కట్టేందుకు పార్ట్‌టైం ఉద్యోగాలు చేసింది. భోపాల్‌లోని ప్రింటింగ్, పబ్లిషింగ్ సంస్థల్లో పని చేసింది. ఇదే వినోద ప్రపంచంలోకి సీరియల్ ఎంటర్‌ప్రెన్యూర్‌గా ప్రవేశించడానికి పునాది వేసింది. గత ఏడేండ్లుగా ఆమె ఎనిమిది బ్రాండ్‌లను (ప్రీ-స్కూల్ యానిమేషన్ పాత్రలు) నిర్మించింది. ఇందులో పర్పుల్ టర్టిల్ 25 దేశాలలో అందుబాటులో ఉంది. వీజుచీూలోని డిస్కవరీ కిడ్స్‌లో 350కిపైగా పుస్తకాలు, టీవీ షోను కలిగి ఉంది. ఆమె భారతదేశం, నేపాల్‌లోని 14 పర్పుల్ టర్టిల్ ప్రీ-స్కూల్స్‌కు ఫ్రాంఛైజర్. 'నేను పర్పుల్ టర్టిల్ టీవీ సిరీస్‌ను రూపొందించడానికి సైబర్ గ్రూప్ స్టూడియోస్ (ప్రపంచంలోని టాప్ 10 డిస్ట్రిబ్యూటర్స్), టెలిగేల్, ఐర్లాండ్, 5 గొప్ప అవార్డులు పొందిన విజేతలతో భాగస్వామిగా ఉన్నాను' అని ఆమె అన్నది.

మార్పిడి ఆటలకు సిద్ధమవుతోంది

ఈ ఆటలను ఇంకా భారతదేశం గుర్తించలేదు. దాంతో దీనికి ప్రభుత్వ మద్దతు లేదు. ప్రస్తుతం వార్టన్ స్కూల్ ఆఫ్ బిజినెస్‌లో ఎంబీఏ చదువుతున్న అంకిత ఆస్ట్రేలియాలోని పెర్త్‌లో ఈ ఏడాది ఏప్రిల్ 15న ప్రారంభమయ్యే వరల్డ్ ట్రాన్స్‌ప్లాంట్ గేమ్స్ కోసం సిద్ధమవుతుంది. 'ఇటు రోజుకు ఆరు గంటలు ఆటల కోసం సిద్ధమవ్వాలి. అటు చదువు కూడా కొనసాగించాలి. ఇది మనలోని శక్తిని తగ్గించి వేస్తుంది. పైగా ఇక్కడ నేను ఒంటరిగా ఉన్నాను' ఆమె చెప్పింది. ఆమె తన ఎయిర్‌ఫిట్ కోసం కూడా పని చేస్తోంది, నిధులను సేకరిస్తోంది. త్వరలో 20 నిమిషాల వ్యాయామ సెషన్ కోసం విమానాశ్రయాలలో క్రాస్-ఫిట్ సెంటర్‌లను తెరవాలని ఆమె అనుకుంటుంది. అలాగే అంకిత అవయవ దానం కోసం అకింతమై పని చేస్తుంది. మధ్యప్రదేశ్ ప్రభుత్వం, క్రీడా మంత్రిత్వ శాఖ, కాన్ఫెడరేషన్ ఆఫ్ ఇండియన్ ఇండస్ట్రీతో పాటు ఇతర సంస్థలతో కలిసి అవగాహన పెంచేందుకు కృషి చేస్తుంది.

నాకు బాధ లేదు

ఆమె తన కాలేయంలో చాలా భాగాన్ని దానం చేసిన దాదాపు 11 ఏండ్ల తర్వాత కూడా చిన్న చిన్న ఆరోగ్య సమస్యలు ఎదుర్కొంటూనే ఉంది. 'దానం తర్వాత కాలేయం పెరిగినప్పటికీ గతం కంటే నా పరిస్థితి భిన్నంగా ఉంది. లివర్ తీసింది నాకు కుడివైపు, కనుక ఆ వైపే పెరగాలి. కానీ అది ఎడమ వైపున పెరగడం ప్రారంభించింది. దాంతో నా ప్లీహంపై ఒత్తిడి పడింది. అది మరొక అవయవాన్ని తాకి పెరగడం ఆగిపోయింది. దానం తర్వాత అనేక అలెర్జీలకు గురయ్యాను. కాబట్టి నిత్యం చెక్-అప్‌ల కోసం వెళుతూనే ఉండాలి. కఠినమైన ఆహార నియమాలను అనుసరించాలి' అని ఆమె చెప్పింది. ఆమె పొరపాటున కూడా జంక్ ఫుడ్, శీతల పానీయాలు తీసుకోకూడదు. ఒక్కసారి తీసుకున్నా అది ఆమె ఆరోగ్యంపై ప్రతికూల ప్రభావం చూపిస్తుంది. ఇలా ఆమె ముందుకు వెళ్ళే మార్గం ఇప్పటికీ సున్నితంగా ఉంది. అయినా ఆమెలో ఏ మాత్రం బాధ లేదు. 'నా లివర్‌ను అమ్మకు ఇవ్వడం, ఆ తర్వాత అమ్మ కనీసం మూడు నెలలు జీవించి ఉండడం నాకు చాలా సంతోషంగా ఉంది' అని ఆమె చెప్పింది. అనారోగ్యంతో నిత్యం యుద్ధం చేస్తూనే ఒక వ్యాపారవేత్తగా విజయం సాధించింది. అథ్లెట్‌గా భారతదేశం కోసం ఆడింది. ప్రజలు అవయవ దాతలుగా మారడానికి ప్రేరణగా నిలుస్తుంది.

– సలీమ

ఆరు నెలలు పట్టింది

బాస్కెట్‌బాల్, స్విమ్మింగ్‌లో జాతీయ స్థాయి క్రీడాకారిణి అయిన ఆమెను 2019లో న్యూకాజిల్‌లో జరిగే వరల్డ్ ట్రాన్స్‌ప్లాంట్ గేమ్స్‌లో పాల్గొనాల్సిందిగా స్నేహితురాలు సూచించారు. వాస్తవానికి అంకిత మార్పిడి తర్వాత ఆడటం మానేసింది. అయితే 1978లో ప్రారంభమైన ఈ గేమ్స్‌లో గ్రహీతలు, దాతలు ఉన్నారు. ఈ ఎడిషన్‌లో 60 దేశాల నుండి పాల్గొన్నారు. 'నా ఆరోగ్యాన్ని పునరుద్ధరించడానికి, క్రీడలో పాల్గొనగలిగే స్థాయికి చేరుకోవడానికి నాకు ఆరు నెలలు పట్టింది. ఆర్గాన్ ఇండియా నుండి పాక్షిక స్పాన్సర్‌షిప్ పొందాను. 2019లో మూడు పతకాలు, 100 మీటర్లలో ఒక రజతం, లాంగ్ జంప్, షాట్‌పుట్‌లో రెండు స్వర్ణాలు సాధించాను' అని ఆమె చెప్పింది.





గ్రూప్-1కు కొత్త నోటిఫికేషన్

(మొదటిపేజీ తరువాయి)

ఇచ్చిన హాజరు సంఖ్యకు పొంతన లేదని పలువురు అభ్యర్థులు హైకోర్టును ఆశ్రయించారు. ఈ అంశంపై న్యాయస్థానం విచారణ జరిపింది. అనంతరం పరీక్ష రద్దు చేసి మరోసారి నిర్వహించాలని తీర్పు ఇచ్చింది. దీనిని డివిజన్ బెంచ్ కూడా సరైనదేనని స్పష్టం చేసింది. దీంతో టీఎస్‌పీఎస్సీ న్యాయ నిపుణులతో చర్చించి సుప్రీంకోర్టులో అప్పీలు పిటిషన్ వేసింది. ఈలోపు రాష్ట్రంలో ఎన్నికలు జరిగి ప్రభుత్వం మారింది. దీంతో టీఎస్‌పీఎస్సీ ప్రక్షాళనపై కొత్త సర్కార్ దృష్టి సారించింది. ఈ క్రమంలోనే కమిషన్ చైర్మెన్, సభ్యులు రాజీనామా చేశారు. దానికి గవర్నర్ ఆమోదముద్ర వేశారు.

టీఎస్‌పీఎస్సీ సభ్యులను నియమించేందుకు కాంగ్రెస్ ప్రభుత్వం నోటిఫికేషన్ విడుదల చేసి నియామకం చేపట్టింది. కొత్త చైర్మెన్‌గా మాజీ డీజీపీ మహేందర్ రెడ్డితో పాటు సభ్యులను ప్రభుత్వం నియమించింది.

ఈ నేపథ్యంలోనే సుప్రీంకోర్టులో గతంలో వేసిన పిటిషన్‌ను టీఎస్‌పీఎస్సీ వెనక్కి తీసుకుంది. గతంలో 503 పోస్టులకు నోటిఫికేషన్ ఇవ్వగా, తాజాగా మరో 60 పోస్టులకు ఆమోదం తెలిపింది. దీంతో మొత్తం పోస్టుల సంఖ్య 563కి చేరింది. వీలైనంత త్వరగా ఈ ఉద్యోగాల భర్తీకి నోటిఫికేషన్ ఇవ్వాలని టీఎస్‌పీఎస్సీకి ప్రభుత్వం ఆదేశాలు జారీ చేసింది. గత నోటిఫికేషన్‌లో రెండోసారి నిర్వహించిన ప్రిలిమినరీ పరీక్ష సైతం రద్దైన తరుణంలో నిరుద్యోగ అభ్యర్థులు మూడోసారి పరీక్ష రాయాల్సి ఉంటుంది. ఈ నోటిఫికేషన్ ద్వారా 18 రకాల పోస్టులను భర్తీ చేయనున్నారు.

ఇందిరమ్మ రాజ్యంలో ఆడబిడ్డలకు అన్యాయం

- రోస్టర్ పాయింట్లు రద్దు సరికాదు..
- తక్షణమే జీవో 3ను వెనక్కి తీసుకోవాలి : ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత



నవతెలంగాణ బ్యూరో-హైదరాబాద్

ఇందిరమ్మ రాజ్యం పేరిట అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ పార్టీ ఇంటి ఆడబిడ్డలకు తీరని అన్యాయం చేస్తున్నదని బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత విమర్శించారు. ఉద్యోగావకాశాల్లో మహిళల హక్కులను హరించేలా రోస్టర్ పాయింట్లు లేని హారిజాంటల్ రిజర్వేషన్లు అమలు చేసేందుకు రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించడం దారుణమని పేర్కొన్నారు. ఆడబిడ్డలకే కాకుండా వికలాంగుల ఉద్యోగాలకు భద్రత లేకుండా పోయిందని ఆందోళన వ్యక్తం చేశారు. నియామకాల్లో ఆడబిడ్డలకు అన్యాయం జరిగే జీవో 3ను వెంటనే ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేశారు. జీవో 3ను వెనక్కి తీసుకునేలా సీఎం రేవంత్ రెడ్డిని ఆదేశించాలంటూ కాంగ్రెస్ పార్టీ మాజీ అధ్యక్షురాలు సోనియా గాంధీ, జాతీయ అధ్యక్షులు మల్లికార్జున ఖర్గేకు సోమవారం నాడు కవిత లేఖ రాశారు. ఈ సందర్భంగా తన నివాసంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆమె మాట్లాడుతూ..రాష్ట్రంలో ఇప్పటి వరకు మహిళలకు రోస్టర్ పాయింట్లతో కూడిన హారిజాంటల్ రిజర్వేషన్లు అమలవుతున్నాయనీ, వారికి హారిజాంటల్ రిజర్వేషన్ ఇస్తూనే వర్టికల్ రిజర్వేషన్లతో సమానంగా అమలు చేయాలంటే రోస్టర్ పాయింట్లను పెట్టాలనే ప్రతిపాదన 1996లో తెరమీదికి వచ్చిందని పేర్కొన్నారు. దాంతో జీవో 41, 56లను ప్రభుత్వం జారీ చేసిందని గుర్తు చేశారు. 100 ఉద్యోగాల ఉంటే 33 ఉద్యోగాలు కచ్చితంగా మహిళలకు వస్తాయనీ, అదనంగా మరన్ని ఉద్యోగాలు కూడా వచ్చే ఆస్కారం ఉండేదని వివరించారు. ఇప్పుడు రాష్ట్ర ప్రభుత్వం హారిజాంటర్ రిజర్వేషన్లు అమలు చేస్తూనే రోస్టర్ పాయింట్లు ఎత్తివేయడానికి జీవో 3ని తీసుకొచ్చిందని తెలిపారు. రోస్టర్ పాయింట్లు రద్దు చేయడం వల్ల 100 ఉద్యోగాల్లో మహిళలకు 33 ఉద్యోగాలు ఇవ్వాలన్న నిబంధనకు భంగం కలుగుతుందని, 33 కంటే తక్కువ ఉద్యోగాలు వచ్చే ప్రమాదం ఉందని ఆందోళన వ్యక్తం చేశారు. ప్రధానంగా ఎస్సీ, ఎస్టీ, బీసీ మహిళలకే తీవ్రంగా నష్టం జరుగుతుందని ఆవేదన వ్యక్తం చేశారు. కనీసం 16 ఉద్యోగాలు ఉంటేనే ఒక ఎస్సీ మహిళకు ఉద్యోగం వచ్చే అవకాశం ఉంటుందని ఉదాహరించారు. మహిళలకు రావాల్సిన ఉద్యోగాలు పురుషులకు దక్కుతాయని తెలిపారు. ఇది రిజర్వేషన్ల స్ఫూర్తికి భంగం కలిగిస్తుందనీ ఆ రకంగా ప్రభుత్వం నిర్ణయించటం సరికాదని విమర్శించారు.

లాభాల యూనిట్లను ప్రయివేటీకరిస్తారా?

న్యూఢిల్లీ : లాభాలు ఆర్జిస్తున్న నాలుగు ఉత్పత్తి యూనిట్లను ప్రయివేటీకరించేందుకు రైల్వే బోర్డు చేసిన ప్రతిపాదనపై పీపుల్స్ కమిషన్ తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేసింది. ఈ విషయాన్ని పరిగణనలోకి తీసుకొని పరిశీలించాలని కాగ్‌ను కోరింది. చెన్నయ్ (తమిళనాడు)లోని ఇంటెగ్రల్ కోచ్ ఫ్యాక్టరీ, లాతూర్ (మహారాష్ట్ర)లోని మరట్వాడా రైల్వే కోచ్ ఫ్యాక్టరీ, వారణాసి (ఉత్తరప్రదేశ్)లోని బనారస్ లోకోమోటివ్ వర్క్స్, దాహోద్ (గుజరాత్)లోని రైల్వే వర్క్‌షాపును విదేశీ ప్రయివేటు సంస్థలకు ధారాదత్తం చేయాలని రైల్వే బోర్డు ప్రతిపాదించింది. దీనిపై అభ్యంతరం వ్యక్తం చేస్తూ పీపుల్స్ కమిషన్ కంప్ట్రోలర్ అండ్ ఆడిటర్ జనరల్ జీసీ ముర్ముకు ఓ లేఖ రాసింది.

ఈ నాలుగు యూనిట్ల పనితీరుపై ముందుగానే సమగ్ర ఆడిట్ నిర్వహించాలని, లేనిపక్షంలో అవి ప్రయివేటు సంస్థల చేతుల్లోకి వెళతాయని, ఫలితంగా రైల్వే శాఖకు పెద్ద ఎత్తున నష్టం వాటిల్లుతుందని, దీర్ఘకాలిక ప్రజా ప్రయోజనాలకు విఘాతం కలుగుతుందని ఆ లేఖలో పీపుల్స్ కమిషన్ వివరించింది. పీపుల్స్ కమిషన్‌లో ఈఎంఎస్ శర్మ, ప్రభాత్ పట్నాయక్, అదితి మెహతా, థామస్ ఇసాక్ వంటి ప్రముఖ విద్యావేత్తలు, న్యాయకోవిదులు, మాజీ అధికారులు, కార్మిక సంఘాల నేతలు, సామాజిక కార్యకర్తలు సభ్యులుగా ఉన్నారు. బోగీలు, లోకోల ఉత్పత్తిలో దేశీయ, విదేశీ బహుళజాతి సంస్థలకు ప్రవేశం కల్పించడానికి రైల్వే బోర్డు అత్యుత ప్రదర్శిస్తున్నదని పీపుల్స్ కమిషన్ ఆగ్రహం వ్యక్తం చేసింది. కేంద్రంలోని మోడీ ప్రభుత్వం దేశ ప్రయోజనాలను ఫణంగా పెట్టి, ప్రభుత్వ రంగ సంస్థలను బలహీనపరుస్తూ వ్యూహాత్మక పనులను విచక్షణారహితంగా ఔట్‌సోర్సింగ్‌కు ఇస్తోంది. ప్రభుత్వం ఉద్దేశపూర్వకంగానే పీఎస్‌యూల్లో ఖాళీలను భర్తీ చేయకుండా తాత్సారం చేస్తోంది. దీంతో ఆ సంస్థలు ప్రయివేటు కంపెనీలకు తలుపులు తెరిచి వాటిని ఆహ్వానిస్తున్నాయి. మౌలిక సదుపాయాలకు సంబంధించిన ఆస్తులను దోచుకునేందుకు వీలు కల్పిస్తున్నాయి. ప్రయివేటు బిడ్డర్లతో పోటీ పడే శక్తిని కోల్పోయేలా చేస్తున్నాయి' అని పీపుల్స్ కమిషన్ ఆ లేఖలో వివరించింది.

ఒకవైపు ప్రభుత్వ రంగ యూనిట్లను ప్రయివేటు పరం చేస్తూ మరోవైపు ప్రధాని నరేంద్ర మోడీ 'ఆత్మనిర్భర భారత్' అంటూ డొల్ల కబుర్లు చెబుతున్నారని పీపుల్స్ కమిషన్ ఎద్దేవా చేసింది. రైల్వే ఉత్పత్తి యూనిట్లు ఎంతో కాలంగా స్వావలంబన సాధిస్తున్నాయని, వాటిలో పనిచేస్తున్న ఉద్యోగులు అంకితభావంతో విధులు నిర్వర్తిస్తున్నారని గుర్తు చేసింది. అలాంటి వాటిని ఏ బాధ్యతాయుత ప్రభుత్వమైనా మరింత బలోపేతం చేస్తుందని, కానీ మోడీ ప్రభుత్వం మాత్రం వాటిని ప్రయివేటుకు అప్పగించాలని చూస్తోందని కాగ్‌కు రాసిన లేఖలో పీపుల్స్ కమిషన్ విమర్శించింది.

కనీవినీ ఎరుగని రీతిలో మేడారం జాతర

(మొదటిపేజీ తరువాయి)

రెండు కోట్ల మందికి పైగా మేడారం రానున్నట్టు అంచనా వేస్తున్నామన్నారు. మేడారంలో దాదాపు 16వేలమంది ఉద్యోగులు విధులు నిర్వహిస్తున్నారని, జాతర నిర్వహణలో అనుభవం ఉన్న అధికారులను ప్రత్యేకంగా నియమించామని తెలిపారు. రవాణాకు ఎటువంటి ఇబ్బంది కలగకుండా 6000 ఆర్టీసీ బస్సులను ఏర్పాటు చేశామన్నారు. ఇప్పటివరకు 17కోట్లమంది మహిళలు జీరో టికెట్‌తో ప్రయాణం చేసినట్టు తెలిపారు. జాతరకు మహిళలు ఎక్కువగా వచ్చే అవకాశం ఉన్నందున బస్సుల కేటాయింపులో వారికి తగ్గట్టు జాగ్రత్తలు తీసుకున్నామన్నారు. పారిశుధ్యంపై ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటున్నామని, పారిశుధ్య నిర్వహణకు 4వేలమంది కార్మికులను ఏర్పాటు చేసినట్టు తెలిపారు. 270 కిమీ రోడ్లను అభివృద్ధి చేశామని, తాగు నీరుకు అన్ని ఏర్పాట్లు చేశామన్నారు. సందర్శకుల సౌలభ్యం కోసం మంత్రి సీతక్క స్వయంగా పనులు చూసుకుంటున్నారన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడ్డ తరవాత జరుగుతున్న అతి పెద్ద జాతర అని, ఇందుకు ప్రభుత్వం అన్ని ఏర్పాట్లు పూర్తి చేసిందని తెలిపారు.

మంత్రి సీతక్క మాట్లాడుతూ.. సులభంగా దర్శనం చేసుకొని క్షేమంగా ఇంటికి తిరిగి వెళ్లేలా అన్ని ఏర్పాట్లు చేశామన్నారు. రెండు నెలల నుండే మేడారానికి సందర్శకులు పోటెత్తారని, ముందస్తుగా ఇంత పెద్ద సంఖ్యలో ప్రజలు రావడం ఇదే ప్రథమమని తెలిపారు. నిరంతరం మేడారం పనులు పర్యవేక్షించిన అధికార యంత్రాంగానికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ట్రాఫిక్‌కి అంతరాయం కలగకుండా ఆర్టీసీ బస్సుల్లో జాతరకు రావాలని సూచించారు. ఇది రాష్ట్ర పండుగ అని, జాతర విజయవంతానికి అందరూ సహకరించాలని కోరారు. ఎటువంటి ఇబ్బందులు ఎదురైనా తమ దృష్టికి తీసుకురావాలని మీడియాను కోరారు. జాతర అనంతరం ప్రతి రూపాయి లెక్క ప్రజలకు తెలియజేస్తామన్నారు. మేడారంలో శాశ్వత ప్రాతిపదికన పనులు చేపడతామని తెలిపారు. వనదేవతల కీర్తి ప్రతిష్టలు శిలాశాసనం చేసి చరిత్ర లిఖించేందుకు కృషి చేస్తున్నట్టు చెప్పారు. జిల్లా అధికారులందరూ జాతరలో విధులు నిర్వహిస్తున్నందున గ్రామాల్లో మంచి నీటి, ఇతర సమస్యలు ఎదురైతే పరిష్కరించేందుకు స్థానిక నాయకులు చొరవ తీసుకోవాలన్నారు. ఇందుకు ప్రజలు సహకరించాలని కోరారు. వారి వెంట సమాచార, పౌర సంబంధాల శాఖ ప్రత్యేక కమిషనర్ హనుమంత రావు, ములుగు కలెక్టర్ త్రిపాఠి తదితరులు ఉన్నారు.

పుస్తకం ఒక దిక్సూచి

(మొదటిపేజీ తరువాయి)

భవిష్యత్తులోనూ విజయవంతంగా ముందుకెళ్లాలని ఆకాంక్షించారు. కేంద్ర సాహిత్య అకాడమీ అవార్డు గ్రహీత కె.శివారెడ్డి మాట్లాడుతూ..పుస్తకం లేకపోతే తాను లేననీ, పుస్తకమే తనను ప్రపంచమంతా తిప్పిందని చెప్పారు. తమ అమ్మ మనుషులను చదవడం నేర్పిందనీ, మనుషులు కూడా పుస్తకాల్లాంటి వారేనని అన్నారు. తల్లి ఓ ఫోన్, తండ్రి ఓ ఫోన్ పట్టుకుని కూర్చుంటే పిల్లలు కూడా ఫోన్లకే అతుక్కుని వాటికి బానిసలు అవుతున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. వీలైన మేరకు పిల్లలతో తల్లిదండ్రులు ఎక్కువ గడపాలనీ, అప్పుడే పిల్లలు సమాజంపై గౌరవాన్ని కలిగి ఉంటారని చెప్పారు. ప్రొఫెసర్, రచయిత్రి రమా మెల్కొటే మాట్లాడుతూ..నేడు మన దేశంలో చరిత్ర వక్రీకరణకు గురవుతున్నదని ఆందోళన వ్యక్తం చేశారు. చరిత్ర వక్రీకరణ, ఎత్తివేతకు పాల్పడితే భవిష్యత్ తరాలకు గతం గురించి ఏం తెలుస్తుందని ప్రశ్నించారు. సెక్యులరిజం, లౌకికత్వం వంటి పదాలను రాజ్యాంగం నుంచి తొలగించాలనే చర్చ నడవడం బాధాకరమన్నారు. మహిళలు రాసే రచనలకు స్త్రీవాదం అనే ముద్ర వేసి పక్కనపెట్టేయడం తగదని హితవు పలికారు. సెల్‌ఫోన్లు, టీవీలను పక్కనబెట్టకపోతే ఉన్న జ్ఞానం పోతుందనీ, ఆలోచనాతత్వం పోతుందని హెచ్చరించారు. వీలైనంత మేరకు పిల్లల చేత ప్రముఖుల జీవిత చరిత్రలను చదివించాలనీ, వాటి ద్వారా ప్రశ్నించేతత్వం, ఆలోచించే తత్వం మెరుగవుతాయని సూచించారు. తెలంగాణ సాంస్కృతిక శాఖ కార్యదర్శి మామిడి హరికృష్ణ మాట్లాడుతూ..పుస్తక సంస్కృతిని తెలంగాణ వ్యాప్తంగా వ్యాపింపజేయడమే తమ లక్ష్యమన్నారు. ఉస్మానియా విశ్వవిద్యాలయం వైస్ ఛాన్స్‌లర్ రవీందర్ మాట్లాడుతూ..అన్ని ఐడియాలజీలున్న వ్యక్తులందర్నీ ఒక చోటకు చేరుస్తున్న ఘనత బుక్‌ఫెయిరేదనని కొనియాడారు. యూఎస్‌లోని పబ్లిక్ లైబ్రరీలో చాలా మంది తాము కొని చదివిన పుస్తకాలను అక్కడ ఇచ్చేసి వేరేవి తీసుకెళ్లి చదువుతారనీ, ఆ తర్వాత వాటిని తిరిగి లైబ్రరీలకే ఇచ్చేస్తారని చెప్పారు. ఇలా చేయడం వల్ల ఎక్కువ పుస్తకాలు అందుబాటులో ఉండే అవకాశముంటుందన్నారు.ట్రాన్స్‌జెండర్ హక్కుల కోసం పోరాడుతున్న ముద్రబోయిన రచన మాట్లాడుతూ..ట్రాన్స్‌జెండర్ల జీవితాలు, వారి కష్టాలపై కవితలు, నవలలు రావాల్సిన అవసరం ఉందని నొక్కిచెప్పారు. వచ్చే బుక్‌ఫెయిర్‌లో ట్రాన్స్‌జెండర్ల తరపున ఒక బుక్‌స్టాల్ ఏర్పాటు చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో గద్దర్ కుమారుడు సూర్యం, హైదరాబాద్ బుక్‌ఫెయిర్ వ్యవస్థాపకులు రాజేశ్వర్‌రావు, కార్యదర్శి ఆర్.వాసు, అధ్యక్షులు జూలూరీ గౌరీశంకర్, ఉపాధ్యక్షులు కె. చంద్రమోహన్, నారాయణరెడ్డి, సంయుక్త కార్యదర్శి శోభన్‌బాబు, కమిటీ సభ్యులు బాల్‌రెడ్డి, విజయరావు, జనార్ధన్‌మూర్తి, యాకూబ్, సూరిబాబు, తదితరులు పాల్గొన్నారు.

ఎంఎస్‌పీ చట్టం చేయం

(మొదటిపేజీ తరువాయి)

ప్రవేశపెట్టింది. ఆదివారం రాత్రి చండీగఢ్‌లోని మహాత్మా గాంధీ ఇనిస్టిట్యూట్‌లో రైతులతో కేంద్ర మంత్రులు చర్చలు జరిపారు. రాత్రి 8 గంటలకు ప్రారంభమైన చర్చలు సోమవారం తెల్లవారుజామున 1.30 వరకూ 5:30 గంటల పాటు సుదీర్ఘంగా జరిగాయి. ఈ సమావేశంలో కేంద్ర వ్యవసాయ శాఖ మంత్రి అర్జున్ ముండా, కేంద్ర వాణిజ్య, పరిశ్రమల శాఖ మంత్రి పియూష్ గోయల్, కేంద్ర హోం శాఖ సహాయ మంత్రి నిత్యానంద రాయ్ పాల్గొన్నారు. ఈ చర్చల్లో పంజాబ్ ముఖ్యమంత్రి భగవంత్ మాన్, పంజాబ్ వ్యవసాయ శాఖ మంత్రి గుర్మీత్ సింగ్ ఖుడియాన్ కూడా పాల్గొన్నారు.

ఈ సందర్భంగా కేంద్ర మంత్రుల బృందం కీలక ప్రతిపాదన చేసింది. ప్రభుత్వ ఏజెన్సీలు రైతులతో చట్టపరమైన ఒప్పందం కుదుర్చుకున్న తరువాత ఐదేండ్లపాటు మూడు పప్పుధాన్యాలు (మినుములు, కందులు, ఎర్రకందిపప్పు), మొక్కజొన్న, పత్తిని కనీస మద్దతు ధర వద్ద కొనుగోలు చేస్తాయని ప్రతిపాదించింది. కేంద్రం తెచ్చిన ఈ ప్రతిపాదనపై రెండు రోజుల్లో తమ ఫోరమ్‌లలో చర్చించి, ఆ తరువాత భవిష్యత్తు కార్యాచరణను నిర్ణయిస్తామని మంత్రులకు రైతు నేతలు తెలిపారు.

ఆందోళన కొనసాగుతుంది : రైతు నేతలు

చర్చల అనంతరం రైతు నేతలు దల్లేవాల్, సర్వన్ సింగ్ పంధేర్ విలేకరులతో మాట్లాడుతూ "ప్రభుత్వం చేసిన ప్రతిపాదనపై సంబంధిత ఫోరమ్‌లు, నిపుణులతో చర్చిస్తాం. అప్పుడు, మేం ఒక నిర్ధారణకు వస్తాం" అని తెలిపారు. "రాబోయే రెండు రోజుల్లో తుది ఫలితం రాకపోతే ఈ నెల 21 నుంచి మా 'ఢిల్లీ చలో' కొనసాగుతుంది అన్నారు.

ప్రభుత్వ ప్రతిపాదనను తిరస్కరించిన ఎస్‌కేఎం

ఎ2 ప్లస్ ఎఫ్ఎల్ ప్లస్ 50 శాతంతో కూడిన మొక్కజొన్న, పత్తి, కందులు, మినుములు, ఎర్రకందిపప్పు వంటి ఐదు పంటలను కొనుగోలు చేయడానికి, పంటల వైవిధ్యతను ప్రోత్సహించడానికి రైతులు ఐదు సంవత్సరాల ఒప్పందం కుదుర్చుకోవాలని చండీగఢ్‌లో కేంద్ర మంత్రులు చేసిన ప్రతిపాదనను సంయుక్త కిసాన్ మోర్చా (ఎస్‌కేఎం) తిరస్కరించింది. ఇది 2006లో ఎంఎస్ స్వామినాథన్ అధ్యక్షతన జాతీయ రైతు కమిషన్ సిఫార్సు చేసిన సి2ప్లస్50 శాతంతో కూడిన ఎంఎస్‌పీ హామీతో కూడిన అన్ని పంటల సేకరణ డిమాండ్‌ను దారి మళ్లించడమేనని ఎస్‌కేఎం పేర్కొంది. ఏ పంటలకైనా సి2ప్లస్50శాతంతో కూడిన ఎంఎస్‌పీ కంటే తక్కువ ఇచ్చిన ఏ హామీ దేశ రైతులకు ఆమోదయోగ్యం కాదని పేర్కొంది. రుణమాఫీ, విద్యుత్ ప్రయివేటీకరణ, సమగ్ర ప్రభుత్వ రంగ పంటల బీమా పథకం, 60 ఏండ్లు పైబడిన రైతులకు నెలవారీ రూ.10 వేల పెన్షన్, లఖింపూర్ ఖేరీ మారణకాండకు ప్రధాన కుట్రదారు కేంద్ర హెూం సహాయ మంత్రి అజయ్ మిశ్రాను తొలగించి, ప్రాసిక్యూట్ చేయాలనే డిమాండ్లపై మోడీ ప్రభుత్వం ఎందుకు మౌనంగా ఉందో స్పష్టం చేయాలని కేంద్ర మంత్రులను ఎస్‌కేఎం డిమాండ్ చేసింది. మోడీ ప్రభుత్వ రైతు వ్యతిరేక విధానాలను, కార్పొరేట్ అవినీతిని బట్టబయలు చేసేందుకు రైతులు పోరాటాన్ని మరింత ఉధృతం చేయాలని పిలుపునిచ్చింది. పంజాబ్ సరిహద్దుల్లో ఆందోళన చేస్తున్న రైతులపై క్రూరమైన అణచివేతకు స్వస్తి పలకాలని కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేసింది. దేశ వ్యాప్తంగా బీజేపీ, ఎన్డీయే ఎంపీల నియోజకవర్గాల్లో శాంతియుత ప్రదర్శనలు, బహిరంగ సభలు నిర్వహించాలని ఎస్‌కేఎం పిలుపునిచ్చింది. ఈ నెల 21, 22 తేదీల్లో జరగనున్న ఎస్‌కేఎం జనరల్ బాడీ సమావేశం పరిస్థితిని సమీక్షిస్తుందనీ, అన్ని డిమాండ్లను నెరవేర్చే వరకు పోరాటాన్ని ఉధృతం చేసేందుకు భవిష్యత్ కార్యాచరణ రూపొందిస్తుందని తెలిపింది.

రైతులపై పెల్లెట్ గన్‌ల ప్రయోగంపై జోక్యం చేసుకోండి : సుప్రీంకోర్టును కోరిన మానవ హక్కుల సంఘాలు

హర్యానా పోలీసులు, కేంద్ర బలగాలు ఢిల్లీకి మార్చ్ చేస్తున్న రైతులపై పెల్లెట్ గన్‌లను ప్రయోగించకుండా ఆపేలా జోక్యం చేసుకోవాలని మానవ హక్కుల సంఘాలు న్యాయస్థానాన్ని కోరాయి. ఈ మేరకు సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి డివై చంద్రచూడ్‌కు లేఖ రాశాయి. లేఖ రాసిన వాటిలో పంజాబ్‌కు చెందిన మానవ హక్కుల సంఘాలు ఖల్రా మిషన్ ఆర్గనైజేషన్ (కేఎంఓ), పంజాబ్ హ్యూమన్ రైట్స్ ఆర్గనైజేషన్ (పీహెచ్ఆర్ఓ), హ్యూమన్ రైట్స్ జస్టిస్ ఫోరమ్ ఉన్నాయి. శాంతియుతంగా ఆందోళన చేస్తున్న రైతులపై పోలీసులు పెల్లెట్ గన్‌లను ప్రయోగిస్తున్నందున జోక్యం చేసుకోవాలని డిమాండ్ చేశాయి. ముగ్గురు రైతులకు చూపు పోయిందనీ, వారిలో పలువురు పంజాబ్, చండీగఢ్‌లోని పలు ఆసుపత్రుల్లో చికిత్స పొందుతున్నారని ఈ సంఘాల నేతలు తెలిపారు.

యూపీలో ఎస్మా ప్రయోగం

● ఆరు నెలల పాటు సమ్మెలు, నిరసనలపై నిషేధం ● తీవ్రంగా వ్యతిరేకిస్తున్న కార్మిక, ఉద్యోగ సంఘాలు





లక్నో : హర్యానా, పంజాబ్ రాష్ట్రాల్లో అన్నదాతల ఆందోళనల నేపథ్యంలో నిరసనలపై ఉక్కుపాదం మోపేందుకు ఉత్తరప్రదేశ్‌లోని యోగి అదిత్యనాథ్ ప్రభుత్వం ముందస్తు అణచివేత చర్యలకు దిగింది. పాత ఫించను విధానం పునరుద్ధరణ కోసం కార్మిక , ప్రభుత్వ ఉద్యోగ సంఘాలు ఉద్యమించేందుకు సిద్ధమవుతున్న తరుణంలో యోగి ప్రభుత్వం అత్యవసర సర్వీసుల నిర్వహణ చట్టాన్ని (ఎస్మాను) ప్రయోగించింది. అన్ని రాష్ట్ర ప్రభుత్వ విభాగాలు, కార్పొరేషన్లలోని ఉద్యోగులు, అధికారులు సమ్మెలు, నిరసనలు చేయడంపై ఆరు నెలలు పాటు నిషేధం విధించింది. ఈ మేరకు రాష్ట్ర ప్రభుత్వ అదనపు ప్రధాన కార్యదర్శి (ఏసీఎస్) దేవేశ్ చతుర్వేది సోమవారం ఒక నోటిఫికేషన్ విడుదల చేశారు. 'ఉత్తరప్రదేశ్ ఎస్మా 1966లో సెక్షన్-3లో సబ్ సెక్షన్ 1 ప్రకారం ఈ నోటిఫికేషన్ వెలువడిన తేదీ నుంచి ఈ నిషేధం ఆరు నెలల పాటు అమలులో ఉంటుందన్నారు.

ఈ అప్రజాస్వామిక చర్యను తాము వ్యతిరేకిస్తామని కార్మిక, ఉద్యోగ సంఘాలు పేర్కొన్నాయి. సీఐటీయూ ప్రధాన కార్యదర్శి ప్రేమ్ నాథ్ రాయ్ మీడియాతో మాట్లాడుతూ ఇటువంటి బెదిరింపులకు తాము భయపడేది లేదన్నారు. 'నిరుద్యోగం, ద్రవ్యోల్బణం, కనీస వేతనం, రైతులకు ఎంఎస్పీ వంటి నిజమైన సమస్యలపై దశలవారీగా ఆందోళనలను ఉధృతం చేయాలని సీఐటీయూ, సంయుక్త కిసాన్ మోర్చా నిర్ణయించుకున్నాయి.

ఈ ఎస్మా నోటిఫికేషన్‌ను యూపీ రాజ్య విద్యుత్ కర్మచారిస్ సంయుక్త్ సంఘర్ష్ సమితి కన్వీనర్ శైలేంద్ర దూబే అసంబద్ధంగా విమర్శించారు. 'సాధారణంగా ఉద్యోగులు సమ్మె నోటీసు ఇచ్చినప్పుడు రాష్ట్ర ప్రభుత్వం ఎస్మాను తీసుకొని వస్తుంది. అయితే ఇక్కడ ఉద్యోగులు ఎలాంటి సమ్మె నోటీసు ఇవ్వలేదు' అని అన్నారు. ఉద్యోగుల ప్రజాస్వామిక హక్కులను కాలరాసే ప్రయత్నంలో భాగంగానే ఎస్మాను తీసుకొచ్చారని విమర్శించారు. లోక్‌సభ ఎన్నికల నేపథ్యంలో ఓపీఎస్ అంశంపై ఉద్యోగులు సమ్మె నోటీసు ఇస్తారనే భయంతోనే యోగి ప్రభుత్వం ఎస్మాను తీసుకొచ్చిందని తెలిపారు.

ప్రాథమిక పాఠశాల ఉపాధ్యాయుల జాతీయ స్థాయి సంఘమైన రాష్ట్రీయ శైక్షిక్ మహాసంఘ్ (ఆర్ఎస్ఎం) జాతీయ అధికార ప్రతినిధి వీరేంద్ర మిశ్రా మీడియాతో మాట్లాడుతూ 'ఈ ప్రభుత్వం ఉద్యోగులకు వ్యతిరేకి. కొన్నేండ్ల నుంచి నిరసనలు చేస్తున్నా ఓపిఎస్‌ను పునరుద్ధరించడంలేదు' అని విమర్శించారు. ఎస్మా లేదా సెక్షన్ 144 విధించిన మా ప్రజాస్వామ్య హక్కుల కోసం మేం పోరాటం కొనసాగిస్తామని స్పష్టం చేశారు.

29వేలు దాటిన పాలస్తీనా మృతులు

● పెరుగుతున్న ఆకలి కేకలు ● అత్యంత జనసాంద్రత కలిగిన ప్రాంతం రఫా :యునిసెఫ్

● ఇజ్రాయిల్ ఆక్రమణలకు ముగింపు పలకాలి ● అంతర్జాతీయ న్యాయ స్థానంలో పాలస్తీనా డిమాండ్

ది హేగ్ : పాలస్తీనా భూభాగాల ఆక్రమణకు తక్షణమే స్వస్తి చెప్పాలంటూ పాలస్తీనా ప్రతినిధులు కోరారు. ఇజ్రాయిల్ అమలు చేస్తున్న వర్ణ వివక్ష వ్యవస్థకు ముగింపు పలకాన్నారు. అంతర్జాతీయ న్యాయస్థానంలో సోమవారం ప్రారంభమైన విచారణల సందర్భంగా పాలస్తీనా విదేశాంగ మంత్రి రియాద్ అల్ మలికి, ఐక్యరాజ్య సమితిలో పాలస్తీనా దూత రియాద్ మన్సూర్‌లతో పాటూ పలువురు విద్యా, న్యాయ నిపుణులు పాల్గొన్నారు. ఈ విచారణలు 26 వరకు సాగుతాయి. ఇజ్రాయిల్‌కు వ్యతిరేకంగా దక్షిణాఫ్రికా వేసిన ఊచకోత కేసుతో సంబంధం లేకుండా జరుగుతున్న కేసు విచారణ ఇది. దశాబ్దాలుగా ఇజ్రాయిల్ సాగిస్తున్న పాలస్తీనా ప్రాంతాల ఆక్రమణకు న్యాయ, చట్టపరమైన పర్యవసానాలను నిర్ణయించేందుకు ఈ విచారణ చేపట్టారు. కాగా ఈ విచారణతో క్షేత్ర స్థాయిలో పరిస్థితులు మారవచ్చని పాలస్తీనియన్లు ఆశాభావంతో వున్నారు.

24గంటల్లో 107మంది మృతి

గత 24గంటల్లో 107మంది పాలస్తీనియన్లు మరణించారు. దీంతో గాజాలో ఇజ్రాయిల్ సాగిస్తున్న మారణ హోమంలో మృతుల సంఖ్య 29,092కి చేరుకుంది. 69,028మంది గాయపడ్డారు. మరోవైపు ఆపకుండా సాగుతున్న దాడులతో గాజాలో ఆకలి కేకలు ఉధృతమవుతున్నాయి. ఇజ్రాయిల్ బలగాలు తమపై కాల్పులు ప్రారంభించిన నేపథ్యంలో పారిపోవడానికి ముందు కూడా వందలాదిమంది పాలస్తీనియన్లు సహాయక ట్రక్కుల వైపునకు పరుగులు పెట్టకుంటూ వస్తున్న వీడియోలు వైరల్ అయ్యాయి. ఖాన్ యూనిస్‌లోని నాసర్ ఆస్పత్రిలో 8మంది మృతి చెందినట్లు పాలస్తీనా ఆరోగ్య శాఖ అధికారులు తెలిపారు.

గాజాలో పాలస్తీనా మహిళలు, పిల్లలను నిర్బంధించడం, ఉరి తీయడం, లైంగిక దాడులు జరపడం వంటి అమానుష ఘటనలు చోటు చేసుకుంటున్నాయని, వాటికి విశ్వసనీయమైన సమాచారం కూడా వుందని ఐక్యరాజ్య సమితి మానవ హక్కుల కార్యాలయం తెలిపింది. ఇజ్రాయిల్ బలగాలతో దిగ్బంధించబడిన రఫా నగరం ప్రస్తుతం ఈ భూమండంపై గల అత్యంత జన సాంద్రత గల ప్రాంతాల్లో ఒకటిగా వుందని యునిసెఫ్ ప్రకటించింది.



ఇండీ రేసింగ్‌కు మూడో స్థానం

● తొలి రేసులోనే పోడియం ఫినిషింగ్
● ఎఫ్ఐఎం ఈ ఎక్స్‌ప్లోరర్ వరల్డ్‌కప్



ఒసాక (జపాన్) : ఎఫ్ఐఎం ఈ ఎక్స్‌ప్లోరర్ వరల్డ్‌కప్ 2024 తొలి రేసులో భారత జట్టు ఇండీ రేసింగ్ పోడియం ఫినిషింగ్ ప్రదర్శనతో మెప్పించింది. జపాన్‌లోని ఒసాకలో జరిగిన సీజన్ తొలి రేసులో ఇండీ రేసింగ్ రేసర్లు శాంద్ర గోమేజ్, స్పెన్సర్ విల్టన్ అద్వితీయ స్పీడ్, నైపుణ్యంతో దూసుకెళ్లారు. ఓవరాల్‌గా 121 పాయింట్లతో మూడో స్థానంలో నిలిచారు. జపాన్‌కు చెందిన హోండా రేసింగ్ కార్పోరేషన్ (హెచ్ఆర్‌సీ) 132 పాయింట్లతో అగ్రస్థానంలో నిలువగా.. ఆబీ మడిసన్ రేసింగ్ 131 పాయింట్లతో ద్వితీయ స్థానం సాధించింది. మహిళా రేసర్లలో గత సీజన్ చాంపియన్ శాంద్ర గోమేజ్ సత్తా చాటింది. మెరుపు వేగంతో రేసు ముగించి మహిళా రేసర్లలో చాంపియన్‌గా అవతరించింది. అరంగ్రేట రేసులోనే అద్భుత ప్రదర్శనతో మూడో స్థానంలో నిలువటంపై ఇండీ రేసింగ్ జట్టు యజమాని కంకణాల అభిషేక్ రెడ్డి హర్షం వ్యక్తం చేశారు. ఎఫ్ఐఎం ఈ ఎక్స్‌ప్లోరర్ రెండో రేసు మే 3-4న నార్వేలో జరుగనుంది.

హైదరాబాద్ బ్లాక్‌హాక్స్ బోణీ

● ముంబయి మెటియర్స్‌పై 3-2తో గెలుపు
● ప్రైమ్ వాలీబాల్ లీగ్ 2024



చెన్నై : ప్రైమ్‌వాలీబాల్ లీగ్ 2024 సీజన్లో హైదరాబాద్ బ్లాక్‌హాక్స్ బలంగా పుంజుకుంది. ముంబయి మెటియర్స్‌తో జరిగిన గ్రూప్ దశ మ్యాచ్‌లో బ్లాక్‌హాక్స్ ఉత్కంఠ విజయం సాధించింది. ఐదు సెట్ల పాటు హోరాహోరీగా సాగిన మ్యాచ్‌లో హైదరాబాద్ బ్లాక్‌హాక్స్ 7-15, 12-15, 15-10, 15-11, 20-18తో ముంబయి మెటియర్స్‌ను ఓడించింది. ఐదు సెట్ల పాటు సాగిన మ్యాచ్‌లో ముంబయి మెటియర్స్ 2-0తో ముందంజ వేసినా.. హైదరాబాద్ బ్లాక్‌హాక్స్ సంచలన ప్రదర్శనతో చివరి మూడు సెట్లను గెల్చుకుని మ్యాచ్‌ను కైవసం చేసుకుంది. అష్మత్ ఉల్లా ప్లేయర్ ఆఫ్ ది మ్యాచ్ అవార్డును దక్కించుకున్నాడు. హైదరాబాద్ ఆటగాళ్లలో అష్మత్ 13, కుమార్ సాహిల్ (10), హేమంత్ (8) రాణించారు. ముంబయి మెటియర్స్ తరఫున అమిత్ సింగ్, షంషీముద్దీన్, శుభమ్ చౌదరి పదేసి పాయింట్లు సాధించారు. తమిళనాడు యువజన సర్వీసులు, క్రీడాశాఖ మంత్రి ఉదయనిధి స్టాలిన్ సోమవారం చెన్నైలోని జవహర్‌లాల్ నెహ్రూ ఇండోర్ స్టేడియంలో జరిగిన హైదరాబాద్ బ్లాక్‌హాక్స్, ముంబయి మెటియర్స్ మ్యాచ్‌ను ప్రారంభించారు.

టైటిల్ ముంగిట!

● హైదరాబాద్ లక్ష్యం 198, ప్రస్తుతం 71/1
● మేఘాలయతో రంజీ ప్లేట్ ఫైనల్



నవతెలంగాణ-హైదరాబాద్ : రంజీ ట్రోఫీ ప్లేట్ లీగ్ ఫైనల్‌కు హైదరాబాద్ చేరువైంది. మేఘాలయతో టైటిల్ పోరులో 198 పరుగుల ఛేదనలో హైదరాబాద్ ప్రస్తుతం 71/1తో దూసుకెళ్తోంది. సీనియర్ ఓపెనర్ తన్మయ్ అగర్వాల్ (0) డకౌట్‌గా నిష్క్రమించి నిరాశపరిచినా.. నైట్‌వాచ్‌మన్ తనయ్ త్యాగరాజన్ (17 నాటౌట్, 35 బంతుల్లో 1 ఫోర్) తోడుగా రాహుల్ సింగ్ (50 నాటౌట్, 29 బంతుల్లో 7 ఫోర్లు, 2 సిక్స్‌లు) అజేయ అర్థ సెంచరీతో మెరిశాడు. ఏడు ఫోర్లు, రెండు సిక్సర్లు బాదిన రాహుల్ సింగ్ హైదరాబాద్‌ను గెలుపు దిశగా నడిపించాడు. మూడో రోజు ఆట చివర్లో 11 ఓవర్లు ఆడిన హైదరాబాద్ వికెట్ నష్టానికి 71 పరుగులు చేసింది. రంజీ ట్రోఫీ ప్లేట్ టైటిల్‌కు హైదరాబాద్ మరో 127 పరుగుల దూరంలో నిలిచింది. ఇక అంతకుమందు మేఘాలయ రెండో ఇన్నింగ్స్‌లో మంచి స్కోరు సాధించింది. ఓపెనర్ రాజ్ బిశ్వ (100, 114 బంతుల్లో 11 ఫోర్లు, 4 సిక్స్‌లు) సెంచరీతో చెలరేగాడు. సచ్‌దేవ్ సింగ్ (81, 157 బంతుల్లో 10 ఫోర్లు, 2 సిక్స్‌లు) సైతం అర్థ సెంచరీతో మెరువగా మేఘాలయ రెండో ఇన్నింగ్స్‌లో 71.3 ఓవర్లలో 243 పరుగులు చేసింది. రాజ్ బిశ్వ, సచ్‌దేవ్ మినహా ఆ జట్టులో ఎవరూ చెప్పుకోదగిన స్కోరు చేయలేదు. హైదరాబాద్ స్పిన్నర్ తనయ్ త్యాగరాజన్ (5/86) ఐదు వికెట్ల ప్రదర్శనతో మెరిశాడు. రోహిత్ రాయుడు (2/60), తిలక్ వర్మ (1/4), రిషబ్ (1/16) రాణించారు. తొలి ఇన్నింగ్స్‌లో మేఘాలయ 304 పరుగులు చేయగా, హైదరాబాద్ 350 పరుగులు చేసింది. ఛేదనలో 6.45 రన్‌రేట్‌తో దంచికొడుతున్న హైదరాబాద్ నేడు ఉదయం సెషన్లోనే లాంఛనం ముగించేందుకు సిద్ధమవుతుంది.

బుమ్రాకు విశ్రాంతి?!



రాంచి : ఇంగ్లాండ్‌తో నాల్గో టెస్టులో భారత పేస్ దళపతి జశ్‌ప్రీత్ బుమ్రాకు విశ్రాంతి లభించే అవకాశం ఉంది. తొలి మూడు టెస్టుల్లో రివర్స్ స్వింగ్‌తో ఇంగ్లాండ్‌ను వణికించిన బుమ్రా.. శుక్రవారం నుంచి ఆరంభం కానున్న నాల్గో టెస్టుకు బెంచ్‌కు పరిమితం కానున్నాడని సమాచారం. అతడి స్థానంలో ముకేశ్ కుమార్ తుది జట్టులో ఆడే సూచనలు ఉన్నాయి. ధర్మశాల వేదికగా చివరి టెస్టుకు బుమ్రా బరిలోకి దిగనున్నాడని తెలుస్తోంది. ఇక గాయంతో గత రెండు టెస్టులకు దూరమైన కెఎల్ రాహుల్.. రాంచి టెస్టుకు అందుబాటులోకి రానున్నాడు. సెలక్టర్లు అతడిని జట్టులోకి ఎంపిక చేసినా మ్యాచ్ ఫిట్‌నెస్ లేమి కారణంగా రాజ్‌కోట్ టెస్టుకు దూరమయ్యాడు. రజత్ పటీదార్ స్థానంలో కెఎల్ రాహుల్ బ్యాటింగ్ లైనప్‌లోకి వచ్చే అవకాశం ఉంది. ఐదు మ్యాచుల టెస్టు సిరీస్‌లో భారత్ 2-1 ఆధిక్యంలో నిలిచింది.

నవచిత్రం



కాలం సూపుల గాలంరా..

చైతన్య రావు, భూమి శెట్టి జంటగా నటించిన చిత్రం 'షరతులు వర్తిస్తాయి'. కుమారస్వామి(అక్షర) దర్శకత్వం వహించిన ఈ చిత్రాన్ని స్టార్ లైట్ స్టూడియోస్ బ్యానర్‌పై నాగార్జున సామల, శ్రీష్ కుమార్ గుండా, డాక్టర్ కృష్ణకాంత్ చిత్తజల్లు నిర్మించారు. ఈ సినిమా త్వరలో థియేట్రికల్ రిలీజ్‌కు రెడీ అవుతోంది. సోమవారం ఈ సినిమా నుంచి 'కాలం సూపుల గాలంరా..' లిరికల్ సాంగ్‌ను సంగీత దర్శకుడు ఎంఎం కీరవాణి రిలీజ్ చేశారు. 'కాలం సూపుల గాలంరా ఇది కవ్వించేటి మేళము తాళము..మంటిని మింటిని వేళము వేసేటి అంగడి ఆటరా..కాసుల కట్టల ఆశరా ఇది కాటికి పోయిన ఇడువదు ఒడువదు దోసిలికందదు దప్పిక తీరదు ఎండమావిరా కొండలమీది సుక్కల పందిరి అందేదెన్నడు సోదరా హద్దులు లేని ఆకాశానికి అంచులు వెతకకురా ' అంటూ సగటు మనిషి జీవితానికి, అతని భావోద్వేగాలకు అద్దం పట్టేలా సాగుతుందీ పాట.

ఈ సందర్భంగా కీరవాణి మాట్లాడుతూ, "ఈ పాటకు గోరేటి వెంకన్న సాహిత్యాన్ని అందించగా, రామ్ మిర్యాల పాడాడు. స్నేహితుడు అరుణ్ చిలువేరు సంగీతాన్ని అందించారు. ఈ సినిమాను షరతులు పెట్టకుండా ఆడియన్స్ చూసి విజయవంతం చేస్తారని కోరుకుంటున్నా' అని అన్నారు.

'అరుణ్ ఇచ్చిన ట్యూన్ ఆడియెన్స్‌కు బాగా రీచ్ అవుతుంది. త్వరలోనే థియేటర్స్ ద్వారా రిలీజ్ చేయబోతున్నాం' అని హీరో చైతన్య రావ్ చెప్పారు. డైరెక్టర్ కుమారస్వామి మాట్లాడుతూ, 'ఈ పాటకు గోరేటి వెంకన్న సాహిత్యం, అరుణ్ చిలువేరు కంపోజిషన్, రామ్ మిర్యాల పాడిన విధానం మిమ్మల్ని ఆకట్టుకుంటాయి. ఈ పాట వినండి, మీ స్నేహితులకు షేర్ చేయండి' అని హీరో చైతన్య రావ్ తెలిపారు.

మామిడి హరికృష్ణ మాట్లాడుతూ, 'ఇదొక మంచి మిడిల్ క్లాస్ ఫ్యామిలీ డ్రామా. కరీంనగర్ బ్యాక్ డ్రాప్‌లో సినిమా ఉన్నా కథలోని ఎమోషన్ యూనివర్సల్‌గా అందరికీ కనెక్ట్ అయ్యేలా ఉంటుంది. మానవ సంబంధాల్లో వస్తున్న పరిణామాల చుట్టూ ఈ కథ సాగుతుంది. ఈ సినిమా అన్ని వర్గాల ప్రేక్షకుల్ని అలరిస్తుందనే నమ్మకం ఉంది. కంటెంట్ బాగుంటే చిన్నా పెద్దా అని తేడా లేకుండా ప్రేక్షకుల్ని బాగా ఆదరిస్తున్నారు' అని అన్నారు.

సరికొత్త పాయింట్




ఆయుషి పటేల్, విశ్వ కార్తికేయ

నాని మూవీ వర్క్స్, రామా క్రియేషన్స్ ఆధ్వర్యంలో విశ్వ కార్తిక్, ఆయూషి పటేల్ హీరోహీరోయిన్లుగా నటిస్తున్న చిత్రం 'కలియుగం పట్టణం'. ఓ డిఫరెంట్ మూవీగా దీన్ని కందుల గ్రూప్ విద్యా సంస్థల మేనేజింగ్ డైరెక్టర్ డాక్టర్ కందుల చంద్ర ఓబుల్ రెడ్డి నిర్మిస్తున్నారు.

కథ, డైలాగ్స్, స్క్రీన్ ప్లే, దర్శకత్వం ఇలా అన్ని బాధ్యతలను రమాకాంత్ రెడ్డి నిర్వర్తిస్తున్నారు. ఈయన్ని దర్శకుడిగా పరిచయం చేస్తూ డాక్టర్ కె.చంద్ర ఓబుల్ రెడ్డి, జి మహేశ్వరరెడ్డి, కాటం రమేష్‌లు ఈ మూవీని నిర్మిస్తున్నారు. ఈ మూవీలో చిత్రా శుక్లా ప్రధాన పాత్రను పోషిస్తున్నారు. టాలీవుడ్‌లో ఇది వరకు ఇలాంటి కాన్సెప్ట్‌తో సినిమాలు రాలేదు. సరికొత్త పాయింట్‌తో మంచి సందేశాన్ని ఇస్తూ కుటుంబ సమేతంగా చూడదగ్గ చిత్రంగా దర్శక, నిర్మాతలు ఈ చిత్రాన్ని రూపొదించారు. ప్రస్తుతం ఈ మూవీ చిత్రీకరణ పూర్తయింది. కడప జిల్లాలోనే చిత్రీకరణ ఫినిష్ చేశారు. 45 రోజుల కాల వ్యవధిలో ఎటువంటి ఆటంకాలు లేకుండా, విజయవంతంగా పూర్తి చేశామని, అందుకు సహకరించిన యూనిట్‌కు థ్యాంక్స్ చెప్పారు నిర్మాత. ప్రస్తుతం ఈ చిత్రం పోస్ట్ ప్రొడక్షన్ పనులు చివరి దశకు చేరుకున్నాయి. మార్చి 22న ఈ మూవీని విడుదల చేసేందుకు సన్నాహాలు చేస్తున్నారు. విశ్వ కార్తికేయ, ఆయుషి పటేల్, చిత్రా శుక్లా తదితరులు నటిస్తున్న ఈ చిత్రానికి సంగీత దర్శకుడు : అజయ్ అరసాడ, కెమెరామెన్ : చరణ్ మాధవనేని, సాహిత్యం : చంద్రబోస్, భాస్కర భట్ల, ఎడిటర్ : గ్యారీ బీహెచ్.

23న తెలుగులో విడుదల



మమ్ముట్టి ప్రధాన పాత్రలో సైకలాజికల్ హర్రర్ థ్రిల్లర్ చిత్రంగా బ్లాక్ అండ్ వైట్‌లో రూపొందిన మలయాళ బ్లాక్‌బస్టర్ 'భ్రమయుగం'. ఈ సినిమా తెలుగులో సితార ఎంటర్‌టైన్‌మెంట్స్ ద్వారా ఈనెల 23న విడుదల కానుంది. కొందరు నటులు తమ నటనా నైపుణ్యంతో భాష, ప్రాంతంతో సంబంధం లేకుండా ప్రపంచవ్యాప్తంగా ఎంతో గుర్తింపు తెచ్చుకుంటారు. మమ్ముట్టి అటువంటి లెజెండరీ నటుడే. ఆయన నటించిన సినిమా వస్తుందంటే ప్రపంచవ్యాప్తంగా ఉన్న సినీ ప్రియులు ఎంతో ఆసక్తిగా ఎదురుచూస్తారు. మమ్ముట్టి తాజా చిత్రం 'భ్రమయుగం' కూడా అలాగే అందరి దృష్టిని ఆకర్షించింది.

నైట్ షిఫ్ట్ స్టూడియోస్, వైనాట్ స్టూడియోస్ పతాకాలపై చక్రవర్తి రామచంద్ర, ఎస్. శశికాంత్ నిర్మించిన ఈ చిత్రం ఇటీవల మలయాళంలో విడుదలై బ్లాక్‌బస్టర్‌గా నిలిచింది. సినిమాలోని వైవిధ్యమైన కథాంశానికి, ఇందులోని మమ్ముట్టి అద్భుతమైన నటనను ప్రేక్షకులు, విమర్శకుల నుంచి ప్రశంసలు కురిశాయి. మమ్ముట్టితో పాటు అర్జున్ అశోకన్, సిద్ధార్థ్ భరతన్, అమల్దా లిజ్ వంటి నటీనటులు కూడా అద్భుతంగా నటించి మెప్పించిన ఈ చిత్రం.. ప్రేక్షకులకు వెండితెరపై ఓ కొత్త అనుభూతిని అందిస్తోంది.

రచయిత-దర్శకుడు రాహుల్ సదాశివన్, సినిమాటోగ్రాఫర్ షెహనాద్ జలాల్, ఆర్ట్ డైరెక్టర్ జోతిష్ శంకర్, సంగీత దర్శకుడు క్రిస్టో జేవియర్, ఎడిటర్ షఫీక్ మహమ్మద్ అలీ, సౌండ్ డిజైనర్ జయదేవన్ చక్కాడత్, ఫైనల్ మిక్స్ ఇంజనీర్ ఎం.ఆర్. రాజాకృష్ణన్.. ఇలా చిత్ర బృందమంతా మనసుపెట్టి పనిచేసి, సమిష్టి కృషితో అద్భుతమైన అవుట్ పుట్ ని అందించారు.

మలయాళం భాషలో ఇప్పటికే 'భ్రమయుగం' చిత్రాన్ని వీక్షించిన ప్రపంచవ్యాప్తంగా ఉన్న ప్రేక్షకులు.. ఇది ప్రతి సినీ ప్రియుడు తప్పక చూసి అనుభూతి చెందాల్సిన సినిమా అని చెబుతున్నారు.

సిసలైన స్నేహానికి ప్రతిబింబం



ఆశిష్ గాంధీ, అశోక్ హీరోలుగా, వర్ష, ప్రాతిక హీరోయిన్లుగా రాజశేఖర్ రావి దర్శకత్వంలో తెరకెక్కుతున్న చిత్రం 'హద్దు లేదురా'. టైగర్ హిల్స్ ప్రొడక్షన్, స్వర్ణ పిక్చర్స్ బ్యానర్స్ పై వీరేష్ గాజుల బళ్లారి నిర్మిస్తున్నారు.

రావి మోహన్ రావు సహనిర్మాత. తాజాగా మేకర్స్ టీజర్‌ని లాంచ్ చేశారు. హీరో ఆశిష్ గాంధీ మాట్లాడుతూ,'నేను నటించిన 'నాటకం' టీజర్ ఇక్కడే లాంచ్ అయ్యింది. అది చాలా మంచి హిట్ అయ్యింది. అలాగే ఈ సినిమా కూడా పెద్ద హిట్ అవ్వాలని కోరుకుంటున్నాను. మా సినిమా ఖచ్చితంగా ప్రేక్షకులని అలరిస్తుంది. అవుట్ పుట్ అద్భుతంగా వచ్చింది. ప్రతి ఒక్కరూ సినిమా చూసి ఆదరించాలి' అని అన్నారు. 'కృష్ణార్జునులు స్నేహంగా ఉంటూ వారి సమస్యలను ఎలా పరిష్కరించారో ఈ జనరేషన్‌లో ఇద్దరు స్నేహితులు కృష్ణార్జునులైతే వారికి వచ్చిన సమస్యలని ఎలా పరిష్కరిస్తారో ఇప్పటి యూత్‌కి కనెక్ట్ అయ్యేలా చాలా అద్భుతంగా తెరకెక్కించాం. ఆల్రెడీ షో వేశాం. చాలా అద్భుతమైన రెస్పాన్స్ వచ్చింది. సురేష్ ప్రొడక్షన్ లాంటి గొప్ప సంస్థకి సినిమా నచ్చడం చాలా ఆనందాన్ని ఇచ్చింది. కమల్ కుమార్ అద్భుతమైన ఐదు పాటలు ఇచ్చారు. ఆయన మన మధ్య లేకపోవడం చాలా బాధకరం. ఆయన ఇచ్చిన పాటలు ప్రేక్షకుల మనసులో చిరస్థాయిగా నిలిచిపోతాయి. ఈ సినిమాలో క్లైమాక్స్ చాలా అద్భుతంగా వచ్చింది' అని దర్శకుడు రాజశేఖర్ రావి చెప్పారు.

అంతా.. ఒక పథకం ప్రకారం



సాయిరామ్ శంకర్, ఆశీమా నర్వాల్

వినోద్ విజయన్ ఫిలిమ్స్, విహారి సినిమా హౌజ్ బ్యానర్స్ పై సాయిరామ్ శంకర్, ఆశీమా నర్వాల్, శృతీ సోధిలు హీరో,హీరోయిన్లుగా నటిస్తున్న చిత్రం 'ఒక పథకం ప్రకారం'.

ఎన్నో జాతీయ, అంతర్జాతీయ అవార్డులు అందుకున్న వినోద్ విజయన్ దీనికి దర్శకత్వం వహిస్తున్నారు. వినోద్ విజయన్, గార్లపాటి రమేష్ నిర్మించారు. ఈ చిత్రాన్ని మార్చిలో థియేటర్ విడుదల చేయనున్నట్లు ప్రకటించింది చిత్రబృందం.

ఈ సందర్భంగా నిర్మాత, దర్శకుడు వినోద్ విజయన్ మాట్లాడుతూ, 'విభిన్నమైన కథాంశంతో ఈ సినిమా రూపొందింది. ఈ థ్రిల్లర్ సినిమాలో హీరో సాయిరామ్ శంకర్ విభిన్నమైన, పవర్ ఫుల్ అడ్వకేట్ పాత్రలో కనిపిస్తారు. సముద్రఖని పోలీస్ ఆఫీసర్ పాత్రలో అత్యద్భుతంగా నటించారు. గోపిసుందర్ బ్యాక్ గ్రౌండ్ స్కోర్ సినిమాకే హైలైట్‌గా నిలుస్తుంది. రాహుల్ రాజ్ అద్భుతమైన రెండు పాటలు అందించగా, సిద్ శ్రీరాం ఆ పాటలకు ప్రాణం పోశారు. ఇప్పటికే టిప్స్ మ్యూజిక్ ద్వారా విడుదలైన మొదటి పాట "ఒసారిలా రా" మంచి రెస్పాన్స్ అందుకుంది. డి.ఓ.పి రాజీవ్ రవి, ఆర్ట్ డైరెక్టర్ సంతోష్ రామన్, సౌండ్ ఎస్ రాధా కృష్ణన్, మేకప్ పట్టణం రషీద్, పట్టణం షా, ఇలా ఐదుగురు నేషనల్ అవార్డు విన్నర్స్ ఈ చిత్రానికి టెక్నీషియన్స్‌గా పని చేశారు' అని అన్నారు.

ప్రేక్షకుల్ని భయపెట్టడం ఖాయం



ఆనంద్ రాజ్

'కాలింగ్ బెల్', 'రాక్షసి' వంటి హర్రర్ థ్రిల్లర్స్‌తో ప్రేక్షకుల్ని ఆకట్టుకుని దర్శకుడిగా తనకంటూ ఓ ప్రత్యేకమైన బ్రాండ్‌ని ఏర్పరుచుకున్నారు పన్నా రాయల్. మార్చి 1న రిలీజ్ అవుతున్న 'ఇంటి నెం.13' చిత్రంతో మరోసారి ప్రేక్షకుల్ని భయపెట్టేందుకు సిద్ధమవుతున్నారు. డిఫరెంట్ మిస్టీరియస్ సస్పెన్స్ థ్రిల్లర్‌గా తెరకెక్కిన ఈ చిత్రాన్ని రీగల్ ఫిలిం ప్రొడక్షన్స్ పతాకంపై డా. బర్కతుల్లా సమర్పణలో హేసన్ పాషా నిర్మించారు. సినిమా రిలీజ్ అవుతున్న నేపథ్యంలో చిత్ర రిలీజ్ పోస్టర్‌ను విడుదల చేసింది చిత్ర యూనిట్. దర్శకుడు పన్నారాయల్ మాట్లాడుతూ,'ఇప్పటివరకు తెలుగు ఆడియన్స్ ఎన్నో హర్రర్ సినిమాలు చూశారు. వాటికి పూర్తి భిన్నంగా ఉండే సినిమా ఇది. సినిమాలో ప్రతి పది నిమిషాలకు వచ్చే ట్విస్ట్‌తో ఆడియన్స్ థ్రిల్ అవుతారు. హర్రర్ జోనర్‌లో ఈ సినిమా డెఫినెట్‌గా ఒక కొత్త ట్రెండ్‌ని క్రియేట్ చేస్తుంది. టెక్నికల్ వేల్యూస్ ఈ సినిమాకి పెద్ద ప్లస్‌పాయింట్ అని చెప్పొచ్చు' అని అన్నారు. 'పన్నా నాకు ఏదైతే చెప్పారో దాన్ని యాజిటీజ్‌గా స్క్రీన్‌పై ప్రజెంట్ చేశారు. ఒక కొత్త తరహా చిత్రమిది' అని నిర్మాత హేసన్ పాషా తెలిపారు.

Printed and Published by Nandayala Narsimha Reddy On behalf Of Navatelangna Printers Private Limited, Printed At M.H Bhavan, 1st Floor, Plot No. 21/1, Azamabad Near Rtc Kalyana Mandapam, Baghlingampally, Hyderabad-500020,Telangana State,
Published at Navatelangana Printers Private Limited, M.H Bhavan,1st Floor No.21/1, Azamabad, Near Rtc Kalyana Mandapam, Baghlingampally, Hyderabad-500020, Telangana State, Editor : R.Sudha Bhaskar. TELTEL/2014/59462.

బిజినెస్



పాక్ జీడీపీని మించిన టాటా గ్రూపు

- రూ.30 లక్షల కోట్లకు మార్కెట్ విలువ

న్యూఢిల్లీ : ఉప్పు నుంచి సాఫ్ట్‌వేర్ రంగాల్లో రారాజుగా ఉన్న టాటా గ్రూప్ కంపెనీల మార్కెట్ విలువ పాకిస్తాన్ జిడిపిని మించిపోయింది. గడిచిన ఏడాది కాలంలో టాటా గ్రూప్‌లోని లిస్టెడ్ కంపెనీలు స్టాక్ మార్కెట్‌లో భారీగా రాబడిని ఆర్జించాయి. దాంతో టాటా గ్రూప్ ఉమ్మడి మార్కెట్ విలువ 365 బిలియన్ డాలర్లు (దాదాపు రూ.30లక్షల కోట్లు)గా నమోదయ్యింది. ఇది పాక్ ఆర్థిక వ్యవస్థ కంటే ఎక్కువ. పాక్‌లో ప్రస్తుతం నెలకొన్న రాజకీయ అస్థిరత, రుణ సంక్షోభం, ద్రవ్యోల్బణంతో ఒత్తిడిలో ఉంది. అంతర్జాతీయ ద్రవ్య నిధి సంస్థ (ఐఎంఎఫ్) అంచనాల ప్రకారం.. పాక్ జీడిపి 341 బిలియన్ డాలర్లుగా ఉంది.

టాటా గ్రూప్‌నకు చెందిన అన్ని లిస్టెడ్ కంపెనీల్లో ఒక్క టాటా కన్సల్టెన్సీ సర్వీసెస్ (టిసిఎస్) మార్కెట్ విలువనే 170 బిలియన్ డాలర్లు (దాదాపు రూ.15 లక్షల కోట్లు)గా ఉంది. టాటా గ్రూప్ కంపెనీలన్నీ మొత్తం గ్రూప్ మార్కెట్ విలువ పెరుగుదలకు దోహదం చేస్తున్నాయి. టాటా మోటార్స్ షేర్లు కేవలం ఏడాది సమయంలోనే 110శాతం పెరిగాయి. టాటా టెక్నాలజీస్, టిఆర్ఎఫ్, బెనారస్ హోటల్స్, టాటా ఇన్వెస్ట్‌మెంట్ కార్పొరేషన్, టాటా మోటార్స్, ఆటోమొబైల్ కార్పొరేషన్ ఆఫ్ గోవా, ఆర్ట్‌సన్ ఇంజినీరింగ్ తదితర షేర్లు మంచి వృద్ధిని నమోదు చేశాయి. టాటా గ్రూపులోని 25 కంపెనీలు స్టాక్ మార్కెట్ లిస్టింగ్‌లో ఉన్నాయి.

ఆస్ట్రేలియా లిథియం గనులపై కోల్ ఇండియా దృష్టి



న్యూఢిల్లీ: ఆస్ట్రేలియాలోని లిథియం గనులపై దృష్టి పెట్టామని ప్రభుత్వ రంగంలోని కోల్ ఇండియా ఛైర్మన్, మేనేజింగ్ డైరెక్టర్ పిఎం ప్రసాద్ తెలిపారు. ఇందుకోసం ఆ దేశంతో ప్రాథమిక చర్చలు జరుగుతున్నాయన్నారు.

ప్రస్తుత ఆర్థిక సంవత్స రంలో తాము 780 మిలియన్ టన్నుల బొగ్గు ఉత్పత్తి లక్ష్యాన్ని చేరనున్నా మన్నారు. ఈ నెల చివరి వారంలో భారత గనుల మంత్రిత్వ శాఖ నిర్వహించ నున్నట్లు పలు మినరల్ గనుల వేలంలో కోల్ ఇండియా మూడు బిడ్డింగ్‌లు వేయనుందన్నారు. ఆస్ట్రేలియాలోని లిథియం, నికెల్ మైన్లను పొందడానికి ఫిబ్రవరి 26న జరగనున్న బిడ్డింగ్‌లో పాల్గొననున్నట్లు సమాచారం.

అపోలో మైక్రో సిస్టమ్ విస్తరణ

హైదరాబాద్ : ఎలక్ట్రో మెకానికల్ సొల్యూషన్స్ డిజైన్ రంగంలోని అపోలో మైక్రో సిస్టమ్స్ లిమిటెడ్ కొత్తగా ఇంజినీయస్ డిఫెన్స్ సిస్టమ్స్ (ఐపిఐడిఎస్) కోసం ఇంటిగ్రేటెడ్ ప్లాంట్‌ను ఏర్పాటు చేయనున్నట్లు ప్రకటించింది. హైదరాబాద్‌లోని హార్డ్‌వేర్ పార్క్‌లో ఇప్పటికే కేటాయించిన 2.5 ఎకరాల భూమికి ప్రక్కనే ఉన్న అదనంగా 2.5 ఎకరాల భూమి కోసం దరఖాస్తు చేసుకోవడం జరిగిందని పేర్కొంది. ఐదు ఎకరాల భూమిలో ఐపిఐడిఎస్ స్థాపనకు వినియోగించ బడుతుందని పేర్కొంది. ఇందుకోసం రూ.210 కోట్ల పెట్టుబడుల ప్రణాళికలు రూపొందించినట్లు వెల్లడించింది.

డివీపీతో ఎల్గీ ఎక్విప్‌మెంట్ ఒప్పందం

న్యూఢిల్లీ : ప్రపంచంలోని ప్రముఖ ఎయిర్ కంప్రెసర్ తయారీదారులలో ఒకటైన ఇటలీకి చెందిన డివిపి వాక్యూమ్ టెక్నాలజీ ఎస్‌పిఎతో ఒప్పందం కుదుర్చుకున్నట్లు ఎల్గీ ఈక్విప్‌మెంట్ తెలిపింది. ఇందులో భాగంగా భారత్‌లో డివిపికి చెందిన యాజమాన్య వాక్యూమ్ ఉత్పత్తులను తయారు చేయనున్నట్లు పేర్కొంది. అదే విధంగా ఆ సంస్థ ఉత్పత్తులను పరీక్షించడం, విక్రయించడం కూడా చేయనున్నట్లు ఎల్గీ పేర్కొంది.

దావంగెరె షుగర్ లాభాల్లో 144 శాతం వృద్ధి

హైదరాబాద్ : చక్కెర ఉత్పత్తి కంపెనీ దావంగెరె 2023 డిసెంబర్‌తో ముగిసిన త్రైమాసికంలో 144.11 శాతం వృద్ధితో రూ.5.61 కోట్ల నికర లాభాలు సాధించినట్లు ప్రకటించింది. ఇంతక్రితం ఏడాది ఇదే త్రైమాసికంలో రూ.2.30 కోట్ల లాభాలు నమోదు చేసింది. కాగా ఇదే సమయంలో రూ.93.07 కోట్లుగా ఉన్న అమ్మకాలు.. గడిచిన త్రైమాసికంలో 15.85 శాతం తగ్గి రూ.78.31 కోట్లుగా నమోదయ్యాయి. కంపెనీ బోర్డు సమావేశంలో వ్యర్థ మొలాసిస్ కిణ్వ ప్రక్రియను ధృవీకృత కార్బన్ డైయాక్సైడ్, డ్రై ఐస్‌గా మార్చడానికి రూ.3 కోట్లతో ప్లాంట్ ఏర్పాటుకు ఆమోదం తెలిపారని ఆ సంస్థ పేర్కొంది.


బాలాజీ టెలీఫిల్మ్‌కు రూ.490 కోట్ల రెవెన్యూ

హైదరాబాద్ : ప్రస్తుత ఆర్థిక సంవత్సరం డిసెంబర్‌తో ముగిసిన తొమ్మిది మాసాల కాలంలో బాలాజీ టెలిఫిల్మ్ 8.5 శాతం వృద్ధితో రూ.490 కోట్ల రెవెన్యూ నమోదు చేసినట్లు తెలిపింది. ఇంతక్రితం 2022-23 ఇదే సమయంలో రూ.448.3 కోట్ల ఆదాయాన్ని ప్రకటించింది.

గడిచిన డిసెంబర్ త్రైమాసికంలో రూ.138.3 కోట్ల ఆదాయాన్ని నమోదు చేసినట్లు పేర్కొంది. ఇంతక్రితం ఏడాది ఇదే త్రైమాసికంలో రూ.165.4కోట్ల రెవెన్యూ ఆర్జించింది. సంస్థ రూ.214 కోట్ల నిధుల సమీకరణ యోచనలో ఉంది.

మ్యాక్స్ 500 స్టోర్లకు చేరిక

పూణె : ప్రముఖ ఫ్యాషన్ ఉత్పత్తుల రిటైలర్ మ్యాక్స్ భారత్‌లో 500 స్టోర్లకు విస్తరించినట్లు ప్రకటించింది. ఈ స్టోర్‌ను పూణెలో తెరవడంతో నూతన మైలురాయికి చేరినట్లు పేర్కొంది. భారత్‌లో తాము 2006లో ప్రస్థానాన్ని ప్రారంభించినట్లు తెలిపింది. నాలుగు కోట్ల కుటుంబాలను ఆకర్షించాలని లక్ష్యంగా పెట్టుకున్నట్లు మ్యాక్స్ ఫ్యాషన్ ప్రెసిడెంట్, డిప్యూటీ సిఇఒ సుమిత్ చంద్నా పేర్కొన్నారు. ఈ ఏడాది కొత్తగా 50 పైగా స్టోర్లను తెరువాలని లక్ష్యంగా పెట్టుకున్నామన్నారు.





నత్తనడకన రైల్వే ప్రాజెక్టులు

848 ప్రాజెక్టుల అమలులో మూడేండ్ల జాప్యం
ఖజానాపై తప్పని అదనపు భారం



న్యూఢిల్లీ : దేశంలో అనేక రైల్వే ప్రాజెక్టులు నత్తనడక నడుస్తున్నాయి. 848 ప్రాజెక్టుల అమలులో సగటును మూడు సంవత్సరాలకు పైగా జాప్యం జరుగుతోంది. ఒక్కో ప్రాజెక్ట్ విలువ రూ.150 కోట్లకు పైగా ఉంటుందని 'హిందూ బిజినెస్‌లైన్' పత్రిక తెలిపింది. మొత్తం 1,820 ప్రాజెక్టుల్లో 56 ప్రాజెక్టులు షెడ్యూలు కంటే ముందే పూర్తవుతున్నాయని, 431 ప్రాజెక్టుల వ్యయం పెరిగిపోయిందని, 268 ప్రాజెక్టుల విషయంలో జాప్యం జరగడతో పాటు ఖర్చు కూడా పెరిగిందని ఆ పత్రిక వివరించింది. 848 ప్రాజెక్టుల అమలులో సగటున 36.59 నెలల జాప్యం జరిగింది. దీంతో ప్రాజెక్టుల వ్యయం 18.5% పెరిగింది.

లలిత్‌పూర్-సాత్నా-రేవా-సింగ్రౌలీ రైల్వే లైన్ ప్రాజెక్టు అమలులో ఏకంగా 16 సంవత్సరాల జాప్యం జరిగింది. ఉధంపూర్-శ్రీనగర్- బారాముల్లా ప్రాజెక్టు అమలులో రికార్డు స్థాయిలో 21 సంవత్స రాల 3 నెలల జాప్యం జరిగింది.

మౌలిక సదుపా యల అభివృద్ధికి సంబంధించిన ప్రాజెక్టుల అమలులో కూడా జాప్యం జరుగుతోంది. 2022లో 56 ప్రాజెక్టు లు ఆలస్యమైతే గత సంవత్సరం 98 ప్రాజెక్టుల అమలులో జాప్యం జరిగింది.దేశంలో మౌలిక సదుపాయా లకు సంబంధించి 24 రంగాలు ఉండగా ప్రాజెక్టుల జాప్యం విషయం లో రైల్వేలు రెండో స్థానంలో ఉన్నాయి. రోడ్డు రవాణా, రహదారుల రంగం మొదటి స్థానంలో ఉంది. 800 ప్రభుత్వ ప్రాజెక్టుల్లో జాప్యం కారణంగా 2022 డిసెంబర్ నాటికి రూ.4.5 ట్రిలియన్ల అదనపు వ్యయం జరిగిందని గత సంవత్సరం ప్రభుత్వం రాజ్య సభకు తెలియజేసింది. రూ.20.4 ట్రిలియనతో 1,438 ప్రాజెక్టులు చేపట్టాలని ప్రభుత్వం భావించగా వాటి వ్యయం 2022 డిసెంబర్ నాటికి రూ.24.9 ట్రిలియన్లకు చేరింది.

ఊపిరితిత్తులను దెబ్బతీసిన కోవిడ్



ముంబయి : కోవిడ్ బారిన పడిన అనేక మంది భారతీయుల్లో ఊపిరితిత్తుల పనితీరు దెబ్బతింది. కోవిడ్ నుండి కోలుకున్న తర్వాత వారు నెలల తరబడి ఈ సమస్యతో బాధపడ్డారని వెల్లూరులోని క్రిస్టియన్ మెడికల్ కాలేజీ జరిపిన అధ్యయనంతో తేలింది. యూరోపియన్లు, చైనీయులతో పోలిస్తే భారతీయుల్లోనే ఊపిరితిత్తులు ఎక్కువగా దెబ్బతిన్నాయని ఆ అధ్యయనం తెలిపింది. వారు తిరిగి సాధారణ స్థితికి చేరుకోవడానికి సంవత్సర కాలానికి పైగా పట్టింది. కొందరిలో జీవితాంతం ఈ సమస్య కొనసాగవచ్చు. అధ్యయనంలో భాగంగా 207 మందిని పరీక్షించారు. దేశంపై కోవిడ్ మహమ్మారి తొలిసారి విరుచుకుపడినప్పుడు నిర్వహించిన ఈ అధ్యయనం వివరాలను పీఎల్ఓఎస్ గ్లోబల్ పబ్లిక్ హెల్త్ జర్నల్‌లో ఇటీవల ప్రచురించారు.

కోవిడ్ ప్రభావం స్వల్పంగా, ఓ మోస్తరుగా, తీవ్రంగా పడిన రోగులు కోలుకున్న రెండు నెలల తర్వాత వారికి ఊపిరితిత్తుల పనితీరు పరీక్షలు, ఆరు నిమిషాల నడక పరీక్ష, రక్త పరీక్ష నిర్వహించారు. గాలి నుండి పీల్చిన ఆక్సిజన్ రక్తంలోని బదిలీ అయ్యే సామర్థ్యాన్ని అంచనా వేసేందుకు ఊపిరితిత్తుల పనితీరు పరీక్ష (ఎల్ఎఫ్‌టీ) నిర్వహిస్తారు. 44% మందిపై దీని ప్రభావం పడిందని, ఇది చాలా ఆందోళన కలిగించే విషయమని వైద్యులు తెలిపారు. 35% మందిలో పరిమిత స్థాయిలో లోపాలు కన్పించాయి. ఏ విధంగా చూసినా భారతీయ రోగులపై ప్రభావం దారుణంగా పడిందని వెల్లూరు కళాశాల ప్రొఫెసర్ డాక్టర్ డీజే క్రిస్టోఫర్ చెప్పారు. కాగా ఓ మోస్తరు నుండి తీవ్ర స్థాయిలో కోవిడ్‌కు గురైన వారు 8-10 రోజుల పాటు ఆస్పత్రిలో ఉండాల్సి వచ్చిందని, ఊపిరితిత్తుల ఇన్‌ఫెక్షన్‌ను తొలగించడానికి ఆక్సిజన్ మద్దతు, స్టెరాయిడ్ చికిత్స అందించాల్సి వచ్చిందని నానావతి ఆస్పత్రి వైద్యుడు డాక్టర్ సలిల్ బెంద్రే వివరించారు. 95% రోగుల్లో ఊపిరితిత్తుల ఇన్‌ఫెక్షన్ నిదానంగా తొలగిపోయిందని, 4-5% మందిలో మాత్రం జీవితకాలం ఈ సమస్య ఉంటుందని ఆయన తెలిపారు.

'కండ్లకు కూలింగ్ అద్దాలు తీయడు..

- 'ఇంత అహంకారి నిజామాబాద్ ఎంపీగా వద్దు' అంటూ పేపర్ పాంప్లెట్స్
- జగిత్యాలలో ప్రకటన కాగితాలు
- 'నేను అద్దాలు పెట్టుకుంటే మీ తమ్ముడికి ఏం నొప్పి.. అంకుల్' అంటూ ఎంపీ అరవింద్ ఫైర్



నవతెలంగాణ - కరీంనగర్ ప్రాంతీయ ప్రతినిధి

'కండ్లకు ఉన్న కూలింగ్ అద్దాలు తీయడు.. కారు దిగి ప్రజలతో మాట్లాడడు.. ఇంత అహంకారి, నియంత.. ధర్మపురి అరవింద్ నిజామాబాద్ ఎంపీగా వద్దు' అని ప్రింట్ చేసి ఉన్న పేపర్ పాంప్లెట్లు జగిత్యాల జిల్లాలో వైరల్ అయ్యాయి. ఇదే సమయంలో 'నేను అద్దాలు పెట్టుకుంటే మీ తమ్ముడికి ఏం నొప్పి అంకుల్' అంటూ సోషల్ మీడియా ద్వారా జీవన్‌రెడ్డిని ఉద్దేశిస్తూ నిజామాబాద్ ఎంపీ అర్వింద్ చేసిన వ్యాఖ్యలూ అదేస్థాయిలో చర్చకు దారి తీశాయి. రానున్న నిజామాబాద్ లోక్‌సభ ఎన్నికల్లో బీజేపీ నుంచి అర్వింద్, కాంగ్రెస్ నుంచి జీవన్‌రెడ్డి మధ్యనే పోటీ ఉండనున్నట్టు వస్తున్న సంకేతాలతో ఇరుపార్టీల మధ్య పొలిటికల్ వార్ మొదలైంది.

నిజామాబాద్ ఎంపీ ధర్మపురి అర్వింద్ గత లోక్‌సభ ఎన్నికల్లో వంద రోజుల్లోనే పసుపు బోర్డు తీసుకొస్తానంటూ బాండ్‌పేపర్ రాసిచ్చి మరీ ఫెల్యూర్ అయ్యారనే విమర్శ మొదలు.. మాటల్లో దూకుడు, దుర్భాష కూడా ఆయన పట్ల ప్రజల్లో కొంత చులకన భావం తెచ్చిందంటూ పార్టీ వర్గాల్లోనే చర్చ మొదలైంది. అందులోనూ ఇటీవల జగిత్యాల జిల్లాలోని కోరుట్ల అసెంబ్లీ స్థానం నుంచి పోటీ చేసి ఓటమిపాలయ్యారు. ఈ క్రమంలో ఆయనకు తన సొంత పార్టీ సీనియర్ల నుంచి తిరుగుబాటు ప్రతికూలంగా మారుతోంది. మళ్లీ వచ్చే లోక్‌సభ ఎన్నికల్లో నిజామాబాద్ బీజేపీ నుంచి ఆయనే పోటీలో ఉంటారనే సంకేతాలు వెలుడుతున్న క్రమంలో ఆయననుద్దేశిస్తూ కొన్ని వ్యాఖ్యలు ప్రింట్ చేసిన పేపర్‌పాంప్లెట్స్ జగిత్యాలలో వెలుగుజూడటం గమనార్హం. 'నియంత ధర్మపురి అర్వింద్ నిజామాబాద్ ఎంపీగా వద్దు' అంటూ ఈ.కృష్ణమాచారి, పి.గంగాధర్, కె.శ్రీనివాస్, బి.రమేష్ పేర్లతో పేపర్‌పాంప్లెట్ సోమవారం ఉదయమే జగిత్యాల జిల్లాలో వెలుగుజూశాయి. జగిత్యాల, కోరుట్ల, మెట్‌పల్లి న్యూస్‌పేపర్లతో కలిపి వాటిని కొందరు పంపిణీ చేశారు. క్షణాల్లోనే ఆ పాంప్లెట్ ఫొటోలు సోషల్ మీడియాలోనూ చక్కర్లు కొట్టాయి.

పాంప్లెట్ ఇష్యూపై ఎంపీ అర్వింద్ ఫైర్

'జీవన్ రెడ్డి అంకుల్ నేను కూలింగ్ గ్లాసెస్ పెట్టుకుంటే మీ తమ్ముడికి ఏం నొప్పి' అంటూ నిజామాబాద్ ఎంపీ ధర్మపురి అరవింద్ కామెంట్స్ చేశారు. సోషల్ మీడియా వేదికగా ఓ వీడియో రిలీజ్ చేసిన ఆయన 'మీరు ఎప్పుడు కలిసినా.. మీ ఆశీర్వాదం తీసుకునే వాడిని' అలాంటిది తనలో అహంకారం ఎక్కడ కనబడిందని ఎమ్మెల్సీ జీవన్ రెడ్డిని ప్రశ్నించారు. ఇవే చివరి ఎన్నికలు అని చెబుతూ 2014 నుంచి వచ్చిన అన్ని ఎన్నికల్లో పోటీ చేస్తూనే ఉన్నారంటూ విమర్శించారు. వచ్చే పార్లమెంట్ ఎన్నికల్లో ఇద్దరం ప్రత్యర్థుల్లా తలపడినా ఎన్నికల ముందు 'మీ ఆశీర్వాదం తీసుకుంటా' అని చెప్పడం గమనార్హం.



కూరెళ్ల వల్ల వెల్లంకికి ఖ్యాతి

తెలంగాణ రాష్ట్ర గవర్నర్ తమిళిసై

- గ్రామంలో గ్రంథాలయ భవనాన్ని ప్రారంభించిన గవర్నర్

నవతెలంగాణ-రామన్నపేట

కూరెళ్ల విఠలాచార్య కృషితో గ్రామీణ ప్రాంతంలో నెలకొల్పిన మహా గ్రంథాలయం వల్ల యావత్ తెలంగాణలో వెల్లంకి గ్రామానికి మంచి ఖ్యాతి దక్కిందని తెలంగాణ రాష్ట్ర గవర్నర్ తమిళిసై సౌందరరాజన్ అన్నారు. సోమవారం యాదాద్రిభువనగిరి జిల్లా రామన్నపేట మండలంలోని వెల్లంకి గ్రామంలో ఆచార్య కూరెళ్ల గ్రంథాలయ నూతన భవనాన్ని హైకోర్టు న్యాయమూర్తి కూనూరు లక్ష్మణ్‌తో కలిసి ఆమె ప్రారంభించారు. ఈ సందర్భంగా కూరెళ్ల విఠలాచార్యులను ఘనంగా సత్కరించారు. కూరెళ్ల కుటుంబ సభ్యులు గవర్నర్‌ని సత్కరించారు.

అనంతరం గవర్నర్ రూ.10వేల విలువైన రాత పుస్తకాలను, రూ.6 వేల విలువైన గ్రంథాలను అందజేశారు. రూ.10,63,473 ప్రొసీడింగ్‌ను గ్రంథాలయ అభివృద్ధికి అందజేశారు. అనంతరం గవర్నర్ మాట్లాడుతూ.. విద్యార్థులకు, పోటీ పరీక్షలకు సిద్ధమయ్యే యువతకు ఉపయోగపడే అనేక పుస్తకాలను ఈ గ్రంథాలయంలో ఏర్పాటు చేశారన్నారు. అందరూ ఈ గ్రామీణ మహా గ్రంథాలయాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ప్రధానినరేంద్ర మోడీ మన్‌కీబాత్ కార్యక్రమంలో విఠలాచార్యను ప్రశంసిస్తూ మాట్లాడటం, దేశంలోని అత్యున్నత పురస్కారమైన పద్మశ్రీ అవార్డు ఇవ్వడంపై ప్రధానికి ధన్యవాదాలు తెలిపారు. కూరెళ్ల విఠలాచార్య అద్భుతమైన కృషి వల్ల రాజ్‌భవన్ మీ వెల్లంకి గ్రామానికి వచ్చిందని అన్నారు. పుస్తకాలు మంచి సమాజాన్ని సృష్టిస్తాయని చెప్పారు.

కూరెళ్ల విఠలాచార్యను కలుసుకోవడానికి, మారుమూల గ్రామంలో నెలకొల్పిన ఈ మహా గ్రంథాలయాన్ని సందర్శించడానికి ప్రత్యేకంగా సమయం తీసుకుని వచ్చానని తెలిపారు. గవర్నర్ వెంట యాదాద్రి జిల్లా కలెక్టర్ హనుమంత్ కె.జండగే, గ్రంథాలయ సంస్థ అధ్యక్షులు కూరెళ్ల నరసింహాచారి, అధికార ప్రతినిధి నర్మదా, ఎంపీటీసీలు తిమ్మాపురం మహేందర్ రెడ్డి, ఎర్రోళ్ల లక్ష్మమ్మ, మాజీ సర్పంచులు ఎడ్ల మహేందర్ రెడ్డి, పున్న నరసింహ, తాళ్లపల్లి సత్తిరెడ్డి, తాటిపాముల స్వామి ఉన్నారు.

2013 భూసేకరణ చట్టం ప్రకారం నష్టపరిహారమివ్వాలి

సీపీఐ(ఎం) ఆధ్వర్యంలో ప్రజావాణిలో ఫిర్యాదు

నవతెలంగాణ-నారాయణఖేడ్ రూరల్

నిజాంపేట్-బీదర్ జాతీయ రహదారి వెడల్పు పనుల్లో భూములు కోల్పోతున్న నిర్వాసితులకు 2013 భూసేకరణ చట్టం ప్రకారం నష్టపరిహారం ఇవ్వాలని సీపీఐ(ఎం) సంగారెడ్డి జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు అతిమెల మాణిక్ డిమాండ్ చేశారు. ఈ మేరకు సంగారెడ్డి కలెక్టరేట్‌లో సోమవారం జరిగిన ప్రజావాణిలో ఆర్డీఓ రవీందర్‌రెడ్డికి వినతిపత్రం అందజేశారు. అనంతరం మాణిక్ మాట్లాడుతూ.. జాతీయ రహదారి వెడల్పు పనుల్లో భాగంగా నారాయణఖేడ్ నియోజకవర్గంలోని నిజాంపేట్, నారాయణఖేడ్, మనూర్ మండలాల్లో వందలాది మంది రైతులు భూములు కోల్పోతున్నారన్నారు. భూములు కోల్పోతున్న వారికి నష్టపరిహారం ఇస్తామని మాత్రమే అధికారులు చెబుతున్నారని.. దానిపై ఎలాంటి స్పష్టత ఇవ్వకపోవడంతో రైతులు ఆందోళనకు గురవుతున్నాం"న్నారు. 2013 భూసేకరణ చట్టం ప్రకారం నష్టపరిహారం ఇవ్వాలని, మార్కెట్ ధరకు మూడు వంతుల రెట్టింపు ఇవ్వాలని కోరారు. లేదా భూమికి భూమికి, ఇల్లు పోతే వేరే చోట స్థలం కేటయించి ఇల్లు నిర్మాణానికి ఆర్థిక సాయం అందించాలన్నారు.



సస్పెన్షన్ ఎత్తివేయండి

నవతెలంగాణ-హైదరాబాద్

హకీంపేటలోని స్పోర్ట్స్ స్కూల్ మాజీ ఓఎస్డీ హరికృష్ణపై సస్పెన్షన్ ఎత్తేయాలని రాష్ట్ర ప్రభుత్వానికి హైకోర్టు ఉత్తర్వులు జారీ చేసింది. నిబంధనలకు విరుద్ధంగా ఆయన్ను సస్పెండ్ చేశారని దాఖలైన పిటిషన్‌పై జస్టిస్ పి. కార్తీక్ సోమవారం విచారణ జరిపారు. ఫిర్యాదు లేకుండానే హరికృష్ణపై సస్పెన్షన్ విధించారన్న పిటిషనర్ తరపు న్యాయవాది వాదనతో ఏకీభవించారు. సస్పెన్షన్‌పై విచారణ కమిటీ సైతం ఆధారాలు సమర్పించలేదని తేల్చారు. గతేడాది ఆగస్టులో హరికృష్ణపై లైంగిక ఆరోపణలు రావడంతో రాష్ట్ర మంత్రి ఆదేశాల నేపథ్యంలో అప్పటి ప్రభుత్వం ఆయన్ను సస్పెండ్ చేసింది. నిరాధార ఆరోపణలతో సస్పెండ్ చేశారని హరికృష్ణ హైకోర్టును ఆశ్రయించడంతో ఊరట లభించింది.

కాళేశ్వరంపై విచారణ వాయిదా

కాళేశ్వరం ప్రాజెక్టు వ్యవహారంపై దాఖలైన పిల్ విచారణను హైకోర్టు వాయిదా వేసింది.

కాళేశ్వరం ప్రాజెక్టు నిర్మాణంలో జరిగిన లోపాలు, అక్రమాలపై ఉన్నత స్థాయి కమిటీ ఏర్పాటు చేసి విచారించాలనీ, మేఘా, ఎల్అండ్‌టి ప్రాజెక్టులతో కుదుర్చుకున్న ఒప్పందాలను సమర్పించేలా ఆదేశాలు జారీ చేసి డీపీఆర్ ప్రకారం ఆ ప్రాజెక్టు పూర్తిచేసేలా ఉత్తర్వులు జారీ చేయాలని విశ్వనాథరెడ్డి హైకోర్టులో పిల్ దాఖలు చేశారు. దీనిపై వెంటనే విచారణ జరపాలని పిటిషనర్ లాయర్ కోరారు. పిల్‌లో పొరపాట్లు ఉన్నాయని చెప్పిన హైకోర్టు వాటిని సవరించి తిరిగి దాఖలు చేయాలని చీఫ్ జస్టిస్ బెంచ్ పిటిషనర్‌ను ఆదేశించింది. విచారణను వచ్చే నెలకు వాయిదా వేసింది.

ఎమ్మెల్యే అడ్లూరి లక్ష్మణ్‌కుమార్ కారు బోల్తా

- ఎమ్మెల్యేకు స్వల్ప గాయాలు



నవతెలంగాణ- వెల్గటూర్

జగిత్యాల జిల్లా ఎండపల్లి మండలం లోని అంబారిపేట టర్నింగ్ వద్ద సోమ వారం తెల్లవారు జామున ధర్మపురి ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ అడ్లూరి లక్ష్మణ్ కుమార్ వాహనం అదుపుతప్పి బోల్తా పడింది. ఈ ఘటనలో అడ్లూరి లక్ష్మణ్ కుమార్‌కు స్వల్ప గాయాలయ్యాయి. ఆయన సోమవారం హైదరాబాద్ నుంచి ధర్మపురి నియోజకవర్గానికి వస్తుండగా ఎండపల్లి మండలం అంబారిపేట, కొత్తపేట మధ్యలో టర్నింగ్ వద్ద వరంగల్ రాయపట్నం రాష్ట్ర రహదారిపై ఎదురుగా వస్తున్న లారీని తప్పించబోయి కారు పల్టీలు కొట్టింది. చెట్ల పొదల్లోకి దూసుకెళ్లింది.

ఈ ఘటన సమయంలో కారులోనే ఉన్న ప్రభుత్వ విప్ అడ్లూరి లక్ష్మణ్ కుమార్ తల, కాళ్లు, చేతులకు స్వల్ప గాయాలయ్యాయి. స్థానికుల సమాచారంతో స్థానిక ఎస్ఐ ఉమా సాగర్ ఘటనా స్థలానికి వెళ్లి లక్ష్మణ్‌కుమార్‌ను కరీంనగర్ అపోలో ఆస్పత్రికి తరలించారు. అక్కడి నుంచి కుటుంబ సభ్యులు హైదరాబాద్‌కు తీసుకెళ్లారు.

అంగన్‌వాడీల వేతనాలు వెంటనే ఇవ్వాలి

సమస్యలు పరిష్కరించండి :అంగన్‌వాడీ టీచర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ రాష్ట్ర అధ్యక్షులు సునీత

- ఆదిలాబాద్ కలెక్టరేట్ ఎదుట ధర్నా

నవతెలంగాణ-ఆదిలాబాద్‌టౌన్

అంగన్‌వాడీల సమస్యలను పరిష్కరించాలని, పెండింగ్‌లో ఉన్న మూడు నెలల వేతనాలు చెల్లించాలని తెలంగాణ అంగన్‌వాడీ టీచర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్(సీఐటీయూ) రాష్ట్ర అధ్యక్షులు కె.సునీత డిమాండ్ చేశారు. సోమవారం అంగన్‌వాడీలు ఆదిలాబాద్ కలెక్టరేట్ ఎదుట నిరసన తెలిపారు. అంతకు ముందు సీఐటీయూ కార్యాలయం నుంచి ర్యాలీగా తరలివచ్చారు. అనంతరం కలెక్టరేట్ ఎదుట బైటాయించారు.

ఈ సందర్భంగా సునీత మాట్లాడుతూ.. రాష్ట్రంలో అంగన్‌వాడీ ఉద్యోగుల సమస్యలు పరిష్కారం కోసం 2023 సెప్టెంబర్ 11 నుంచి అక్టోబర్ 4 వరకు 24 రోజులు రాష్ట్రవ్యాప్తం గా నిరవధిక సమ్మె చేశామని గుర్తు చేశారు. జేఏసీ, సీఐటీయూ, ఏఐటీయూసీ రాష్ట్ర నాయకత్వంతో నాటి ఆర్థిక శాఖ మంత్రి హరీశ్‌రావు, ఐసీడీఎస్ మంత్రి సత్యవతి రాథోడ్‌తో చర్చలు జరిగాయన్నారు. అనేక హామీలు ఇచ్చారని తెలిపారు. మంత్రులు ఇచ్చిన హామీ ప్రకారం నిరవధిక సమ్మె 2023 అక్టోబర్ 4న విరమించా మన్నారు. నూతనంగా ఏర్పడిన ప్రభుత్వం సమస్యలు పరిష్కారం చేస్తుందని అనుకున్నామని, కానీ 3 నెలలు అవుతున్నా ఇప్పటివరకు జీతాలు ఇవ్వలేదన్నారు. వేతనాలు లేక కుటుంబ పోషణ ఇబ్బందికరంగా ఉందన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ఇకనైనా ఆలోచించి అంగన్‌వాడీల పెండింగ్ వేతనాలు వెంటనే ఖాతాల్లో వేయాలని డిమాండ్ చేశారు.



ఇతర జిల్లాల్లో మినీ అంగన్‌వాడీల ను మెయిన్ అంగన్‌వాడీలుగా ఆర్డర్ కాపీలు ఇవ్వడం జరిగిందని, కానీ ఇప్పటివరకు ఆదిలాబాద్ జిల్లాలో మినీ అంగన్‌వాడీలకు ఆర్డర్ కాపీలు ఇవ్వలేదన్నారు. పదో తరగతి చదివిన ఆయాలకు టీచర్ పోస్టుల్లో అవకాశం ఇవ్వాలని, మే నెలలో ఎండాకాలం సెలవులు ఇవ్వాలని, పీఎఫ్, ఈఎస్ఐ ఉద్యోగ భద్రత కల్పించాలని డిమాండ్ చేశారు. కనీస వేతనం రూ.26వేలు ఇవ్వాలని, ఇతర డిమాండ్లన్నిం టినీ పరిష్కారం చేయాలని కోరారు. అనంతరం కలెక్టరేట్‌లో ప్రజావాణి విభాగంలో అధికారికి వినతి పత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో సీఐటీయూ జిల్లా అధ్యక్షులు బొజ్జ ఆశన్న, ఉపాధ్యక్షులు లింగాల చిన్నన్న, జిల్లా కమిటీ సభ్యులు అగ్గిమల్ల స్వామి, అంగన్‌వాడీ యూనియన్ జిల్లా అధ్యక్షులు డి.వెంకటమ్మ, యూనియన్ జిల్లా కోశాధికారి పి.రత్నమాల, జిల్లా నాయకులు డి.సునీత, సుభద్ర, ముక్తా, సుభద్ర, కౌసల్య, రాధా, డి.శకుంతల, పంచపూల, పద్మ, రాదమ్మ, కళావతి, పద్మ పాల్గొన్నారు.

రెండు రోజుల్లో పొత్తుపై ప్రకటన : కమల్‌హాసన్

చెన్నై : రెండు రోజుల్లో పొత్తుపై ప్రకటన చేస్తామని మక్కల్ నీది మయ్యం (ఎంఎన్ఎం) అధ్యక్షుడు, ప్రముఖ హీరో కమల్‌హాసన్ తెలిపారు. చెన్నై విమానాశ్రయంలో సోమవారం ఆయన మీడియాతో మాట్లాడారు. రెండు రోజుల్లో శుభవార్తతో మిమ్మల్ని కలుస్తానని అన్నారు. పార్లమెంటు ఎన్నికలకు సంబంధించిన పనులు బాగా జరుగుతున్నాయని, మంచి అవకాశాలు వస్తాయని ఆశిస్తున్నానని అన్నారు. పొత్తుకు సంబంధించి రెండు రోజుల్లో నిర్ణయం ప్రకటిస్తామని చెప్పారు. తాజా చిత్రం 'థగ్ లైఫ్' ప్రిపరేషన్ వర్క్స్ కోసం అమెరికా వెళ్లిన ఆయన సోమవారం ఉదయం చెన్నై చేరుకున్నారు.

నూతన ఆర్మీ వైస్ చీఫ్‌గా లెఫ్టినెంట్ జనరల్ ఉపేంద్ర ద్వివేది

న్యూఢిల్లీ : నూతన ఆర్మీ వైస్ చీఫ్‌గా లెఫ్టినెంట్ జనరల్ ఉపేంద్ర ద్వివేది సోమవారం బాధ్యతలు చేపట్టారు. గతంలో ద్వివేది నార్తర్న్ ఆర్మీ కమాండర్‌గా విధులు నిర్వహించారు. లెఫ్టినెంట్ జనరల్ ఎంవి.సుచీంద్ర కుమార్ స్థానంలో ఆయన నియమితులయ్యారు. ప్రస్తుతం ఎంవి సుచీంద్ర కుమార్ ఉదంపూర్ ఆధారిత నార్తర్న్ కమాండింగ్ జనరల్ ఆఫీసర్‌గా నియమితులయ్యారు. ప్రస్తుత ఆర్మీ చీఫ్ మనోజ్ పాండే మే 31న పదవీ విరమణ అనంతరం ఆయన స్థానంలో ద్వివేది నియమితులు కావాల్సి ఉంది.